Sanskrit Academy Series No - 128
In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందవర్ధనవిరచితః

ధ్వన్యాలోకః

(ప్రథమద్వితీయ ఉద్యోతములు, తెలుగు వ్యాఖ్యా-సహితము)

వ్యాఖ్యాతా

ఆచార్య కొంపెల్ల రామసూర్యనారాయణః

నివృత్తాచార్యః, రాష్ట్రియసంస్కృత విశ్వవిద్యాలయః, తిరుపతిః

సంపాదకః

ఆచార్య కే. నీలకంఠః

నిదేశకః, సంస్కృత అకాడమీ, హైదరాబాద్

సహాయకః

కె. వి సూర్యప్రకాశః

సంస్కృత అకాడమీ

(కేంద్రీయసంస్కృతవిశ్వవిద్యాలయేన మానితా ఆదర్శశోధసంస్థ)

ఉస్మానియా విశ్వవిద్యాలయః, హైదరాబాద్

2023

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంస్కృత అకాడమీ గ్రంథమాలా–128
In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందవర్ధనవిరచితః

ధ్వన్యాలోకః

(ప్రథమద్వితీయ ఉద్యోతములు, తెలుగు వ్యాఖ్యా–సహితము)

వ్యాఖ్యాతా

ఆచార్య కొంపెల్ల రామసూర్యనారాయణః

నివృత్తాచార్యః, రాష్ట్రియసంస్కృతవిశ్వవిద్యాలయః, తిరుపతిః

సంపాదకః

ఆచార్య కే. నీలకంఠః

నిదేశకః, సంస్కృత అకాడమీ, హైదరాబాద్

సహాయకః

కె. వి సూర్యప్రకాశః

సంస్కృత అకాడమీ

కేంద్రీయసంస్కృతవిశ్వవిద్యాలయేన మానితా ఆదర్శశోధసంస్థా

ఉస్మానియా విశ్వవిద్యాలయః, హైదరాబాద్.

2023

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamālā 128

Dhvanyālokaḥ

Publisher
Director, Sanskrit Academy

Copies can be had from:
Director
Sanskrit Academy
Adarsha Shodha Sanstha
Osmania University Campus,
Hyderabad – 500 007

Phone & Fax:
8331021001

Email:
sanskritacademyhyd@gmail.com

Web:
https://sanskritacademy.net/

Printed at
Karshak Art Printers,
Vidyanagar, Hyderabad

Dhvanyālokaḥ

ISBN – 978-93-80171-86-9

© Sanskrit Academy

Year	:	2023
Pages	:	viii+151
Copies	:	300
Price	:	Rs 300

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamālā - 128

Ānandavardhana's

Dhvanyālokaḥ

Telugu Commentary

by

Prof. Kompella Ramasuryanarayana
Retd. Professor, National Sanskrit University,
Tirupati

Editor

Prof. K. Neelakantham
Director, Sanskrit Academy,
Osmania University, Hyd

Assistant

K. V. Suryaprakash

Sanskrit Academy
Adarsha Shodha Sanstha
(Recognised by Central Sanskrit University, New Delhi)
Osmania University Campus,
Hyderabad – 500 007
2023

In Public domain. Digitization-Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamala 128

Dhvanyālokaḥ

Publisher
Director, Sanskrit Academy

Copies can be had from:
Director
Sanskrit Academy
Adarsha Shodha Sanstha
Osmania University Campus,
Hyderabad – 500 007

Phone & Fax:
8331021001

Email:
sanskritacademyhyd@gmail.com

Web:
https://sanskritacademy.net/

Printed at
Karshak Art Printers,
Vidyanagar, Hyderabad

Dhvanyālokaḥ

ISBN – 978-93-80171-86-9

© Sanskrit Academy

Year : 2023
Pages : viii+151
Copies : 300
Price : Rs 300

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రస్తావనా

ఓమ్ శ్రీ గురుభ్యో నమః

॥ శ్రీశఙ్కరభగవత్పాదాః విజయన్తే ॥

సాహిత్యశాస్త్రవాఙ్మయంలో ఆనందవర్ధనపండితుని ధ్వన్యాలోకం శాస్త్రపారంగతులందరిచేత ఒక యుగప్రవర్తకమైన అత్యుత్తమగ్రంథమని ప్రశంసింపబడినది. వ్యాకరణశాస్త్రంలో పాణినీయ అష్టాధ్యాయీకి, వేదాంత శాస్త్రంలో బ్రహ్మసూత్రాలకు మహత్తరస్థానమున్నదో ధ్వన్యాలోకానికి అలంకారశాస్త్రంలో అటువంటి విశిష్టస్థానమే ఉంది. ఈ గ్రంథంలో ఆనంద వర్ధనునికున్న పాండితీపటిమ, సునిశితవిమర్శనాశక్తి స్పష్టంగా కనబడతాయి. ఈ గ్రంథం సుకుమారము అర్థగంభీరమూ అయిన శైలిలో రచింపబడిన గ్రంథం. దీని ప్రతీ పుటమీదా రచయిత ప్రతిపాదించే విషయాల మౌలికత్వపు ముద్ర కనబడుతుంది. ధ్వన్యాలోకం అలంకారశాస్త్రానికి సంబంధించిన సిద్ధాంతాలన్నింటికీ ఒక వ్యవస్థ ఏర్పరిచింది- "ధ్వనికృతామ్ ఆలంకారిక సరణివ్యవస్థాపకత్వాత్" అని రసగంగాధరంలో జగన్నాథపండితరాయలు స్పష్టం చేశాడు.

ధ్వన్యాలోకం కారికలు, వృత్తి, ఉదాహరణలు అని మూడు భాగాలుగా వ్రాయబడింది. దీనిలో మంగళశ్లోకం కాకుండా మొత్తం 129 కారికలున్నాయి. ప్రతీ కారికను విశదీకరిస్తూ వ్రాసిన వ్యాఖ్యానం వృత్తి. ఉదాహరణములు సాధారణంగా ఇతర కావ్యాలనుండే గ్రహించబడ్డాయి. ఈ గ్రంథం నాలుగు ఉద్యోతాలుగా విభజింపబడింది. ప్రథమోద్యోతంలో మొదటి కారిక (కావ్యస్యాత్మా ధ్వనిరితి బుధైః) శార్దూలవిక్రీడితంలో ఉంది. పదమూడవది ధ్వనిలక్షణం వివరించే కారిక ఆర్యా వృత్తంలో. నాలుగవ మఱియు ఆరవ కారికలు ఉపజాతి వృత్తంలో ఉన్నాయి. తర్వాత మూడవ ఉద్యోతంలో నాలుగు ఆర్యా వృత్తంలో ఉన్నాయి. మొదటి మూడు ఉద్యోతాలలో మిగిలిన కారిక లన్నీ అనుష్టుప్ ఛందస్సులోనే ఉన్నాయి. నాల్గవ ఉద్యోతంలో 17 కారికలు మాత్రమే ఉన్నాయి. వాటిలో చివరి మూడు కారికలు రథోద్ధతా-మాలినీ-శిఖరిణీ వృత్తాలలో ఉన్నాయి. ఇక ధ్వన్యాలోకంలోని ఉదాహరణశ్లోకాలు చాలవరకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాచీనకావ్యాలనుండి గ్రహించబడ్డాయనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. కాని కారికలను, వాటి వృత్తినీ రచించినవారు ఒక్కరా లేక వేరు వేరు వ్యక్తులా అని పండితులలో అభిప్రాయభేదం ఉన్నది. కారికాకారుడు, వృత్తికారుడు ఒక్కరే అని చెప్పడానికి తగిన ఆధారాలు అనేకం ఉన్నాయి. ఈ విషయంలో మహామహోపాధ్యాయ పి. వి. కాణే, (పాండురంగ వామన్ కాణే) యస్ కే డే (సుషీల్ కుమార్ డే) మరియు మహామహోపాధ్యాయ పుల్లెల శ్రీరామచంద్రుడు మొదలగు ప్రకాండపండితులు సుదీర్ఘమైన వివేచనం చేసియున్నారు.

ధ్వన్యాలోకం-ఉద్యోతక్రమంగా విషయనిరూపణం:

ప్రథమోద్యోతం

ఆనందవర్ధనుడు ముందుగా ధ్వనివిషయంలో ఇతరులచేత ఆవిష్కరింపబడిన విభిన్న అభిప్రాయాలను వివరించాడు. ధ్వని అనేదే లేదని కొందరంటే ధ్వని మాటలతో నిర్వచించడం అసంభవమని ఇంకొంతమంది అన్నారు. కావ్యములో వాచ్యము ప్రతీయమానము అని రెండు అర్థాలుంటాయి. అయితే అలంకారరూపంలో ఉన్న వాచ్యార్థం అందరికీ తెలిసినదే. ఒక అందమైన వనితయొక్క అవయవసంస్థానం కంటే భిన్నంగా మొత్తం ఆకృతిలో ఒక సౌందర్యం కనబడినట్లు కావ్యంలో ప్రతీయమానార్థం మొత్తంకావ్యానికే శోభను కూర్చేదిగా ఉంటుంది. వస్తువు, అలంకారం, రసం అని ప్రతీయమానార్థం ప్రధానంగా మూడు విధాలు. వీటికి ఇంకా కొన్ని అవాంతరవిభాగాలున్నాయి. వ్యాకరణం చదువుకొని నిఘంటువులు బట్టీపట్టినంత మాత్రంచేత ప్రతీయమానార్థాన్ని పట్టుకోవడం కష్టం. కవిత్వసారం తెలిసిన సహృదయులు మాత్రమే దీనిని గ్రహించ కలుగుతారు. కావ్యంలో ప్రధానమైనది ప్రతీయమానార్థం. ఈ ప్రతీయమానార్థం, (దీనికే వ్యంగ్యార్థం అని కూడ పేరు) ఏ కావ్యంలో చాలప్రాధాన్యం వహించి ఉంటుందో, ఆ కావ్యానికి "ధ్వని" అని పేరు సమాసోక్తి, ఆక్షేపం, పర్యాయోక్తం మొదలైన అలంకారాలలో ప్రతీయమానార్థం ఉన్నా దానికంటే వాచ్యార్థమే చాల

ప్రాధాన్యం వహించి ఉంటుంది. అందుచేత అది ధ్వని కాదు. అవివక్షితవాచ్యం అనీ వివక్షితాన్యపరవాచ్యం అని వ్యంగ్యం రెండు విధాలు. దేనిలో వాచ్యార్థం ప్రధానంగా బోధించడానికి ఉద్దేశింపబడదో అది అవివక్షితవాచ్యం. దేనిలో వాచ్యార్థం కూడ ప్రతిపాదించడానికి ఉద్దిష్టం అవుతూ వ్యంగ్యార్థాన్ని సూచిస్తుందో అది వివక్షితాన్యపరవాచ్యం. వ్యంగ్యార్థం భక్తిలో (లక్షణావృత్తిలో) అంతర్గతం కాదు. దీనిని లక్షణోదాహరణల సాహాయ్యంతో ప్రతిపాదించడం అశక్యమనే మాట కూడ లేదు

ద్వితీయోద్యోతం

ఆనందవర్ధనుడు అవివక్షితవాచ్యాన్ని అర్థాంతర సంక్రమితం, అత్యంతతిరస్కృతం అని రెండు విధములుగా విభజించి సోదాహరణంగా వాటి స్వరూపం వివరించాడు. అటుతర్వాత అసంలక్ష్య క్రమధ్వని, రసవదాద్యలంకారములు, ఉపమాద్యలంకారధ్వనులు ఇత్యాదులను అత్యంత విపులంగా ప్రసిద్ధమైన ఉదాహరణములతో చర్చించాడు.

తృతీయోద్యోతం

పదప్రకాశ అవివక్షితవాచ్యం, వాక్యప్రకాశ అర్థాంచరసంక్రమిత వాచ్యధ్వని, అలక్ష్యక్రమవ్యంగ్యధ్వని, సంఘటనా స్వరూపం, రసవిరోధులు, శాంతరసప్రతిపాదనం, గుణీభూత వ్యంగ్యం, చిత్రకావ్యం, ధ్వనిభేదాలు, రీతులు ఇత్యాది అనేకాంశము లను విశేషంగా నిరూపించాడు.

చతుర్థోద్యోతం

ధ్వనికిగల మఱొక ప్రయోజనం కవిప్రతిభా బహుముఖవికాసం, శ్రీమద్రామాయణ–మహాభారతములలోని అంగిరసాలు, అవస్థాదేశకాలాది విశేషాలచేత వాచ్యార్థానికి కలిగే ఆనంత్యం, సుమేధస్కుల రచనలలో ఉండే సంవాదాలు మొదలగు అనేక విషయాలు చర్చించి సోఽయం కల్పతరూపమానమహిమా భోగ్యోఽస్తు భవ్యాత్మనామ్ అంటూ చక్కని ఉపసంహారంతో ముగించాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందవర్ధనుని కాలం : ముక్తాకణః శివస్వామీ కవిరానన్దవర్ధనః।
ప్రథాం రత్నాకరశ్చాగాత్సామ్రాజ్యేం వన్తివర్మణః ॥

అని రాజతరంగిణి (5-34) చెపుతూన్నది. దీనిని పట్టి కాశ్మీరరాజైన అవంతివర్మకాలం నాటికి (క్రీ.శ. 855- 883) ఆనందవర్ధనుడు కవిగా ప్రసిద్ధి పొందినట్లు తెలుస్తూన్నది. క్రీ. శ. 900-925 ప్రాంతానికి చెందినవాడైన రాజశేఖరుడు ఆనందవర్ధనుని స్మరించాడు. అందుచేత ఆనందవర్ధనుని వాఙ్మయసేవాకాలం బహుశః క్రీ. శ. 860-890 సంవత్సరాలై ఉండవచ్చని సాహిత్యశాస్త్రేతిహాస గ్రంథాలు తెలుపుతున్నాయి.

ధ్వన్యాలోకానికి ఎంతోమంది వ్యాఖ్యానాలు రచించినట్లు చెప్పబడుతున్నప్పటికి అభినవగుప్తులు రచించిన లోచనమ్, శ్రీబదరీనాథశర్మ రచించిన దీధితి వ్యాఖ్యానాలు అధికంగా అధ్యయనాధ్యాపనములలో ఉపయోగింపబడుతున్నవి. ఇతరశాస్త్రగ్రంథములవలే ధ్వన్యాలోకమునకు కూడ భారతీయ భాషలన్నింటిలో వ్యాఖ్యానాలు రచించారు ఆయా భాషావేత్తలు. తెలుగులో అస్మద్గురువర్యులు మహామహోపాధ్యాయ పుల్లెల శ్రీరామచంద్రుడు గారు లోచన వ్యాఖ్యానంతో గూడిన ధ్వన్యాలోకానికి బాలానందిని వ్యాఖ్య రచించి సాహిత్యశాస్త్రప్రియులకు మహోపకారం చేశారు.

ఇక ప్రస్తుత పుస్తక విషయానికి వస్తే కేవలం సాహిత్యశాస్త్రాధ్యయనం చేసే వారికి అత్యంతం ఉపకరించే లోచనాది వ్యాఖ్యానాలతో కూడిన ధ్వన్యాలోకం సాహిత్యశాస్త్రప్రవేశం కొఱకు అధ్యయనం చేయడం క్లిష్టంగా ఉన్నదని తదర్థం సంస్కృత అకాడమీ ద్వారా సరలమైన వ్యాఖ్యానం గల ధ్వన్యాలోకం ప్రచురిస్తే బాగుండుననే సహృదయుల ప్రోత్సాహం మమ్మల్ని ముద్రించుటకు ప్రేరేపించింది. వెంటనే సాహిత్యశాస్త్రంలో ప్రథితయశస్కులైన ఆచార్య కే రామసూర్యనారాయణ గారిని వారు చాలాకాలం క్రితం వ్రాసిన ధ్వన్యాలోకం తెలుగు వ్యాఖ్యానం కొఱకు ప్రార్థించాను. సహృదయులు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిష్యప్రియులు అయిన ఆచార్యులు వెంటనే అంగీకరించారు. వారి చరణకమలములకు వినమ్రపూర్వక నమస్సులు తెలుపుకుంటున్నాను.

యద్యపి తాళపత్రగ్రంథాన్వేషణం, సంశోధనం, ప్రకాశనం వంటి సంస్కృత అకాడమీకి సంబంధించిన అతిముఖ్యమైన పనులలో నిమగ్నమై యున్నప్పటికి నిత్యమూ అనేకమంది సాహిత్యప్రియులు, సంస్కృతాభిమానులు ప్రేరణతో నలుగురిని అకాడమీవైపు ఆకర్షితులను చేయవచ్చనే సంకల్పముతో అనువాదగ్రంథములను, తెలుగు వ్యాఖ్యానములను కూడ ప్రకాశింపజేస్తే బాగుండుననే మా ప్రతిపాదనను మన్నించి మాకు అన్నివిధముల ప్రోత్సాహమును అందిస్తున్న కేంద్రీయసంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ ఉపకులపతివర్యులు మాన్యులు **ఆచార్య శ్రీనివాస వర్ఖేడి** గారికి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతివర్యులు మాన్యులు **ఆచార్య దండెబోయిన రవీందర్** గారికి, విశ్వవిద్యాలయసంచాలకులు **ఆచార్య పి. లక్ష్మీనారాయణ గారికి** మా ప్రణతులు. కేంద్రీయసంస్కృత విశ్వవిద్యాలయములో ఆదర్శసంస్థల నిదేశకులు అలపెరుగని మిత్రులు **ఆచార్య గాయత్రీ మురళీకృష్ణకు** మా ధన్యవాదములు.

ఈ పుస్తకప్రచురణలో సంపూర్ణంగా సహకరించిన మా అకాడమీ ఉపనిదేశకురాలు డా. కే. వరలక్ష్మికి, శోధసహాయకులు శ్రీ కే. వి. సూర్యప్రకాశ్ డా. జోషి సంతోష్ కుమార్ లకు, చిరంజీవ జోషీ భరద్వాజ్ కు అందరికి శుభాభినందనలు.

ఈ గ్రంథాన్ని తక్కువ సమయంలో సుందరంగా ముద్రించి ఇచ్చిన కర్షక్ ఆర్ట్స్ ప్రింటర్స్ విద్యానగర్ వారికి కృతజ్ఞతలు.

బుధజనవిధేయః
ఆచార్యో కే. నీలకంఠః
నిదేశకః, సంస్కృత అకాడమీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయసూచికా

క్ర.సం	విషయము	పే.నం
1.	ప్రస్తావన	i
2.	మంగళశ్లోకము	1
3.	ధ్వన్యభావవాదులమతము	3
4.	భాక్తవాదము	10
5.	అనిర్వచనీయతావాదము	13
6.	ధ్వనిస్వరూపవివేచనము	14
7.	వాచ్యప్రతీయమానార్థయోః భేదః	17
8.	వ్యంగ్యప్రాధాన్యము	29
9.	ధ్వనిలక్షణము	33
10.	సమాసోక్త్యాది అలంకారాలలో ధ్వని అంతర్భవించదు	37
11.	రెండు విధములైన ధ్వని	51
12.	భాక్తవాదఖండనము	53
13.	ధ్వనిభేదములు	66
14.	రసధ్వనిః	71
15.	గుణాలంకారయోః భేదః	80
16.	సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనిః	106
17.	అసంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనిః	110
18.	అర్థశక్తిమూలధ్వనిః	123
19.	ధ్వన్యాభాసవివేకః	146

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధ్వన్యాలోకము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధ్వన్యాలోకః

ప్రథమోద్యోతః

स्वेच्छाकेसरिणः स्वच्छस्वच्छायायासितेन्दवः ।
त्रायन्तां वो मधुरिपोः प्रपन्नार्तिच्छिदो नखाः ॥

అవతారిక – ఆనందవర్ధనుడు ధ్వన్యాలోకం అనే ఈ గ్రంథాన్ని రచించడానికి ఉపక్రమిస్తూ ఈ గ్రంథం విఘ్నాలు లేకుండ పూర్తికావడం కోసం గ్రంథాది యందు ఇష్టదేవతానమస్కారరూపమైన మంగళాన్ని చేస్తున్నాడు.

అనువాదం – తన ఇచ్ఛానుసారంగా సింహమైన మధురిపువైన విష్ణువు యొక్క స్వచ్ఛమైన, తమ కాంతిచేత ఆయాసపెట్టబడిన చంద్రుడు కలిగిన, శరణుజొచ్చినవారి దుఃఖమును ఛేదించునట్టివి అయిన గోళ్ళు మిమ్ము రక్షించుగాక.

వివరము – నరసింహునిగోళ్ళు మిమ్ము రక్షించుగాక. ఆ నరసింహుడు తాను సింహముగా అవతరించాలని కోరుకుని సింహముగా అవతరించిన వాడు. గోళ్ళు ఎటువంటివనగా తమకాంతిచేత చంద్రుని దుఃఖపఱచేవి. చంద్రుడా గోళ్ళనుచూసి నాకంటే వీటికే ఎక్కువకాంతి ఉందే అని అసూయతో దుఃఖపడతాడు. ఇంకా ఆ గోళ్ళు శరణుపొందినవారి దుఃఖాన్ని పోగొట్టేవి అని భావం. గోళ్ళకు బాలచంద్రుడు ఉపమానంగా ప్రసిద్ధం. ఈ శ్లోకంలో ఉపమానములైన బాలచంద్రునికీ ఉపమేయమైన నరహరినఖాలకు స్వచ్ఛత కుటిలత సమానమే అయినా శరణుపొందినవారి దుఃఖాన్ని పోగొట్టే శక్తి గోళ్ళకున్నది, చంద్రునికి లేదు. ఆ విధంగా ఈశ్లోకంలో ఉపమానంకంటే ఉపమేయానికి ఆధిక్యం ప్రధానంగా వ్యంగ్యం అవుతోంది కనుక వ్యతిరేకాలంకారధ్వని.

మధురిపోః అనడం చేత లోకానికి బాధకలిగించిన మధువు అనే రాక్షసుణ్ణి సంహరించినవాడు అని తెలుస్తోంది. ఇదే శ్లోకంలో విష్ణువుయొక్క నరహరి అవతారం వర్ణింపబడింది. దీని వలన భగవంతుడు జగత్తుకు కలిగే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పీడను తొలగించడానికి సదా ఉద్యుక్తుడయి ఉంటాడు అనే వస్తువు వ్యంగ్యమౌతోంది కనుక వస్తుధ్వని.

భగవంతుడు ఎల్లప్పుడు ఉద్యమశీలుడు. ఆయనలో దృఢ నిశ్చయం ఉంటుంది. ఈ విధంగా ఆయనలో నిరంతరోద్యమానికి కావలసిన గొప్ప ఉత్సాహం ఉంది అని వ్యంగ్యమవడం చేత ఉత్సాహం స్థాయి భావంగాగల వీరరసం ధ్వన్యమానమౌతోంది కనుక రసధ్వని.

ఈవిధంగా ఈశ్లోకంలో అలంకారధ్వని, వస్తుధ్వని, రసధ్వని అనే మూడుధ్వనులు ఉన్నాయి.

ధ్వనిని వ్యతిరేకించే వారి మతాలను మఱియు అనుబంధ చతుష్టయాన్ని చెప్తున్నాడు.

कारिका-: काव्यस्यात्मा ध्वनिरिति बुधैर्यः समाम्नातपूर्व-
स्तस्याभावं जगदुरपरे भाक्तमाहुस्तमन्ये ।
केचिद्वाचां स्थितमविषये तत्वमूचुस्तदीयं
तेन ब्रूमः सहृदयमनः प्रीतये तत्स्वरूपम् ॥ 1 ॥

అనువాదం –ఏ ధ్వని కావ్యాత్మగా పండితులచేత ఇంతకుమునుపే చెప్పబడిందో ఆ ధ్వనిలేనే లేదు అని కొందఱన్నారు. మఱికొందఱు ఆ ధ్వనిని గుణవృత్తిచేత సిద్ధించేదానినిగా చెప్తున్నారు. మఱికొందఱు ఆ ధ్వనియొక్క తత్త్వమును వాక్కులకందనిదానినిగా చెప్తున్నారు. ఇన్ని విప్రతిపత్తులున్న కారణంగా సహృదయుల మనః ప్రీతి కొఱకు ఆ ధ్వనిస్వరూపాన్ని చెప్తున్నాం.

వివరణ– ప్రతిగ్రంథకర్త గ్రంథాదియందు 1. గ్రంథంలో చెప్పబడే విషయమేమిటి? 2. గ్రంథాన్ని చదవడంవలనకలిగే ప్రయోజన–మేమిటి? 3. గ్రంథాన్ని అధ్యయనంచెయ్యడానికి అర్హులెవరు? 4. చెప్పబడే విషయానికి చెప్పే గ్రంథానికి ఉన్న సంబంధమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. వీటిని అనుబంధచతుష్టయం అంటారు. విషయం, ప్రయోజనం, అధికారి, సంబంధం అనే నాల్గు అంశాలు అనుబంధ చతుష్టయం అనబడతాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందవర్ధనుడు పై కారికలో **తేన బ్రూమః సహృదయమనః ప్రీతయే తత్స్వరూపమ్** అనే వాక్యంలో అనుబంధాల్ని చెప్పాడు. **తత్స్వరూపం బ్రూమః** అనడంచేత ఈగ్రంథంలో చెప్పబడేది ధ్వనిస్వరూపం అని విషయాన్ని, దానివలన పఠితలకు ధ్వనిస్వరూపం తెలుస్తుంది అని అలా తెలియడంచేత మనఃప్రీతి కల్గుతుంది అని ప్రయోజనాన్ని, గ్రంథపఠనానికి అర్హులు సహృదయులు అని అధికారుల్నీ చెప్పినట్లయింది. గ్రంథానికి చెప్పబడే విషయానికి ఉన్న సంబంధం ప్రతిపాద్యప్రతిపాదక భావం.

ఈ కారికలో ధ్వనిని సమ్మతించని మూడు పక్షాలు చెప్పబడ్డాయి-:
1. ధ్వని లేదు అనేది మొదటి పక్షం. ఇది ధ్వన్యభావవాదం. 2. భక్తి అంటే లక్షణ. లక్షణచేత బోధింపబడే అర్థం లక్ష్యార్థం. ధ్వని అనేది లక్ష్యార్థంలో అంతర్భవిస్తుంది. వ్యంజనావ్యాపారాన్ని వ్యంగ్యార్థాన్ని వ్యంగ్యవ్యంజక భావాన్ని అంగీకరించవలసిన అవసరం లేదు అనేది రెండవ పక్షం. ఇది భాక్తవాదం. 3. ధ్వని అనేది ఉంది కాని దానిస్వరూపం ఇదమిత్థంగా చెప్పలేము అనేది మూడవ పక్షం. ఇది అనిర్వచీయతావాదం.

ధ్వన్యభావవాదుల మొదటి వికల్పం

बुधैः काव्यतत्त्वविद्भिः, काव्यस्यात्मा ध्वनिरिति संज्ञितः। परम्परया यः समाम्नातपूर्वः सम्यक् आ समन्तात् म्नातः प्रकटितः, तस्य सहृदयजनमनः प्रकाशमानस्यापि अभावमन्ये जगदुः । तदभाववादिनां चामी विकल्पाः सम्भवन्ति । तत्र केचिदाचक्षीरन् – शब्दार्थशरीरं तावत् काव्यम् । तत्र च शब्दगतश्चारुत्वहेतवः अनुप्रासादयः प्रसिद्धा एव । अर्थगताश्चोपमादयः वर्णसंघटनाधर्माश्च ये माधुर्यादयस्तेऽपि प्रतीयन्ते । तदनतिरिक्तवृत्तयोऽपि याः कैश्चिदुपनागरिकाद्याः प्रकाशिताः ता अपि गताः श्रवणगोचरम् । रीतयश्च वैदर्भीप्रभृतयः । तद्व्यतिरिक्तः कोऽयं ध्वनिर्नामेति।

అనువాదం – కావ్యతత్త్వం తెలిసిన పండితులచేత ధ్వని అని పేరుకు ఏది కావ్యాత్మ అని చక్కగా ప్రకటింపబడిందో అటువంటి కావ్యాత్మయైన ధ్వని సహృదయుల మనస్సులలో ప్రకాశించేదే అయినా, అది లేదని కొందఱు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్నారు. ధ్వని లేదనే వారి వికల్పాలు ఇలా ఉండవచ్చు. ధ్వన్యభావవాదులలో కొందఱు ఈ విధంగా చెప్పవచ్చు. శబ్దార్థాలే కావ్యానికి శరీరం. ఆ రెండిటిలో శబ్దాలయందుండే చారుత్వహేతువులైన అనుప్రాసాదులు ప్రసిద్ధములే. అర్థమందుండే చారుత్వహేతువులైన ఉపమాదులూ ప్రసిద్ధములే. వర్ణాల కూర్పునకు సంబంధించిన మాధుర్యాది గుణాలు ఏవైతే ఉన్నాయో అవి కూడా అందఱకూ తెలుస్తూనే ఉన్నాయి. సంఘటనతో సమానవ్యాపారం కల ఉపనాగరికా మొదలయిన ఏ వృత్తులు చెప్పబడ్డాయో అవి కూడా శ్రవణ గోచరాలు అవుతున్నాయి. వైదర్భి మొదలయిన రీతులు కూడ వినబడుతు న్నాయి. వీటికంటె వేఱుగా ఈ ధ్వని అనేది ఏమిటి ?

వివరణ – ధ్వన్యభావవాదులలోని మొదటి అభావవాదుల వాదం ఇలా ఉండవచ్చు. కావ్యానికి శబ్దార్థాలు శరీరం. ఇది అందఱూ అంగీకరించేదే. ఆ శబ్దార్థాలే ధ్వని అని అనడానికి వీలు లేదు. శబ్దార్థాలే ధ్వని అని ధ్వనివాదుల అభిప్రాయమైతే అందులో క్రొత్తగా కనిపెట్టినదేమున్నది? కేవలం శబ్దార్థాలకు ధ్వని అనే క్రొత్త పేరు పెట్టారన్నమాట! దాని వల్ల ఏం ఒరుగుతుంది ? అలా కాదు శబ్దార్థాలకు చారుత్వాన్ని కల్గించేది ధ్వని అంటారా? అదీ అనడానికీ వీలులేదు. ఎందుకంటే చారుత్వం స్వరూపమాత్ర నిష్ఠము, సంఘటనాశ్రితమూ అని రెండువిధాలు. వాటిలో శబ్దస్వరూప సౌందర్యం శబ్దాలంకారాలవల్ల, అర్థస్వరూపసౌందర్యం అర్థాలంకారాలవల్ల కలుగుతున్నాయి. శబ్దాలకు సంఘటనాశ్రితసౌందర్యం శబ్దగుణాలవల్ల కలుగుతుంది. అర్థాలకు సంఘటనాశ్రితసౌందర్యం అర్థగుణాలవల్ల కలుగు తుంది. ఈవిధంగా శబ్దానికికాని అర్థానికికాని సౌందర్యాన్ని సంపాదించేవి గుణాలంకారాలే కాని ధ్వని కాదు కదా. అందువల్ల గుణాలంకారాలకంటె భిన్నమైన ధ్వని అనేది లేదు. ఒక వేళ గుణాలంకారాలకంటె భిన్నమైన ధ్వని ఉంది అని గట్టిగా వాదిస్తే ఒప్పుకుంటాం. కాని అది చారుత్వహేతువు కాదు. ఎందుకంటే ఏదేది గుణాలంకారలకంటే భిన్నమో అదల్లా చారుత్వహేతువు కాదు అనేది నియమం. ధ్వని అనేది గుణాలంకారములకంటె వేరు అంటున్నావు. అంటే అది చారుత్వహేతువు కాదు అని సిద్ధించినట్లే కదా.

ధ్వన్యభావవాది పైన చెప్పిన "ఏదేది గుణాలంకారాలకంటే భిన్నమో అదల్లా చారుత్వహేతువు కాదు" అనే నియమం నిలిచేది కాదు. ఎందుకంటే వృత్తులు రీతులు వున్నాయి. అవి గుణాలంకారాలకంటే భిన్నములు. చారుత్వ హేతువులు కదా అదేవిధంగా మా ధ్వనికూడా గుణాలంకారభిన్నమూ చారుత్వహేతువూ అవడానికి అభ్యంతరమేమిటి అంటారేమో, అలా కాదు, పైనచెప్పిన నియమం సరియైనదే. వృత్తులు రీతులు గుణాలంకారాల్లో అతర్భవించేవే కాని వేఱు కాదు.

వృత్తులు అనుప్రాసరూపమైన శబ్దాలంకారాలకంటె వేఱు కాదు. రౌద్రాదులలో దీప్తమైన విభావాదుల్ని వర్ణించడానికి ఉపయోగించే పరుష వర్ణాలతో కూడిన అనుప్రాసనే నాగరికవృత్తి లేదా పరుషవృత్తి అంటారు. శృంగారాదులలో మధురమైన విషయాలను వర్ణించడానికుపయోగించే లలితవర్ణాలతో కూడిన అనుప్రాసనే ఉపనాగరిక లేదా లలిత అంటారు. మధ్యమవిషయాలను వర్ణించడానికుపయోగించే కోమలమూ కాకుండగా పరుషమూ కాకుండగా ఉండే అనుప్రాసనే గ్రామ్యవృత్తి లేదా కోమల అంటారు.

రీతులు గుణాలకంటె వేఱు కాదు. మాధుర్యాదిగుణాలు దీప్తవర్ణనీయవిషయంలో సంఘాతంగా ఏర్పడినపుడు గౌడరీతి అని, లలితవర్ణనీయవిషయంలో సంఘాతంగా ఏర్పడినపుడు వైదర్భరీతి అని మధ్యమవర్ణనీయవిషయంలో సంఘాతంగా ఏర్పడినపుడు పాంచాలరీతి అని అనబడుతున్నాయి. ఈ విధంగా వృత్తులు రీతులు గుణాలంకారాలకంటే వేఱుకాదు. అందువల్ల గుణాలంకారములకంటే భిన్నమైనదేదీ చారుత్వ హేతువు కాదు అనే నియమం సరియైనదే.

ధ్వన్యభావ వాదుల రెండవ వికల్పం

अन्ये ब्रूयुः – नास्त्येव ध्वनिः । प्रसिद्धप्रस्थानव्यतिरेकिणः काव्य प्रकारस्य काव्यत्वहानेः, सहृदयहृदयाह्लादि शब्दार्थमयत्वमेव काव्यलक्षणम् न चोक्त प्रस्थानव्यतिरेकिणो मार्गस्य तत्सम्भवति । न च तत्समयान्तः पातिनः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सहृदयान् कांश्चित्परिकल्प्य तत्प्रसिद्धया ध्वनौ काव्यव्यपदेशः प्रवर्तितोऽपि सकलविद्वन्मनोग्राहितामवलम्बते ।

అనువాదం – మఱికొందఱు ఈ విధంగా చెప్పవచ్చు. ధ్వని అనేది లేనేలేదు. ప్రసిద్ధమైన మార్గానికి విరుద్ధంగా ఏదైనా ఒక కావ్యప్రకారాన్ని గూర్చి చెప్పినా దానికి కావ్యత్వమే ఉండదు. సహృదయుల హృదయాలను ఆహ్లాదపఱిచే శబ్దార్థాలే కావ్యం. ఈ చెప్పిన ప్రస్థానం కంటే భిన్నమైన మార్గానికి కావ్యత్వం సంభవింపదు. అది కూడా కావ్యమే అనే పక్షానికి చెందిన సహృదయులను కొద్దిమందిని కల్పించుకుని ఆ ప్రసిద్ధిని బట్టి ధ్వనియందు కావ్యమనే పేరును ప్రవర్తింపచేసినా అది సకలవిద్వాంసుల మనస్సును ఆకట్టుకోదు.

వివరణ –ఇది రెండవ అభావవాదం, దీని స్వరూపం ఇలా ఉండ వచ్చు–వాఙ్మయం వేద, పురాణ, శాస్త్ర, కావ్యరూపాలతో అనేక విధాలుగా ఉంది. ప్రతివాఙ్మయానికి ఒక లక్షణం ఉంది. గుణాలంకారములతోకూడిన శబ్దార్థములే కావ్యం అనేది కావ్య వాఙ్మయానికి ప్రసిద్ధమైన లక్షణం. ఆ లక్షణం పట్టనిది కావ్యం కాదు. నువ్వు చెప్పే ధ్వని అనేది శబ్దమూ కాదు, అర్థమూ కాదు గుణాలంకారాలలోనూ చేరదు. అందువల్ల అది కావ్యం కాని కావ్యానికి సంబంధించినది కాని కానే కాదు. ఇంక నువ్వేమనాలి? మా పక్షంవాళ్ళందఱూ ధ్వనిని కావ్యమని అంటున్నారు కదా అందువల్ల ధ్వని కావ్యమే అనాలి. ప్రసిద్ధమార్గానికి భిన్నంగా ఉన్నదానిని కావ్యమని మీ పక్షం వారన్నంత మాత్రం చేత అది కావ్యమని సకల సహృదయులు అంగీకరింపరు.

ధ్వన్యభావ వాదుల మూడవ వికల్పం

पुनरपरे तस्य अभावम् अन्यथा कथयेयुः – न सम्भवत्येव ध्वनिर्नाम कश्चित् । कामनीयकमनतिवर्तमानस्य तस्योक्तिष्वेव चारुत्व हेतुष्वन्तर्भावात् । तेषामन्यतमस्यैव वा अपूर्वसमाख्यामात्रकरणे यत्किञ्चन कथनं स्यात् ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

किञ्च वाग्विकल्पानामानन्त्यात् सम्भवत्यपि वा कस्मिंश्चित् काव्य लक्षणविधायिभिः प्रसिद्धैरप्रदर्शिते प्रकारलेशे ध्वनिर्ध्वनिरिति यदेतदलोक सहृदयत्वभावनामुकुलितलोचनैः नृत्यते तत्र हेतुं न विद्मः । सहस्त्रशो हि महात्मभिरन्यैरलङ्कारप्रकाराः प्रकाशिताः प्रकाश्यन्ते च । न च तेषामेषा दशा श्रूयते । तस्मात् प्रवादमात्रं ध्वनिः। न त्वस्य क्षोदक्षमं तत्त्वं किंचिदपि प्रकाशयितुं शक्यम्।

అనువాదం - మఱికొందరు ధ్వన్యభావవాదాన్ని మఱో విధంగా చెప్పవచ్చు - ధ్వని అనేది ఏదీ లేనే లేదు. ఎందుకంటే ధ్వని అనేది ఉంటే అది కావ్యానికి సౌందర్యాన్ని కలిగించేది అయ్యుండాలి. అయినపుడు అది సౌందర్య హేతువులైన గుణాలంకారాలలో అంతర్భవించి పోతుంది. గుణాలంకారా లలో ఏదో ఒకదానిని తీసుకుని దానికే ధ్వని అని పేరు పెడితే అంత మాత్రం చేత ఏమి చెప్పినట్లు అవుతుంది? అని.

అంతేకాదు. వాగ్వికల్పాలు అనంతాలు. ప్రసిద్ధులైన కావ్యలక్షణ విధాయకులు చెప్పని ఒక వాగ్వికల్పం ఏదైనా ఉండవచ్చు. దానిని తీసుకుని ధ్వని ధ్వని అంటూ లేని సహృదయత్వాన్ని తెచ్చిపెట్టుకుని నృత్యం చెయ్యడం ఎందుకో మాకు తెలియటంలేదు. అనేక మహాత్ములచేత అనేకాలంకార ప్రకారాలు ప్రకటింపబడ్డాయి. ప్రకటింపబడుతున్నాయి కూడా. వాళ్ళెవరూ ఇంత హడావుడి చెయ్యటం లేదు. అందువల్ల ధ్వని అనేది కల్పన మాత్రమే. విమర్శచేస్తే నిలబడే విధంగా ధ్వని యదార్థస్వరూపం ఇది అని చెప్పడానికి శక్యం కాదు.

వివరణ - ఇది మూడవ అభావవాదం ధ్వనివాదులు ధ్వని కావ్యసౌందర్య హేతువు అనే చెప్తారు కదా. అటువంటపుడు అది గుణాలంకారాలలో అంతర్భవిస్తుంది. అవును గుణాలంకారాలలో అంతర్భవిస్తుంది. గుణాలంకా- రాలలో ఒకదానికి మేము క్రొత్తగా ధ్వని అని పేరు పెట్టాము. అంటే క్రొత్త పేరు పెట్టినంతమాత్రం చేత క్రొత్తగా దేనినైనా చెప్పినట్లవుతుందా.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాగ్వికల్పాలు అనంతములుగా ఉంటాయి. పూర్వాలంకారికులు చెప్పని ఒకానొక అలంకారాన్నో గుణాన్నో నువ్వు కనుపెట్టి ఉండవచ్చు. అంతమాత్రం చేత అదేదో అద్భుతమైన పరిశోధన, అదే అలంకారశాస్త్ర సర్వస్వమూ అన్నట్లుగా ధ్వని ధ్వని అంటూ తెచ్చిపెట్టుకున్న సహృదయత్వం తో కన్నులు మూసుకుని నృత్యం చెయ్యడం ఎందుకో మాకు తెలియటం లేదు. ఎంతోమంది క్రొత్త క్రొత్త అలంకారాల్ని కనుగొనలేదా? ఇపుడు కనుగొనుట లేదా? అంతమాత్రంచేత వాళ్ళెవరూ ధ్వనివాదులు చేసినంత హడావుడి చెయ్యటం లేదు. అందువల్ల మేము చెప్పేదేమంటే ధ్వని అనేది వట్టిలేనిపోని కల్పన. గట్టిగా నిలదీస్తే నిలబడే తత్త్వం ఏమీ దానికి లేదు.

ధ్వని అనేది లేదు అని చెప్పే ధ్వన్యభావవాదాలు మూడు - (1) కావ్యం అంటే లోకంలోను శాస్త్రంలోను ఉపయోగించే శబ్దార్థాలకంటె భిన్నమయిన సుందరమయిన శబ్దార్థాలే. వాటికి సౌందర్యాన్ని కల్పించేవి శబ్దాలంకారాలు, శబ్దగుణాలు, అర్థాలంకారాలు. అర్థగుణాలే. వీటినన్నింటిని మేం పరిగణించాము. మేము పరిగణించనదీ వీటికంటె భిన్నమయినదీ అయిన కావ్యశోభా హేతువు మఱొకటి ఏదీ లేదు. అనేది మొదటి అభావవాదం. (2) మాచేత పరిగణింపబడనిదేదైనా ఉంటే అది శోభాహేతువే కాదు. అనేది రెండో అభావవాదం. (3) అది శోభాహేతువే అయితే మేం చెప్పిన గుణాలలోనో అలంకారాలలోనో అంతర్గతం అయిపోతుంది. దానికి క్రొత్తపేరు పెట్టడం అదేమంత పాండిత్యం. ఆవిధంగా కాక చెప్పిన గుణాలంకారాల్లో అంతర్భవించని ఒక క్రొత్త గుణాన్నో, అలంకారాన్నో కనుగొని దానికే ధ్వని అని పేరు పెట్టినా అంతమాత్రం చేత అది గుణమో అలంకారమో కాకపోదు కదా ! అయినా క్రొత్త గుణాన్నో క్రొత్త అలంకారాన్నో కనుక్కోవడం అదేమంత పెద్ద విషయం కాదే. భరతముని యమకోపమలు రెండింటిని అలంకారాలుగా గ్రహిస్తే తరువాతివారు వాటినే విస్తరించి చెప్పారు. అదెటువంటిదంటే **కర్మణ్యణ్** సూత్రానికి ఉన్న **కుమ్భకారః** అనే ఉదాహరణం చూచి అటువంటి మరికొన్ని **నగరకారః** ఇత్యాది ఉదాహరణల్ని చూపించడంలాంటిదే. అదేమంత ఘనకార్యం? ధ్వని విషయంలోనూ అంతే అనేది మూడవ అభావవాదం.

तथा चान्येन कृत एवात्र श्लोकः –

यस्मिन्नस्ति न वस्तु किञ्चन मनः प्रह्लादि सालङ्कृति
व्युत्पन्नैरचितं न चैव वचनैर्वक्रोक्तिशून्यं च यत् ।
काव्यं तद् ध्वनिना समन्वितमिति प्रीत्या प्रशंसञ्जडो
नो विद्मोऽभिदधाति किं सुकृतिना पृष्टः स्वरूपं ध्वनेः ॥

అనువాదం : ఈ విషయాన్నే చెప్తూ ఒకరొక శ్లోకం వ్రాశారు.

ఏ కావ్యంలో మనస్సుకి ఆహ్లాదాన్ని కలిగించేది కాని, అలంకారాలతో కూడినదికాని అయిన వస్తువు లేదో, ఏది వ్యాకరణ సమ్మతాలూ శోభావంతములూ అయిన మాటలచేత కూర్చబడలేదో ఏది వక్రోక్తులు లేనిదో అటువంటి కావ్యాన్ని ధ్వనితో కూడినది అని ప్రీతితో ప్రశంసించే జడుడు, బుద్ధిమంతుడెవడైనా ఏదీ ! ధ్వనిస్వరూపం ఏమిటో చెప్పు అని అడిగితే ఏం చెప్పగలడో మాకు తెలియదు.

వివరణ – ధ్వనిని ఎద్దేవా చేస్తూ ధ్వన్యభావవాదాన్ని సమర్థిస్తూ మనోరథుడనే కవి చెప్పిన శ్లోకం ఇది. శ్లోకం తాత్పర్యం ఇది – ధ్వనివాది చెప్పే కావ్యంలో ఓ అందమైన వస్తువు ఉండదు. అలంకారాలుండవు చక్కని శబ్దాల కూర్పుండదు. వక్రోక్తి ఉండదు. ఇవేమీ లేకపోయినా ధ్వని ఉంది అందువల్ల అది ఉత్తమకావ్యం అని మహానందంగా చెప్తున్నాడు. బుద్ధిమంతుడెవడైనా ధ్వనివాదిని నిలదీసి చెప్పు ధ్వని ధ్వని అంటున్నావు ఏమిటి దాని స్వరూపం అని అడిగితే వెల్లిముఖం వెయ్యడం తప్ప ఏం చెప్పగల్గుతాడు? అని.

ధ్వనికారుడు ధ్వన్యభావవాదాలను ఊహించి చెప్పాడు. అందుకే **జగదుః** అని లిట్ ప్రయోగం చేశాడు. లిట్ పరోక్షభూతంలో ప్రయోగిస్తారు. అందుకే సంభావనాయాం= ఊహలో లిఙ్ ప్రయోగించాడు. అందుకే వృత్తిలో **ఆచక్షీరన్ బ్రూయుః కథయేయుః** అని లిఙ్ ప్రయోగాలతో మూడు అభావ వాదాలను వివరించాడు. అయితే ఆ ఊహలు నిరాధారాలు – ఏమాత్రం ఆధారం లేని అభూతకల్పనలు కాదు అనడానికి పై శ్లోకం ఒక ఆధారం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భాక్తవాదం

भाक्तमाहुस्तमन्ये । अन्ये तं ध्वनिसंज्ञितं काव्यात्मानं गुणवृत्तिरित्याहुः । यद्यपि च ध्वनिशब्दसङ्कीर्तनेन काव्यलक्षणविधायिभिर्गुणवृत्तिः अन्यो वा न कश्चित्प्रकारः प्रकाशितः तथापि अमुख्यवृत्त्या काव्येषु व्यवहारं दर्शयता ध्वनिमार्गो मनाक् स्पृष्टोऽपि न लक्षित इति परिकल्प्यैवमुक्तम् - भाक्तमाहुस्तमन्ये इति ।

అనువాదం – మఱికొందరు ధ్వని అనే పేరుగల కావ్యాత్మను గుణవృత్తిగా చెప్తున్నారు. అయితే కావ్యలక్షణవిధాయకులు పేరుపెట్టి ధ్వని గుణవృత్తి అనో మఱొకటనో చెప్పకపోయినా అభిధకంటే భిన్నమయిన మఱొక వ్యాపారం చేత కావ్యాలలో వ్యవహారాన్ని చూపించడంద్వారా వారి చేత ధ్వనిమార్గం కొంచెంగా స్పృశింపబడింది సుమా అనే అభిప్రాయంతో ఆ ధ్వనిని భాక్తమన్నారు అని చెప్పాం.

వివరణ – ప్రాచీనాలంకారికులెవరూ పేరుపెట్టి ధ్వని గుణవృత్తిలో అంతర్భవిస్తుంది అనే రీతిగా సూటిగా చెప్పలేదు. కానివారు అభిధావృత్తి కంటె వేఱుగా గుణవృత్తిని అంగీకరించారు. గుణవృత్తి అంటే అది లక్షణలో ఒక భేదం. గుణవృత్తిని అంగీకరించారంటే ప్రయోజనాన్ని అంగీకరించాలి. ఉదాహరణకు **గౌర్వాహీకః** అను ప్రయోగాన్ని తీసుకుందాం. వాహీకుడు ఎద్దు అనిదానర్థం. వాహీకుడంటే ఒక వ్యక్తిపేరు. లేదా వాహీకదేశీయుడు. వాహీకుడు ఎద్దెలా అవుతాడు? అందువల్ల ఎద్దు అన్నపదానికి ఎద్దు వంటివాడు అని చెప్పాలి. అలా చెప్పే వ్యాపారం గౌణలక్షణ అనబడుతుంది. ఎద్దులో ఉన్న జాడ్యమాంద్యాదులు వాహీకునిలో ఉన్నాయి కనుక ఆ గుణాలను నిమిత్తంగా చేసుకుని ఎద్దుని చెప్పే శబ్దం ఎద్దువంటి వాహీకుణ్ణి చెప్పింది. అందువల్ల ఆ వ్యాపారాన్ని గౌణవృత్తి–గుణవృత్తి–గౌణలక్షణ అంటారు. ఎద్దుకాని వాహీకుణ్ణి ఎద్దు అనే శబ్దంచేత చెప్పడం ఎద్దులో ఉండే గుణాలు వాహీకునిలో ఉన్నట్లు తోచడం కోసం. అదే లక్షణకు ప్రయోజనం. ఆ ప్రయోజనం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యంజనావ్యాపారం చేత బోధింపబడుతుంది. అయితే ప్రాచీనాలంకారికులు లక్షణను అంగీకరించారు. ప్రయోజనాన్ని అంగీకరించేరు.

ప్రయోజనాన్ని అంగీకరించారు అంటే ప్రయోజనం వ్యంజన చేతనే బోధింపబడుతుంది కనుక వ్యంజనను వారంగీకరించినట్లే అయింది. అందువల్ల లక్షణను అంగీకరించినవారు ధ్వనిమార్గాన్ని స్పృశించినట్లే. ధ్వని మార్గాన్ని స్పృశిస్తున్నారని చెప్పడానికే **ఆహుః** అని వర్తమానకాలంలో లట్ ప్రయోగం చేసాడు. **ఆహుః** అంటే చెబుతున్నారు అని అర్థం. అయితే ధ్వనికి లక్షణం వారు చెప్పలేదు.

ఇక్కడ మఱొక విషయం గమనించాలి. ప్రయోజనాన్ని అంగీకరించి దాన్ని బోధించడం కోసం వ్యంజనను అంగీకరించలేదంటే ప్రయోజనం కూడా లక్షణచేతనే బోధింపబడుతుంది. దానికోసం మరో వ్యాపారం అక్కరలేదు అనేది వారి ఉద్దేశ్యం అయ్యుండాలి కదా! ఇదంతా దృష్టిలో పెట్టుకుని "ధ్వని గుణవృత్తిలో అంతర్భవిస్తుంది అని కొందరి మతం" అంటూ ధ్వనికారుడు చెప్పాడు.

భాక్తము - భక్తిద్వారా లభించినది భాక్తము. **భక్తేరాగతో భాక్తః.** భాక్తము అనగా లక్ష్యార్థము. ముందుగా లక్షణావ్యాపారం యొక్క స్వరూపాన్ని ఉదాహరణలో చూస్తే ఈ భాక్తశబ్దం చక్కగా అర్థమవుతుంది. **గంగాయాం ఘోషః** అనేది లక్షణకు ఉదాహరణం. గంగయందు గొల్లపల్లె అని దాని ముఖ్యార్థం గంగలో = నీళ్ళల్లో ఊరు ఉండడం కుదరదు కనుక ముఖ్యార్థం బాధితం. అందువల్ల గంగఒడ్డున గొల్లపల్లె అనే అర్థం చెప్పుకోవాలి. గంగ అనేదానికి గంగ ఒడ్డు అనే అర్థం చెప్పాము. అది లక్ష్యార్థం. గంగాశబ్దం యొక్క వాచ్యార్థమైన గంగకు లక్ష్యార్థమైన-గంగా తీరానికి సంబంధం సామీప్యం, గంగాతీరమందు ఘోషము అని చెప్పవలసిన పుడు గంగాతీరమునందు ఘోషము అని చెప్పకుండగా గంగయందు ఘోషము అని చెప్పడం అంటే గంగాతీరాన్ని గంగాశబ్దం చేత చెప్పడం ఎందుకంటే గంగయందుండే ధర్మాలైన శైత్యపావనత్వాదులు గంగాతీర మందు భాసించడం కోసం. ఇది ప్రయోజనం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇది వ్యంగ్యం. ఆవిధంగా **గంగాయాం ఘోషః** అన్నచోట గంగాశబ్దానికి వాచ్యార్థం గంగ, లక్ష్యార్థం గంగాతీరం వ్యంగ్యార్థం శైత్యపావనత్వాదులు = చల్లదనం, పవిత్రత, వాచ్యార్థాన్ని బోధించే వ్యాపారాన్ని అభిధ అని, లక్ష్యార్థాన్ని బోధించే వ్యాపారాన్ని లక్షణ అని, వ్యంగ్యార్థాన్ని బోధించే వ్యాపారాన్ని వ్యంజన అని అంటారు.

లక్షణచేత అర్థాన్ని బోధించాలి అంటే ముఖ్యార్థానికి బాధ ఉండాలి. ముఖ్యార్థానికి లక్ష్యార్థానికి సంబంధం ఉండాలి. ప్రయోజనం ఉండాలి. ముఖ్యార్థబాధ, ముఖ్యార్థ లక్ష్యార్థ సంబంధము, ప్రయోజనము అనే ఈ మూడు లక్షణాబీజములు అనబడతాయి. ఈ లక్షణ ప్రయోజనలక్షణ. ఇది శుద్ధలక్షణ అని గౌణలక్షణ అని రెండు రకాలు. వాచ్యార్థలక్ష్యార్థాలకు సంబంధం సాదృశ్యమయితే గౌణలక్షణ; సాదృశ్యేతరసంబంధం అయితే శుద్ధలక్షణ. గౌణలక్షణకుదాహరణ **గౌర్వాహీకః**, శుద్ధలక్షణ–కుదాహరణం **గంగాయాం ఘోషః**. భక్తివలన వచ్చినది భాక్తము. భక్తి అంటే నాలుగు అర్థాలున్నాయి.

1. **భజ్యతే సేవ్యతే ఇతి భక్తిః** – సేవింపబడేది కనుక భక్తి. లక్ష్యార్థము తన బోధకోసం ముఖ్యార్థంతో తనకున్న సామీప్యాది సంబంధాన్ని అపేక్షిస్తుంది కనుక ముఖ్యార్థలక్ష్యార్థములసంబంధం అయిన సామీప్యాదులు భక్తి అనబడతాయి. వాటిని నిమిత్తంగా చేసుకుని వచ్చిన అర్థం లక్ష్యార్థం అందువల్ల అది భాక్తము.

2. భక్తి – భంగో భక్తిః – భంగము అనగా బాధయే భక్తి. ముఖ్యార్థభంగము= ముఖ్యార్థబాధయే భక్తి – దానిని నిమిత్తంగా చేసుకుని వచ్చిన అర్థం కనుక లక్ష్యార్థం భాక్తమనబడుతోంది.

3. భక్తి – అంటే శ్రద్ధాతిశయము. ప్రయోజనమందలి శ్రద్ధాతిశయము చేతనే లాక్షణికశబ్దాన్ని ఆశ్రయిస్తాము. ఆ విధమైన శ్రద్ధాతిశయం వలన వచ్చిన అర్థం కనుక లక్ష్యార్థం భాక్తమనడుతోంది. ఈ విధంగా భక్తి అనేదానికి ముఖ్యార్థబాధ, ముఖ్యార్థ లక్ష్యార్థసంబంధము – ప్రయోజనము అనే అర్థాలు వచ్చాయి. మఱొక అర్థం కూడా ఉంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

4. భక్తి – భక్తి అంటే భాగము. సింహమనేపదం శౌర్యాద్యనేకగుణాలు కలిగిన సింహాన్ని బోధిస్తుంది. ఆ గుణాలలో శౌర్యాదులొక భాగం. అవి మాణవకుని యందున్నాయి. వాటిని నిమిత్తంగా చేసుకుని **సింహోమాణవకః** అన్నచోట సింహమనే పదం మాణవకుణ్ణి బోధిస్తుంది. అందువల్ల అక్కడ మాణవకుడు లక్ష్యార్థం, అంటే భాక్తము.

అనిర్వచనీయతావాదం

केचित्पुनः लक्षणकरणशालीनबुद्धयो ध्वनेस्तत्त्वं गिरामगोचरं सहृदयसंवेद्यमेव समाख्यातवन्तः। तेनैवंविधासु विमतिषु स्थितासु सहृदयमनः प्रीतये तत्स्वरूपं ब्रूमः ।

అనువాదం – లక్షణం చెప్పడానికి తగిన బుద్ధికౌశలం లేనివారు "ధ్వనితత్త్వం మాటలకందనిది సహృదయులు తమహృదయాల చేత మాత్రమే తెలుసు కోగలిగినది" అని అన్నారు. ఈ విధంగా ధ్వనివిషయంలో ఇన్ని అభిప్రాయ భేదాలున్న కారణంగా సహృదయులమనస్సులకు ఆనందం కల్గించడంకోసం ఆ ధ్వనిస్వరూపాన్ని చెప్తున్నాము.

వివరణ – ధ్వనికి లక్షణం చెప్పడానికి తగినంత బుద్ధి పాటవం లేని కొందఱయితే – ధ్వనితత్త్వం మాటలతో చెప్పడానికి శక్యమయినది కాదు. దానిని కేవలమూ సహృదయులు తమ హృదయాలచేత మాత్రమే తెలుసుకో గలుగుతారని చెపుతున్నారు. ఇలా చెప్పేవారు అనిర్వచనీయతావాదులు.

ఈ విధంగా ధ్వనివిషయంలో అభావవాదాలు మూడు, భాక్తవాదము, అనిర్వచనీయతావాదము అని మఱొక రెండు–వాదాలు; మొత్తం అయిదు విధాలయిన అభిప్రాయభేదాలున్నాయి. వీరిలో అభావ వాదులు ఉన్నదానిని లేదని చెప్పారు కనుక పూర్తిగా తప్పుత్రోవలో ఉన్నవారు. రెండవవారయిన భాక్తవాదులు అభావవాదుల కంటే మెఱుగు. ధ్వనిని గూర్చి వారికి తెలుసు. అయినా అభిధ, లక్షణ అనే వ్యాపారాలకంటే వేఱుగా వ్యంజన అనే వ్యాపారం ఉన్నదో లేదో అనే సందేహం చేత వ్యంజనవలన జరగవలసిన ప్రయోజనం లక్షణవలననే జరుగుతుందని అనుకున్నారు. ఇక మూడవవారు ధ్వని ఉందని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కచ్చితంగా అంగీకరించారు. అయితే లక్షణం చెప్పలేము అన్నారు. వీరు మిగిలిన ఇద్దరికంటే ధ్వనికి అనుకూలురు. ఇన్ని విధాల అభిప్రాయభేదాలున్నాయి కనుక సహృదయులకానందం కలిగించడం కోసం ధ్వనిస్వరూపం చెపుతున్నాము.

ధ్వనిస్వరూప వివేచనం

तस्य हि ध्वनेः स्वरूपं सकलसत्कविकाव्योपनिषद्भूतम् अतिरमणीयम्। अणीयसीभिरपि चिरन्तनकाव्यलक्षणाविधायिनां बुद्धिभिरनुन्मीलितपूर्वम्। अथ च रामायणमहाभारतप्रभृतिनि लक्ष्ये सर्वत्र प्रसिद्धव्यवहारं लक्षयतां सहृदयानामानन्दो मनसि लभतां प्रतिष्ठामिति प्रकाश्यते।

అనువాదం – ఆ ధ్వనియొక్క స్వరూపం సత్కవులందరి కావ్యాలలోని రహస్యం. అతిరమణీయం. ప్రాచీనాలంకారికులయొక్క సూక్ష్మబుద్ధుల చేత కూడ ప్రకటింపబడనిది. రామాయణ మహాభారతాది గ్రంథాలలో అంతట ప్రసిద్ధమైనది. అట్టి ధ్వనిస్వరూపాన్ని గుర్తించిన సహృదయుల మనస్సులో ఆనన్దము ప్రతిష్ఠను పొందాలని ధ్వనిస్వరూపాన్ని ప్రకాశింప చేస్తున్నాము.

వివరణ – మహాకవుల కావ్యాలలో సారరూపమైనది ఆ ధ్వనియే. అది పరమరమణీయమైనది. ప్రాచీనాలంకారికుల పదునైన బుద్ధులు కూడా దానిని ప్రకాశింపచేయలేదు. రామాయణమహాభారతాదులలో ఆ ధ్వని ప్రసిద్ధమే. ఆ ధ్వనిస్వరూపాన్ని గుర్తించిన సహృదయులకు ప్రీతికలగడం కోసం ధ్వనిస్వరూపాన్ని చెపుతున్నాం. మూలంలో **ఆనందః** అనేదానికి ఆనందవర్ధనుడని కూడా అర్థం. ధ్వనిస్వరూపనిరూపణం వలన ఆనంద వర్ధనుడు అందరి హృదయాలలోను కలకాలం నిలిచిపోతాడు అనే అర్థం కూడా వస్తుంది.

సహృదయులంటే "**యేషాం కావ్యానుశీలనాభ్యాసవశాద్విశదీభూతే మనోముకురే వర్ణనీయతన్మయీ భవనయోగ్యతా స్వహృదయసంవాదభాజః**

సహృదయాః"అని లోచనం. ఎవరి మనస్సనే అద్దం నిరంతరం కావ్యాలను పరిశీలించడం వలన కావ్యాలలో వర్ణింపబడే నాయకాదులతో తాదాత్మ్యం చెందడానికి యోగ్యమవుతుందో అటువంటి హృదయసంవాదం కలవారు సహృదయులు.

సహృదయాశబ్దానికి **హృదయేన సహ వర్తనే ఇతి సహృదయాః** హృదయం కలవారు అని, **సమానం హృదయం యేషాం తే సహృదయాః** సమానమైన హృదయం కలవారు. అని అర్థం. తమహృదయాలలో ఇతరుల హృదయాలతో సంవాదం పొందేవారు అని భావం. సంవాదం అంటే ఒకే విధమైన ఆలోచన రుచి మొదలైనవి కలిగి ఉండడం. ఈ సంవాదం ఉన్నపుడే కవి వర్ణించినదానిని పఠిత ఆస్వాదించకలడు.

ధ్వనికి భూమిక

तत्र ध्वनेरेव लक्षयितुमारब्धस्य भूमिकां रचयितुमिदमुच्यते –

कारिका-: **योऽर्थः सहृदयश्लाघ्यः काव्यात्मेति व्यवस्थितः ।**
वाच्यप्रतीयमानाख्यौ तस्य भेदावुभौ स्मृतौ ॥2॥

काव्यस्य हि ललितोचितसन्निवेशचारुणः शरीरस्येवात्मा साररूपतया स्थितः सहृदयश्लाघ्यो योऽर्थस्तस्य वाच्यः प्रतीयमानश्चेति द्वौ भेदौ ।

అనువాదం – లక్షణం చెప్పవలసిన ధ్వనికి సంబంధించిన భూమికను నిర్మించడానికి ఇది చెప్పబడుతోంది.

సహృదయులు శ్లాఘించదగిన ఏ అర్థం కావ్యాత్మ అని నిర్ణయింప బడిందో ఆ అర్థమునకు వాచ్యం. ప్రతీయమానం అని రెండు భేదాలున్నాయి.

లలితంగానూ ఉచితంగానూ ఉన్న కూర్పుచేత సుందరమయిన కావ్యానికి శరీరానికి ఆత్మవలె సారరూపమై సహృదయులచేత శ్లాఘించబడే ఏ అర్థం ఉందో దానికి వాచ్యార్థం, ప్రతీయమానార్థం అని రెండు భేదాలున్నాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – గృహాదులను నిర్మాణం చెయ్యడానికి ముందు పునాదిని నిర్మిస్తారు. అట్లే ధ్వనికి లక్షణం చెప్పబోతూ ధ్వనిసౌధానికి పునాదిగా వాచ్యార్థాన్ని గురించి చెప్పాడు. అందువలన ధ్వనిని గురించి చెపుతాం అని ప్రతిజ్ఞ చేసి కారికలో వాచ్యార్థాన్ని గురించి చెపుతున్నాడేమిటి? అని సంశయించనక్కర లేదు. ఇక్కడ మరో అంశం ఏమంటే- ధ్వని అంటే ప్రతీయమానార్థము. అదే కావ్యాత్మ. అదే సహృదయశ్లాఘ్యము. అదే కావ్యసారము అయినపుడు కారికలో సహృదయశ్లాఘ్యము కావ్యాత్మ అయిన అర్థం ఏది ఉందో అది వాచ్యం ప్రతీయమానం అని రెండు విధాలని చెప్పడం ద్వారా వాచ్యార్థం కూడా కావ్యాత్మ అని చెప్పడం అసంగతం కదా అని అనుకోనక్కరలేదు. ఇక్కడ ధ్వనికారుని తాత్పర్యం ఇది.

అవివేకులు కావ్యార్థాన్ని ఒకే అర్థంగా గ్రహిస్తున్నారు. అంటే వాచ్యార్థాన్ని ప్రతీయమానార్థాన్ని వేరువేరుగా గ్రహించక అంతరర్థాన్ని వాచ్యర్థంగానే గ్రహిస్తున్నారు. ప్రతీయమానార్థం వల్ల కలిగిన అందాన్ని బట్టి ప్రతీయమానార్థం కావ్యాత్మ అని తెలుసుకోవలసిఉండగా వేరుగా ప్రతీయమానార్థం వారికి తెలియదు కనుక మొత్తం అర్థం కావ్యాత్మ అని సహృదయశ్లాఘ్యమని భ్రమపడుతున్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని మీరు సహృదయశ్లాఘ్యం అనడం చేత కావ్యాత్మ అని ఏ అర్థాన్ని అనుకుంటున్నారో అది ఒక అర్థం కాదు. అక్కడ రెండు అర్థాలున్నాయి సుమా వాచ్యమూ ప్రతీయమానమూ అని చెప్పి విశ్లేషణ చేసి తరువాత ప్రతీయమానార్థమే కావ్యాత్మసుమా అని చెప్తాడు.

कारिका-: तत्र वाच्यः प्रसिद्धो यः प्रकारैरुपमादिभिः ।
बहुधा व्याकृतः सोऽन्यैः काव्यलक्ष्मविधायिभिः ॥2॥

ततो नेह प्रतन्यते ।
केवलमनूद्यते पुनर्यथायोगम् इति।

అనువాదం–ఆ రెండు అర్థాలలోనూ ప్రసిద్ధమైన వాచ్యార్థం ఇతర కావ్యలక్షణకారులచేత ఉపమమొదలయిన అలంకారాలుగా అనేక విధాలుగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విశదీకరింపబడింది. అందువల్ల వాచ్యార్థం ఇక్కడ ప్రపంచీకరింపబడదు. ఉపయోగాన్ని బట్టి అనువాదం చెయ్యబడుతుంది?

వాచ్యార్థం కంటే వేఱుగా ప్రతీయమానార్థం ఉందని చెప్తున్నాడు

कारिका-:प्रतीयमानं पुनरन्यदेव वस्त्वस्ति वाणीषु महाकवीनाम् ।
यत्तत्प्रसिद्धावयवातिरिक्तं विभाति लावण्यमिवाङ्गनासु ॥4॥

प्रतीयमानं पुनरन्यदेव वाच्याद्वस्त्वस्ति वाणीषु महाकवीनाम् । यत्तत्सहृदयसुप्रसिद्धं प्रसिद्धेभ्योऽलंकृतेभ्यः प्रतीतेभ्यो वा अवयवेभ्यो व्यतिरिक्तत्वेन प्रकाशते लावण्यमिवाङ्गनासु। यथाह्यङ्गनासु लावण्यं पृथक् निर्वर्ण्यमानं निखिलावयव्यतिरेकि किमप्यन्यदेव सहृदयलोचनामृतं तत्त्वान्तरं तद्वदेव सोऽर्थः ।

అనువాదం – స్త్రీలయందు ప్రసిద్ధావయవములకంటె వేరుగా ప్రకాశించే లావణ్యమువలె మహాకవుల వాక్కులలో వాచ్యంకంటే వేరయిన ప్రతీయ మానార్థం ఒకటుంది. సహృదయులకు, ప్రసిద్ధమైన అప్రతీయమానము అలంకరింపబడిన లేదా స్పష్టముగా తెలియబడే అవయవాలకంటె వేరుగా ప్రకాశించే అంగనలయందలి లావణ్యము వంటిది. ఏవిధంగా అంగనల యందు వేరుగాకనబడుతున్నదీ ఇతరావయవములకంటె వేరైనదీ సహృదయ లోచనములకు అమృతమూ అయిన లావణ్యమనే తత్త్వవిశేషం ఉన్నదో అటువంటిదే ప్రతీయమానార్థం.

వివరణ – స్త్రీల శరీరంలో లావణ్యమనే ఒక ధర్మం ఉంటుంది. అది అవయవాలకంటె వేరు. అవయవాల కూర్పువల్ల వ్యక్తమయ్యేది. అదే సౌందర్య సారము. అది కేవలము సహృదయలోచనైకగోచరం. అదే విధంగా మహా కవుల కావ్యాలలో ప్రతీయమానార్థం ఒకటుంది. అది వాచ్యాద్యర్థాల కంటె వేరు. అది కావ్యసారం. సహృదయహృదయైకవేద్యం. లావణ్యం ఏ విధంగా మాటలతో వర్ణించడానికి శక్యంకానిదో అదేవిధంగా ప్రతీయమానార్థం కూడా మాటలతో వర్ణించడానికి శక్యంకానిది. అవయవ సంస్థానమూ లావణ్యమూ ఒకటే అని

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

భ్రాంతి పడడానికవకాశం ఉన్నట్లుగా వాచ్యార్థమూ ప్రతీయమానా ర్థము ఒకటే అని భ్రాంతి పడడానికి అవకాశం ఉంది. అయినా అవి వేరే.

ప్రతీయమానార్థం ఎన్ని విధాలో చెప్పి వస్తురూపప్రతీయమానార్థం వాచ్యం కంటె వేరని సోదాహరణంగా చెప్తున్నాడు.

स ह्यर्थो वाच्यसामर्थ्याक्षिप्तं वस्तुमात्रम्। अलङ्काररसादयश्चेत्यनेकप्रभेद प्रभिन्नः दर्शयिष्यते । सर्वेषु च तेषु प्रकारेषु वाच्यादन्यत्वम् । तथा ह्याद्यस्तावत्प्रभेदो वाच्याद् दूरं विभेदवान् । स हि कदाचित् वाच्ये विधिरूपे प्रतिषेधरूपः । यथा –

{भम धम्मिअ वीत्सथो स सुणओ अज्ज मारिओ देण ।
गोलाणइकच्छकुडङ्गवासिणा दरिअसीहेण }

भ्रम धार्मिक विश्रब्धः सः शुनकोऽद्य मारितस्तेन ।
गोदावरीनदीकूललतागहनवासिना दृप्तसिंहेन ।।

అనువాదం- ఆ అర్థం వాచ్యార్థసామర్థ్యం చేత ఊహింపబడే వస్తువు అని అలంకారరసాదులనే అనేక భేదాలు కలిగినదిగా చెప్పబడబోతుంది. ఆ అన్ని భేదాలలోనూ అది వాచ్యం కంటే భిన్నమే. అది ఎలా అంటే- వాటిలో మొదటి భేదం వాచ్యంకంటే అత్యంతమూ వేరు. ఒకప్పుడు వాచ్యం విధిరూపం కాగా వ్యంగ్యం ప్రతిషేధరూపం అవుతుంది. ఎలా అంటే –

వివరణ – వ్యంగ్యార్థం వస్తువనీ అలంకారమనీ రసమనీ మూడు విధాలు. రసమూ అలంకారమూ కాని దానిని వస్తువని అంటారు. ఈ మూడు భేదాలలోనూ కూడ వ్యంగ్యార్థం వాచ్యార్థం కంటే వేరుగానే ఉంటుంది. ఈ మూడింటిలోనూ మొదటిదైన వస్తురూపం వ్యంగ్యము వాచ్యంకంటె అత్యంతమూ భిన్నము. ఒక్కొకచోట వాచ్యార్థం విధిరూపంగా 'చేయుము' అనే రీతిగా ఉంటే వ్యంగ్యార్థము నిషేధరూపంగా చేయకుము అన్నట్లుగా ఉంటుంది. దానికొక ఉదాహరణ భ్రమ ధార్మిక అనేది. ఈ శ్లోకం గాథాసప్తశతిలోనిది – ఈ మాటలు పలికినది ఒక స్వైరిణి. ఆమె గోదావరీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తీరంలోని లతాగృహాలలో తన ప్రియుణ్ణి కలుస్తూ ఉంటుంది. అక్కడకు నిత్యము ఒక ధార్మికుడు వస్తూ ఉంటాడు. అతడాలతల పూవులను చిగుళ్ళనూ కోసేస్తూ ఉంటాడు. అది ప్రేయసీ ప్రియుల చాటుతనానికి ఇబ్బంది. అతని రాక ఆమె స్వేచ్ఛకాటంకం. ఏదోవిధంగా అతనిని అక్కడకు రాకుండగా చేయాలి. అందుకోసం అంటోంది.

భావం. ఓ ధార్మికుడా ! విశ్వాసం కలవాడవై తిరుగు. ఆకుక్క గోదావరీనదీ తీరంలోని పొదలలో నివసించే గర్వించిన సింహంచేత చంపబడింది. తిరుగుము అనేది వాచ్యార్థం. తిరగకుము అనే నిషేధం వ్యంగ్యార్థం.

क्वचिद्वाच्ये प्रतिषेधरूपे विधिरूपो यथा –

{अत्ता एत्थ णिमज्जइ एत्थ अहं दिअसअं पलोएहि ।
मा पहिअ रत्ति अन्धअ सेज्जा ए मह णिमज्जहिसि ।।}

श्वश्रूरत्र शेते अथवा निमज्जति अन्नाहं दिवसकं प्रलोकथ ।
भा पथिक रात्र्यन्ध शय्यायामावयोः शयिष्ठाः ।।

అనువాదం – ఒక్కొక్కచోట వాచ్యం ప్రతిషేధరూపంగా ఉంటే వ్యంగ్యం విధిరూపంగా ఉంటుంది. ఎట్లనగా –

వివరణ – ఒక్కొక్కచోట వాచ్యార్థం చేయకుము అనే రీతిగా ప్రతిషేధ రూపంగా ఉంటే వ్యంగ్యం చేయుము అనే విధంగా విధిరూపంగా ఉంటుంది. దానికొక ఉదాహరణం ఇది. భర్త ఊళ్ళోలేని యువతి తనపై మనసు పడుతున్న ఒక బాటసారితో చెప్పిన మాటలు.

భావం – రేచీకటితో బాధపడుతున్న ఓ బాటసారీ ! నా అత్త ఇక్కడ పడి ఉంటుంది. నేను ఇక్కడ ఉంటాను; పగలే చూడు. మాపక్కలపై పడకు.

ఇక్కడ మాప్రక్కలపై పడకు అనేది వాచ్యార్థం. నాపక్కమీద పడు అనేది వ్యంగ్యం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

क्वचिद्वाच्ये विधिरूपेऽनुभयरूपो यथा –

{वच्च मह व्विअ एक्केइ होन्तु णीसासरोइअव्वाइं ।
मा तुज्ज वि तीअ विणा दक्खिण्णहअस्स जाअस्तु ॥}

व्रज ममैवैकस्या भवन्तु निःश्वासरोदितव्यानि ।
मा तवापि तया विना दाक्षिण्यहतस्य जनिषत ॥

అనువాదం – కొన్నిచోట్ల వాచ్యం విధిరూపం వ్యంగ్యం అనుభయ రూపమూ అవుతాయి.

వివరణ – శ్లో.భా సరే వెళ్ళు. ఈ నిట్టూర్పులు ఏడ్పులు నాకొక్కదానికే ఉండనీ, నేను బాధపడతాననే జాలిచేత నాదగ్గరుండడం వలన ఆమె ఎడబాటు నీకు కల్గి దానివలన నీకు నిట్టూర్పులు ఏడ్పులు కలగకుండు గాక.

ఇక్కడ 'వెళ్ళుము' అనే విధివాచ్యం. నీకు మరొకనాయికతో సంబంధం ఉంది. ఆ సంబంధం పొరపాటున జరిగినదేమీ కాదు. ఆమె యందు నీకున్న గాఢానురాగంవల్లనే అది సంభవించింది. ఎందువల్లనంటె నీ ముఖకవళికలు మరోరకంగా ఉన్నాయి. నన్ను ఆమె పేరుతో పిలుస్తున్నావు. పూర్వంలో వలె నాపై నిజంగా ప్రేమ ఉండి కాదు. నువ్వు కచ్చితంగా శఠుడివి, అనే ఖండితనాయిక యొక్క అభిప్రాయం వ్యంగ్యం. ఈ వ్యంగ్యం వెళ్ళుము అనే విధిరూపంలో కాని వెళ్ళవద్దు అనే నిషేధ రూపంలో కాని లేదు కనుక అనుభయరూపం.

क्वचिद्वाच्ये प्रतिषेधरूपेऽनुभयरूपो यथा –

{दे आ पसिअ णिवत्तसु मुहससिजोह्नाविलुत्ततमणिवहे ।
अहिसारिआणं विग्घं करोसि अण्णाणं वि हआसे ॥}

प्रार्थये तावत्प्रसीद निवर्तस्व मुखशशिज्योत्स्नाविलुप्ततमोनिवहे ।
अभिसारिकाणां विघ्नं करोष्यन्यासामपि हताशे प्रार्थये॥

అనువాదం – ఒకొక్కచోట వ్యంగ్యం వాచ్యం కంటె విషయం కలదిగా నిర్ణయింపబడింది.

వివరణ– భావం– ముఖచంద్రుని వెన్నెలచేత తొలగింపబడిన చీకటి కలదానా! నిన్ను ప్రార్థిస్తున్నాను. ప్రసన్నురాలవై వెనక్కు మరలిపో. ఓ హతాశురాలా! ఇతరాభిసారికలకు కూడా అంతరాయం కల్గిస్తున్నావు.

ఒక నాయకుని ఇంటికి నాయిక వచ్చింది. నాయకుడు పొరపాటున ఆమెను మరొక నాయిక పేరు పెట్టి పిలిచాడు. ఆమె అక్కడ నుంచి వెళ్లిపోవడానికి సిద్ధపడింది. ఆమెను నాయకుడు వారిస్తూ పలికిన మాటలివి.

ఇక్కడ నువ్వు వెళ్ళవద్దు అనే నిషేధం వాచ్యం. నువ్వు కేవలం నా ఆనందానికి నీ ఆనందానికి మాత్రమే కాకుండగా ఇతర స్త్రీల ఆనందానికి కూడా భంగం కల్పిస్తున్నావు. దానివల్ల నీకెప్పటికీ కించిత్తు సుఖం కూడా కలగదు. అందుచేత నీ ఆశ వ్యర్థమవుతుంది అనేది వ్యంగ్యం. అది విధి రూపమూ కాదు ప్రతిషేధ రూపమూ కాదు కనుక అనుభయరూపం.

क्वचिद्वाच्याद्विभिन्नविषयत्वेन व्यवस्थापितो यथा –

{कस्स वण होई रोसो दट्ठूण पिआए सव्वणं अहरम् ।
सभमरपउमग्घाइण वारिअवामे सहसु एह्निम् ।।}

कस्य वा न भवति रोषो दृष्ट्वा प्रियायाः सव्रणमधरम् ।
सभ्रमरपद्माघ्राणशीले वारितवामे सहस्वेदानीम् ॥

అనువాదం - ఒక్కొకచోట వ్యంగ్యం వాచ్యంకంటే వేరే విషయం కలదిగా నిర్ణయింపబడింది.

వివరణ - విషయము అంటే ఎవర్ని ఉద్దేశించి చెప్తామో వారు. ఒక్కోచోట వాచ్యార్థం ఒకరిని ఉద్దేశించి చెప్పబడితే వ్యంగ్యార్థం మరొకరిని ఉద్దేశించినది గా ఉంటుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – వ్రణంతో కూడిన ప్రియురాలి పెదవి చూస్తే ఏ ప్రియునికి కోపం రాదు. తుమ్మెదఉన్నతామరపూవును వాసన చూచినదానా ! ఇపుడు సహించు.

ఇది ప్రవాసంనుంచి వచ్చిన భర్తకు నాయిక అధరం పై వ్రణం చూసి కోపం రాగా అనాయిక తప్పేమీ లేదు అని నాయికభర్తకు ఇతరులకూ చెప్పడం కోసం ఆ నాయిక సఖురాలు నాయికతో అన్నమాటలు.

ఇక్కడ వాచ్యార్థం నాయికనుద్దేశించి చెప్పినది. నాయిక తప్పులేదు నాయిక నిరపరాధి సుమా అనే ఒక వ్యంగ్యార్థము ఆ నాయికయొక్క భర్తనుద్దేశించినది. ఈ పర్యాయం ఏదో విధంగా నీ ప్రియురాలిని కాపాడ గలిగాను మరెప్పుడూ స్పష్టంగా దంతక్షతాలు చెయ్యకు సుమా అనే వ్యంగ్యం ఆ నాయికయొక్క ప్రియుణ్ణి ఉద్దేశించినది. చూశారా నా తెలివితేటలు ! ఎంత నేర్పుగా నాసఖురాలి తప్పు కప్పిపుచ్చానో అనే వ్యంగ్యం తటస్థులనుద్దేశించినది. ఈ విధంగా వాచ్యానికి వ్యంగ్యాలకు విషయం వేరు.

अन्ये चैवंप्रकारा वाच्याद्विभेदिनः प्रतीयमानभेदाः सम्भवन्ति । तेषां दिङ्मात्रमेतत्प्रदर्शितम् । द्वितीयोऽपि प्रभेदो वाच्याद्विभिन्नः सप्रपञ्चमग्रे दर्शयिष्यते ।

అనువాదం – వాచ్యంకంటె వేరుగా ఉండే ఈ విధమైన వ్యంగ్యార్థభేదాలు మరికొన్ని ఉండే అవకాశం ఉంది. ఇంతవరకూ కొన్నిటిని మచ్చుకు చూపించడం జరిగింది. ప్రతీయమానాలలో రెండవదియైన అలంకార రూప వ్యంగ్యం ఏ విధంగా వాచ్యంకంటే వేరుగా ఉంటుందో అది కూడా ముందు చూపించ బడుతుంది.

వివరణ – అలంకారరూపవ్యంగం వాచ్యం కంటే వేరు అని అభావవాదఖండన లోనూ, ద్వితీయోద్యోతంలో అలంకార నిరూపణంలోనూ చెప్పబడుతుంది ?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तृतीयस्तु रसादिलक्षणः प्रभेदो वाच्यसामर्थ्याक्षिप्तः प्रकाशते न तु साक्षाच्छब्दव्यापारविषय इति वाच्याद्विभिन्न एव ।

तथा हि वाच्यत्वं तस्य स्वशब्दनिवेदितत्वेन वा स्यात् विभावादि प्रतिपादनमुखेन वा । पूर्वस्मिन् पक्षे स्वशब्दनिवेदितत्वाभावे रसादीनाम् अप्रतीतिप्रसङ्गः । न च सर्वत्र तेषां स्वशब्दनिवेदितत्वम् । यत्राप्यस्ति तत् तत्रापि विशिष्टविभावादिप्रतिपादनमुखेनैवैषां प्रतीतिः । स्वशब्देन सा केवलमनूद्यते न तु तत्कृता । विषयान्तरे तथा तस्या अदर्शनात् । नहि केवलश्शृङ्गारादिशब्दमात्रभाजि विभावादिप्रतिपादनरहिते काव्ये मनागपि रसवत्त्वप्रतीतिरस्ति । यतश्च स्वाभिधानमन्तरेण केवलेभ्योऽपि विभावादिभ्यो विशिष्टेभ्यो रसादीनां प्रतीतिः। केवलाच्च स्वाभिधानादप्रतीतिः । तस्मादन्वय व्यतिरेकाभ्यामभिधेयसामर्थ्याक्षिप्तत्वमेव रसादीनाम् । न त्वभिधेयं कथञ्चित् इति तृतीयोऽपि प्रभेदो वाच्याद्भिन्न एवेति स्थितम् । वाच्येन त्वस्य सहेव प्रतीतिरित्यग्रे दर्शयिष्यते ।

అనువాదం – మూడవదియైన రసాదిరూపమైన ధ్వనిభేదము వాచ్య సామర్థ్యము చేత ఊహింపబడి ప్రకాశిస్తుంది. అంతేకాని సూటిగా అభిధా వ్యాపారముచేత బోధింపబడదు కనుక అది వాచ్యము కంటే భిన్నమైనదే. ఎందుచేతననగా– రసము స్వశబ్దముచేత చెప్పబడడంచేత వాచ్యం అందామా? లేదా విభావాదులను చెప్పడం ద్వారా బోధింపబడుతోంది కనుక వాచ్యం అందామా? మొదటిపక్షంలో స్వశబ్దంచేత చెప్పబడనపుడు రసాదులు స్ఫురించకపోవలసివస్తుంది. రసాదులు ప్రతిచోట స్వశబ్దనివేదిత ములు కావు. ఎక్కడైనా స్వశబ్దనివేదితములయినా రసాదుల ప్రతీతి కలగడం విశిష్టములైన విభావాదులు చెప్పబడడం వల్లనే. స్వశబ్దంచేత రసాదులను వదింపపడతాయే తప్ప రసాదిప్రతీతిమాత్రం స్వశబ్దాల వల్ల కలిగేది కాదు. విషయాంతరంలో ఆ విధంగా కన్పడటం లేదు కనుక, కేవలం శృంగారాది శబ్దాలుండి విభావాదులు ప్రతిపాదింపబడకపోతే రసప్రతీతి కలుగుట లేదు. స్వశబ్దం లేకపోయినా విశిష్టములైన విభావాదులవల్ల రసాది ప్రతీతి కలుగుట, విభావాదులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రతిపాదింపబడక కేవలము స్వశబ్దము ఉన్నంతమాత్రం చేత రసప్రతీతి కలుగకుండుట కన్పడుతోంది కనుక ఈ అన్వయవ్యతిరేకాలవల్ల రసాదులు వాచ్యసామర్థ్యంవల్ల ఊహింపబడతాయే తప్ప అభిధ చేత బోధింపబడవు అని తేలింది కనుక మూడవభేదముకూడ వాచ్యముకంటె భిన్నము అని నిర్ణయింపబడింది. వాచ్యార్థంతో బాటుగా రసప్రతీతి కల్గుతుంది అనేది మున్ముందు ప్రదర్శింపబడుతుంది.

వివరణ – వ్యంగ్యార్థము వస్తువు అలంకారము రసము అని మూడు విధాలు అని చెప్పారు. వీటిలో మొదటిదైన వస్తురూపవ్యంగ్యం వాచ్యంకంటే భిన్నమని "భ్రమధార్మిక" ఇత్యాదులలో నిరూపించాడు. రెండవది అలంకారరూప వ్యంగ్యం. అది వాచ్యంకంటె వేరని మున్ముందు నిరూపిస్తాము అని చెప్పాడు. ఇపుడు మూడవదియైన రసరూపవ్యంగ్యం వాచ్యకంటే భిన్నమని నిరూపిస్తున్నాడు.

అభిధావ్యాపారంచేత ఏది బోధింపబడుతుందో అది వాచ్యం, రసాదులు అభిధావ్యాపారంచేత బోధింపబడేవి కావు. అందువల్ల అవి వాచ్యాలు కావు. రసాదులు వాచ్యసామర్థ్యంచేత ఊహింపబడతాయి. రసాదులు వాచ్యములు అంటే ఏ విధంగా వాచ్యాలో చెప్పాలి కదా. "రస" లేదా 'శృంగార' మొదలైన శబ్దాల చేత చెప్పబడడం వలన రసాదులు వాచ్యాలు అని అందామా? లేదా విభావాదులను చెప్పడంద్వారా రసాదులు ప్రతీయమానములవుతున్నాయి కనక వాచ్యములందామా? రస లేదా శృంగార–మొదలైన శబ్దాలచేత చెప్పబడుతున్నాయి కనుక రసాలు వాచ్యాలు అనే పక్షంలో స్వశబ్దాలు లేకపోతే రసాదుల ప్రతీతి కలగకపోవలసివస్తుంది. కాని అనుభవం ఆ విధంగా లేదు. స్వశబ్దాలు లేకపోయినా విభావాదులు చక్కగా ప్రతిపాదింపబడితే అక్కడ రసాదిప్రతీతి కలుగుతున్నది. స్వశబ్దాలున్నా విభావాదులు లేకపోతే రసప్రతీతి కల్గటం లేదు. ఈ అన్వయవ్యతిరేకాలవల్ల రసాలు వాచ్యార్థసామర్థ్యంచేత అంటే విభావాదులను ప్రతిపాదించడంవలన ప్రతీయమానములౌతాయి కాని శబ్దవాచ్యములు కావు అని తెలుస్తోంది. అన్వయవ్యతిరేకాలంటే కారణముంటే కార్యముంటుంది. అనేది అన్వయవ్యాప్తి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కారణం లేకపోతే కార్యము ఉండదు అనేది వ్యతిరేక వ్యాప్తి. అగ్ని ఉంటే ధూమం ఉంటుంది అగ్ని లేకపోతే ధూమం ఉండదు. అందువల్ల ధూమాన్ని గురించి అగ్ని కారణమని నిశ్చయించవచ్చు. అదే విధంగా విభావాదులు ప్రతిపాదింపబడినపుడు రసం ప్రతీతమౌతున్నది. విభావాదులు ప్రతిపాదింపబడనపుడు రసప్రతీతి కలగటంలేదు. అందువల్ల రసప్రతీతిని గురించి విభావాదుల ప్రతిపాదనమే కారణం అని తెలుస్తున్నది. అంతేకాక స్వశబ్దాలకు రసప్రతీతికి అన్వయవ్యతిరేకవ్యభిచారాలు కూడా ఉన్నాయి. అంటే మనం కారణం అనుకున్నది ఉండి కార్యం లేకపోవటం, మనం కారణంగా భావించినది లేకపోయినా కార్యం ఉండడం జరిగితే వాటిని అన్వయవ్యతిరేకవ్యభిచారాలు అంటారు. అన్వయవ్యతిరేకవ్యాప్తులుంటే కార్యకారణభావాన్ని నిశ్చయించవచ్చు. అన్వయవ్యతిరేకవ్యభిచారాలుంటే కార్యకారణభావం లేదని నిశ్చయించవచ్చు. స్వశబ్దం ఉన్నా రసప్రతీతి కలగదు. స్వశబ్దం లేకపోయినా రసప్రతీతి కల్గుతోంది. అందువల్ల రసప్రతీతికి స్వశబ్దం కారణం కాదు అని తేలుతున్నది. అంటే రసము స్వశబ్దము చేత అభిధేయము కాదు. అందువల్ల రసము వాచ్యము కాదు. ఈ విధంగా రసరూపతృతీయభేదం కూడా వాచ్యంకంటే భిన్నమయినది.

రసమే కావ్యాత్మ అని చెప్తూ దానికి ఋజువుగా ప్రథమశ్లోకావిర్భావ సంనివేశాన్ని చూపిస్తున్నాడు

कारिका-: काव्यस्यात्मा स एवार्थस्तथा चादिकवेः पुरा ।
क्रौञ्चद्वन्द्ववियोगोत्थः शोकः श्लोकत्वमागतः ॥5॥

विविधवाच्यवाचकरचनाप्रपञ्चचारुणः काव्यस्य स एवार्थः सारभूतः तथा चादिकवेः वाल्मीकेः निहतसहचरविरहकातरक्रौञ्चाक्रन्दजनितः शोक एव श्लोकतया परिणतः । शोको हि करुणस्थायिभावः । प्रतीयमानस्य चान्यभेददर्शनेऽपि रसभावमुखेनैवोपलक्षणप्राधान्यात् ।

అనువాదం –ధ్వన్యమానమైన రసరూపార్థమే కావ్యానికి ఆత్మ. అందువలననే క్రౌంచపక్షులజంటయొక్క విరహం వల్ల ఆదికవికి పుట్టిన శోకమే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్లోకరూపం పొందింది. అనేక విధములయిన శబ్దార్థములయొక్క రచనచేత సుందరమయిన కావ్యానికి ఆ రసరూపార్థమే సారము. అందువలననే ఆడపక్షి చంపబడి, దాని ఎడబాటువలన దుఃఖించిన మగపక్షియొక్క ఏడుపుచేత మునికి కలిగిన శోకము శ్లోకంగా పరిణమించింది. శోకము కరుణరసమునకు స్థాయిభావం. ప్రతీయమానార్థానికి రసమొక్కటే కాక వస్తువు అలంకారము అనే ఇతర భేదాలు ఉన్నా రసభావాలు ప్రధానం అవడం చేత రసభావాలద్వారానే మిగిలిన రెండింటినీ గ్రహించడం జరుగుతుంది.

వివరణ – ఒక బోయవాడు ఒక చెట్టుమీద ఉన్న క్రౌంచపక్షుల మిథునంలో మగపక్షిని చంపుతాడు. ఆ ఎడబాటువలన ఆడపక్షి ఏడుస్తుంది. వాల్మీకి మహర్షి ఆ సన్నివేశాన్ని చూశారు. ఆయనకు దుఃఖం కలిగింది. ఆ దుఃఖంలో ఒక పద్యం అప్రయత్నంగా ఆయన నోట వెలువడింది. ఆ పద్యము

'మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమః శాశ్వతీః సమాః ।
యత్ క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్ ॥

అని దుఃఖంవల్ల వెలువడిన ఈ శ్లోకం సారం దుఃఖమే. అదే ఆ శ్లోకానికి ఆత్మ, అదేవిధంగా కావ్యానికి ఆత్మ రసభావాదులే అవుతాయి. అయితే ఇతః పూర్వం మూడురకములైన ధ్వనులు కావ్యాత్మ అని చెప్పి ఇక్కడ రసం కావ్యాత్మ అంటే పూర్వాపరవిరోధం లేదా? అనే శంక కలుగవచ్చు. దానికి సమాధానమేమంటే మూడింటిలోనూ రసమే ప్రధానము. వస్త్వలంకారములు రసమందే పర్యవసిస్తాయి. అందువల్ల ప్రధానమయిన రసము ఆత్మ అని చెప్పడం జరుగుతుంది. రసమనేది ఇతరములకు ఉపలక్షణం. (ధ్వన్యాలోకంలో- చంపబడినది ఆడపక్షి అని చెప్పబడింది కాని చంపబడింది మగపక్షియే అని ప్రమాణసిద్ధమయిన అంశం.)

రసవంతములైన కావ్యాలే ప్రతిభకు గీటురాళ్ళు, రసనిర్వహణమనే కాళిదాసాదులు మహాకవులనిపించుకుంటున్నారు.

**कारिका-: सरस्वती स्वादु तदर्थवस्तु निःष्यन्दमाना महतां कवीनाम्
अलोकसामान्यमभिव्यनक्ति परिस्फुरन्तं प्रतिभाविशेषम् ॥ 6 ॥**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तत् वस्तुतत्त्वं निःष्यन्दमाना महतां कवीनां भारती अलोकसामान्यं प्रतिभा विशेषं परिस्फुरन्तमभिव्यनक्ति। येनास्मिन् अतिवचित्रकविपरम्परावाहिनि संसारे कालिदासप्रभृतयो द्वित्राः पञ्चषा वा महाकवय इति गण्यन्ते ।

అనువాదం - మధురమైన ఆ ప్రతీయమానార్థాన్ని స్రవించే మహాకవుల యొక్క వాక్కు లోకసామాన్యం కానిదీ అంతటా ప్రకాశించేదీ అయిన ప్రతిభావిశేషాన్ని ప్రకటిస్తూన్నది.

ఆ వస్తుతత్త్వాన్ని స్రవించే మహాకవుల భారతి లోకాతీతమైనది ప్రకాశించేది అయిన ప్రతిభావిశేషాన్ని ప్రకటిస్తూన్నది. ఆ ప్రతిభావిశేషం చేతనే అతివిచిత్రకవిపరంపర కల్గిన ఈ సంసారంలో కాళిదాసు మున్నగు వారు ఇద్దరో ముగ్గురో అయిదుగురో ఆరుగురో మహాకవులుగా లెక్కించ బడుతున్నారు.

వివరణ — మహాకవుల వాక్కులు రసరూపార్థాన్ని స్రవిస్తూ ఉంటాయి. ఏ మహాకవుల వాక్కులు రసమయములుగా ఉంటాయో ఆ కవులే ప్రతిభా సంపన్నులు. ప్రతిభావంతులైనవారే తమ కావ్యాలను రసమయం చేయ కలుగుతారు. వాఙ్మయప్రపంచంలో కవులపరంపర ప్రవహిస్తూ ఉన్నది. అనేక కవులున్నారు. కాని వారిలో తమ కావ్యాలలో రసాన్ని ప్రవహింప చేసినవారు చాలా తక్కువే. కాళిదాసు మున్నగు వారు మహాకవులుగా పరిగణింపబడేది రసపోషణ సమర్థమైన ప్రతిభచేతనే. అటువంటి వారు ఇద్దరో ముగ్గురో అయిదుగురో ఆరుగురో మాత్రమే ఉన్నారు ఈ వాఙ్మయసంసారంలో.

इदं चापरं प्रतीयमानस्यार्थस्य सद्भावसाधनं प्रमाणम् –

कारिका-: शब्दार्थशासनज्ञानमात्रेणैव न वेद्यते ।
वेद्यते स तु काव्यार्थतत्वज्ञैरेव केवलम् ॥7॥

सोऽर्थो यस्मात्केवलं काव्यार्थतत्वज्ञैरेव ज्ञायते । यदि च वाच्यरूप एवासौ अर्थः स्यात् तद्वाचकरूपपरिज्ञानादेव तत्प्रतीतिः स्यात् । अथ च

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वाच्यवाचकलक्षणमात्रकृतश्रमाणां काव्यतत्त्वार्थभावनाविमुखानां स्वर-श्रुत्यादि लक्षणमिवाप्रगीतानां गान्धर्वलक्षणविदामगोचर एवासावर्थः ।

అనువాదం – ప్రతీయమానార్థమనేది ఒకటి ఉంది అని సాధించడానికి మఱొక ప్రమాణం ఇది.

ఆ ప్రతీయమానార్థం శబ్దాలకూ అర్థాలకూ సంబంధించిన శాస్త్ర జ్ఞానమాత్రం చేత తెలియదు. కావ్యార్థతత్త్వం తెలిసినవారికిమాత్రమే తెలుస్తోంది.

ఆప్రతీయమానార్థం శబ్దార్థశాస్త్రాలజ్ఞానం ఉన్నంతమాత్రంచేత తెలియుటలేదు. కావ్యార్థతత్త్వం తెలిసినవారికి మాత్రమే తెలుస్తోంది. ఆ ప్రతీయమానార్థం వాచ్యరూపమే అయితే శబ్దార్థపరిజ్ఞానం ఉంటే చాలు తెలియాలి. కాని అలా తెలియడం లేదు. అంతే కాదు. సంగీతశాస్త్రజ్ఞానం ఉన్నా పాడనేర్వని వారికి స్వరములు, శ్రుతులు మొదలైనవాటి స్వరూపం తెలియనట్లే కావ్యతత్త్వార్థాన్ని భావన చెయ్యడంలో విముఖులైన వారికి వారు శబ్దార్థశాస్త్రములలో మాత్రమే పరిశ్రమ చేసివారైతే ఈ ప్రతీయమానార్థం తెలియదు.

వివరణ–వ్యాకరణంలోను నిఘంటువులలోనూ పరిశ్రమించిన వారికి వాచ్యార్థం తెలుస్తుంది. ఆపరిశ్రమమాత్రం చేత ప్రతీయమానార్ధం తెలియదు. అది తెలియాలంటే కావ్యార్థతత్త్వం తెలిసినవాళ్ళయి ఉండాలి.

ప్రతీయమానార్థం వాచ్యార్థం కంటే వేఱుకాక వాచ్యార్థరూపమే అయ్యుంటే వాచ్యార్థం తెలియడానికి ఏ సామాగ్రి అవసరమో ఆ సామాగ్రిచేతనే ప్రతీయమానార్థం తెలియాలి. కాని అలా తెలియడం లేదు. ప్రతీయమానార్థం తెలియాలి అంటే వాచ్యవాచక స్వరూపాన్ని చెప్పే శాస్త్రాల జ్ఞానంమాత్రమేకాక కావ్యతత్త్వజ్ఞానంకూడా ఉండాలి. ఈ విధంగా ప్రతీయమానార్థం తెలియడానికి కావలసిన సామగ్రి వేఱు; వాచ్యార్థం తెలియడానికి కావలసిన సామగ్రి వేఱు. దీనిని బట్టి ప్రతీయమానార్థం వాచ్యార్థం కంటె భిన్నమైనది అని సిద్ధిస్తోంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాచ్యవాచకశాస్త్రముల జ్ఞానం ఉన్నంత మాత్రం చేత ప్రతీయమానార్థం తెలియదు. అది కావ్యతత్త్వం తెలిసినవారికే తెలుస్తుంది. అనే విషయంలో ఒక దృష్టాంతం చెప్తున్నాడు. సంగీతశాస్త్రం తెలిసినవారుంటారు. కానివారికి పాడటం రాదు. అయినపుడు స్వరాలస్వరూపం శ్రుతల స్వరూపం వారికి తెలియవు కదా ! అదే విధంగా కావ్యతత్త్వం తెలియనివారికి ప్రతీయమానార్థం తెలియదు.

एवं वाच्यव्यतिरेकिणो व्यङ्ग्यस्य सद्भावं प्रतिपाद्य प्राधान्यं तस्यैवेति दर्शयति –

వ్యంగ్యానికి ప్రాధాన్యాన్ని ప్రతిపాదిస్తున్నాడు–

कारिका-: सोऽर्थस्तद्व्यक्तिसामर्थ्ययोगी शब्दश्च कश्चन ।
यत्नतः प्रत्यभिज्ञेयो तौ शब्दार्थौ महाकवेः ॥8॥

व्यङ्ग्योऽर्थः तद्व्यक्तिसामर्थ्ययोगी शब्दश्च कश्चन, न शब्दमात्रम् । तावेव शब्दार्थौ महाकवेः प्रत्यभिज्ञेयौ । व्यङ्ग्यव्यञ्जकाभ्यामेव सुप्रयुक्ताभ्यां महाकिवत्वलाभो महाकवीनाम्, न वाच्यवाचकरचनामात्रमेण ।

అనువాదం – ఈ విధంగా వాచ్యంకంటే భిన్నమైన వ్యంగ్యం అనేది ఒకటి ఉన్నది అని ప్రతిపాదించి కావ్యంలో దానికే ప్రాధాన్యం అని చూపుతున్నాడు.

ఆ అర్థమూ, ఆ అర్థమును వ్యంజింపచేసే సామర్థ్యం కల ఒకానొక శబ్దమూ, ఆ శబ్దార్థములు రెండూ మహాకవికి ప్రయత్నపూర్వకంగా గుర్తించ దగినవి.

వ్యంగ్యార్థము, ఆ వ్యంగ్యార్థాన్ని వ్యంజింపచేయగల ఒకానొక శబ్దము – ప్రతిశబ్దమూ కాదు – ఆ శబ్దార్థములు రెండూ మహాకవికి గుర్తింప తగినవి. చక్కగా ప్రయోగించిన వ్యంగ్యవ్యంజకముల వలననే మహాకవులకు మహాకవి అనే పేరుకు తగిన అర్హత లభిస్తుంది. అంతేకాని కేవలము వాచ్య వాచకములను కూర్చినంత మాత్రంచేత ఆ అర్హత వచ్చేది కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – మహాకవి కావలసినవాడు ఆ ప్రతీయమానార్థమును, దానిని వ్యంజింపచేసే శబ్దమును గుర్తించి ప్రయోగించాలి. ఆ విధంగా వాటిని ప్రయోగించినవానికే మహాకవి అనబడే అర్హత కల్గుతుంది. కేవలము వాచ్యార్థమును ఆ అర్థాన్ని బోధించే వాచకశబ్దాలను ప్రయోగించినంత మాత్రం చేత ఎవడూ మహాకవి అనిపించుకోలేడు. వ్యంజకశబ్దానికి వ్యంగ్యార్థానికి ఉండే ప్రాధాన్యం అటువంటిది.

इदानीं व्यङ्ग्यव्यञ्जकयोः प्राधान्येऽपि यद्वाच्यवाचकावेव प्रथममुपाददते कवयस्तदपि युक्तमेवेत्याह –

कारिका-: आलोकार्थी यथा दीपशिखायां यत्नवाञ्जनः ।
तदुपायतया तद्वदर्थे वाच्ये तदादृतः ॥ 9 ॥

यथा ह्यालोकार्थी सन्नपि दीपशिखायां यत्नवाञ्जनो भवति तदुपायतया । नहि दीपशिखाम् अन्तरेणालोकः सम्भवति । तद्वत् व्यङ्ग्यमर्थं प्रत्यादृतो जनो वाच्येऽर्थे यत्नवान् भवति । अनेन प्रतिपादकस्य कवेः व्यङ्ग्यमर्थं प्रति व्यापारो दर्शितः।

అనువాదం – వ్యంగ్యవ్యంజకాలకే ప్రాధాన్యం ఉన్నా కవులు వాచ్యవాచకాలనే ముందుగా గ్రహించడం ఉన్నదే అది కూడా యుక్తమే అని చెప్తున్నాడు.

వెలుతురుకోరే జనుడు ఏ విధంగా దానికుపాయంగా దీపశిఖ యందు ప్రయత్నవంతుడౌతాడో అదేవిధంగా వ్యంగ్యార్థమందు ఆదరం కలకవి వాచ్యార్థమునందు ప్రయత్నం కలవాడు అవుతాడు.

వెలుతురును కోరేవాడే అయినప్పటికీ జనుడు దీపశిఖ లేకుండగా వెలుతురు రాదు కనుక వెలుతురుకుపాయమైన దీపశిఖయందు ప్రయత్నం కలవాడు అయినట్లు వ్యంగ్యార్థమందు ఆదరంకలకవి వ్యంగ్యార్థము నకుపాయమైన వాచ్యవాచ్యకాలయందు ప్రయత్నం కలవాడు అవుతున్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దీని చేత కావ్యవస్తువును ప్రతిపాదించే కవికి వ్యంగ్యార్థం విషయంలో వ్యాపారం చూపబడింది.

వివరణ – కవులకు వ్యంగ్యార్థమందాదరం ఉండాలి అని, ఉంటుంది అని చెప్పాడు. అయినపుడు వాచ్యవాచకరచన ఎందుకు చేస్తున్నట్లు అనే ప్రశ్నకు సమాధానం చెప్తున్నాడు.

వెలుతురు కావలసిన వ్యక్తి దీపశిఖ విషయంలో ప్రయత్నం చేస్తాడు. ఎందుకంటే దీపశిఖ లేకుండగా వెలుతురు సంభవించదు కనుక. వెలుతురు కలగడానికి దీపశిఖ ఉపాయం కనుక. అదే విధంగా వ్యంగ్యార్థ ప్రతీతి కలగాలంటే వ్యంగ్యార్థానికుపాయములైన వాచ్యవాచకాల విషయంలో ప్రయత్నవంతుడు కావలసిందే. వాచ్యవాచకరచన వ్యంగ్యార్థ విషయమైన వ్యాపారమే. వాచ్యవాచకరచనచెయ్యడం వాచ్యవాచకములందలి తాత్పర్యం చేత కాదు. వ్యంగ్యార్థమందలి తాత్పర్యం చేతనే. వ్యంగ్యార్థానికి వాచ్య వాచకాలు ఉపాయాలు.

प्रतिपाद्यस्यापि तं दर्शयितुमाह –

कारिका-: यथा पदार्थद्वारेण वाक्यार्थः सम्प्रतीयते ।
वाच्यार्थपूर्विका तद्वत्प्रतिपत्तस्य वस्तुनः ॥10॥

यथाहि पदार्थद्वारेण वाक्यार्थावगमस्तथा वाच्यार्थप्रतीतिपूर्विका व्यङ्ग्यस्यार्थस्य प्रतिपत्तिः ।

అనువాదం– ప్రతిపాద్యుడైన పఠితకు కూడా వ్యంగ్యార్థాన్ని గుఱించిన వ్యాపారం ఉంటుందని చూపించడానికి చెప్తున్నాడు.

వాక్యము యొక్క అర్థం ఏ విధంగా పదముల అర్థం ద్వారా తెలియబడుతుందో అదే విధంగా వ్యంగ్యార్థము యొక్క జ్ఞానము వాచ్యార్థముద్వారా కలుగుతుంది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏ విధంగా పదార్థజ్ఞానం ద్వారా వ్యాక్యార్థ జ్ఞానం కల్గుతుందో అదే విధంగా వాచ్యార్థం వల్ల వ్యంగ్యార్థముయొక్క జ్ఞానము కల్గుతుంది.

వివరణ - కావ్యం పఠించే సహృదయుడు కూడా వ్యంగ్యార్థం తెలుసుకోవడ మందు తాత్పర్యం కలవాడైనా ముందుగా వాచ్యవాచకముల స్వరూపం తెలుసుకునేందుకు యత్నిస్తాడు. పదముల అర్థం తెలియకుండగా వాక్యము యొక్క అర్థం తెలియనట్లే వాచ్యార్థం తెలియకుండగా వ్యంగ్యార్థం తెలియదు. దీనిని బట్టి తేలేదేమంటే పఠిత వ్యంగ్యార్థజ్ఞానానికి ఉపాయంగా వాచ్యార్థజ్ఞానమందు ఆదరం కలవాడవుతాడు.

इदानीं वाच्यार्थप्रतीतिपूर्वकत्वेऽपि तत्प्रतीतेर्व्यङ्ग्यस्यार्थस्य प्राधान्यं यथा न व्यालुप्यते तथा दर्शयति –

कारिका-: स्वसामर्थ्यवशेनैव वाक्यार्थप्रतिपादनम् ।
यथा व्यापारनिष्पत्तौ पदार्थौ न विभाव्यते ॥11॥

यथा स्वसामर्थ्यवशेनैव वाक्यार्थं प्रकाशयन्नपि पदार्थो व्यापारनिष्पत्तौ न विभाव्यते विभक्ततया ।

कारिका-: तद्वत्सचेतसां सोऽर्थो वाच्यार्थविमुखात्मनाम् ।
बुद्धौ तत्वार्थदर्शिन्यां झटित्येवावभासते ॥12॥

అనువాదం - ముందు వాచ్యార్థజ్ఞానం కలిగి తరువాతనే వ్యంగ్యార్థజ్ఞానం కలిగినా వ్యంగ్యార్థానికున్న ప్రాధాన్యం ఏ విధంగా తగ్గిపోదో అది చెప్తున్నాడు.

తన సామర్థ్యం చేతనే వాక్యార్థాన్ని ప్రతిపాదిస్తూన్న పదార్థం వాక్యార్థప్రతిపాదనరూపమైన వ్యాపారమునందు అనగా వాక్యార్థజ్ఞానంలో ఏ విధంగా వేరుగా తెలియబడదో.

ఏ విధంగా తన సామర్థ్యంచేతనే వాక్యార్థాన్ని ప్రకాశింపచేస్తున్నా కూడా పదముల అర్థం వాక్యార్థజ్ఞానంలో వేరుగా తెలియబడదో.

అదే విధంగా ఆ వ్యంగ్యార్థం వాచ్యార్థం విషయంలో విముఖమైన మనస్సుకల సహృదయులయొక్క కావ్యతత్త్వార్థాన్ని తెలుసుకునే బుద్ధి యందు వెంటనే స్ఫురిస్తుంది.

వివరణ – వాచ్యార్థజ్ఞానమే ముందు కల్గుతుంది. వ్యంగ్యార్థజ్ఞానం తరువాత కలుగుతుంది. ఐనా వ్యంగ్యార్థమే ప్రధానం. పదార్థాల సామర్థ్యం వల్లనే వాక్యార్థం తెలుస్తుంది. అయినా వాక్యార్థజ్ఞానంలో పదార్థాలు వేరుగా భాసించవు. అవి ఏ విధంగా భాసించవో (వాక్యార్థమే స్ఫురిస్తుందో అదే విధంగా కావ్యతత్త్వార్థాన్ని తెలుసుకునే సహృదయుల బుద్ధిలో అప్రతీయ మానార్థం వెంటనే స్ఫురిస్తుంది.

పదార్థ వాక్యార్థాలలో వాక్యార్థం ప్రధానమయినట్లుగా వాచ్యార్థ వ్యంగ్యార్థాలలో వ్యంగ్యార్థం ప్రధానమయినది. వాక్యార్థ ప్రతీతిని కల్గించడమే పదార్థాల పని. వ్యంగ్యార్థాల ప్రతీతిని కల్గించడమే వాచ్యార్థాల పని.

ధ్వని కావ్యలక్షణం అభావవాద నిరాకరణం

एवं वाच्यव्यतिरेकिणो व्यङ्ग्यस्यार्थस्य सद्भावं प्रतिपाद्य प्रकृत उपयोजयन्नाह –

कारिका-: यत्रार्थः शब्दो वा तमर्थमुपसर्जनीकृतस्वार्थौ ।
व्यङ्क्तः काव्यविशेषः स ध्वनिरिति सूरिभिः कथितः ॥13॥

यत्रार्थो वाच्यविशेषः वाचकविशेषः शब्दो वा तमर्थं व्यङ्क्तः स काव्यविशेषो ध्वनिरिति । अनेन वाच्यवाचकचारुत्वहेतुभ्य उपमादिभ्योऽनुप्रासादिभ्यश्च विभक्त एव ध्वनेर्विषय इति दर्शितम्।

అనువాదం – ఈ విధంగా వాచ్యం కంటే భిన్నమైన వ్యంగ్యార్థం ఉన్నదని కావ్యంలో అదే శ్రేష్ఠమైనదనిన్నీ ప్రతిపాదించి దానిని ప్రకృతమైన లక్షణంలో ఉపయోగిస్తూ చెపుతున్నాడు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏ కావ్యంలో అర్థంకాని శబ్దంకాని అప్రధానముగాచేయబడిన తానూ తన అర్థమూ కలవై అనగా అర్థం తనను అప్రధానం చేసుకుని, శబ్దము తన అర్థాన్ని అప్రధానం చేసుకుని ఆవ్యంగ్యార్థమును వ్యంజింప చేస్తాయో ఆ కావ్యవిశేషం ధ్వని అని పండితులచేత చెప్పబడింది.

ఎక్కడైతే అర్థము కాని అనగా వాచ్యవిశేషము కాని శబ్దము కాని అనగా వాచకవిశేషము కాని ఆప్రతీయమానార్థమును వ్యంజింపచేస్తాయో ఆ కావ్యవిశేషము ధ్వని అని చెప్పబడింది. ఇలా చెప్పడం చేత ధ్వని యొక్క విషయము వాచ్యమునకు సౌందర్యంకల్గించే ఉపమాదులకంటె శబ్దానికి సౌందర్యాన్ని కల్గించే అనుప్రాసాదులకంటె వేరు అని చూపబడింది.

వివరణ – ఈ **యత్రార్థః శబ్దో వా** అనే కారిక ధ్వనికావ్యానికి లక్షణాన్ని చెపుతోంది. ఏ కావ్యంలో వాచ్యార్థము తాను అప్రధానమై, వాచకశబ్దం తన అర్థాన్ని అప్రధానంగా చేసి సారభూతమైన వ్యంగ్యార్థాన్ని బోధిస్తాయో ఆకావ్యము ధ్వనికావ్యము.

శబ్దార్థములు వ్యంగ్యార్థాన్ని వ్యంజింపచేసేటప్పుడు వ్యంజింపచేయడ మనేది శబ్దమందు ఉంటుంది, అర్థమందూ ఉంటుంది. అంటే సర్వత్ర శబ్దమూ వ్యంజకం అవుతుంది. అర్థమూ వ్యంజకమౌతుంది. ఒకటి ప్రధానవ్యంజకం అయితే రెండోది సహకారివ్యంజకమౌతుంది. అవివక్షిత వాచ్యధ్వనిలో శబ్దమే వ్యంజకం అయినా అర్థముకూడా సహకారివ్యంజకం అవుతుంది. వివక్షితాన్యపరవాచ్యధ్వనిలో అర్థమే వ్యంజకం అయినా శబ్దం సహకారివ్యంజకమౌతుంది. ఈ విషయాన్ని బోధించడం కోసం లక్షణంలో ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని శబ్దము కాని అర్థము కాని (అర్థః శబ్దో వా) అని చెప్పాడు. సర్వత్ర రెండూ వ్యంజకములని బోధించడం కోసం **వ్యంక్తః** అని ద్వివచనం ప్రయోగించాడు.

ధ్వని అంటే **ధ్వనతీతి ధ్వనిః** అనే విగ్రహం చేత ధ్వనింపచేస్తుంది కనుక వాచ్యార్థం, అదే విధంగా శబ్దం కూడా ధ్వని అనబడతాయి. **ధ్వన్యతే ఇతి ధ్వనిః** అనే విగ్రహం చేత ధ్వనింపచేయబడుతుంది కనుక వ్యంగ్యార్థం ధ్వని

అనబడుతుంది. **ధ్వననం ధ్వనిః** అనే విగ్రహం చేత ధ్వనింపచేయుట, అనగా ధ్వనన వ్యాపారం ధ్వని అనబడుతుంది. ఈ విధంగా ధ్వని అనే శబ్దము వ్యంజకమయిన శబ్దాన్ని అర్థాన్ని వ్యంగ్యార్థాన్ని వ్యంజనవ్యాపారాన్ని కూడా చెపుతుంది.

అయితే **యత్రార్థః శబ్దో వా** అనే ఈ కారికలో మాత్రం వ్యంజక శబ్దార్థాలు, వ్యంగ్యార్థము వ్యంజన వ్యాపారము వీటియొక్క సముదాయ రూపమయిన కావ్యమే ధ్వని శబ్దం చేత చెప్పబడుతుంది.

ధ్వనిలో వాచ్యార్థము వాచకశబ్దము అప్రధానములు-వ్యంగ్యార్థము ప్రధానము అవుతాయి. ఉపమాద్యలంకారములలో వాచ్యము శోభ కలిగినది. అనుప్రాసాదులలో వాచకము శోభ కలిగినది అవడంచేత ప్రాధాన్యము వాచ్యవాచకములకే. అందువలన ధ్వని ఉపమాద్యర్థాలంకారములకంటె అనుప్రాసాది శబ్దాలంకారములకంటె భిన్నమైనది.

यदप्युक्तम् – प्रसिद्धप्रस्थानातिक्रमिणो मार्गस्य काव्यत्वहानेर्ध्वनिः नास्ति इति, तदप्युक्तम् । यतो लक्षणकृतामेव स केवलं न प्रसिद्ध लक्ष्ये तु परीक्ष्यमाणे स एव सहृदययाह्लादकारि काव्यतत्त्वम् । ततोऽन्यच्चित्रमेवेत्यग्रे दर्शयिष्यामः ।

यदप्युक्तम्– कामनीयकमनतिवर्तमानस्य तस्य उक्तालङ्कारादिष्वेव अन्तर्भावः इति, तदप् असमीचीनम्। वाच्यवाचकमात्राश्रयिणि प्रस्थाने व्यङ्ग्यव्यञ्जकसमाश्रयेण व्यवस्थितस्य ध्वनेः कथमन्तर्भावः वाच्यवाचक चारुत्वहेतवो हि तस्याङ्गभूताः, स तु अङ्गिरूप एवेति प्रतिपादयिष्यमाणत्वात् परिकरश्लोकश्चात्र –

व्यङ्ग्यव्यञ्जकसम्बन्धनिबन्धनतया ध्वनेः ।
वाच्यवाचकचारुत्वहेत्वन्तः पातिता कुतः ॥

అనువాదం - ప్రసిద్ధమయిన ప్రస్థానాన్ని అతిక్రమించే దానికి కావ్యత్వమే ఉండదు కనుక ధ్వని అనేది లేదు అనే వాదం ఏదయితే ఉన్నదో

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అది కూడా యుక్తం కాదు. ఎందువల్లనంటే ధ్వని కావ్యలక్షణం చెప్పినవారిలోనే అప్రసిద్ధం, లక్ష్యపరీక్ష చేస్తే ఆ ధ్వనియే సహృదయహృదయాహ్లాదకారి కావ్యతత్త్వం, ధ్వనికంటె భిన్నమైనది చిత్రమని చూపిస్తాము కనుక. ఇక **సౌందర్యాన్ని అతిక్రమించని ఆ ధ్వని చెప్పిన అలంకారాల్లోనే అంతర్భవి స్తుంది.** అనే వాదం కూడా సరియైనది కాదు. వ్యంగ్యవ్యంజకాలను ఆశ్రయించుకుని ఉండే ధ్వని వాచ్యవాచకాలను మాత్రమే ఆశ్రయించుకుని ఉండే ప్రస్థానంలో ఎలా అంతర్భవిస్తుంది? వాచ్యవాచకాలకు సౌందర్యాన్ని కల్పించే అలంకారాలు ధ్వనికి అంగములు, ధ్వని అంగి అని ప్రతిపాదింప బడుతోంది. ఈ విషయంలో ఇది పరికరశ్లోకం.

వ్యంగ్యవ్యంజకసంబంధమూలకమయిన ధ్వని వాచ్యవాచకాలకు దారుత్వాన్ని కల్గించే వాటిలో ఎలా అంతర్భవిస్తుంది ?

వివరణ –కావ్యం అంటే సహృదయహృదయాహ్లాదకములయిన శబ్దార్థములు అనేది ప్రసిద్ధమయిన ప్రాచీనమార్గం. ధ్వని అనేది ఆ ప్రసిద్ధమార్గాన్ని అతిక్రమించి ఉంటున్నది కనుక అది కావ్యమే కాదు అనే అభావవాదాలలోని ద్వితీయవికల్పం కూడా సరియైనది కాదు ఎందువల్లనంటే లక్ష్యాన్నిబట్టి లక్షణం చెప్పాలి. ధ్వనికి లక్ష్యాలలో ప్రసిద్ధి లేకపోతే ధ్వని అనేది లేదు అనవచ్చు – కాని ధ్వని కావ్యలక్షణం చెప్పినవారికి అప్రసిద్ధం తప్ప లక్ష్యాలలో చూస్తే అదే కావ్యసారమని తెలుస్తుంది. దాన్ని తెలుసుకోకపోవడం లక్షణకారుల దోషం.

ధ్వని కావ్యసౌందర్య హేతువయితే చెప్పిన అలంకారాల్లోనే అది అంతర్భవిస్తుంది అనేది అభావవాదాలలో మూడో వికల్పం. అది కూడా సరియైనది కాదు. ఎందువల్లనంటే – అలంకారాలు వాచ్యవాచకభావాన్ని ఆశ్రయించుకుని ఉంటాయి. ధ్వని వ్యంగ్యవ్యంజకాలనాశ్రయించుకుని ఉంటుంది. అంత భేదం ఉన్నపుడు ధ్వని అలంకారాల్లో అంతర్భవిస్తుందని చెప్పడం ఎలా కుదురుతుంది. పైగా ధ్వని అంగి అలంకారాలు దానికి

అంగములు. అందువల్ల కూడా వాటికి ఐక్యం కుదరదు. ధ్వని అంగి అని అలంకారాలు అంగములు అని ప్రతిపాదిస్తాము.

సమాసోక్త్యాద్యలంకారాలలో ధ్వని అంతర్భవించదు అని నిరూపిస్తున్నాడు

ननु यत्र प्रतीयमानस्यार्थस्य वैशद्येनाप्रतीतिः स नाम माभूद्ध्वनेर्विषयः । यत्र तु प्रतीतिरस्ति, यथा समासोक्ति-आक्षेप-अनुक्तनिमित्त विशेषोक्ति-पर्यायोक्त-अपह्नुति-दीपक-सङ्करालङ्कारादौ, तत्र ध्वनेरन्तर्भावो भविष्यतीत्यादि निराकर्तुमभिहितम्– उपसर्जनीकृतस्वार्थौ इति । अर्थो गुणीकृतात्मा गुणीकृताभिधेयः शब्दो वा यत्रार्थान्तरम् अभिव्यनक्ति स ध्वनिरिति । तेषु कथं तस्यान्तर्भावः । व्यङ्ग्यप्राधान्ये हि ध्वनिः । नचैतत् समासोक्त्यादिष्वस्ति । समासौक्तौ तावत् –

उपोढरागेण विलोलतारकं तथा गृहीतं शशिना निशामुखम् ।
यथा समस्तं तिमिरांशुकं तया, पुरोपि रागाद् गलितं न लक्षितम् ॥

इत्यादौ व्यङ्ग्येन अनुगतं वाच्यमेव प्राधान्येन प्रतीयते समारोपित नायिकानायकव्यवहारयोः निशाशशिनोरेव वाक्यार्थत्वात् ।

అనువాదం– ప్రతీయమానార్థం ఎక్కడ స్పష్టంగా తెలియదో అది ధ్వనికి విషయం కాకపోవచ్చును. కాని వ్యంగ్యానికి స్పష్టమైన ప్రతీతి ఉన్న సమాసోక్తి, ఆక్షేపము–అనుక్తనిమిత్త విశేషోక్తి – పర్యాయోక్తము. అపహ్నుతి – దీపకం. సంకరం మున్నగు అలంకారాల్లో ధ్వని అంతర్భవించవచ్చునుగదా అనే ఆక్షేపాన్ని నిరాకరించడానికి **ఉపసర్జనీకృతస్వార్థౌ** అని చెప్పబడింది. ఎక్కడ అర్థం తాను అప్రధానమయి, శబ్దము తన అర్థమును అప్రధానంగా చేసుకుని మరొక అర్థాన్ని అభివ్యక్తం చేస్తాయో అది ధ్వని. అటువంటి ధ్వని వాటిలో ఎలా అంతర్భవిస్తుంది? వ్యంగ్యం ప్రధానంగా ఉంటే ధ్వని. సమాసోక్త్యాదులలో వ్యంగ్యప్రాధాన్యం లేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సమాసోక్తిలో అయితే – **ఉపోఢరాగుడయిన చంద్రునిచేత విలోలతారకమయిన నిశాముఖం ఆ విధంగా గ్రహింపబడింది, ఏ విధంగా అంటే రాగంవలన జారిపోయిన తిమిరాంశుకము ఆమె చేత గుర్తింపబడలేదు.** ఇత్యాదులందు నాయికానాయక వ్యవహారం ఆరోపింపబడిన నిశాచంద్రులే వాక్యార్థం కనుక వ్యంగ్యముచేత అనుసరించబడిన వాచ్యమే ప్రధానంగా తెలుస్తోంది.

వివరణ – వ్యంగ్యార్థం స్పష్టంగా ఉన్న సమాసోక్త్యాద్యలంకారాల్లో ధ్వని అంతర్భవిస్తుందేమో అనే సంశయం అవసరం లేదు. ధ్వనిలక్షణంలో **ఉపసర్జనీకృతస్వార్థౌ** అనే ఒక దళం ఉంది. దానికి "వాచ్యం తాను అప్రధానమై, శబ్దము తన అర్థాన్ని అప్రధానంగా చేసుకుని వ్యంగ్యార్థాన్ని బోధిస్తే అది ధ్వని. అంటే ధ్వనిలో వ్యంగ్యార్థానికి ప్రాధాన్యం ఉండాలి. వాచ్యవాచకాలు అప్రధానములౌతాయి" అని భావం. సమాసోక్త్యాదులలో వ్యంగ్యం ఉంటుంది కాని దానికి ప్రాధాన్యం ఉండదు. వాచ్యార్థానికే ప్రాధాన్యం ఉంటుంది. సమాసోక్తికి ఒక ఉదాహరణం "**ఉపోఢరాగేణ**"అనేది. రాగంవలన జారిపోయిన తిమిరాంశుకము ఆమెచేత గుర్తింపబడని విధంగా ఉపోఢరాగుడయిన చంద్రునిచేత విలోలతారకమయిన నిశాముఖం గ్రహింపబడింది. అని ఆ శ్లోకానికి భావం. ఆ శ్లోకంలో రాత్రి ప్రారంభమయింది. చంద్రుడుదయించాడు. ఉదయించే చంద్రుడు ఎర్రగా ఉన్నాడు. అందువలన తెలియకుండగానే చీకటి జారిపోయింది అనే చంద్రోదయ వృత్తాంతం ప్రధానం. అయితే రాగ, తారక, ముఖ, అంశుక మొదలయిన పదాలు, శశి అనే పుంలింగము. నిశా అనే స్త్రీలింగము వీటి సామర్థ్యంచేత అనురాగవశుడయిన శశి అనే ఒక నాయకుడు చంచలక్షేత్ర అయిన నిశ అనే కాంతముఖాన్ని గ్రహించే వారికి రాగవశం చేత ఆ నాయిక వస్త్రం జారి పోయింది. అయినా ఆమె గుర్తించలేదు. అనే నాయికానాయకుల వృత్తాంతం వ్యంగ్యం అవుతోంది. అయినా అది అప్రస్తుతం కనుక అప్రధానం. నాయికానాయకవ్యవహారం ఆరోపింపబడిన నిశాశశి వృత్తాంతమే ప్రధానం. అందువలన వ్యంగ్యార్థానికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాధాన్యంలేని వాచ్యార్థానికే ప్రాధాన్యం ఉన్న సమాసోక్తిలో ధ్వని ఎలా అంతర్భవిస్తుంది ?

आक्षेपेऽपि व्यङ्ग्यविशेषाधिक्षेपिणोऽपि वाच्यस्यैव चारुत्वम्। प्राधान्येन वाच्यार्थः आक्षेपोक्तिसामर्थ्यादेव जायते । तथा हि –तत्र शब्दोपारूढो विशेषाभिधानेच्छया प्रतिषेधरूपो य आक्षेपः स एव व्यङ्ग्यविशेषम् आक्षिपन् मुख्यं काव्यशरीरम् । चारुत्वोत्कर्षनिबन्धना हि वाच्यव्यङ्ग्ययोः प्राधान्यविवक्षा ।

यथा – अनुरागवती सन्ध्या दिवसस्तत्पुरस्सरः ।
अहो दैवगतिः कीदृक्तथापि न समागमः ॥

अत्र सत्यामपि व्यङ्ग्यप्रतीतौ वाच्यस्यैव चारुत्वमुत्कर्षवदिति तस्यैव प्राधान्यविवक्षा । यथा च दीपकापह्नुत्यादौ व्यङ्ग्यत्वेन उपमायाः प्रतीतावपि प्राधान्येनाविवक्षितत्वात् न तथा व्यपदेशः तद्वदत्रापि द्रष्टव्यम् ।

అనువాదం–ఆక్షేపాలంకారంలో కూడా వ్యంగ్యవిశేషాన్ని ఆక్షేపించేదైనప్పటికీ వాచ్యానికే చారుత్వం ఉంటుంది. ఆక్షేపాన్ని చెప్పడం యొక్క సామర్థ్యం వల్లనే వాచ్యార్థం ప్రధానంగా తెలుస్తుంది. ఎందుచేతననగా – ఏదో ఒక విశేషాన్ని చెప్పాలనే కోరికతో చేయబడిన వాచ్యమైన నిషేధరూపమైన ఏ ఆక్షేపం ఉందో అదే వ్యంగ్యవిశేషాన్ని ఆక్షేపిస్తూ ముఖ్యమైన కావ్య శరీరమవుతుంది. వాచ్యవ్యంగ్యాల ప్రాధాన్యవివక్షకు చారుత్వోత్కర్ష మూలం. ఏ విధంగా అంటే-

సంధ్య అనురాగం కలది. దివసము దానికి ముందు నడుస్తున్నది. దైవగతి ఎటువంటిదో కదా ! అయినా సమాగమం లేదు.

ఇక్కడ వ్యంగ్యప్రతీతి ఉన్నా వాచ్యంయొక్క సౌందర్యమే అధికం కనుక దానికే ప్రాధాన్యం వివక్షితం. ఏ విధంగా అంటే దీపకము అపహ్నుతి మున్నగువాటిలో ఉపమ వ్యంగ్యంగా ప్రతీయమానం అవుతున్నా అది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రధానంగా వివక్షితం కాకపోవడం చేత ఉపమ అనే వ్యవహారం లేదు. అదే విధంగా ఇక్కడకూడా.

వివరణ – ఏదో ఒక విశేషాన్ని చెప్పడం కోసం ఇష్టమైనదానిని చెప్పి నిషేధించడం కాని, చెప్పబోయి నిషేధించడం కాని ఆక్షేపాలంకారం. ఆక్షేపం అంటే లాగుట అని నిషేధమని కూడా అర్థాలు. తనను విడిచి దూరదేశం వెళ్ళబోతున్న ప్రియునితో ప్రియురాలు "నేను నిన్ను క్షణకాలమయినా చూడక పోతే బెంగపడిపోతాను. ఇంతమాత్రం చాలు. నీకప్రియం చెప్పడం ఎందుకులే" అని అన్నది. ఇది ఆక్షేపాలంకారానికి ఉదాహరణం. నిన్ను చూడకపోతే మరణిస్తాను అని చెప్పబోతూ ఇంతమాత్రం చాలు. అప్రియం చెప్పడం ఎందుకు? అనే మాటల చేత దాన్ని చెప్పడం నిషేధించింది. ఇంత మాత్రం చాలు. చెప్పడం ఎందుకు? అనే ప్రతిషేధం చేతనే వ్యంగ్యమైన నేను మరణిస్తాను అనేది ఆక్షేపింపబడు తున్నది. సౌందర్యం వాచ్యమైన ప్రతి షేధంలోనే ఉంది. అంటే ఆక్షేపంలోనే ఉంది. సౌందర్యం ఎక్కడ ఉంటే దానిని బట్టే వ్యవహారం. అందువలన ఇక్కడ ఆక్షేపం అనే వ్యవహారం. దీపకంలో ఉపమవ్యంగ్యం. అయినా దానికి ప్రాధాన్యం లేదు. సౌందర్యం దీపకంలోనే ఉంది. అందువల్ల దీపకమని వ్యవహారం. అదే విధంగా ఇక్కడకూడా '**అనురాగవతీ సంధ్యా**' అనేది సమాసోక్తికుదాహరణం. అక్కడ నాయికానాయక వృత్తాంతం వ్యంగ్యం. అయినా వాచ్యమైన సంధ్యకే ప్రాధాన్యం అందువల్ల ధ్వని వీటిలో అంతర్భవించదు.

अनुक्तनिमित्तायामपि विशेषोक्तौ –

आहूतोऽपि सहायैरोमित्युक्त्वा विमुक्तनिद्रोऽपि ।
गन्तुमना अपि पथिकः सङ्कोचं नैव शिथिलयति ॥

इत्यादौ व्यङ्ग्यस्य प्रकरणसामर्थ्यात् प्रतीतिमात्रम्। न तु तत्प्रतीतिनिमित्ता काचिच्चारुत्वनिष्पत्तिरिति न प्राधान्यम् ।

అనువాదం – నిమిత్తం చెప్పబడని విశేషోక్తియందు కలసి ప్రయాణం చేస్తున్నవారిచేత పిలువబడ్డా వస్తున్నాను అని చెప్పి విడవబడిన నిద్ర కలవాడైనా

వెళ్ళాలని అనుకుంటున్నవాడైనా పాంథుడు సంకోచాన్ని= ముణిచిపెట్టుకుని పడుకోవడాన్ని విడిచిపెట్టడం లేదు.

ఇత్యాదులలో ప్రకరణసామర్థ్యంవల్ల వ్యంగ్యం ప్రతీతమౌతోంది. అంతే, ఆ ప్రతీతివల్ల ఎటువంటి చారుత్వము లేదు. కనుక దానికి ప్రాధాన్యం లేదు.

వివరణ – కారణం ఉన్నా కార్యం ఉత్పన్నం కాకపోతే అది విశేషోక్తి అనే అలంకారం. అది అచింత్యనిమిత్త, ఉక్తనిమిత్త, అనుక్తనిమిత్త అని మూడు విధాలు. కార్యం ఎందుకు ఉత్పన్నం కాలేదో ఆ కారణం ఊహింపశక్యం కానిదైతే అది అచింత్యనిమిత్తవిశేషోక్తి. ఆ కారణం చెప్పబడితే అది ఉక్తనిమిత్తవిశేషోక్తి. కారణం చెప్పబడకపోతే అది అనుక్తనిమిత్త విశేషోక్తి. **ఆహూతోపి** అనేది బాటసారి సంకోచాన్ని వదలకపోవడంలో చలి కారణం లేదా నిద్ర వస్తే కల వస్తుంది, కలవస్తే కలలో ప్రియురాలి సమాగమం లభిస్తుంది అనే ఆశ కారణం. అది చెప్పబడలేదు కనుక అనుక్తనిమిత్త విశేషోక్తి ఏమయినా ఆ కారణం వ్యంగ్యం. అందులో చారుత్వం లేదు. కాబట్టి ఆ వ్యంగ్యానికి ప్రాధాన్యం లేదు. అందువలన విశేషోక్తిలో ధ్వని అంతర్భవించదు.

पर्यायोक्तेऽपि यदि प्राधान्येन व्यङ्ग्यत्वम्, तद्भवतु नाम तस्य ध्वनावन्तर्भावः । न तु ध्वनेस्तत्रान्तर्भावः । तस्य महाविषयत्वेनाङ्गित्वेन च प्रतिपादयिष्यमाणत्वात् । न पुनः पर्यायोक्ते भामहोदाहृतसदृशे व्यङ्ग्यस्यैव प्राधान्यम् । वाच्यस्य तत्रोपसर्जनभावेनाविवक्षितत्वात् ।

अपह्नुतिदीपकयोः पुनर्वाच्यस्य प्राधान्यं व्यङ्ग्यस्य चानुयायित्वं प्रसिद्धमेव ।

అనువాదం – పర్యాయోక్తంలోకూడా వ్యంగ్యానికి ప్రాధాన్యం ఉంటే ఆ పర్యాయోక్తం ధ్వనిలో అంతర్భవిస్తుంది కాని ధ్వని పర్యాయోక్తంలో అంతర్భవించదు. ఎందుకంటే ధ్వనిపరిధి చాలా విస్తృతమయినది, ధ్వని అంగి అని ప్రతిపాదింపబడనున్నది కనుక. భామహుడుదాహరించిన పర్యాయోక్తం వలె ఉండే పర్యాయోక్తంలో వ్యంగ్యానికి ప్రాధాన్యమే లేదు, ఎందువల్లననగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అక్కడ వాచ్యాన్ని ఉపసర్జనం చెయ్యాలనే ఇచ్ఛలేదు. అపహ్నుతి దీపకాలంకారాలలోనైతే వాచ్యానికి ప్రాధాన్యం వ్యంగ్యానికి వాచ్యానుయాయిత్వం ప్రసిద్ధమే.

వివరణ – పర్యాయోక్తంలో వ్యంగ్యం ప్రధానమయితే పర్యాయోక్తాన్ని ధ్వనిలో అంతర్భవింప చేయాలి కాని ధ్వనిని పర్యాయోక్తంలో అంతర్భవింపచేయడం కుదరదు. ఎందుకంటే పర్యాయోక్తం పరిధి చాలా సంకుచితం. పర్యాయోక్తం అంగం ధ్వని పరిధి చాలా విస్తృతం. ధ్వని అంగి కనుక. ఇక భామహుడు పర్యాయోక్తానికి **"గృహేష్వధ్వసు వా నాన్నం భుంజ్మహే యదధీతినః విప్రా న భుజ్జతే"** అని ఉదాహరించాడు. వేదాధ్యయనం చేసిన విప్రులు తినని అన్నాన్ని గృహాల్లో కాని మార్గాల్లో కాని తినము అని దీని అర్థం. ఇవి శిశుపాలునితో శ్రీకృష్ణుడన్నమాటలు. ఇక్కడ వ్యంగ్యం అన్నంలో విషం కలపడాన్ని నివారించడమే. అయితే దానికందం ఏమీ లేదు. అందువల్ల అటువంటి పర్యాయోక్తాలలో ధ్వని అంతర్భవించే ప్రశ్నే ఉదయించదు. అపహ్నుతి దీపకాలలో వాచ్యమే ప్రధానం కనుక అక్కడ కూడా ధ్వని అంతర్భవించే ప్రసక్తి లేదు.

सङ्करालङ्कारेऽपि यदा अलङ्कारः अलङ्कारान्तरच्छायामनुगृह्णाति, तदा व्यङ्ग्यस्य प्राधान्येन अविवक्षितत्वान्न ध्वनिविषयत्वम् । अलङ्कारद्वय-सम्भावनायां तु वाच्यव्यङ्ग्ययोः समं प्राधान्यम् । अथ वाच्योपसर्जनीभावेन व्यङ्ग्यस्य तत्रावस्थानं तदा सोऽपि ध्वनिविषयोऽस्तु, न तु स एव ध्वनिरिति वक्तुं शक्यम् । पर्यायोक्तनिर्दिष्टन्यायात् । अपि च सङ्करालङ्कारेऽपि च क्वचित् सङ्करोक्तिरेव ध्वनिसम्भावनां निराकरोति ।

అనువాదం– సంకరాలంకారంలో కూడా ఎపుడు ఒక అలంకారం మరొక అలంకారం యొక్క ఛాయను అనుగ్రహిస్తుందో అపుడు వ్యంగ్యానికి ప్రాధాన్యం వివక్షితం కాదు కనుక అది ధ్వనికి విషయం కాదు. ఒక చోట రెండు అలంకారాలు కలిసి ఉన్నట్లుగా చెప్పడానికి వీలయినపుడు మాత్రం వాచ్యవ్యంగ్యాలకి ప్రాధాన్యం సమంగా ఉంటుంది. ఎక్కడ వాచ్యం

అప్రధానమూ వ్యంగ్యాలంకారము ప్రధానమూ అవుతాయో అది ధ్వనికి విషయం కానివ్వండి. కాని అదే ధ్వని అని చెప్పడానికి వీలు కాదు పర్యాయోక్తం దగ్గర చెప్పిన యుక్తిననుసరించి. సంకరాలంకరంలో సంకరము అనే మాట ధ్వని అవకాశాన్ని నిరాకరిస్తోంది.

వివరణ - సంకరాలంకారంలో ధ్వని అంతర్భవించదు అని నిరూపిస్తున్నాడు. రెండు అలంకారములు విడదీయలేనంతగా కలిసి ఉంటే దాన్ని సంకరాలంకారము అంటారు అది నాలుగురకాలు 1.సందేహసంకరం 2. శబ్దార్థాలంకార సంకరం 3. ఏకవాచకానుప్రవేశసంకరం 4. అనుగ్రాహ్యానుగ్రాహక భావసంకరం అని.

1.సందేహసంకరం - ఒకే చోట రెండు అలంకారాలు కలుస్తాయి. ఒకేమారు రెండిటినీ చెప్పటానికి వీలుండదు. ఒకే దానిని గ్రహించడంలో యుక్తి కాని దోషం కాని ఉండదు. ఉదా-

शशिवदना सितसरसिजनयना सितकुन्ददशनपङ्क्तिरियम् ।
गगनजलस्थलसम्भवहृद्याकारा कृता विधिना ॥

భావం- శశివదనా అంటే చంద్రుడుముఖంగా కలది అని రూపకమా, లేక చంద్రుని వంటి ముఖం కలది అని ఉపమా? అని సందేహం కనుక సందేహసంకరం. ఒక అలంకారం వాచ్యమయితే రెండోది వ్యంగ్యం కావచ్చు. కాని ఏది వాచ్యం ఏది వ్యంగ్యం అని నిశ్చయించలేము. అందువలన ఇక్కడ ధ్వనికి అవకాశం లేదు. వ్యంగ్యం ఏదో తెలిసి దానికి ప్రాధాన్యం ఉంటే కదా అది ధ్వని అయ్యేది?

2. శబ్దార్థాలంకారసంకరం-శబ్దాలంకారం, అర్థాలంకారం విడదీయలేనంతగా కలిసి ఉంటే శబ్దార్థాలంకార సంకరం.

ఉదా- **स्मरस्मरमिव प्रियं रमयसे यदारिगनात्।।**

స్మరస్మరమివ అనేచోట సమానాకారం కల స్వరవ్యంజనాల సముదాయం అవృత్తి అయింది కనుక మొదటిస్మర అంటే స్మరింపుము అని రెండవ స్మరమ్

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంటే మన్మథుని అని అర్థభేదం ఉంది కనుక యమకం, స్మరమివ ప్రియం = స్మరునివలె ప్రియుని అనడం చేత ఉపమ. అందువలన యమకోపమాసంకరం. ఇక్కడ వ్యంగ్యం ఉండే ప్రసక్తి లేదు కనుక ధ్వని ఈ సంకరంలో అంతర్భవిస్తుందా అనే ప్రశ్న ఉదయించదు.

3. ఏకవాచకానుప్రవేశసంకరం – ఒక వాక్యాంశంలో అనేకాలంకారములు కలిసి ఉంటే అది ఏకవాచకానుప్రవేశ సంకరం.

ఉదా – तुल्योदयावसानत्वात् गतेस्तं प्रति भास्वति।
वासाय वासरः क्लान्तो विशतीव समो गुहम् ॥

భావం- సూర్యుడస్తమించగా పగలు సూర్యునితో సమానమయిన ఉదయం అస్తమయం కలిగిఉండడంవల్ల అలసినదై నివాసం కొఱకు చీకటి అనే గుహలోకి ప్రవేశిస్తున్నట్లున్నది.

ఇక్కడ తమస్సే గుహ అనే రూపకం, పగటియందు ప్రభువుకు ఆపదరాగా ప్రభువునందలిభక్తిచేత ప్రతాన్ని స్వీకరింపబోయే కులపుత్రకుని యొక్క రూపణాన్ని చూపుతున్నది. అందువల్ల ఇది ఏకదేశవివర్తిరూపకం, తమస్సు అనే గుహ అనేది ఒక రూపకం. పగలు అనే కులపుత్రుడు అనేది ఒక రూపకం. మొదటి రూపకంలో ఉపమానం ఉపమేయం రెండూ చెప్పబడ్డాయి. రెండో రూపకంలో పగలు అనే ఉపమేయం చెప్పబడెడి కులపుత్రుడు అనే ఉపమానం చెప్పబడలేదు. ఊహింపబడుతుంది. ఒక రూపణాన్ని బట్టి రెండవరూపణంలో ఉపమానం ఊహింపబడితే అది ఏకదేశ వివర్తిరూపకం. విశతీవ అన్నచోట ఉత్ప్రేక్ష. ఈ విధంగా ఏకదేశవివర్తిరూపకం ఉత్ప్రేక్ష అనే రెండలంకారాలు కలసి ఉన్నాయి. వీటిలో ఒకటి వాచ్యం రెండోది వ్యంగ్యం అని చెప్పడానికి వీలులేదు. అందువలన ధ్వని ఇక్కడ అంతర్భవిస్తుంది అనే ఊహకవకాశం లేదు.

4. అనుగ్రాహ్యానుగ్రాహకసంకరం- ఒక అలంకారం మరొక అలంకారాన్ని అనుగ్రహిస్తుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉదా. प्रवातनीलोत्पलनिर्विशेषम् अधीरविप्रेक्षितमायताक्ष्याः।
तया गृहीतं नु मृगांगनाभ्यः ततो गृहीतं नु मृगांगनाभिः।।

భావం – అధికంగా గాలి ఉన్నచోట ఉన్న నల్లకలువల వంటి పార్వతీదేవి చూపు పార్వతిచేత ఆడలేళ్ళనుండి గ్రహింపబడిందో లేదా ఆడలేళ్ళచేత పార్వతి నుండి గ్రహింపబడిందో?

ఈ శ్లోకంలో సందేహాలంకారం వాచ్యం. ఆడలేళ్ళ చూపులకు పార్వతి చూపులకు పోలిక వ్యంగ్యం కనుక ఉపమవ్యంగ్యం. ఆ ఉపమ లేకపోతే వాచ్యమైన సందేహమే కలుగదు. కనుక వ్యంగ్యమైన ఉపమ వాచ్యమైన సందేహానికి అనుగ్రాహకం. అందువలన వ్యంగ్యం అయిన ఉపమ అప్రధానమయింది. వ్యంగ్యం అప్రధానం కనుక ధ్వనికిక్కడ అవకాశమేలేదు.

ఈ విధంగా నాల్గు సంకరాలలోనూ ధ్వని అంతర్భవించదని తేలింది. ఎక్కడైనా ఒకవేళ వ్యంగ్యానికి ప్రాధాన్యం ఉంటే ధ్వని పరిధి చాలా విస్తృతమైనది, ధ్వని అంగి కనుక సంకరమే ధ్వనిలో అంతర్భవించాలి. పైగా సంకరం అంటే పూర్తిగా పాలూ నీళ్ళల్లా కలిసిపోవడం. అటువంటపుడు ఒక దానికి ప్రాధాన్యం అని చెప్పడం ఎలా కుదురుతుంది ?

अप्रस्तुतप्रशंसायामपि यदा सामान्यविशेषाभावात् निमित्तनिमित्ति भावाद्वा अभिधीयमानस्य अप्रस्तुतस्य प्रतीयमानेन प्रस्तुतेनाभिसम्बन्धः तदा अभिधीयमानप्रतीयमानयोः सममेव प्राधान्यम् । यदा तावत् सामान्यस्य अप्रस्तुतस्य अभिधीयमानस्य प्राकरणिकेन विशेषण प्रतीयमानेन सम्बन्धः तदा विशेषप्रतीतौ सत्यामपि प्राधान्येन तत्सामान्येना अविनाभावात् सामान्यस्यापि प्राधान्यम् ।

यदापि विशेषस्य सामान्यनिष्ठत्वं तदापि समान्यस्य प्राधान्ये सामान्ये सर्वविशेषाणामन्तर्भावात् अशेषस्यापि प्राधान्यम् । निमित्तनिमित्ति भावे च अयमेव न्यायः । यदा तु सारूप्यमामत्रवशेन अप्रस्तुतप्रशंसायां

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्रकृताप्रकृतयोः सम्बन्धः तदापि अप्रस्तुतस्य सरूपस्याभिधीयमानस्य प्राधान्येन विवक्षायां ध्वनावेवान्तः पातः । इतरथा तु अलङ्कारान्तरमेव ।

అనువాదం- అప్రస్తుతప్రశంసలో కూడా సామాన్యవిశేషభావం వలన గాని కార్యకారణభావం వలన గాని వాచ్యమైన అప్రస్తుతానికి వ్యంగ్యమైన ప్రస్తుతంతో సంబంధం ఎప్పుడు ఉంటుందో అపుడు వాచ్యవ్యంగ్యములకు ప్రాధాన్యం సమంగా ఉంటుంది. వాచ్యమూ అప్రస్తుతమూ అయిన సామాన్యానికి వ్యంగ్యమూ ప్రస్తుతమూ అయిన విశేషంతో సంబంధం ఉన్నపుడు విశేషప్రతీతి కలగగా విశేషానికి ప్రాధాన్యం ఉంటే విశేషానికి దాని సామాన్యంతో అవినాభావం ఉంటుంది కనుక సామాన్యానికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. విశేషం వలన సామాన్యప్రతిపత్తి కల్గినపుడు కూడా సామాన్యానికి ప్రాధాన్యం ఉంటే సామాన్యమందు సర్వవిశేషాలు అంతర్భవిస్తాయి కనుక విశేషానికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. కార్యకారణభావంలో కూడా ఇదే న్యాయం. ఎపుడు సారూప్యమాత్రంచేత అప్రస్తుతప్రశంసలో అప్రకృత ప్రకృతాలకు సంబంధం ఉంటుందో అపుడు కూడా వాచ్యమూ సదృశమూ అయిన అప్రస్తుతానికి ప్రాధాన్యం వివక్షితం కాకపోతే దానికి ధ్వనిలోనే అంతర్భావం. వాచ్యానికే ప్రాధాన్యం చెప్పాలని ఉంటే అది అలంకారాంతరమౌతుంది.

వివరణ - అప్రస్తుతప్రశంసలో ధ్వని అంతర్భావాన్ని నిరాకరిస్తున్నాడు-

అప్రస్తుతవృత్తాంతాన్ని వర్ణిస్తే దానివలన ప్రస్తుతవృత్తాంతం ప్రతీయమానమైతే అది అప్రస్తుతప్రశంసాలంకారం. **ఏకః కృతీ శకుంతేషు యోన్యం శక్రాన్నయాచతే** అని దానికుదాహరణం. ఇంద్రుని తప్ప మఱొకరిని యాచించని చాతకపక్షి వక్షులలో ధన్యురాలు అని దానర్థం. చాతకపక్షివృత్తాంతం అప్రస్తుతం. దీనివలన తనకాశ్రయమిచ్చిన మహారాజుని తప్ప మఱొకరిముందు చెయ్యి చాపని ఓ పండితుని వృత్తాంతం వ్యంగ్యం. అది ప్రస్తుతం. ఈ విధంగా అప్రస్తుతం వలన ప్రస్తుతవృత్తాంతం తెలియాలి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంటే అప్రస్తుతప్రస్తుత వృత్తాంతాలకు సంబంధం ఉన్నపుడే తెలుస్తుంది. ఆ సంబంధం మూడు రకాలు. సామాన్యవిశేషభావం, కార్యకారణభావం, సారూప్యము అని. సామాన్యవిశేషభావం సంబంధమయినవుడు అప్రస్తుప్రశంస రెండు రకాలు. 1. అప్రస్తుతం సామాన్యం, ప్రస్తుతం విశేషం అవుతాయి. ఇది ఒక విధం 2. అప్రస్తుతం విశేషం, ప్రస్తుతం సామాన్యం అవుతాయి. ఇది రెండో విధం. కార్యకారణభావం సంబంధమయినపుడు అప్రస్తుతప్రశంస రెండు రకాలు. 1. అప్రస్తుతం కారణం, ప్రస్తుతం కార్యం అవుతాయి. ఇది ఒక విధం. 2. అప్రస్తుతం కార్యం, ప్రస్తుతం కారణం అవుతాయి. ఇది రెండో విధం. సారూప్యం సంబంధమయినపుడు ఒకే విధం. ఇలా మొత్తం అప్రస్తుతప్రశంస అయిదు విధాలు. అప్రస్తుత ప్రశంసలో అప్రస్తుతం వాచ్యం అవుతుంది.. ప్రస్తుతం వ్యంగ్యం ప్రధానము అవుతుంది.

వాచ్యమయిన అప్రస్తుతం సామాన్యం, దానివలన వ్యంగ్యమయిన ప్రస్తుతం విశేషం అయిన అప్రస్తుతప్రశంసాభేదంలో విశేషం ప్రస్తుతం కనుక ప్రధానమవుతుంది. సామాన్యంతో విశేషం అవినాభూతంగా ఉంటుంది కనుక, అంటే విశేషమనేది సామాన్యం లేకుండగా ఉండదు కనుక, విశేషం ప్రధానమయితే సామాన్యమూ ప్రధానమవుతుంది. ఈ విధంగా వాచ్యమూ వ్యంగ్యమూ రెండూ ప్రధానాలే కనుక ధ్వని ఆ అప్రస్తుతప్రశంసలో అంతర్భవించదు. మఱొక అప్రస్తుతప్రశంసాభేదం చూద్దాం. వాచ్యమయిన అప్రస్తుతం విశేషం, దానివలన వ్యంగ్యమయిన ప్రస్తుతం సామాన్యం అయిన భేదంలో సామాన్యం ప్రధానమవడం చేత విశేషమూ ప్రధానమవుతుంది. వాచ్యమూ వ్యంగ్యమూ సమంగా ప్రధానములయిన కారణంగా ఈ భేదంలో కూడా ధ్వని అంతర్భవించదు.

ప్రస్తుతాప్రస్తుతములకు కార్యకారణభావసంబంధమయినపుడు కూడా ఇంతే. ఇక ప్రస్తుతాప్రస్తుతాలకు సారూప్యం సంబంధమయినపుడు వాచ్యమయిన అప్రస్తుతానికి ప్రాధాన్యం లేక, వ్యంగ్యమయిన ప్రస్తుతానికే ప్రాధాన్యం ఉంటే అది ధ్వని కావచ్చు. అంటే ఆ అప్రస్తుతప్రశంసాభేదాన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మహావిషయమయిన ధ్వనిలో అంతర్భవింపచేయాలి. అలాకాక వాచ్యమయిన అప్రస్తుతానికి ప్రాధాన్యం ఉంటే అది అలంకారాంతరమే.

तदयमत्र संक्षेपः –

व्यङ्ग्यस्य यत्राप्राधान्यं वाच्यमात्रानुयायिनः।
समासोक्त्यादयस्तत्र वाच्यालङ्कृतयः स्फुटाः॥

व्यङ्ग्यस्य प्रतिभामात्रे वाच्यार्थानुगमेऽपि वा ।
न ध्वनिर्यत्र वा तस्य प्राधान्यं न प्रतीयते ॥

तत्परावेध शब्दार्थौ यत्र व्यङ्ग्यं प्रति स्थितौ ।
ध्वनेः स एव विषयो मन्तव्यः सङ्करोज्झितः॥

అనువాదం – ఇంతవరకూ చెప్పిన దానికిది సంక్షేపం.

వాచ్యాన్ని అనుసరించి మాత్రమే ఉంటూ దానికి ఉపకారకంగా ఉండే వ్యంగ్యానికి ఎక్కడ ప్రాధాన్యం ఉండదో అక్కడ సమాసోక్తి మొదలయిన వాచ్యాలంకారములు స్పష్టములు.

వ్యంగ్యానికి భావం మాత్రమే ఉన్నా వాచ్యార్థాన్ని అనుసరించడం మాత్రమే ఉన్నా, వ్యంగ్యానికి ప్రాధాన్యం కన్పడకున్నా ధ్వనికాదు.

ఎక్కడ శబ్దార్థాలు వ్యంగ్యమందే పరమతాత్పర్యం కలవిగా ఉంటాయో అది సందేహాలకు తావులేని ధ్వని విషయముగా తెలియదగ్గది.

तस्मान्न ध्वेरन्यत्रान्तर्भावः । इतश्च नान्तर्भावः, यतः काव्यविशेषः अङ्गी ध्वनिरिति कथितः । तस्य पुनरङ्गानि अलङ्कारा गुणा वृत्तयश्चेति प्रतिपादयिष्यन्ते । न च अवयव एव पृथग्भूतो अवयवीति प्रसिद्धः । अपृथग्भावे तु तदङ्गत्वं तस्य । न तु तत्त्वमेव । यत्रापि वा तत्त्वं तत्रापि ध्वनेर्महाविषयत्वात् न तन्निष्ठत्वमेव ।

అనువాదం – ఇందువలన కూడా ధ్వని ఇతరమైన వాటిలో అంతర్భవించదు. ఎందువల్లనంటే అంగియైన కావ్యవిశేషం ధ్వని అని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చెప్పబడింది. అలంకారములు, గుణాలు, వృత్తులు ధ్వనికి అంగాలు అని ప్రతిపాదించ బోతున్నాం. అవయవాన్నే అవయవినుంచి వేరుచేసి అవయవి అనడం ప్రసిద్ధం కాదు. వేరుచేయకపోతే అది దానికి అంగముగానే ఉంటుంది. అంతేకాని అంగికాదు. అది అంగియైతే కూడా ధ్వని మహావిషయం కావడం వల్ల ధ్వని దానిలోనే ఇమిడిపోవడం ఉండదు.

వివరణ – ధ్వని ఇతరములలో అంతర్భవించకపోవడానికి మరో యుక్తి చెప్తున్నాడు. ధ్వని అంగి, అలంకారాదులు అంగములు, అందువల్ల అవి వేరు. ఒక్కొక్క అవయవం వేరుగా అవయవి కాదు. ఇతర అవయవాలతో కలిసి ఉన్నపుడు కూడా అది అంగమే అవుతుంది కాని ఆ ఒక్కటే అంగి అయిపోదు.

सूरिभिः कथित इति विद्वदुपज्ञेयमुक्तिः न यथाकथञ्चित् प्रवृत्तेति प्रतिपाद्यते। प्रथमे हि विद्वांसो वैय्याकरणाः, व्याकरणमूलत्वात् सर्वविद्यानाम् ते च श्रूयमाणेषु वर्णेषु ध्वनिरिति व्यवहरन्ति । तथैवान्यैः तन्मतानुसारिभिः सूरिभिः काव्यतत्वार्थदर्शिभि वाच्यवाचकसम्मिश्रः शब्दात्मा काव्यमिति व्यपदेश्यो व्यञ्जकत्वसाम्याद् ध्वनिरित्युक्तः ।

न चैवं विधस्य ध्वनेः वक्ष्यमाणप्रभेदतद्भेदसङ्कलनया महाविषयस्य यत्प्रकाशनं तदप्रसिद्धालङ्कारविशेषमात्रप्रतिपादनेन तुल्यमिति तद्भावितचेतसां युक्तं एव संरम्भः । न च तेषु कथञ्चिदीर्ष्यया कलुषित शेमुषीकत्वम् आविष्करणीयम् । तदेवं ध्वनेस्तावदभाववादिनः प्रत्युक्ताः ।

అనువాదం – సూరిభిః కథితః = పండితులచేత చెప్పబడింది అనడంవల్ల ధ్వని అనేది విద్వాంసుల చేత ప్రారంభించబడింది అంతేకాని ఏదో విధంగా అనాలోచితంగా చెప్పినది కాదు. అని సూచింపబడింది. సర్వవిద్యలకు వ్యాకరణం మూలం కనుక విద్వాంసులలో వైయాకరణులు అగ్రగణ్యులు. వారు చెవికి వినబడే వర్ణాలను ధ్వని అని వ్యవహరిస్తున్నారు. అదే విధంగా వారి మతాన్ని అనుసరించే కావ్యతత్త్వం తెలిసిన పండితులు కూడా కావ్యం అని చెప్పదగిన శబ్దార్థసంమిశ్రమైన శబ్దాన్ని వ్యంజకత్వ సామ్యాన్ని బట్టి ధ్వని అని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యవహరిస్తున్నారు. చెప్పబడే ప్రభేదాలనూ తద్భేదాలనూ కలపగా మహావిషయమయిన ఇటువంటి ధ్వనిని ప్రకాశింప చేయడం అప్రసిద్ధమయిన ఏదో ఒక అలంకారాన్ని ప్రతిపాదించడం వంటిది కాదు కనుక ధ్వనిని చక్కగా అవగాహన చేసుకున్నవారికి ఈ విషయంలో హడావుడి యుక్తమే. వాళ్ళపైఈర్ష్య పడి వారు మలినమైన బుద్ధికలవారు అనడం తగదు. ఈ విధంగా ధ్వన్యభావవాదులు నిరాకరించబడ్డారు.

వివరణ – వైయాకరణులు స్ఫోటవాదులు. ఆ వాదం యొక్క స్వరూపం సంక్షిప్తంగా ఇలా ఉంటుంది. అర్థం పదాలవల్ల, వాక్యాలవల్ల తెలుస్తుంది. వాక్యం అంటే పదాల సముదాయం. పదం అంటే అక్షరాల సముదాయం. ఉచ్చరింపబడిన శబ్దం రెండు క్షణాలుంటుంది. రామ అనే పదంలో ర్+ఆ+మ్+అ అనే నాల్గు వర్ణాలున్నాయి. రెండవవర్ణాన్ని వినేసరికి మొదటివర్ణం మూడవవర్ణంవినేసరికి రెండవవర్ణం నాల్గవవర్ణాన్ని వినేసరికి మూడవవర్ణం నశించిపోతాయి. అందువలన నాల్గవవర్ణాన్ని లేదా చివరవర్ణాన్ని వినేసరికి ముందు వర్ణాలన్నీ నశించడంవల్ల పదమే లేదు. పదమంటే ఒక క్రమంకల వర్ణాల సముదాయం కదా ! పదమే లేనపుడు పదార్థబోధ దేనివల్ల కలుగుతుంది? పదమే లేనపుడిక వాక్యం ఏవిధంగా నిర్మాణమౌతుంది? అదే విధంగా వాక్యమే లేనపుడు అర్థబోధ దేనివల్ల కల్గుతుంది? అందువలన అటువంటి చోట ప్రకియ ఎలా ఉందంటే ముందర వర్ణాల శ్రవణంవల్ల కలిగిన వాటి సంస్కారాలు+చివర వర్ణం యొక్క శ్రవణానుభవం కలిసి నిత్యమైన పదాన్ని స్ఫురింపచేస్తాయి. అదేవిధంగా నిత్యమైన వాక్యాన్ని అంటే శబ్దం రెండురకాలు. వినబడే శబ్దం ఒకటి. అది నశించే స్వభావం కలది అనిత్యము. దానివలన స్ఫురించే అదే ఆకారం కల శబ్దం ఒకటి. అది నిత్యం. అర్థబోధ కలిగేది దానివలన, ఈ రెండింటిలో అనిత్యశబ్దానికి ధ్వని అని నిత్యశబ్దానికి స్ఫోట అనిపేరు. నిత్యశబ్దాన్ని ధ్వనింపచేస్తుంది= వ్యంజింపచేస్తుంది కనుక అనిత్యశబ్దం ధ్వని. అర్థాన్ని స్ఫుటీకరిస్తుంది కనుక నిత్యశబ్దం స్ఫోట – ఇది వైయాకరణుల సిద్ధాంతం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆలంకారికులు ధ్వని అనే పేరును మరికొంచెం విస్తృతార్థంలో వినియోగించుకున్నారు. ధ్వని స్ఫోటకవ్యంజకం. స్ఫోటవ్యంజకమయిన అనిత్యశబ్దానికి ధ్వని అని పేరు అని వైయాకరణులంటే అదేవిధంగా వ్యంజకత్వసామ్యాన్ని బట్టి ప్రధానవ్యంగ్యార్థాన్ని వ్యంజింపచేసే శబ్దార్థ యుగళానికి ధ్వని అనే పేరు ఆలంకారికులు పెట్టారు.

ఈ విధంగా వ్యంగ్య వ్యంజక భావం, ధ్వని అనే సంజ్ఞ వీటికి ప్రథమ విద్వాంసులయిన వైయాకరణుల సమ్మతి ఉంది కనుక అవి అత్యంతాదరణీయములు. అవే పునాదిగా ఆలంకారికుల ధ్వని సిద్ధాంతం బయలుదేరింది. అదే ధ్వన్యాలోకంలో ప్రతిపాదింపబడుతోంది.

రెండు విధాల ధ్వనులకు ఉదాహరణలు

अस्ति ध्वनिः । स चासौ अवविवक्षितवाच्यो विवक्षितान्यपर-वाच्यश्चेति द्विविधः सामान्येन ।
तत्राद्यस्य उदाहरणम् –

सुवर्णपुष्पां पृथिवीं चिन्वन्ति पुरुषास्त्रयः ।
शूरश्च कृतविद्यश्च यश्च जानाति सेवितुम् ॥

द्वितीयस्यापि –

शिखरिणि क्व नु नाम कियच्चिरं किमभिधानमसावकरोत्तपः।
तरुणि येन तवाधरपाटलं दशति बिम्बफलं शुकशावकः॥

అనువాదం – ధ్వని ఉంది. అది అవివక్షితవాచ్యం, వివక్షితాన్యపరవాచ్యం అని రెండు విధాలు, వాటిలో మొదటిదానికి ఉదాహరణం.

భావం – శూరుడు, విద్యావంతుడు, సేవించడం బాగా తెలిసినవాడు ఈ ముగ్గురు పురుషులు బంగారాన్ని పుష్పించే భూమి మీద పుష్పాలు కోసుకుంటున్నారు. రెండవదానికి కూడా –

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – ఓ తరుణీ ! ఈ చిన్నారి చిలుక ఏ పర్వతం మీద, ఎంతకాలం, ఏ పేరుగల తపస్సు చేసిందో, అందువల్లనే నీపెదవివలె పాటలవర్ణం కల దొండ పండును కొరుకుతున్నది.

వివరణ – ధ్వని రెండు రకాలు. అవివక్షితవాచ్యధ్వని, వివక్షితాన్యపరవాచ్య ధ్వని అని. ఏ ధ్వనియందు వాచ్యార్థం వివక్షితం కాదో అది అవివక్షితవాచ్య ధ్వని. దీనికే లక్షణామూలధ్వని అని పేరు. లక్షణామూలక ధ్వనిలో వాచ్యార్థానికి బాధ ఉంటుంది కనుక వాచ్యార్థం అవివక్షితం. ఏ ధ్వనియందు వాచ్యార్థము వివక్షితమూ, అన్యపరమూ అవుతుందో అది విక్షితాన్యపరవాచ్య ధ్వని. దానికే అభిధామూలకధ్వనిఅని పేరు. ఈధ్వనిలో వాచ్యార్థం వ్యంగ్యార్థం కోసం ఉద్దేశింపబడుతుంది. అందువలన ఇది వివక్షితాన్యపరవాచ్యధ్వని అనబడుతుంది. **సువర్ణపుష్పాం** అనే శ్లోకం అవివక్షితవాచ్యధ్వనికి ఉదాహరణం – భూమి బంగారపు పువ్వులు పూయడం, ఆ పువ్వులను కోసుకోవడం అనే వాచ్యార్థం కుదిరేది కాదు. అందువల్ల వాచ్యార్థం అవివక్షితం. నేలపై బంగారు పువ్వులను కోస్తారు అనే దానికి విపులధనాన్ని అనాయాసంగా సంపాదిస్తారు. అని లక్ష్యార్థం చెప్పుకోవాలి. ఆ ముగ్గురు పురుషుల ప్రాశస్త్యం వ్యంగ్యం. అదే ప్రధానం. అందువలన ఇది అవివక్షితవాచ్యధ్వనికి ఉదాహరణం. **శిఖరిణి** అనే శ్లోకం వివక్షితాన్యపరవాచ్య ధ్వనికి ఉదాహరణం. శీఘ్రంగా సిద్ధిని కలిగించే శ్రీశైలాది ప్రదేశాలయందు అనేక దివ్యయుగాలు – పంచాగ్ని మధ్యమందు తపస్సు చేస్తే కాని నీ అధరంవంటి దొండపండును ఆస్వాదించడం లభ్యంకాదు. అటువంటపుడు నీ అధరాస్వాదాన్ని గురించి చెప్పాలా? అని ఈ విధంగా అనురాగవంతుడు తన రతికి = ప్రేమకు ఆలంబన విభావమైన యువతి యందు ప్రేమోద్రేకాన్ని కల్గించడం వ్యంగ్యం. అదే ప్రధానం. ఇక్కడ వాచ్యార్థం ఈ వ్యంగ్యార్థాన్ని బోధించడం కోసమే ఉద్దేశింపబడింది. అందువలన ఇది వివక్షితాన్యపరవాచ్య ధ్వని.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భాక్తవాదఖండనం

यदप्युक्तं भक्तिर्ध्वनिरिति, तत्प्रतिसमाधीयते –

భక్తి ధ్వని ఒకటే అనే తాద్రూప్యవాదాన్ని ఖండిస్తున్నాడు-

कारिका-: भक्त्या बिभर्ति नैकत्वं रूपभेदादयं ध्वनिः ॥

अयमुक्तप्रकारो ध्वनिर्भक्त्या नैकत्वं बिभर्ति भिन्नरूपत्वात् । वाच्यव्यतिरिक्तस्यार्थस्य वाच्यवाचकाभ्यां तात्पर्येण प्रकाशनं यत्र व्यङ्ग्यप्राधान्ये स ध्वनिः । उपचारमात्रं तु भक्तिः ।

అనువాదం- భక్తియే ధ్వని అని ఏది చెప్పబడిందో అది నిరాకరింప బడుతున్నది.

స్వరూపాలలో భేదాలుండడం చేత ఈ ధ్వని భక్తితో ఏకత్వాన్ని పొందదు.

చెప్పబడిన భేదాలు కల ధ్వని భక్తితో ఏకత్వాన్ని పొందదు. ధ్వనిరూపం భిన్నమైనది కనుక. ఎక్కడైతే శబ్దార్థాలు వాచ్యముకంటె వేరైన అర్థాన్ని ఆ అర్థానికే ప్రాధాన్యమిస్తూ బోధిస్తాయో, ఎక్కడైతే వ్యంగ్యార్థానికి ప్రాధాన్యం ఉంటుందో అది ధ్వని. ఆరోపమాత్రము భక్తి.

వివరణ – భాక్తవాదాన్ని ఖండించడం మొదలు పెడుతున్నాడు- భాక్తవాదంలో మూడు అంశాలుండవచ్చు. (1) భక్తి ధ్వని ఒకటే. ఇది తాద్రూప్యవాదం. (2) ధ్వనికి భక్తి లక్షణం. ఇది లక్షణవాదం- లక్షణం అంటే అసాధారణ ధర్మమే. పృథివికి గంధం లక్షణం. గంధం పృథివి యందుంటుంది. జలాదులయందుండదు. లక్షణం ఆ వస్తువును ఇతర వస్తువుల నుంచి వేరు చేసి చూపెడుతుంది. ఉదా- పృథివి- జలాదులకంటె వేరు – ఎందువలన? గంధం కలిగియుండటం వలన అన్నట్లుగా. (3) ధ్వనికి భక్తి ఉపలక్షణము. ఇది ఉపలక్షణవాదం ఉపలక్షణం అంటే కేవలం గుర్తుగా ఉపయోగించేది – కాకి వ్రాలినదే దేవదత్తుని యిల్లు అన్నామనుకోండి. దేవదత్తుని యిల్లును గుర్తించడానికి కాకి ఉపయోగించింది. తరువాత కాకి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
అక్కడ నుంచి ఎగిరి పోవచ్చు. మరో ఇంటిమీద వ్రాలనూవచ్చు. అయినా దేవదత్తుని యింటిని గుర్తించడంలో అది ఉపయోగిస్తుంది. అది ఉపలక్షణమంటే. కాబట్టి తాద్రూప్యవాదం, లక్షణవాదం, ఉపలక్షణవాదం అనే మూడింటిని ధ్వనివాది చర్చించి మొదట చిన్నవయిన రెండువాదాలను తాద్రూప్రవాదాన్నీ, లక్షణ వాదాన్నీ ఖండిస్తాడు.

ఇక్కడ తాద్రూప్యాన్ని ఖండిస్తున్నాడు. ధ్వని రూపం వేరు. భక్తి రూపం వేరు. ధ్వని అంటే ఎక్కడ శబ్దార్థాలు వ్యంగ్యపరములై వ్యంగ్యార్థాన్ని బోధించగా ఆ వ్యంగ్యార్థానికి ప్రాధాన్యం ఉంటోందో అది ధ్వని. ఉపచారం అంటే ఒక అర్థాన్ని బోధించే శబ్దాన్ని ఆ అర్థంతో సంబంధం ఉన్న మరో అర్థంలో వ్యవహరించడమే. ఉదా. ఎద్దును బోధించే ఎద్దు అనే పదాన్ని ఎద్దు వంటి మనిషిని బోధించడానికి ఉపయోగించడం. ఈ విధమైన రూపభేదం ఉంది కనుక ధ్వని, భక్తులు వేరు.

ధ్వనికి భక్తి లక్షణం అనే లక్షణవాదాన్ని ఖండిస్తున్నాడు

मा चैतत्, स्यात् भक्तिः लक्षणं ध्वनेरित्याह –

कारिका-: अतिव्याप्तेरथाव्याप्तेर्न चासौ लक्ष्यते तया ॥14॥

नैव भक्त्या ध्वनिर्लक्ष्यते । कथम् । अतिव्याप्तेरव्याप्तेश्च । तत्रातिव्याप्तिः ध्वनिव्यतिरिक्तेऽपि विषये भक्तेः सम्भवात् । यत्र हि व्यङ्ग्यकृतं महत्सौष्ठवं नास्ति तत्रापि उपचरितशब्दवृत्त्या प्रसिद्ध्यनुरोधप्रवर्तितव्यवहाराः कवयो दृश्यन्ते । यथा –

परिम्लानं पीनस्तनजघनसङ्गादुभयतः
तनोर्मध्यस्यान्तः परिमिलनमप्राप्य हरितम्।
इदं व्यस्तन्यासं श्लथभुजलताक्षेपवलनैः
कृशाङ्ग्याः सन्तापं वदति बिसिनीपत्रशयनम्॥

అనువాదం –ఏకత్వం లేకపోవచ్చును. భక్తి ధ్వనికి లక్షణం కావచ్చును అంటే చెప్తున్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అతి వ్యాప్తి అవ్యాప్తి వలన ధ్వని భక్తిచేత లక్షింపబడదు. భక్తి ధ్వనికి లక్షణం కాదు ఎందువలన?

అతివ్యాప్తి అవ్యాప్తి ఉండడం వలన. ధ్వని కాని చోట కూడా భక్తి సంభవిస్తోంది కనుక అతివ్యాప్తి. ఎక్కడ వ్యంగ్యం వల్ల చమత్కారాతిశయం ఉండదో అక్కడ కూడా ప్రసిద్ధిని అనుసరించి లాక్షణికశబ్దాల ప్రయోగం చేస్తున్నారు కవులు. ఏ విధంగా అంటే - బలిసినస్తనాలయొక్క జఘనంయొక్క సంబంధం వల్ల అవి ఆనిన చోట్ల వాడిపోయినదీ, కృశించిన సన్నని నడుముయొక్క మధ్యయందు శరీరం యొక్క స్పర్శ లేక పోవడం చేత ఆకుపచ్చగా ఉన్నదీ, పట్టులేని భుజలతలను పడవేయడంచేతా, దొర్లుటలచేతా చెదిరిన అమరిక కలిగిన తామరాకుల తల్పం కృశాంగియొక్క సంతాపాన్ని చెప్తున్నది.

వివరణ – అతివ్యాప్తి అవ్యాప్తి, అసంభవం అనేవి లక్షణ దోషాలు. ఈ దోషాలు లేకుండగా చెప్పినపుడే ఏదైనా లక్షణం అవుతుంది. దేనికి లక్షణం చెప్తున్నామో అది లక్ష్యం. లక్ష్యంకాని చోట కూడ లక్షణం ఉంటే అది అతివ్యాప్తి. ఉదా. గోవుకి కొమ్ములు లక్షణం అంటే లక్ష్యం కాని మహిషాదులకు కూడా కొమ్ములుంటాయి కనుక ఇక్కడ అతివ్యాప్తి దోషం. లక్షణం కొన్ని లక్ష్యములందు ఉండి కొన్ని లక్ష్యములందు లేకపోతే అది అవ్యాప్తి. ఉదా. గోవుకి నీలరూపం లక్షణం అంటే నీలగోవులలో నీలరూపం ఉంటుంది. తెల్లగోవులయందు నీలరూపం ఉండదు కనుక ఇక్కడ అవ్యాప్తి అనే దోషం. అసంభవం అంటే ఏ లక్ష్యమందూ లక్షణం ఉండకపోతే అది అసంభవం. ఉదా – గోవుకి ఒక్క గిట్ట ఉండుట లక్షణం అంటే గోవుకి గిట్టలు చీలి ఉంటాయి. ఏ గోవుకీ ఒక్కగిట్ట ఉండదు కనుక ఇక్కడ అసంభవం అనే దోషం. ఈ దోషాలు ఏవీ లేకుండగా చెప్తేనే అది లక్షణమవుతుంది. ఉదా. గోవుకి గంగడోలు లక్షణం. గంగడోలు అంటే మెడ క్రింద వ్రేలాడే చర్మం. అది గోవులకే ఉంటుంది.

ప్రకృతంలో భక్తి ధ్వనికి లక్షణం అంటే అతివ్యాప్తి అవ్యాప్తి అనే దోషాలున్నాయి కనుక భక్తి ధ్వనికి లక్షణం కాదు. అతివ్యాప్తి ఎలా అంటే ధ్వని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లేని "పరిమ్లానం" అనే ఉదాహరణంలో భక్తి ఉంది కనుక అతివ్యాప్తి. పై ఉదాహరణంలో బిసినీపత్రశయనము చెప్పున్నది అనే వాక్యం ఉంది. నోరున్న మనుష్యులు చెప్పగలరు కాని బిసినీపత్రశయనం ఎలా చెప్తుంది. అందువల్ల చెప్తున్నది అనే దానికి స్పష్టం చేస్తోంది అని అర్థం చెప్పాలి. ముఖ్యార్థం కుదరకపోతే మరొక అర్థం చెప్పేది భక్తి. అందువల్ల ఇక్కడ భక్తి ఉన్నది. ప్రధానమైన చమత్కారవంతమైన వ్యంగ్యం లేదు కనుక ధ్వని కాదు. ఈ విధంగా ధ్వనికానిచోట భక్తి ఉండడంచేత అతివ్యాప్తి అనే దోషం పట్టింది. కాబట్టి ధ్వనికి భక్తి లక్షణం కాదు.

तथा – {चुम्बिज्जइ असहुत्तं अवरुन्धिज्जइ सहस्सहुत्तम्मि ।
विरमिअ पुणोरमिज्जइ पियोजणो णत्थि पुनरुत्तम् ।।}

चुम्ब्यते शतकृत्वोऽवरुध्यते सहस्रकृत्वः।
विरम्य पुनारम्यते प्रियो जनो नास्ति पुनरुक्तम् ॥

భావం – ప్రియజనుడు వెయ్యి పర్యాయాలు ముద్దుపెట్టుకొనబడతాడు. అనేకపర్యాయాలు కౌగిలించుకొనబడతాడు. విరమించి మళ్ళీ రమించ బడతాడు. పునరుక్త దోషం లేదు.

వివరణ – ధ్వనికి భక్తి లక్షణము అంటే వచ్చే అతివ్యాప్తి దోషానికి ఇది మరొక ఉదాహరణం. ఈ ఉదాహరణంలో పునరుక్తదోషం, లేదు అన్నవాక్యం ఉంది. పునరుక్తదోషం అంటే చెప్పినదాన్నే చెప్పడం అనే దోషం. అయితే శ్లోకంలో కౌగిలింత, ముద్దుపెట్టుకొనుట, రమించుట అనేవి ఉన్నాయి కాని మాటల ప్రసంగమే లేదు. అయినపుడు పునరుక్తదోషం అనేమాట ఇక్కడ అన్వయించదు. అందువలన పునరుక్త(దోషం) అనే దానికి చేయదగనిది అనేది (దోషం) లేదు అని లక్షణచేత చెప్పుకోవాలి. ఇక్కడ చమత్కారాన్ని కల్గించే ప్రధానవ్యంగ్యార్థం ఏమీ లేదు కనుక ఇది ధ్వని కాదు. అయినా భక్తి ఉంది. అందువల్ల అతివ్యాప్తి.

तथा – {कुविआओ पसन्नाओ ओरण्णमुहीओ विहसमाणाओ ।
जह गहिओ तह हिअअं हरन्ति उच्छित्त महिलाओ ॥}

कुपिताः प्रसन्ना अवरुदितवदना विहसन्त्यः ।
यथागृहीतास्तथा हृदयं हरन्ति स्वैरिण्यो महिलाः ॥

భావం– కులటలు కోపగించినవారై, ప్రసన్నురాళ్ళై, ఏడుస్తూన్న ముఖాలు కలవారయి, నవ్వుచున్నవారయి ఏవిధంగా గ్రహించబడతారో ఆవిధంగా హృదయాన్ని హరిస్తారు.

వివరణ– ధ్వనికి భక్తి లక్షణం అంటే వచ్చే అతివ్యాప్తి దోషానికిది మరొక ఉదాహరణం. ఇక్కడ హృదయాన్ని హరిస్తారు అనే మాట ఉంది. హరించడం అంటే దొంగిలించుట. ఒక వస్తువునైతే దొంగిలించుట కుదురు తుంది. హృదయాన్ని హరించటం ఎలా కుదురుతుంది? అందువలన హరించుట అనే దానికి వశీకరించుకుంటారు అనేదానియందు లక్షణ చెప్పుకోవాలి. ఇక్కడ చమత్కారవంతమై ప్రధానమయిన వ్యంగ్యార్థమేమీ లేదు కనుక ఇది ధ్వని కాదు. కాని భక్తి ఉంది. కాబట్టి అతివ్యాప్తి.

तथा – {अज्जाएँ पहारो णवलदाए दिण्णो पिएण थणवहे ।
मिउओ विदूसहो व्विअजाओ हिअए सवत्तणिम् ॥}

भार्यायाः प्रहारो नवलतया दत्तः प्रियेण स्तनपृष्ठे ।
मृदुकोऽपि दुस्सह इव जातो हृदये सपत्नीनाम् ॥

భావం – ప్రియునిచేత క్రొత్తలతతో భార్యయొక్క స్తనాలపై ఈయబడిన దెబ్బ చాలామెత్తనిదైనా సవతుల యొక్క హృదయమునందు సహింప శక్యము కానిది వలె అయినది.

వివరణ – ధ్వనికి భక్తి లక్షణం అంటే వచ్చే అతివ్యాప్తికిది మరొక ఉదాహరణం. ఈ శ్లోకంలో స్తనములపై ఈయబడిన దెబ్బ అనే మాట ఉంది. ఇచ్చుట అనేదానికి తన అధికారాన్ని వదులుకుని మరొకరికి అధికారాన్ని కల్పించుట అని అర్థం. దెబ్బవిషయంలో ఆ అర్థం కుదరదు కనుక ఈయబడిన దెబ్బ అనే మాట సరియైనది కాదు. అందువలన ఈయబడిన అంటే లక్షణావృత్తిచేత వేయబడిన, కొట్టబడిన అని అర్థం చెప్పుకోవాలి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయితే ఇక్కడ చమత్కారవంతమై ప్రధానమయిన వ్యంగ్యార్థం ఏమీ లేదు కనుక ఇది ధ్వని కాదు. కాని భక్తి ఉంది. అందువలన అతివ్యాప్తి.

तथा - पराथें यः पीडामनुभवति भङ्गेऽपि मधुरो
यदीयः सर्वेषामिह खलु विकारोऽप्यभिमतः ।
न सम्प्राप्तो वृद्धिं यदि स भृशमक्षत्रपतितो
किमिक्षोर्दोषोऽसौ न पुनरगुणायाः मरुभुवः॥ इत्यत्रेक्षुपक्षेऽनुभवति शब्दः।

అనువాదం– అదేవిధంగా

భావం- ఏది పరులకొరకు యంత్రాలలో నలుగుట అనే బాధను అనుభవిస్తున్నదో, ఏది విరిచినా తియ్యగానే ఉంటున్నదో, దేని సంబంధ మయిన అన్ని వికారాలు అందరకూ ఇష్టమైనవో అటువంటి చెఱకు చవిటి నేలలో పడి బాగా పెరగకపోతే అది చెఱకు యొక్క దోషమా ? అంతే కాని గుణహీనమయిన ఎడారి (చవిటినేల) యొక్క దోషంకాదా ?

అనేచోట చెఱకువిషయంలో అనుభవతి (అనుభవిస్తుంది) శబ్దము.

వివరణ – ధ్వనికి భక్తి లక్షణం అంటే వచ్చే అతివ్యాప్తికిది మఱొక ఉదాహరణం. ఈ ఉదాహరణంలో చెఱకు పీడను అనుభవిస్తున్నది అనే మాట ఉంది. అనుభవించుట అనేది చేతనధర్మం అచేతనమయిన చెఱకులో దుఃఖానుభూతి ఎలా ఉంటుంది? అందువలన (పీడామ్) అనుభవతి అనేదానికి (పీడను) పొందుట అని లక్షణయా అర్థం చెప్పుకోవాలి. అయితే ఇక్కడ చమత్కారవంతమయిన వ్యంగ్యం ఏమీ లేదు కనుక ఇది ధ్వని కాదు కాబట్టి అతివ్యాప్తి "ఇక్కడ అప్రస్తుతప్రశంస అలంకారం. వాచ్యమైన ఇక్షువృత్తాంతం అప్రస్తుతం. అది ప్రస్తుతమైన సజ్జనవృత్తాంతానికి వ్యంజకం. సజ్జనుని విషయంలో పీడామనుభవతి అంటే కుదురుతుంది. చెఱకుపక్షంలో పీడామ్ అనుభవతిశబ్దం లాక్షణికం.

न चैविंवधः कदाचिदपि ध्वनेर्विषयः अभिमतः। यतः -

कारिका-: उक्त्यन्तरेणाशक्यं यत्तच्चारुत्वं प्रकाशयन् ।
शब्दो व्यञ्जकतां बिभ्रद् ध्वन्युक्तेविषयी भवेत् ॥15॥

अत्र चोदाहृते विषये नोक्त्यन्तराशक्यचारुत्वव्यक्तिहेतुः शब्दः ।

అనువాదం – ఇటువంటిదేనాటికీ ధ్వనికి విషయం కాదు. ఎందువల్లనంటే

ఏచారుత్వం మరొకవిధమైన శబ్దంచేత సంపాదించడానికి శక్యం కాదో అటువంటి చారుత్వాన్ని ప్రకాశింపచేస్తున్నదై వ్యంజకత్వాన్ని ధరించుచున్న శబ్దం ధ్వని అనే పేరుకి విషయం అవుతుంది.

ఇక్కడ ఉదాహరింపబడినస్థలములలో శబ్దం మరొకవిధంగా చెప్పి సంపాదించడానికి వీలుకాని చారుత్వాన్ని వ్యంజింపచేయడంలో హేతువు కాదు.

వివరణ – అతివ్యాప్తికిచ్చిన ఉదాహరణాలలో **వదతి** పునరుక్తం, **హరన్తి, దత్తః, అనుభవతి** మొదలైనవి ధ్వనికి స్థానములు కావు. ఎందువల్లనంటే వ్యంజకశబ్దంచేతతప్ప మరొకశబ్దంచేత సంపాదించడానికి శక్యం కాని సౌందర్యాన్ని వ్యంజకశబ్దం ప్రయోగించి సంపాదిస్తే అది ధ్వనికి స్థానం అవుతుంది. వదతి మొదలైనచోట్ల వ్యంగ్యార్థం ఉండవచ్చు. సౌందర్యమూ ఉండవచ్చు. ఆ సౌందర్యం చాలా స్వల్పం. ఎంతస్వల్పం అంటే దానికోసం వ్యంజకశబ్దమే అక్కర లేదు. మామూలు శబ్దాలు కూడా ఆమాత్రం చారుత్వాన్ని సంపాదించగలవు.

किञ्च -

कारिका-: रूढा ये विषयेऽन्यत्र शब्दाः स्वविषयादपि ।
लावण्याद्याः प्रयुक्तास्ते न भवन्ति पदं ध्वनेः ॥16॥

तथाविवे च विषये क्वचित् सम्भवन्नपि ध्वनिव्यवहारः प्रकारान्तरेण प्रवर्तते । न तथाविधशब्दमुखेन ।

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – మరొకవిషయ మేమంటే

తమ వాచ్యార్థంకంటే భిన్నమయిన అర్థంలో కూడ ఏ లావణ్యాది శబ్దాలు ప్రయోగింపబడుతున్నాయో రూఢములయిన ఆ శబ్దాలు ధ్వనికి స్థానము కావు.

అటువంటి లావణ్యాది శబ్దాలున్నచోట ధ్వని వ్యవహారం ఉన్నా అది మరో రీతిగా వచ్చినదే తప్ప ఆ శబ్దాలవల్ల వచ్చినది కాదు.

వివరణ – ధ్వనికి భక్తి లక్షణం అని అన్నట్లయితే వచ్చే అతివ్యాప్తినే ఇంకా చెప్తున్నాడు. లావణ్య మొదలయిన శబ్దాలున్నాయి. దాని వాచ్యార్థం ఉప్పుతనము. అయితే అది ఒకానొక కాంతి. నిగనిగ అనే అర్థంలో లాక్షణికము. ఇక్కడొక విషయం తెల్సుకోవాలి. లక్షణ రెండు రకాలు. **రూఢిలక్షణ-ప్రయోజనలక్షణ** అని. గంగలో గొల్లపల్లె అన్నచోట గంగాశబ్దానికి గంగాతీరము లక్ష్యార్థము. శైత్యపావనత్వాదులు ప్రయోజనము. ఈ విధంగా ప్రయోజనం కల లక్షణ ప్రయోజనలక్షణ. ఎప్పటినుంచో ఉండే ప్రయోగాప్రసిద్ధిని బట్టి ప్రయోజనం లేకుండగానే మరొక అర్థాన్ని బోధిస్తే అది రూఢిలక్షణ – కుశలః అనే దానికి దర్భలు తెచ్చేవాడు అనేది వాచ్యార్థం. నేర్పరి అనేది లక్ష్యార్థం. ఎప్పటినుంచో ఆ శబ్దం నేర్పరి అనే అర్థమందే ప్రయోగింపబడుతోంది. లావణ్యశబ్దం అటువంటిదే. ఏతావతా రూఢి లక్షణాస్థలాలలో లక్షణ ఉంది. ధ్వని లేదు కనుక అతివ్యాప్తి. ఒకవేళ లావణ్య మొదలయిన శబ్దాల దగ్గర ధ్వనివ్యవహారం ఉంటే అది లావణ్యం మున్నగు శబ్దాలు లాక్షణికశబ్దాలు కావడంచేత వచ్చిన ధ్వనివ్యవహారం కాదు.

अपि च -

कारिका-: मुख्यां वृत्तिं परित्यज्य गुणवृत्यार्थदर्शनम् ।
यदुद्दिश्य फलं तत्र शब्दो नैव स्खलद् गतिः ॥17॥

तत्र हि चारुत्वातिशयविशिष्टार्थप्रकाशनलक्षणे प्रयोजने कर्तव्ये यदि शब्दस्यामुख्यता तदा तस्य प्रयोगे दुष्टतैव स्यात् । न चैवम् ।

అనువాదం – అంతే కాకుండగా –

ఏ ఫలాన్ని ఉద్దేశించి అభిధావృత్తిని విడిచిపెట్టి లక్షణావృత్తిచేత అర్థం ప్రతిపాదింపబడుతున్నదో ఆ ఫలం విషయంలో శబ్దం సామర్థ్యం లేనిది కాదు.

అక్కడ చారుత్వం కల అర్థాన్ని ప్రకాశింపచేయుట అనే ప్రయోజనాన్ని సాధించవలసియుండగా శబ్దం ఆ పనిని చేయలేకపోతే అటువంటి లాక్షణికశబ్దాన్ని ప్రయోగించడం దోషమే అవుతుంది.

వివరణ – వాచకశబ్దం ఉండగా దానిని ప్రయోగించక లాక్షణికశబ్దాన్ని ప్రయోగించడం ఒక ప్రయోజనాన్ని ఆశించియే చేస్తున్నాము. ఎలా అంటే – గంగాతీరమందు గొల్లపల్లె అని చెప్పవలసివచ్చినపుడు అలాగే చెప్పవచ్చు. కాని ఆవిధంగా చెప్పకుండగా గంగయందు గొల్లపల్లె అని చెప్తున్నాం. ఎందుకంటే గంగయందుండే చల్లదనం పవిత్రత గంగాతీరమందు భాసించడంకోసం. గంగాశబ్దంచేత గంగాతీరాన్ని చెప్పడం గంగలో ఉండే గుణాలు గంగాతీరంలో ఉన్నాయి అని చెప్పడం కోసం. చల్లదనం పవిత్రత అనే ధర్మాలను గంగాశబ్దం బోధించలేకపోతే అంటే లాక్షణికశబ్దంవల్ల ఆ ప్రయోజనం సిద్ధించకపోతే లాక్షణికశబ్దాన్ని ప్రయోగించడం తప్పే అవుతుంది. కాని అలాంటిదేమీ లేదు.

तस्मात् –

कारिका-: वाचकत्वाश्रयेनैव गुणवृत्तिर्व्यवस्थिता ।
व्यञ्जकत्वैकमूलस्य ध्वनेः स्याल्लक्षणं कथम् ॥18॥

तस्मादन्यो ध्वनिः अन्या च गुणवृत्तिः ।

అనువాదం – అందువల్ల –

వాచకత్వాన్ని ఆశ్రయించుకుని ఉన్న గుణవృత్తి వ్యంజకత్వమే మూలంగాకల ధ్వనికి లక్షణం ఎలా అవుతుంది ?

అందువల్ల ధ్వని వేరు. గుణవృత్తి వేరు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – లక్షణ అభిధను ఆశ్రయించుకుని ఉంటుంది. అభిధ బోధించిన అర్థానికి బాధ కలిగితే అక్కడ లక్షణ వచ్చి సరిపోయే అర్థాన్ని బోధిస్తుంది. కాబట్టి లక్షణ అభిధకుతోక. ఇక ధ్వని అంటే అది వ్యంజకత్వాన్ని మాత్రమే ఆశ్రయించుకుని ఉంటుంది. ఈ విధంగా విషయభేదం ఉండడం చేత ధ్వనికి భక్తి లక్షణం కాజాలదు.

अव्याप्तिरप्यस्य लक्षणस्य। नहि ध्वनिप्रभेदो विवक्षितान्यपरवाच्यलक्षणः अन्ये च बहवः प्रकाराः भक्त्या व्याप्यन्ते । तस्माद्भक्तिरलक्षणम् ।

అనువాదం – ఈ లక్షణానికి అవ్యాప్తి కూడా ఉంది. వివక్షితాన్యపరవాచ్య ధ్వని, దానియొక్క ఇతర భేదాలు భక్తిచే వ్యాపించినవి కావు. అందువల్ల భక్తి లక్షణం కాదు.

వివరణ: అంతేకాదు భక్తి ధ్వనికి లక్షణం అంటే అవ్యాప్తి అనే దోషం కూడా ఉంది. ధ్వని రెండురకాలు కదా. అవివక్షితవాచ్యధ్వని ఒకటి, వివక్షితాన్యపర వాచ్యధ్వని ఒకటి. వాటిలో వివక్షితాన్యపరవాచ్యధ్వని దాని భేదాలలో భక్తి ఉండదు. ఈ విధంగా ధ్వని ఉన్నచోట భక్తి లేకపోవడం వలన అవ్యాప్తి. సారాంశమేమంటే అతివ్యాప్తి అవ్యాప్తి అనే దోషాలున్నాయి కనుక ధ్వనికి భక్తి లక్షణం కాదు.

ధ్వనికి భక్తి ఉపలక్షణం – కనుక ధ్వనికి వేరుగా లక్షణం చెప్పనక్కరలేదు అనే వాదాన్ని ఖండిస్తున్నాడు

कारिका-: कस्यचिद् ध्वनिभेदस्य सा तु स्यादुपलक्षणम् ॥

सा पुनर्भक्तिः वक्ष्यमाणप्रभेदमध्यादन्यतमस्य भेदस्य यदि नाम उपलक्षणतया सम्भाव्येत यदि च गुणवृत्त्यैव ध्वनिर्लक्ष्यत इत्युच्यते तदभिधाव्यापारेण तदितरः अलङ्कारवर्गः समग्र एव लक्ष्यत इति प्रत्येकम् अलङ्काराणां लक्षणकरणवैयर्थ्यप्रसङ्गः ।

అనువాదం – ఒకానొక ధ్వని భేదానికి భక్తి ఉపలక్షణం కావచ్చును.

ఆభక్తి ఇటుపైన చెప్పబడే ధ్వనిభేదాలలో ఒకదానికి ఉపలక్షణమయితే కావచ్చును. అంత మాత్రం చేత గుణవృత్తి చేతనే ధ్వని లక్షించబడుతుంది అని చెప్పినట్లయితే అబిధావ్యాపారంచేతనే అలంకారవర్గం అంతా లక్షించ బడుతుంది కనుక అలంకారములకు ప్రత్యేకంగా లక్షణం చెప్పడం వ్యర్థం కావలసి వస్తుంది.

వివరణ – ధ్వనికి భక్తి ఉపలక్షణము అనే వాదాన్ని తిరస్కరిస్తున్నాడు భక్తి ధ్వనికి ఉపలక్షణము అనే దాని అభిప్రాయం ఇది. కాకవద్దేవదత్తగృహమ్= కాకి ఉన్నది దేవదత్తుని యిల్లు అని చెప్తే కాకి అక్కడ ఉన్నా ఎగిరిపోయినా కూడా దేవదత్తుని గృహాన్ని గుర్తుపట్టకలుగుతాం. అదే విధంగా ఒకానొక ధ్వని దగ్గర భక్తి ఉంటే దానిని బట్టి మిగిలిన ధ్వనులలో భక్తి లేకపోయినా ధ్వనిని గుర్తించకలుగుతాం. కాబట్టి భక్తి తెలిస్తే చాలు ధ్వని తెలుస్తుంది. అలా అయినపుడు ధ్వనికి వేరుగా లక్షణం చెప్పడమెందుకు అని, దానికి ఖండనం ఏమంటే –

ఆ విధంగా గుర్తించడం సంభవం కాదు, అలంకారములు అభిధచేత ప్రతిపాదింపబడేవి. అభిధానాభిధేయభావం మీద ఆధారపడి ఉన్నాయి అలంకారములు, అభిధాస్వరూపాన్ని శాస్త్రవేత్తలు చెప్పి ఉన్నారు. దానిచేతనే అలంకారాలు తెలియబడతాయి కదా అయినపుడు అలంకారాలకు విశేషలక్షణం చెప్పడం వ్యర్థం కదా అనే వాదనలో ఎంత పస ఉందో ఇక్కడా అంతే. అభిధాస్వరూపం తెలిసినంత మాత్రం చేత అలంకారాల స్వరూపం తెలిసిపోదు. విశేషలక్షణం చెప్పడం అవసరమే. అదే విధంగా భక్తి తెలిసినంత మాత్రం చేత ధ్వనులన్నీ తెలిసిపోవు. ధ్వనిలక్షణం చెప్పవలసిందే.

किञ्च -

कारिका-: लक्षणेऽन्यैः कृते चास्य पक्षसंसिद्धिरेव नः ॥19॥

कृतेऽपि वा पूर्वमेवान्यैः ध्वनिलक्षणे पक्षसंसिद्धरेव नः यस्माद्ध्वनिरस्तीति नः पक्षः। स च प्रागेव संसिद्ध इति अयत्नसम्पन्न समीहितार्थाः संवृत्ताः स्मः।

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – అంతేకాక

ఈ ధ్వనియొక్క లక్షణం ఇతరులచేత చెప్పబడినట్లయితే మాకు పక్షసిద్ధియే.

పూర్వమే ఇతరుల చేత ధ్వని లక్షణం చెప్పబడి ఉంటే మా పక్షం సిద్ధించినట్లే. ఎందుకంటే ధ్వని ఉంది అనేది మా పక్షం అది పూర్వమే సిద్ధించింది కాబట్టి యత్నం లేకుండగానే సిద్ధించిన కోర్కె కలవారం అయ్యాము.

వివరణ – ఒకవేళ ఎవరయినా మేం చెప్పబోయే ధ్వనిస్వరూపాన్ని ముందే చెప్పిఉంటే మాకంతకంటె కావలసిందేమున్నది. అప్రయత్నంగా మాపక్షం సిద్దించినట్టే.

అనిర్వచనీయతావాదాన్ని నిరాకరిస్తున్నాడు.

येऽपि सहृदयसंवेद्यमनाख्येयमेव ध्वनेः आत्मानम् आम्नासिषुः तेऽपि न परीक्ष्यवादिनः । यत उक्तया नीत्या वक्ष्यमाणया च ध्वनेः सामान्यविशेषलक्षणे प्रतिपादितेऽपि यदि अनाख्येयत्वं तत्सर्वेषामेव वस्तूनां तत्प्रसक्तम् । यदि पुनर्ध्वनेः अतिशयोक्त्या अनया काव्यान्तरातिशायितैः स्वरूपम् आख्यायते तत्तेऽपि युक्ताभिधायिन एव ।

అనువాదం – ధ్వనిస్వరూపం సహృదయహృదయసంవేద్యమే కాని మాటలతో చెప్పుటకు వీలయినది కాదు అని అనే వారు కూడ పరీక్షించి మాటలాడిన వారు కాదు. ఎందుచేతనంటే ఇంతవరకు చెప్పినరీతిగానూ ఇటుపైన చెప్పబోయే రీతిగానూ ధ్వనిలక్షణం ప్రతిపాదింపబడినా ఇంకా ధ్వని మాటలలో చెప్పడానికి వీలయినది కాదు అన్నట్లయితే ఏ వస్తువు స్వరూపాన్నీ మాటలతో చెప్పలేమనే చెప్పవలసి వస్తుంది. ధ్వనిస్వరూపం మాటలతో చెప్పలేము అనడంలో ధ్వనితత్త్వం అంత గొప్పది ధ్వనికావ్యం ఇతర కావ్యాలన్నింటికంటే ఉత్కృష్టమయినది అని అతిశయోక్తివిధయా

చెప్పడంలో తాత్పర్యమయితే వారు కూడా యుక్తంగా మాట్లాడినవారే అవుతారు.

వివరణ- ఇక అనిర్వచనీయతావాదాన్ని నిరాకరిస్తున్నాడు – ధ్వనిస్వరూపం వాక్కులకందనిది అని అనిర్వచనీయవాదులంటారు. వారు చక్కగా ఆలోచించినవారు కాదు. మేం ధ్వనిస్వరూపాన్ని చెప్పాం, చెప్తాం. అయినా ధ్వని ఇంకా మాటలకందదు అంటే అయితే ఏ ఒక్క వస్తువు స్వరూపం కూడా మాటలకందదనే చెప్పవలసివస్తుంది. ఒకవేళ అనిర్వచనీయతా వాదులు ధ్వనిస్వరూపం మాటలకందదు అన్న మా మాటలకు అర్థం ధ్వని స్వరూపం అంతగొప్పది సుమా అని అన్నట్లయితే వారు కూడా యుక్తాభిధాయులే.

శ్రీరాజానకానందవర్ధనాచార్యవిరచితమైన ధ్వన్యాలోకంలో ప్రథమ ఉద్యోతం సమాప్తం.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ద్వితీయోద్యోతః

రెండు విధాలైన అవివక్షిత వాచ్యధ్వనులకు ఉదాహరణలిస్తున్నాడు

एवमविवक्षितवाच्य – विवक्षितान्यपरवच्यत्वेन ध्वनिः द्विप्रकारः प्रकाशितः । तत्र अविवक्षितवाच्यस्य प्रभेदप्रतिपादनाय इदमुच्यते ।

कारिका-: अर्थान्तरे सङ्क्रमितमत्यन्तं वा तिरस्कृतम् ।
अविवक्षितवाच्यस्य ध्वनेर्वाच्यं द्विधा मतम् ॥1॥

तथाविधाभ्यां च ताभ्यां व्यङ्ग्यस्यैव विशेषः । तत्र अर्थान्तरसङ्क्रमितवाच्यो यथा

स्निग्धश्यामलकान्तिलिप्तवियतो वेल्लद्बलाकाघनाः
वाताः शीकरिणः पयोदसुहृदामानन्दकेकाः कलाः।
कामं सन्तु दृढं कठोरहृदयो रामोऽस्मि सर्वं सहे
वैदेही तु कथं भविष्यति ह हा हा देवि धीरा भव ॥

इत्यत्र रामशब्दः ।

అనువాదం – ఈ విధంగా అవివక్షితవాచ్యం, వివక్షితాన్యపరవాచ్యం అని రెండు విధాలైన ధ్వని ప్రకాశింపచేయబడింది. వాటిలో అవివక్షితవాచ్యం యొక్క భేదాలను ప్రతిపాదించడానికిది చెప్పబడుతున్నది.

అవివక్షితవాచ్యధ్వనియొక్క వాచ్యం అర్థాన్తరసంక్రమితమని, అత్యంతతిరస్కృతమని రెండు విధాలుగా చెప్పబడింది.

ఆ విధాలైన రెండు వాచ్యాల చేత వ్యంగ్యానికే విశేషం కల్గుతుంది. ఆ రెండింటిలో అర్థాంతరసంక్రమితవాచ్యధ్వని ఎట్లనగా.

భావం – నిగనిగలాడుతున్న నల్లని కాంతి చేత పూయబడిన ఆకాశం కల్గినట్టియు క్రీడిస్తూన్న కొంగల పంక్తులు కల్గినట్టియు మేఘాలు, తుంపరలతో కూడిన గాలులు, నెమళ్ళ యొక్క మధురములైన ఆనందంతో కూడిన కేకాధ్వనులు యథేచ్ఛగా ఉండుగాక. అత్యంతమూ కఠోరహృదయం గల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రాముడనై ఉన్నాను. సర్వమునూ సహిస్తాను. కాని సీత ఏవిధంగా ఉండ గలదు! అయ్యో! దేవీ! ధీరురాలవై ఉండుము.

ఇక్కడ రామశబ్దం. దీని చేత వ్యంగ్యాలయిన ధర్మాంతరాలు కలవాడుగా పర్ణితుడయిన సంజ్ఞ చెప్పబడతాడు. కేవలసంజ్ఞ కాదు.

వివరణ – అవివక్షితవాచ్యధ్వని, వివక్షితాన్యపరవాచ్యధ్వని అని ధ్వని రెండు విధాలు. అందులో అవివక్షితవాచ్యధ్వని అర్థాంతరసంక్రమితవాచ్యధ్వని, అత్యంతతిరస్కృతవాచ్యధ్వని అని రెండు విధాలు. అర్థాంతరసంక్రమిత వాచ్యధ్వనిలో వాచ్యం మరొక అర్థమందు సంక్రమింపచేయబడుతుంది. అత్యంతతిరస్కృత వాచ్యధ్వనిలో వాచ్యం పూర్తిగా తిరస్కరింపబడుతుంది. అయితే రెండు భేదాల్లోనూ వాచ్యం గురించే చెప్పినా ఆ వాచ్యంలో ఉండే విశేషం చేత వ్యంగ్యాల్లోనే విశేషం ఉంటుంది. పై శ్లోకం అర్థాంతరసంక్రమిత వాచ్యధ్వనికుదాహరణం అక్కడ రామశబ్దం ఉంది. దానికి రాముడని అర్థం. శ్లోకమంతా రాముని మాట. రాముడు తనను రాముడని చెప్పుకోవడంలో పెద్దగా ఉపయోగం లేదు. అందువల్ల ఇక్కడ రామపదం రాజ్యపరిత్యాగం, అడవులకువెళ్ళడం, జటావల్కలాలను ధరించడం, భార్యను పోగొట్టుకోవడం మొదలయిన గొప్పదుఃఖాలను సహించకల్గిన రాముడు అనే అర్థాలను వ్యంజింపచేస్తోంది. రామశబ్దానికి వాచ్యమైన రాముడు అనేది పైన చెప్పిన అర్థములందు సంక్రమిస్తోంది. అందువల్ల అర్థాంతరసంక్రమితవాచ్యధ్వనికి ఉదాహరణం. –

यथा च ममैव विषमवाणलीलायाम् –

{ताला जाअन्ति गुणा जाला दे सहिअएहिं घेप्पन्ति ।
रइ किरणानुग्गहिआहं होन्ति कमलाइं कमलाइं ॥}

तदा जायन्ते गुणा यदा ते सहृदयैर्गृह्यन्ते ।
रविकिरणानुगृहीतानि भवन्ति कमलानि कमलानि॥

इत्यत्र द्वितीयः कमलशब्दः ।

అనువాదం – నాదైన విషమబాణలీలయందలి ఉదాహరణమెట్లనగా.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – గుణాలు ఎపుడు సహృదయులచేత గ్రహింపబడతాయో అపుడు అవి గుణాలు అవుతాయి. సూర్యకిరణాలచేత అనుగ్రహించబడిన కమలాలు కమలాలు అవుతున్నాయి అనేచోట రెండవ కమలశబ్దం.

వివరణం – ఆనందవర్ధనుడు స్వీయరచన అయిన విషమబాణలీల నుంచి అర్థాంతరసంక్రమితవాచ్యధ్వనికి ఉదాహరణ ఇస్తున్నాడు. ఉదాహరణంలో కమలములు కమలములవుతున్నాయి అనేచోట రెండవ కమలశబ్దం అర్థాంతరమందు సంక్రమిస్తున్నది. కమలములు కమలములవుతున్నాయి అని చెప్పడంలో ఉపయోగంలేదు. అందువల్ల రెండవ కమలము అనేది సౌందర్యమును లక్ష్మికి స్థానమయిన కమలము అనే వ్యంగ్యమైన అర్థమందు సంక్రమించింది. కాబట్టి ఇది అర్థాంతరసంక్రమిత వాచ్యధ్వనికి ఉదాహరణం.

अत्यन्ततिरस्कृतवाच्यो यथा आदिकवेर्वाल्मीकेः –

रविसंक्रान्तसौभाग्यस्तुषारावृतमण्डलः।
निश्श्वासान्ध इवादर्शश्चन्द्रमा न प्रकाशते ॥

इति अत्रान्धशब्दः ।

{गअणं च मत्तमेहं धारालुलुअज्जुणाइं अ वणाइं ।
णिरहङ्कारमिअङ्का हरन्ति नीलआ वि णिसाओ ॥}

गगनं च मत्तमेघं धारालुलितार्जुनानि च वनानि ।
निरहङ्कारमृगाङ्का हरन्ति नीला अपि निशाः ॥

अत्र मत्तनिरहङ्कारशब्दौ ।

అనువాదం – అత్యంతతిరస్కృతవాచ్యానికి ఆదికవి వాల్మీకి యొక్క శ్లోకం ఎట్లనగా.

భావం – సూర్యునియందు సంక్రమించిన సౌభాగ్యం కలవాడు. మంచుచేత కప్పబడిన మండలం కలవాడు అయిన చంద్రుడు నిట్టూర్పు చేత గ్రుడ్డిదైన అద్దంవలె ప్రకాశించుట లేదు. ఇక్కడ అంధ శబ్దం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – మదించిన మేఘాలుగల ఆకాశము, వర్షజలధారలచేత నలిగిన అర్జున వృక్షాలుగల వనాలు, అహంకారం లేని చంద్రుడు కల రాత్రులు నల్లవైనప్పటికీ మనస్సును హరిస్తున్నాయి. ఇక్కడ మత్త నిరహంకారశబ్దాలు.

వివరణ – అత్యంతతిరస్కృతవాచ్యధ్వనికి ఉదాహరణలిస్తున్నాడు. అంధ శబ్దానికి గ్రుడ్డివాడు అని అర్థం. అద్దానికి కన్నులే లేవు కనుక గ్రుడ్డిదైన అద్దం అనేది కుదరదు. అందువల్ల గ్రుడ్డివాడు వస్తువులను తెలిసికోలేనట్లుగా అద్దం ప్రతిబింబాన్ని గ్రహించుటం లేదు అనే అర్థాన్ని చెప్పుకోవాలి. తదనంతరం అసాధారణమైన కాంతిరాహిత్యం, ఉపయోగించకపోవడం మొదలైనవి వ్యంగ్యములు. ఇక్కడ అంధ అనే శబ్దానికి అర్థమయిన గ్రుడ్డి అనేది పూర్తిగా తిరస్కృతమయ్యింది విడిచి పెట్టబడింది కనుక ఇది అత్యంతతిరస్కృత వాచ్యధ్వనికి ఉదాహరణం.

గగనం చ అనే ఉదాహరణలో కూడా మదించుట అహంకారము అనేవి జీవధర్మాలు మేఘములందు చంద్రునియందు బాధితములు. కాబట్టి మదించుట అనేది అంతటా పరిభ్రమించుట అనే అర్థాన్ని లక్షణచేత బోధించి నివారింప శక్యం కాకుండుట మొదలయిన అర్థాలను వ్యంజింప చేస్తుంది. అదేవిధంగా నిరహంకారము అనేది మాలిన్యాన్ని బోధించి పరాధీనత, కాంతిరాహిత్యము అనే అర్థాలను వ్యంజింపచేస్తుంది. ఆవిధంగా ఇక్కడ కూడా వాచ్యార్థం పూర్తిగా తిరస్కృతమయిన కారణంగా ఇవి అత్యంతతిరస్కృతవాచ్యధ్వనికి ఉదాహరణాలు.

వివక్షిత వాచ్యధ్వనిని విభజిస్తున్నాడు.

असंलक्ष्यक्रमोद्योतः क्रमेण द्योतितः परः ।
विवक्षिताभिधेयस्य ध्वनेरात्मा द्विधा मतः ॥2॥

मुख्यतया प्रकाशमानो व्यङ्ग्यः अर्थः ध्वनेरात्मा । स च वाच्यार्थापेक्षया कश्चिदलक्ष्यक्रमतया प्रकाशते कश्चित् क्रमेणेति द्विधा मतः ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – వివక్షితవాచ్యధ్వని అసంలక్ష్యక్రమోద్ద్యోతం, క్రమద్యోతితం అని రెండు విధాలు.

ప్రధానంగా ప్రకాశించే వ్యంగార్థం ధ్వని స్వరూపం. ఆ వ్యంగ్యార్థము వాచ్యార్థముతో కల క్రమం గుర్తింపబడకుండగా ప్రకాశించేదొకటి. మరొకటి క్రమముతో కూడి ప్రకాశించేది అని రెండు విధములుగా ఉన్నది.

వివరణ – వివక్షితాన్యపరవాచ్యధ్వని రెండు విధాలు. ఒక దానిలో వాచ్యార్థమునకు వ్యంగ్యార్థమునకు కల ముందు వెనుకలు తెలియవు. మరొక దానిలో తెలుస్తాయి. వాచ్యార్థం ముందుగా తెలుస్తుంది. దాని తరువాత వ్యంగ్యారం తెలుస్తుంది. అందువల్ల వాచ్యార్థవ్యంగ్యార్ధప్రతీతులకు క్రమం ఉంది. ఆ క్రమం గుర్తింపబడితే అదొక భేదం. గుర్తింపబడకుంటే అదొక భేదం.

तत्र -

कारिका-: **रस भाव तदाभास भावशान्त्यादिरक्रमः ।**

ध्वनेरात्माङ्गिभावेन भासमानो व्यवस्थितः ॥3॥

रसादिरर्थो सहेव वाच्येनावभासते । सर्वाङ्गित्वेनावभासमानः ध्वनेरात्मा ।

అనువాదం – రెండువిధాలైన వివక్షితవాచ్యధ్వనిలో..

అంగిగా ప్రకాశిస్తూన్నటువంటి అక్రమములయిన రసభావతదాభాస భావశాంత్యాదులు ధ్వనులుగా నిశ్చితములు.

రసం మొదలయిన అర్థం వాచ్యంతో బాటుగా భాసించినట్లు భాసిస్తుంది. అది అంగిగా భాసించి ధ్వని అవుతుంది.

వివరణ – వివక్షితవాచ్యధ్వని అసంలక్ష్యక్రమధ్వని, సంలక్ష్యక్రమధ్వని అని రెండు విధాలు. రసము, భావము రసాభాస, భావాభాస, భావశాంతి మున్నగు నవి ప్రధానంగా వ్యంగ్యములయితే అవి అసంలక్ష్యక్రమ ధ్వనులనబడతాయి. రసాదులు వాచ్యంతోబాటుగా భాసించినట్లు భాసిస్తాయి. ముందు వాచ్యం భాసించి తరువాత రసరూపవ్యంగ్యం భాసిస్తుంది. అయినా

రెండూ ఒకేమాటు భాసించినట్లనిపిస్తుంది. ఆ రసాదికం ప్రధానం అయితే రసాదిధ్వని.

రసధ్వనిని నిరూపిస్తున్నాడు

इदानीं रसवदलङ्कारात् अलक्ष्यक्रमद्योतनात्मनो ध्वनेः विविक्तो विषय इति प्रदर्श्यते –

कारिका-: वाच्यवाचकचारुत्वहेतूनां विविधात्मनाम् ।
रसदिपरता यत्र स ध्वनेर्विषयो मतः ॥4॥

रसभावतदाभासतत्प्रशमलक्षणं मुख्यमर्थमनुवर्तमानाः यत्र शब्दार्थालङ्कारा गुणाश्च परस्परं ध्वन्यपेक्षया विभिन्नरूपाः व्यवस्थिताः तत्र काव्ये ध्वनिरिति व्यपदेशः ।

అనువాదం – రసవదలంకారముకంటె అసంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని యొక్క విషయం భిన్నమైనది అని చూపబడుతోంది.

అనేకవిధములయిన శబ్దార్థచారుత్వ హేతువులకు ఎక్కడ రసాదిపరత్వం ఉంటుందో అది ధ్వనికి విషయంగా చెప్పబడింది.

ధ్వనిదృష్ట్యా పరస్పరం వేర్వేరు స్వరూపాలుకల శబ్దార్థాలంకారాలు గుణాలు కూడా ఏ కావ్యంలో రస-భావ-రసాభాసభావాభాస-భావప్రశమ రూపమైన ముఖ్యార్థానికి అనుగుణంగా ఉంటాయో ఆ కావ్యానికి ధ్వని అని పేరు.

వివరణ– రసవదలంకారము కంటే అసంలక్ష్యక్రమ-వ్యంగ్యములైన రసాభావాదిధ్వనులు వేరు. ఎక్కడ రసభావాదులు ప్రధానంగా ఉంటూ శబ్దార్థాలంకారాలు ఆ రసభావాదులకుపకారకములుగా ఉంటాయో అక్కడ రసభావాదులు ధ్వనులుగా వ్యవహరింపబడతాయి. రసవదలంకారాన్ని గురించి తరువాతి కారికలోనే చెప్తున్నాడు.

రసవదలంకారాన్ని నిరూపించి ప్రాచీనమతాన్ని ఖండిస్తున్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कारिका-: प्रधानेऽन्यत्र वाक्यार्थे यत्राङ्गं तु रसादयः ।

काव्ये तस्मिन्नलङ्कारो रसादिरिति मे मतिः ॥5॥

यद्यपि रसवदलङ्कारस्यान्यैर्दर्शितो विषयस्तथापि यस्मिन् काव्ये प्रधानतयान्यः अर्थः वाक्यार्थीभूतः तस्य च अङ्गभूता ये रसादयः ते रसादेः अलङ्कारस्य विषयाः इति मामकीनः पक्षः । तद्यथा चाटुषु प्रेयोऽलङ्कारस्य वाक्यार्थत्वेऽपि रसादयः अङ्गभूता दृश्यन्ते ।

అనువాదం – రసాదులకంటెభిన్నమైన వాక్యార్థం ప్రధానంగా ఉండగా రసాదులు అంగముగా ఉంటాయో ఆకావ్యమునందు రసాదులు అలంకారములని నా అభిప్రాయం.

రసవదలంకారానికి ఇతరులచేత విషయం చూపబడింది. అయినా ఏ కావ్యంలో మరొకఅర్థం ప్రధానంగా వాక్యార్థం అయి ఉంటుందో దానికి ఏ రసాదులు అంగములుగా ఉంటాయో అవి రసాద్యలంకారమునకు విషయములు అని నా పక్షం. అదెట్లంటే చాటువులలో ప్రేయోలంకారం వాక్యార్థం అయినప్పటికీ రసాదులు అంగంగా ఉన్నట్లు కనపడుతున్నాయి.

వివరణ – మరొక వాక్యార్థం ప్రధానంగా ఉండి దానికి రసాదులు అంగములయితే రసవదలంకారమని ఆనందవర్ధనుని మతం. చాటువులలో రాజాదులపై ఉండే భక్తి మొదలయినవి ప్రధానంగా ఉండి రసాదులు వాటికి అంగములుగా ఉంటాయి. అటువంటి స్థలాల్లో రసవదలంకారం.

स च रसादिरलङ्कारः शुद्धः सङ्कीर्णो वा । तत्राद्यो यथा -

किं हास्येन न मे प्रयास्यसि पुनः प्राप्तश्चिराद्दर्शनं
केयं निष्करुण, प्रवासरुचिता केनासि दूरीकृतः।
स्वप्रान्तेष्विति ते वदन् प्रियतमव्यासक्तकण्ठग्रहो
बुध्दवा रोदिति रिक्तबाहुवलयस्तारं रिपुस्त्रीजनः॥

इत्यत्र करुणरसस्य शुद्धस्याङ्गभावात् स्पष्टमेव रसवदलङ्कारत्वम् । एवमेवं विधे विषये रसान्तराणां स्पष्ट एवाङ्गभावः ।

అనువాదం – ఆ రసాద్యలంకారం శుద్ధమైనా కావచ్చును. లేదా సంకీర్ణము కావచ్చును. వాటిలో మొదటిది ఏ విధంగా అంటే.

భావం – హాస్యం చేత ప్రయోజనం ఏమి ? చాలాకాలానికి నాకు కన్పడిన నువ్వు మళ్ళీ వెళ్ళవద్దు. ఓ దయాహీనుడా ! ఈ దూరదేశవాసమునందాసక్తి ఏమిటి? ఎవనిచేత దూరం చేయబడ్డావు? ఈ విధంగా స్వప్నాంతములందు పలుకుతూ ప్రియతముని కంఠమునందు కౌగిలించుకొనిన నీ శత్రుస్త్రీలు మేల్కొని శూన్యమయిన బాహువలయాలు కలిగిన వారై బిగ్గరగా ఏడుస్తున్నారు.

ఇక్కడ శుద్ధమయిన కరుణరసము అంగము కావడంచేత రసవదలంకారము స్పష్టము. ఇటువంటి విషయములందు ఇతర రసములకు అంగభావం స్పష్టం.

వివరణ – రసవదలంకారం శుద్ధమనీ సంకీర్ణమనీ రెండు విధాలు. అంగమయిన రసం మరొక రసంతోకాని అలంకారంతో కాని కలియకుండ గానే ఉండి అంగమయితే అది శుద్ధం. ఇతరరసాలతోనో, అలంకారాలతోనో కలిసి ఉంటే అది సంకీర్ణం. పై శ్లోకం శుద్ధరసవదలంకారానికి ఉదాహరణం. ఆ శ్లోకమంతా ఒక రాజును గూర్చిన కవియొక్క ప్రశంసావాక్యం. అందువల్ల కవికి రాజుపై ఉండే రతి భక్తి ప్రధానవాక్యార్థం. రిపుస్త్రీలయందు వర్ణింప బడిన శోకం = కరుణ రసం అంగం. కాబట్టి రసవదలంకారం. అంగమయిన కరుణరసం మరిదేనితోనూ కలిసి లేదు కనుక శుద్ధరసవదలంకారానికిది ఉదాహరణం.

सङ्कीर्णो रसादिरङ्गभूतो यथा –

क्षिप्तो हस्तावलग्नः प्रसभमभिहतोऽप्याददानोऽशुंकान्तं
गृह्णन् केशेष्वपास्तश्चरणनिपतितो नेक्षितः संभ्रमेण ।
आलिङ्गन् योऽवधूतस्त्रिपुरयुवतिभिः साश्रुनेत्रोत्पलाभिः
कामीवार्द्रापराधः स दहतु दुरितं शाम्भवो वः शराग्निः ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

इत्यत्र त्रिपुररिपुप्रभावातिशयस्य वाक्यार्थत्वे । ईर्ष्याविप्रलम्भस्य श्लेषसहितस्य अङ्गभाव इति । एवं विध एव रसवदाद्यलङ्कारस्य न्याय्यो विषयः। अत एव च ईर्ष्याविप्रलम्भकरुणयोः अङ्गत्वेन व्यवस्थानात् समावेशो न दोषः । यत्र हि रसस्य वाक्यार्थीभावः तत्र कथमलङ्कारत्वम् । अलङ्कारो हि चारुत्वहेतुः प्रसिद्धः । न तु असौ आत्मैव आत्मनश्चारुत्वहेतुः।

అనువాదం – అంగమైన సంకీర్ణరసాదికం ఎట్లనగా-

భావం – ఏ శరాగ్ని కన్నీళ్ళతోకూడిన కలువలవంటి నేత్రాలు కల త్రిపురాసురస్త్రీలచేత ఇంకా గుర్తుకువస్తూనే ఉన్న ఇపుడిపుడే తప్పు చేసిన కాముకుని వలె చేతులకు తగుల్కొంటూ దూరంగా విసిరివేయబడిందో, బలాత్కారంగా చీర చెరగును గ్రహిస్తూన్నా కొట్టబడిందో, కేశములందు గ్రహిస్తూ విదిలించుకోబడినదో, పాదాలమీద పడినదై తొందరచేత చూడబడలేదో కౌగిలించుకొంటూ తిరస్కరింపబడిందో ఆశాంభవబాణాగ్ని మీ పాపమును దహించుగాక.

ఈ శ్లోకంలో త్రిపురాసురుని శత్రువయిన శివుని ప్రభావాతిశయం వాక్యార్థం. దానికి శ్లేషసహితమయిన ఈర్ష్యావిప్రలంభం అంగం. ఈ విధమయినదే రసవదాద్యలంకారానికి విషయం అని చెప్పడం న్యాయ సంమతం. అందుచేతనే ఈర్ష్యావిప్రలంభ కరుణలు మరొకదానికి అంగంగా ఉండడంచేతనే అవి ఒకచోట కలిసి ఉండడం దోషం కాదు. ఎక్కడ రసమే ప్రధానంగా ఉంటుందో అక్కడ అది అలంకారమేవిధంగా అవుతుంది? సౌందర్యాన్ని కలిగించేది అలంకారమని ప్రసిద్ధి. ఈ రసం తనకు తానే చారుత్వహేతువు కాదు.

వివరణ - సంకీర్ణసవదలంకారానికి ఉదాహరణం - ఈ శ్లోకంలో శివుని ప్రభావాతిశయం ప్రధానం. అంగి. శివుని బాణాగ్ని త్రిపురాసురుని స్త్రీలను వెన్నాడుతోంది. బాణాగ్నియందు ఆర్ద్రాపరరాధుడయిన కాముకుని సాదృశ్యాన్ని కవి వర్ణించాడు. బాణాగ్ని వెంటాడుతున్న ఆ స్త్రీల దీనస్థితివర్ణన వల్ల కరుణరసం, ఆర్ద్రాపరాధుడయిన కాముకునితో సాదృశ్యాన్ని వర్ణించడం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చేత ఈర్ష్యావిప్రలంభశృంగారం ఇక్కడ వ్యంగ్యమౌతున్నాయి. హస్తావలగ్నః మొదలయిన పదాలు-బాణాగ్నికి అన్వయించే విధంగా చేతులకు తగులుతూ అని, కామికి అన్వయంచే విధంగా హస్తస్పర్శచేస్తూ అని అర్థాలను బోధించడంచేత అశ్లేష. హస్తావలగ్నః, అనే పదాలు నానార్థకపదాలు అయ్యుంటే శబ్దశ్లేష అయ్యేది. కానీ అవి నానార్థకాలు కాదు. ఇక హస్తావలగ్నః మొదలయిన పదాలచేత బోధింపబడే ఒకే అర్థం అగ్నికి కాముకునకు అన్వయించే విధంగా కించిత్తు మార్పును పొందుతున్నది కనుక అర్థశ్లేష అందువల్ల శ్లేషసహితమయిన ఈర్ష్యా విప్రలంభశృంగారం మఱియు కరుణరసం త్రిపురరిపు ప్రభావాతిశయానికి అంగాలు కనుక ఇది శ్లేష సంకీర్ణరసవదలంకారానికి ఉదాహరణం. కరుణరసంలో ఎడబాటుపొందిన జనులను భావిలో కలవగలమనే ప్రత్యాశ ఉండదు. విప్రలంభంలో కలవగలమనే ప్రత్యాశ ఉంటుంది. అందువల్ల అవి రెండు పరస్పర విరుద్ధరసాలు. అందువల్ల వాటిలో ఒకటి అంగిగా మరొకటి దానికి అంగముగా వర్ణింపబడకూడదు. ప్రకృతంలో అవి రెండు మరొకదానికి అంగములుగా వర్ణింపబడడం దోషం కాదు.

అలంకారము అంటే మరొక దానికి శోభను చేకూర్చేది కావాలి. రసం ప్రధానమయితే అది ఇక దేనినీ అలంకరించే ప్రసక్తిలేదు. కనుక అది అంగియే కాని అంగం కాదు, అలంకారము కాదు. ఏతావతా రసం అప్రధానమై మరొకదానికి అంగమయినపుడే రసవదలంకారం అవుతుంది.

तथा चायमत्र संक्षेपः –

कारिका-: रसभावदितात्पर्यमाश्रित्य विनिवेशनम् ।
अलङ्कृतीनां सर्वासामलङ्कारत्वसाधनम् ॥6॥

तस्माद्यत्र रसादयो वाक्यार्थीभूताः स सर्वः न रसादेः अलङ्कारस्य विषयः स ध्वनेः प्रभेदः, तस्य उपमादयः अलङ्काराः। यत्र तु प्राधान्येन अर्थान्तरस्य वाक्यार्थीभावे रसादिभिः चारुत्वनिष्पत्तिः क्रियते स रसादेः अलङ्कारताया विषयः ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – ఇంతవఱకు చెప్పినది సంక్షిప్తంగా ఇది.

రసభావాదులయందు తాత్పర్యంతో కూర్చడమే అలంకారముల అలంకారత్వానికి సాధనం. ఎక్కడ రసాదులు వాక్యార్థములవుతాయో అది ఏదీ రసాలంకారానికి విషయంకాదు. అది ధ్వని ప్రభేదం. దానికి ఉపమాదులు అలంకారములు. ఎక్కడయితే ఇతరార్థములకు ప్రధానంగా వాక్యార్థిభావం ఉండి రసాదులచేత సౌందర్యనిష్పత్తి చేయబడుతుందో అదే రసాద్యలంకారానికి విషయం.

వివరణ – రసభావాదులకుపకరించే విధంగా కూర్చినపుడు అలంకారాలు అలంకారములవుతాయి. రసాదులు ప్రధానమయితే అవి అలంకారములు కావు. అవి ధ్వనులు. వాటికి ఉపకారకములయిన ఉపమాదులక్కడ అలంకారములు. ఇతరార్థములు ప్రధానములయి రసాదులు వాటికి అంగములయి సౌందర్యాన్ని చేకూర్చితే అక్కడ రసవదలంకారములు.

एवं ध्वनेः उपमादीनां रसवदलङ्कारस्य च विभक्तविषयता भवति । यदि तु चेतनानां वाक्यार्थीभावो रसाद्यलङ्कारस्य विषय इत्युच्यते तर्हि उपमादीनां प्रविरलविषयता निर्विषयता वा अभिहिता स्यात् । यस्मात् अचेतनवस्तुवृत्ते वाक्यार्थीभूते पुनश्चेतनवस्तुयोजनया यथाकथञ्चित् भवितव्यम् ।

अथ सत्यामपि तस्यां यत्राचेतनानां वाक्यार्थीभावो नासौ रसवदलङ्कारस्य विषय इत्युच्यते । तत् महतः काव्यप्रबन्धस्य रसनिधानभूतस्य नीरसत्वमभिहितं स्यात् ।

అనువాదం – ఈ విధంగా ధ్వనికి, ఉపమాదులకూ, రసవదలంకారానికి వేఱు వేఱు ప్రత్యేకస్థానాలు ఉండటం కుదురుతుంది. ఎక్కడ చేతనాలకు వాక్యార్థభావం ఉంటుందో అది రసవదలంకారమునకు ఉదాహరణం అన్నట్లయితే ఉపమాదులకు ఉదాహరణములు మిక్కిలి తక్కువ కావడం కాని బొత్తిగా లేకపోవడంకాని జరుగుతుంది ఎందువల్లనంటే అచేతనవస్తు వృత్తాంతం వాక్యార్థమయినపుడు అక్కడ ఏదో విధంగా

చేతనవస్తు వృత్తాంతాన్ని యోజన చేయవలసివస్తుంది. చేతనవస్తువృత్తాంతయోజన ఉన్నా అచేతనములకు వాక్యార్థీభావం ఉంటే అది రసవదలంకారమునకు విషయం కాదు అని అన్నట్లయితే రసఖనులయిన కావ్యములన్ని నీరసములని చెప్పినట్లవుతుంది.

వివరణ – రసాదులు ప్రధానములయితే రసధ్వని. అక్కడ ఉపమాదులు వాటికి ఉపకారకంగా ఉంటే ఉపమాదులలంకారములు. రసాదులు అప్రధానమై ప్రధానమైన మరోవాటికి అంగమయితే అక్కడ రసాద్యలంకార ములు. ఇది వీటి విషయవిభాగం. ఉద్భటాదులమతంలో రసం ఉంటే చాలు అది ప్రధానమయినా అప్రధానమయినా రసవదలంకారం. రసభావాదులు చిత్తవృత్తులు. అందువల్ల చేతనధర్మాలు. కాబట్టి ఎక్కడ చేతనాలకు వాక్యార్థీభావం ఉంటుందో అక్కడ రసవదలంకారము. ఎక్కడ అచేతనవస్తు వృత్తాంతవర్ణన ఉంటుందో అక్కడ చిత్తధర్మాలయిన రసభావాదులకవకాశం ఉండదు కనుక రసవదలంకారం ఉండదు. అది ఉపమాద్యలంకారములకు చోటు అని ఉద్భటాదులమతాన్ననుసరించి అన్నట్లయితే అచేతనవస్తు వృత్తాంతం ఉన్నచోట కూడా ఏదో విధంగా చేతనవస్తువృత్తాంతయోజన ఉండనే ఉంటుంది కనుక సర్వత్రా రసవదలంకారమే ఉండి ఉపమాద్యలంకారములకు ఉదాహరణములు తక్కువ కావడమో లేదా అసలే లేకపోవడమో సంభవిస్తుంది. అలాకాక చేతనవస్తువృత్తాంతయోజన ఉన్నా అచేతనవస్తువృత్తాంతము వాక్యార్థమైనపుడు రసవదలంకారములకది చోటు కాదు ఉపమాలంకారములకే చోటు అన్నట్లయితే అచేతనవస్తు వృత్తాంతం కావ్యాలలో పలుతావులలో ఉంటుంది కనుక అదల్లా రసహీనము అంటే కావ్యములన్నీ రసహీనములని చెప్పినట్లవుతుంది.

యథా –

तरङ्गभ्रूभङ्गा क्षुभितविहगश्रेणिरसना
विकर्षन्ती फेनं वसनमिव संरम्भशिथिलम् ।
यथाविध्दं याति स्खलितमभिसंधाय बहुशो-
नदीरूपेणेयं ध्रुवमसहना सा परिणता ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यथा वा - तन्वी मेघजलार्द्रपल्लवतया धौताधरेवाश्रुभिः
शून्येवाभरणैः स्वकालविरहाद्विश्रान्तपुष्पोद्गमा।
चिन्ता मौनमिवाश्रिता मधुकृतां शब्दैर्विना लक्ष्यते
चण्डी मामवधूय पादपतितं जातानुतापेव सा ॥

यथा वा- तेषां गोपवधूविलाससुहृदां राधारहः साक्षिणाम्
क्षेमं भद्रकलिन्दशैलतनयातीरे लतावेश्मनाम् ।
विच्छिन्ने स्मरतल्पकल्पनमृदुच्छेदोपयोगेऽधुना
ते जाने जरठीभवन्ति विगलन्नीवीत्विषः पल्लवाः ॥

इत्येवमादौ विषये अचेतनानां वाक्यार्थीभावेऽपि चेतनवस्तुवृत्तान्तयोजना अस्त्येव।

అనువాదం – ఎట్లనగా

భావం – కెరటములే కనుబొమల విరుపులుగా కలిగినదీ, చెదరగొట్టబడిన పక్షులవరుసలే వడ్డాణంగా కలదీ, తొందరచేత జారిన వస్త్రమును వలె నురుగును లాగుచున్నదీ పలుపర్యాయాలు తొట్రుపాటును పొంది కుటిలముగా నడచుటచేత, సహనములేని ఆ నా ప్రియురాలు నదిగా మాటినది.

భావం – సన్నంగా ఉన్నది, మేఘజలంచేత తడిసిన చివురు కలిగినదగుటచేత కన్నీళ్ళచేత కడుగబడినట్లున్న పెదవికలదివలె ఉన్నది, పూవులు పూచు కాలము కాకపోవుటచేత ఆగిపోయిన పుష్పించుట కలదై నగలు ధరింపని దానివలె ఉన్నదీ తుమ్మెదల ఝుంకారములు లేకుండుటచేత చింతవలన మౌనమునవలంబించినదాని వలెనున్నదీ, అయిన ఈ తీగ పాదములమీద పడిన నన్ను తిరస్కరించి పశ్చాత్తాపమును పొందిన కోపస్వభావురాలయిన ఊర్వశివలె కనపడుచున్నది.

భావం – ఓ సౌమ్యుడా ! గోపికల విలాసాలకు స్నేహితులూ, రాధ యొక్క రహస్యానికి సాక్షులూ అయిన యమునా తీరమందున్న పొదరిండ్లకు

క్షేమమేనా? ఇపుడు మన్మథశయ్యకోసం మృదువుగా త్రుంచడం అనే ఉపయోగం ఆగి పోయినదగుచుండగా ఆ చిగుళ్ళు పోతున్న నీలకాంతిగలవై ముదిరిపోతున్నాయి అని అనుకొంటున్నాను.

ఈ మొదలైన విషయంలో అచేతనాలకే వాక్యార్థత్వం ఉన్నాకూడా చేతనవస్తువృత్తాంతయోజన ఉన్నది.

వివరణ- పై మూడుదాహరణలలోనూ అచేతనవస్తువృత్తాంతానికే వాక్యార్థీభావం ఉన్నా చేతనవస్తువృత్తాంతయోజన ఉంది. మొదటి శ్లోకంలో నదీవర్ణనం వాక్యార్థం. నదియందు ప్రియురాలి వృత్తాంతయోజనం ఉంది. రెండవదానిలో లతాప్రసంగం యున్నది. కాని కలహాంతరితలా ఊహింపబడుతోంది. మూడవ దానిలో లతాగృహాల వర్ణనం ప్రధానం. అయినా వాటియందు నర్మసచివవృత్తాంతయోజన వుంది. అయినా ఇక్కడ రసవదలంకారాన్ని అంగీకరించకపోతే ఈ కావ్యాలన్నీ నీరసములు అనవలసివస్తుంది. అది అనుభవానికి విరుద్ధం.

अथ यत्र चेतनवस्तुवृत्तान्तयोजना अस्ति तत्र रसादिरलङ्कारः। तदेवं सति उपमादयः अलङ्काराः निर्विषयाः प्रविरलविषया वा स्युः। यस्मान्नास्त्येव असावचेतनवस्तुवृत्तान्ते यत्र चेतनवस्तुवृत्तान्तयोजना नास्त्यन्ततो विभावत्वेन। तस्मादङ्गत्वेन च रसादीनामलङ्कारता । यः पुनरङ्गी रसः भावो वा सर्वाकारमलङ्कार्यः स ध्वनेरात्मेति।

అనువాదం- ఎక్కడ చేతనవస్తువృత్తాంతయోజన ఉంటుందో అక్కడ రసవదలంకారము అని అనేటట్లయితే ఉపమాదులు తక్కువ ఉదాహరణలు కలవి కాని లేదా ఉదాహరణలే లేనివికాని కావలసివస్తాయి. ఎందుకంటే చేతనవస్తువృత్తాంతయోజనలేని అచేతనవస్తువృత్తాంతం ఉండనే ఉండదు. చివరకు అచేతనములు విభావాలుగానైనా స్వీకరింపబడతాయి. అందువల్ల రసాదులు అంగములయితే రసవదలంకారము. రసంకాని భావంకాని అంగియై సర్వవిధాలా అలంకార్యమయినపుడు అది ధ్వని అవుతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ- చేతనవస్తువృత్తాంతం ప్రధానమా? అచేతనవృత్తాంతం ప్రధానమా అని కాకుండగా ఎక్కడ రసాదులంగములో అక్కడ రసవదలంకారం. ఎక్కడ రసాదులు అంగి అవుతాయో అక్కడ రసధ్వని అనేదే వ్యవస్థ.

గుణాలంకారాలకు భేదం చెప్పున్నాడు

किञ्च -

का-: तमर्थमवलम्बन्ते येऽङ्गिनं ते गुणाः स्मृताः ।
अङ्गाश्रितास्त्वलङ्काराः विज्ञेयाः कटकादिवत् ॥6॥

ये तमर्थं रसादिलक्षणमङ्गिनं सन्तमवलम्बन्ते ते गुणाः शौर्यादिवत्। वाच्यवाचकलक्षणान्यङ्गानि। ये पुनस्तदाश्रिताः ते अलङ्कारा मन्तव्याः कटकादिवत् ।

అనువాదం - అంతేకాక ఏవి అంగి అయిన రసాదిరూపార్థాన్ని ఆశ్రయించి ఉంటాయో అవి గుణాలని చెప్పబడ్డాయి. కటకాదులవలె అవయవాల-నాశ్రయించినవైతే అలంకారములుగా తెలియదగినవి.

అంగిగా ఉన్న రసాదిరూపమయిన అర్థాన్ని ఏవి ఆశ్రయించి ఉంటాయో అవి శౌర్యాదులవలె గుణాలు. శబ్దార్థములు అంగములు. ఏవి వాటిని ఆశ్రయించి ఉంటాయో అవి కటకాదులవలె అలంకారములు.

వివరణ- ఏ విధంగా శూరత్వం సౌజన్యం మొదలయిన గుణాలు ఆత్మయందుంటూ ఆత్మకు ఉత్కర్షను సంపాదిస్తాయో అదే విధంగా మాధుర్యౌజః ప్రసాదములనే కావ్యగుణాలు కావ్యాత్మమైన రసమందుండి రసమునకు ఉత్కర్షను సంపాదిస్తాయి. ఏ విధంగా శరీరాన్ని ఆశ్రయించు కుని ఉండే అలంకారములయిన హారకేయురాదులు శరీరానికి శోభను కల్గిస్తూ ఆత్మకు ఉత్కర్షను కల్గిస్తాయో అదే విధంగా కావ్యాలంకారములయిన ఉపమాదులు కావ్యశరీరమయిన శబ్దార్థాలను ఆశ్రయించి ఉండి వాటికి శోభను కల్గిస్తూ తద్ ద్వారా కావ్యాత్మమైన రసమునకు ఉత్కర్షను కల్గిస్తాయి.

ఏయే గుణాలు ఏయే రసాల్లో ఉంటాయో చూపిస్తున్నాడు.

तथा च -

कारिका-: शृङ्गार एव मधुरः परः प्रह्लादनो रसः ।

तन्मयं काव्यमाश्रित्य माधुर्यं प्रतितिष्ठति ॥7॥

शृङ्गार एव रसान्तरापेक्षया मधुरः प्रह्लादहेतुत्वात् । तत्प्रकाशनपर शब्दार्थतया काव्यस्य स माधुर्यलक्षणो गुणः । श्रव्यत्वं पुनरोजसोऽपि साधारणमिति ।

అనువాదం– ఇతరరసములకంటె శృంగారమే అత్యధికంగా ఆహ్లాదాన్ని కల్గించే మధురమైన రసం. శృంగారమయమైన కావ్యాన్ని ఆశ్రయించి మాధుర్యం ఉంటుంది.

శృంగారమే ఆనందహేతువవడంచేత ఇతర రసాల కంటె మధుర మైనది. శృంగారప్రకాశనపరశబ్దార్థమయమయిన కావ్యమందు ఆమాధుర్య గుణం ఉంటుంది. శ్రవ్యత్వం అయితే ఓజస్సుకి కూడా సాధారణం.

వివరణ – మాధుర్యమనేగుణం శృంగారరసమందున్నది. అయితే శృంగార రసమును వ్యంజింపచేసే శబ్దార్థములయందు ఆ గుణం ఆరోపింపబడు తుంది. అందువల్ల శృగారరసప్రధానకావ్యమందుండే శబ్దార్థములు మధురములు అని వ్యవహారం ఉంటుంది. మాధుర్యమనేది చిత్తద్రుతికి కారణం. శృంగారంవల్ల అధికచిత్తద్రుతి కల్గుతుంది కాబట్టి మాధుర్యం శృంగారమందున్నది. ఏది చిత్తద్రుతిని కల్గిస్తుందో అది మధురము అని చిత్తద్రుతిజనకత్వము మాధుర్యము అని చెప్పాలి. భామహుడు చెప్పినట్లుగా శ్రవ్యం నాతిసమస్తార్థం కావ్యం మధురమిష్యతే అని చెప్పడానికి వీలులేదు. అంటే శ్రవ్యత్వం = వినుట కింపుగా ఉండుటయే మాధుర్యమని చెప్పడానికి వీలులేదు. ఓజోగుణప్రధానకావ్యములందు కూడా శ్రవ్యత్వం ఉంటుంది. శ్రవ్యత్వమే మాధుర్యం అంటే ఓజోగుణప్రధానకావ్యములందు కూడా మాధుర్యం ఉన్నట్లవుతుంది; అది విరుద్ధం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कारिका-: श्रृङ्गारे विप्रलम्भाख्ये करुणे च प्रकर्षवत ।
माधुर्यमार्द्रतां याति यतस्तत्राधिकं मनः ॥8॥

विप्रलम्भश्रृङ्गारकरुणयोस्तु माधुर्यमेव प्रकर्षवत् । सहृदयहृदयावर्जनातिशयनिमित्तत्वादिति ।

అనువాదం- విప్రలంభశృంగారమందు కరుణరసమందు మాధుర్యం అధికంగా ఉంటుంది. ఎందువల్లనంటే ఆరెండిటియదు మనస్సు ఎక్కువగా ఆర్ద్రతను పొందుతుంది కనుక.

విప్రలంభశృంగారకరుణరసాలలో అయితే మాధుర్యమే అధికంగా ఉంటుంది. సహృదయుల హృదయాలను ఎక్కువగా ఆకర్షించడానికి ఆమాధుర్యమే నిమిత్తం కనుక.

कारिका-: रौद्रादयो रसा दोप्त्या लक्ष्यन्ते काव्यवर्तिनः ।
तद्यक्तिहेतू शब्दार्थावाश्रित्यौजो व्यवस्थितम् ॥9॥

रौद्रादयो हि रसाः परां दीप्तिमुज्ज्वलतां जनयन्तीति लक्षणया त एव दीप्तिरित्युच्यते । तत्प्रकाशनपरः शब्दो दीर्घसमासरचनालङ्कृतं वाक्यम् ।

यथा - चञ्चद्भुजभ्रमितचण्डगदाभिघात
सञ्चूर्णितोरुयुगलस्य सुयोधनस्य ।
स्त्यानावनद्धघनशोणितशोणपाणिः
उत्तंसयिष्यति कचांस्तव देवि भीमः ।।

అనువాదం- కావ్యంలో ఉన్న రౌద్రాదిరసములు దీప్తిచేత గుర్తింపబడతాయి. ఓజస్సు ఆ రౌద్రాదులనభివ్యక్తంచేసే శబ్దార్థాలనాశ్రయించి ఉంటుంది.

రౌద్రాదిరసాలు అధికమయిన దీప్తిని కల్గిస్తాయికనుక లక్షణచేత రౌద్రాదిరసములే దీప్తి అని చెప్పబడతాయి. దీర్ఘసమాసాలతో కూడిన వాక్యమే ఆ రౌద్రాదిరసాన్ని ప్రకాశింపచేసే శబ్దం- ఏ విధంగా అంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – దేవీ ! కదలుతున్న చేతులతో త్రిప్పబడిన తీవ్రమయిన గదయొక్క దెబ్బచేత చూర్ణం చేయబడిన తొడలుగల సుయోధనుని యొక్క చిక్కనయిన చేతికంటిన రక్తంచేత ఎర్రబడిన చేతులు కలవాడయి భీమసేనుడు నీ జుట్టును అలంకరించగలడు.

వివరణ – పై శ్లోకం వేణీసంహారంలో భీముడు ద్రౌపదితో అన్నది. కావ్యంలో ఉండే రౌద్రవీరాద్భుతరసాలు దీప్తిచేత గుర్తింపబడతాయి. దీప్తి అందు ప్రజ్వలనరూపమయిన చిత్తవృత్తి. శృంగారాది రసములు ఆస్వాదం వల్ల ద్రుత్యాదులు కలుగుతాయి. దీప్తిని బట్టి రౌద్రాదిరసాలను మిగిలిన రసాల కంటే వేరుగా గుర్తించవచ్చు. రౌద్రాది రసానుభవ వేళలో మనస్సు ఉంటుంది. అదే దీప్తి అంటే – ఓజస్సంటే? ఆ దీప్తియే. అది రౌద్రాదులు ఆస్వాదంవల్ల కలుగుతుంది. అయితే రౌద్రాదుల వలన ఓజస్సు కల్గుతోంది కనుక రౌద్రాదులను కూడా ఓజస్సని రౌద్రాది వ్యంజకమయిన దీర్ఘసమాస రూపమయిన శబ్దం కూడా ఓజస్సని, దీప్తి అని వ్యవహరింపబడతాయి.

చంచద్ భుజ అనే శబ్దం వలన రౌద్రాదిరసాలు వ్యంగ్యములౌతున్నాయి. అందువలన ఆ **చంచత్** ఇత్యాది వాక్యం ఓజస్సనబడుతుంది.

तत्प्रकाशनपरश्चार्थः अनपेक्षितदीर्घसमासरचनः प्रसन्नवाचकाभिधेयः।

यथा - यो यः शस्त्रं बिभर्ति स्वभुजगुरुमदः पाण्डवीनां चमूनाम्
यो यः पाञ्चालगोत्रे शिशुरधिकवयाः गर्भशय्यां गतो वा ।
यो यस्तत्कर्मसाक्षी चरति मयि रणे यश्च यश्च प्रतीतः
क्रोधान्धस्तस्य तस्य स्वयमपि जगतामन्तकस्यान्तकोऽहम्॥

इत्यादौ द्वयोरोजस्त्वम् ।

అనువాదం – దీర్ఘసమాసరచన లేకపోయినా ప్రసన్నమయిన వాచకాల చేత బోధింపబడిన అర్థం రౌద్రాదులను ప్రకాశింపచేసే అర్థం. ఎట్లంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం. పాండవసేనలో భుజమదం గల ఎవడెవడు ఆయుధాన్ని ధరిస్తున్నాడో, పాంచాలవంశంలో శిశువుగాని, వృద్ధుడు గాని. గర్భశయ్యను పొందిన వాడు గాని ఎవడెవడు ఉన్నాడో, ఎవడెవడు ద్రోణవధ, సాక్షియో, నేను యుద్ధంలో సంచరిస్తూండగా ఎవడెవడు నాకెదురుపడతాడో అటువంటి ప్రతివానినీ వాడు యముడే అయినా క్రోధాంధుణ్ణయిన నేను సంహరిస్తాను. ఈవిధమయినవాటిలో శబ్దార్థాలు రెండిటికీ ఓజస్త్వం ఉన్నది.

వివరణ: ఈ శ్లోకం వేణీసంహారములోనిది. ద్రోణుని వధను విని క్రుద్ధుడయిన అశ్వత్థామ అంటున్నది. మొదటిశ్లోకంలో శబ్దమందు రెండవశ్లోకంలో అర్థమందు ఓజస్త్యం ఉన్నది.

कारिका-: समर्पकत्वं काव्यस्य यत्तु सर्वरसान् प्रति ।
स प्रसादो गुणो ज्ञेयः सर्वसाधारणक्रियः ॥10॥

प्रसादस्तु स्वच्छता शब्दार्थयोः । स च सर्वरससाधारणो गुणः सर्वरचना साधारणश्च व्यङ्ग्यार्थापेक्षयैव मुख्यतया व्यवस्थितो मन्तव्यः ।

అనువాదం – కావ్యంలో సర్వరసాలను స్పష్టంగా అందించుక్రియయే ప్రసాద గుణము. అది సర్వసాధారణక్రియ కలిగియుంటుంది.

శబ్దార్థాల స్వచ్ఛత ప్రసాదం. అది సర్వరసములకు సర్వ రచనలకు సాధారణమైన గుణం. ముఖ్యంగా అది వ్యంగ్యార్థం మీదనే ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి.

వివరణ – బాగా ఎండిన కట్టెకు మంట తగలగానే అవి ఛటుక్కుని అంటుకుని ఆ మంట కట్టెకంతకూ వ్యాపించిన రీతిగా కావ్యం సహృదయులలో హృదయసంవాదం కలిగించి అన్ని రసాలు సహృదయ హృదయాలలో ఆవేశించి వెంటనే వ్యాపించేటట్లు చేస్తుంది. అదే కావ్యంలో ఉండే ప్రసాదగుణం. స్వచ్ఛమయిన నీళ్ళల్లో పరిశుభ్రమైన వస్త్రం ముంచగానే నీరు వస్త్రమంతా వ్యాపించి దానిని తడిసిపోయేటట్లు చేస్తుంది. అదే విధంగా రసాలను సహృదయహృదయాలలో ప్రసరింపచేసే గుణం ప్రసాదం,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రసాదగుణం వాస్తవంలో రసగతమే. రసంలో ఉన్న ఆ గుణము రసాన్ని సమర్పించే శబ్దార్థాలయందు ఆరోపింపబడుతోంది.

శృంగారధ్వనియందు శ్రుతి దుష్టాదులు పరిహరింపతగినవి అని చెప్తున్నాడు:

कारिका-: **श्रुतिदुष्टादयो दोषा अनित्या ये च दर्शिताः ।**
ध्वन्यात्मन्येव श्रृङ्गारे ते हेया इत्युदाहृताः ॥11॥

अनित्या दोषाश्च ये श्रुतिदुष्टादयः सूचितास्तेऽपि न वाच्ये अर्थमात्रे, न च व्यङ्ग्ये श्रृङ्गारव्यतिरेकिणि श्रृङ्गारे वा ध्वनेरनात्मभूते । किं तर्हि ध्वन्यात्मन्येव श्रृङ्गारे अङ्गितया व्यङ्ग्ये ते हेया इत्युदाहृताः । अन्यथा हि तेषामनित्यदोषतैव न स्यात् । एवमसंल्लक्ष्यक्रमद्योत्यो ध्वनेरात्मा प्रदर्शितः सामान्येन ।

అనువాదం- శ్రుతిదుష్టం మొదలయిన అనిత్య దోషాలు ఏవి చూపించబడ్డాయో అవి ధ్వనిరూపమయిన శృంగారమునందే పరిహరింప తగినవి అని చెప్పబడ్డాయి.

శ్రుతిదుష్టం మొదలయిన ఏ దోషాలు అనిత్యాలని సూచించ బడ్డాయో అవికూడా వాచ్యార్థమాత్రంలో కాని, శృంగారంకంటే భిన్నమయిన వ్యంగ్యంలోకాని, ధ్వనిరూపము కాని శృంగారమందు కాని పరిహరించ దగినవిగా చెప్పబడలేదు. మరేమంటే శృంగారము ధ్వనిరూపముగా అంగిగా వ్యంగ్యమయినపుడే అవి పరిహరింపతగినవి అని చెప్పబడ్డాయి. అలా కాకపోతే వాటికి అనిత్యదోషత్వమే ఉండదు. ఈ విధంగా ధ్వన్యాత్మమైన అసంలక్ష్యక్రమవ్యంగ్యం సామాన్యరూపంలో చూపించబడింది.

వివరణ – వినడానికి కటువుగా ఉండే **అక్షౌత్సీత్** మొదలయినవి శ్రుతి కష్టానికుదాహరణలు. శ్రుతిదుష్టం, అర్థదుష్టం కల్పనాదుష్టం, శ్రుతికష్టం అని నాల్గు దోషాలు భామహుని చేత చూపింపబడ్డాయి. ఇవి అనిత్యదోషాలు. అంటే ఒకపుడు దోషాలయి మరొకపుడు దోషాలు కావు అన్నమాట. శృంగారం వీరం శాంతం అద్భుతం అనే రసాలు ప్రధానంగా ఉన్నపుడు అవి దోషాలు. మిగిలిన చోట్ల దోషాలు కాదు. ప్రతివాచ్యార్థంలోనూ ప్రతిరసం లోనూ అవి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దోషాలయితే అవి నిత్యదోషాలే అవును. అసాధుత్వం మొదలయినవి నిత్య దోషాలు.

రసాది ధ్వని భేదాలు లెక్కింపశక్యం కానివని చెప్తున్నాడు.

कारिका-: तस्याङ्गानां प्रभेदा ये प्रभेदा स्वगताश्च ये ।
तेषामानन्त्यमन्योन्यसम्बन्धपरिकल्पने ॥12॥

अङ्गितया व्यङ्ग्यो रसादिः विवक्षितान्यपरवाच्यस्य ध्वनेः एक आत्मा य उक्तः तस्याङ्गानां वाच्यवाचकानुपातिनां अलङ्काराणां य प्रभेदा निरवधयो ये च स्वगताः स्तस्य अङ्गिनोऽर्थस्य रसभावतदाभासतत्प्रशमलक्षणा विभावानुभावव्यभिचारिप्रतिपादनसहिता अनन्ताः स्वाश्रयापेक्षया निस्सीमानः विशेषाः तेषाम् अन्योन्यपरिकल्पने क्रियमाणे कस्यचिद् अन्यतमस्यापि रसस्य प्रकाराः परिसंख्यातुं न शक्यन्ते किमुत सर्वेषाम् ।

तथाहि श्रृङ्गारस्याङ्गिनः तावदाद्यौ द्वौ भेदौ – संभोगो विप्रलम्भश्च । सम्भोगस्य च परस्परप्रेमदर्शनसुरतविहरणादिलक्षणाः प्रकाराः ।

विप्रलम्भस्यापि अभिलाषेर्ष्याविरहप्रवासविप्रलम्भादयः । तेषां च प्रत्येकं विभावानुभावव्यभिचारिभेदाः । तेषां च देशकालाद्याश्रयावस्थाभेद इति स्वगतभेदापेक्षयैकस्य तस्यापरिमेयत्वम्, किं पुनरङ्गप्रभेदकल्पनायाम् । ते हि अङ्गप्रभेदाः प्रत्येकम् अङ्गिप्रभेदसम्बन्धपरिकल्पने क्रियमाणे सति आनन्त्यमेव उपयान्ति ।

అనువాదం- అంగియైన వివక్షితాన్యపరవాచ్యధ్వనికి అంగములయిన వాటియొక్క ఏ భేదములున్నవో అవి, అట్లే వివక్షితాన్యపరవాచ్యధ్వని భేదములు ఏవి ఉన్నవో అవి వీటికి పరస్పర సంబంధము కల్పించగా ఏర్పడు భేదములు అనంతములు.

వివక్షితాన్యపరవాచ్యధ్వనిస్వరూపమయిన అంగిగా వ్యంగ్యమగు రసాదికమేది చెప్పబడినదో దానికి అంగములయిన శబ్దార్థ సంబద్ధములయిన అలంకారములయొక్క అవధిలేని ఏ భేదములున్నవో వాటికి, విభావానుభావ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యభిచారి ప్రతిపాదనతో కూడి అనన్తములు, తమ ఆశ్రయమును బట్టి హద్దు లేనివి అయిన అంగియైన అర్థముయొక్క రసభావతదాభాసతత్ప్రశమ రూపములయిన యే స్వగతభేదములున్నవో వాటికి పరస్పర సంబంధము కల్పింపబడినదగు చుండగా ఏదో ఒక రసముయొక్క భేదములు కూడా లెక్కించుటకు శక్యము కావనగా ఇక అన్ని రసముల భేదముల సంగతి చెప్పెడిదేమి ?

వివరణ- రసాదిధ్వనిభేదాలు గణింపశక్యంకానివి అనేది ఇక్కడ చెప్పబడే విషయం. ధ్వని రెండు విధాలు- 1.అవివక్షితవాచ్యధ్వని 2. వివక్షితాన్యపర వాచ్యధ్వని, వీటిలో వివక్షితాన్యపరవాచ్యధ్వని రెండు విధాలు. 1. సంలక్ష్య క్రమం 2. అసంలక్ష్యక్రమం. రసాది ధ్వనులు అసంలక్ష్యక్రమాలు. రస, భావ, రసాభాస, భావాభాస, భావోదయ, భావశాంతి, భావసంధి, భావశబలతా ధ్వనులు అని ఆ రసాది ధ్వనులనేకవిధాలు. వాటిలో కూడా రసాలు తొమ్మిది భావాలు ముప్పైమూడు. కనుక వాటిని బట్టి భేదాలు. పునః ఉత్తమ, మధ్యమ, అధమ భేదాలతో ధీరోదాత్తాది భేదాలతోనూ కూడిన దివ్య ప్రకృతులు, అదివ్యప్రకృతులు, దివ్యాదివ్యప్రకృతులు అనే రసభావాశ్రయాలను బట్టి వచ్చే భేదాలు. ఈ విధంగా రసాదులనేకభేదాలు కలిగియున్నాయి. ధ్వని అనగా అది అంగి, దానికంగములు పోషకములు శబ్దార్థాలంకారాలు. అవి అనేకవిధాలు. ఈ విధంగా రసాదిధ్వనిరూపమయిన అంగి భేదాలకు అంగములయిన అలంకారభేదములకు పరస్పరమేళనమున అనేక భేదాలు ఏర్పడుతున్నాయి.

ఎట్లనగా - ముందుగా అంగియైన శృంగారమునకు సంభోగమని, విప్రలంభమని రెండు భేదములు. సంభోగమునకు పరస్పరప్రేమ, దర్శనము, సురతము, విహరించుట మొదలగు భేదములు. విప్రలంభమునకు కూడ అభిలాష విప్రలంభము, ఈర్ష్యావిప్రలంభము, విరహవిప్రలంభము ప్రవాసవిప్ర లంభము మున్నగు భేదములు వాటికి ప్రత్యేకముగా విభావానుభావవ్యభిచారి భేదములు. వాటికి దేశకాలాదులు యొక్క ఆశ్రయావస్థలయొక్క భేదములు. అని ఒక రసమునకే లెక్కలేనన్ని భేదములు. వాటి అంగములకు సంబంధించిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భేదాలు కలిస్తే ఇక చెప్పవలసినదేమున్నది ? ఆ అంగములకు సంబంధించిన భేదములకు ప్రత్యేకముగా అంగిప్రభేదములతో సంబంధం కల్పనచేస్తే భేదములు అనన్తమవుతాయి.

कारिका- : दिङ्मात्रं तूच्यते येन व्युत्पन्नानां सचेतसाम् ।
बुद्धिरासादितालोका सर्वत्रैव भविष्यति ॥13॥

दिङ्मात्रकथनेन हि व्युत्पन्नानां सहृदयानाम् एकत्रापि रसभेदे सहालङ्कारैः अङ्गाङ्गिभावपरिज्ञानात् आसादितालोका बुद्धिः सर्वत्रैव भविष्यति

అనువాదం– కాని దిజ్మాత్రమే (దిశానిర్దేశం చేతనే) చెప్పబడుతోంది. దానిచేత వ్యుత్పత్తిగల సహృదయులయొక్క బుద్ధి అన్ని విషయాలలోను కూడ జ్ఞానం కలది అవుతుంది.

దిజ్మాత్రం చెప్పడంచేతనే వ్యుత్పత్తిమంతులయిన సహృదయులకు ఒక్క రసభేదంలోనే అలంకారాలతో అంగాంగి భావం తెలియడం వల్ల వాళ్ళ బుద్ధి అన్ని విషయాలలోను కూడ జ్ఞానం కలది అవుతుంది.

వివరణ – అనంతములయిన భేదాలను చెప్పడం కుదరదు. అయినా ఏదో ఒక రసభేదాన్ని తీసుకుని అలంకారాలతో దానికుండే అంగాంగి భావాన్ని చెప్తే వ్యుత్పన్నులకు మిగిలిన వాటి విషయంలోకూడ పరిజ్ఞానం కలుగుతుంది కనుక దిజ్మాత్రంగా ఇక్కడ చెప్తాం.

శృంగారధ్వనిలో అనుప్రాసలు వ్యంజకములుకావు అని చూపిస్తున్నారు

तत्र -

कारिका-: श्रृङ्गारस्याङ्गिनो यत्नादेकरूपानुबन्धवान् ।
सर्वेष्वेव प्रभेदेषु नानुप्रासः प्रकाशकः ॥14॥

अङ्गिनो हि श्रृंगारस्य ये उक्ता प्रभेदाः तेषु सर्वेषु एकप्रकारानुबन्धितया प्रबन्धेन प्रवृत्तः अनुप्रासो न व्यञ्जकः । अङ्गिन इत्यनेनाङ्गभूतस्य श्रृङ्गारस्य एकरूपानुबन्ध्यनुप्रासनिबन्धने कामचारमाह ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – ఆ విషయంలో

అంగియైన శృంగారం యొక్క సమస్తప్రభేదాలలోను ప్రయత్నంవల్ల చేయబడేది కనుక ఒకే విధమైన వర్ణాల కూర్పుకల అనుప్రాస ప్రకాశకం కాదు.

అంగియైన శృంగారం యొక్క ఏ ప్రభేదాలు చెప్పబడ్డాయో వాటన్నింటిలోనూ కూడ ఒకే విధమయిన వర్ణాల కూర్పుకలది కావడం చేత అవిచ్ఛిన్నంగా ఉండేటట్లు సాగిన అనుప్రాస వ్యంజకం కాదు. అంగినః అనడం చేత శృంగారం అంగం అయితే మాత్రం ఒకేరూపంలో అవిచ్ఛిన్నంగా ఉండే అనుప్రాసను కూర్చడంలో స్వేచ్ఛను చెప్తున్నాడు.

వివరణ – శృంగారరసం ప్రధానంగా ఉన్నపుడు అనుప్రాస దానికి వ్యంజకం కాదు. అనుప్రాసలో ఒకే విధమయిన వర్ణాలను పదే పదే కూర్చడం ఉంటుంది. దానికోసం ప్రత్యేకప్రయత్నం అవసరం. దాని వలన రస విషయకమైన అవధానం కుంటుపడుతుంది కాబట్టి అనుప్రాన శృంగారరసంప్రధానంగా ఉన్నచోట కూర్చరానిది. అదే శృంగారం అంగముగా ఉండే సందర్భాల్లో అనుప్రాసను అవిచ్ఛిన్నంగా కూర్చడం అనేది కవియిష్టం. అలా కూర్చినా దోషం కాదు.

శృంగారధ్వనియందు యమకాదులను కూర్చడం దోషం అనిచూపిస్తున్నాడు

कारिका-: ध्वन्यात्मभूते शृङ्गारे यमकादिनिबन्धनम् ।
शक्तावपि प्रमादित्वं विप्रलम्भे विशेषतः ॥15॥

ध्वनेरात्मभूतः शृङ्गारस्तात्पर्येण वाच्यवाचकाभ्यां प्रकाश्यमानः तस्मिन् यमकादीनां यमकप्रकाराणां निबन्धनं दुष्करशब्दभङ्गश्लेषादीनां शक्तावपि प्रमादित्वम्। प्रमादित्वं इत्यनेन एतद्दर्श्यते– काकतालीयेन कदाचित् कस्यचिदेकस्य यमकादेः निष्पत्तावपि भूम्नालङ्कारान्तरवत् रसाङ्गत्वेन निबन्धो न कर्तव्य इति । विप्रलम्भे विशेषत इत्यनेन सौकुमार्यातिशयः ख्याप्यते । तस्मिन् द्योत्ये यमकादेरङ्गस्य निबन्धः नियमात् कर्तव्य इति ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం- ధ్వనికావ్యానికి ఆత్మయైన శృంగారమునందు యమకాదులను కూర్చేశక్తి ఉన్నా కూర్చడం దోషమే. విప్రలంభశృంగారంలో అది మరీ దోషం.

శబ్దార్థాల చేత తత్పరంగా ధ్వన్యాత్మయైన శృంగారం ప్రకాశించబడు తుండగా శక్తి ఉన్నా కూడా యమకాదిభేదాలను, దుష్కరబంధాదులను, శబ్ద భంగశ్లేషాదులను కూర్చడం పొరపాటే. పొరపాటు అనడం చేత ఎప్పుడైనా ఒకపుడు ఒక యమకాదికం ఏర్పడినా ఇతరాలంకారాలను కూర్చినట్లుగా యమకాదులను రసానికి అంగంగా అధికంగా కూర్చకూడదు అని చెప్పబడు తోంది. **విప్రలంభే విశేషతః** అనడం వల్ల విప్రలంభంలో ఎక్కువ సౌకుమార్యం ఉంటుందని స్పష్టం చెయ్యబడుతోంది. విప్రలంభాన్ని ప్రకాశింపచేయవలసి నపుడు యమకాదియైన అంగాన్ని ఎంతమాత్రం కూర్చకూడదు.

వివరణ - శృంగారం ధ్వన్యమానమయినపుడు అంటే ఎక్కడ శబ్దార్థాలు తాము అప్రధానాలయి శృంగారాన్ని ప్రధానంగా వ్యంజింపచేస్తున్నాయో అక్కడ యమకము, చక్రబంధం, కష్టమయిన భంగశ్లేష మొదలయిన వాటిని కవికి వాటిని కూర్చడంలో శక్తి ఉన్నా కూర్చడం ప్రమాదమే. ఎక్కడైనా ఒకచోట అనుకోకుండగా యమకాదులు పడితే పడవచ్చును కాని ఇతరాలంకారాలను రసాంగములుగా కూర్చిన విధంగా యమకాదులను రసాంగములుగా కూర్చరాదు. విప్రలంభంలో సౌకుమార్యం ఎక్కువ కనుక దానియందు యమకాదులను కూర్చనేరాదు.

अत्र युक्तिरभिधीयते –

कारिका-: रसाक्षिप्ततया यस्य बन्धः शक्यक्रियो भवेत् ।
अपृथग्यत्ननिर्वर्त्यः सोऽलङ्कारो ध्वनौ मतः ॥16॥

निष्पत्तौ आश्चर्यभूतोऽपि यस्यालङ्कारस्य रसाक्षिप्ततयैव बन्धः शक्य क्रियो भवेत् सः अस्मिन्नलक्ष्यक्रमव्यङ्ग्ये ध्वनौ अलङ्कारो मतः । तस्यैव रसाङ्गत्वं मुख्यमित्यर्थः ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यथा – कपोले पत्त्राली करतलनिरोधेन मृदिता
निपीतो निश्श्वासैरयममृतहृद्योऽधररसः।
मुहुः कण्ठे लग्नस्तरलयति वाष्पस्तनतटीम्
प्रियो मन्युर्जातस्तव निरनुरोधे न तु वयम् ॥

అనువాదం – ఈ విషయం లో యుక్తి చెప్పబడుతోంది.

ఏ అలంకారం యొక్క కూర్పు రసాక్షిప్తమయిన కారణంగా వేరే ప్రయత్నం అక్కరలేకుండగనే సిద్ధిస్తుందో ఆ అలంకారమే ధ్వని కావ్యమందు అలంకారముగా అంగీకరించబడింది.

ఏ అలంకారం యొక్క కూర్పు అది నిష్పన్నమయిన తరువాత ఆశ్చర్యం కలిగిం చేదయినా రసాక్షిప్తమయిన కారణంగా చేయశక్యమైందో అది ఈ అలక్ష్యక్రమవ్యంగ్యధ్వనియందు అలంకారముగా అంగీకరింప బడింది. అటువంటి అలంకారమే ముఖ్యమైన రసాంగము. ఏవిధంగా అంటే..

భావం– చెక్కిలి మీద మకరికాది పత్రాలపంక్తి అరచేతి ఒరిపిడిచేత తుడిచి వేయబడింది. అమృతం వలె హృద్యమయిన అధరరసం నిట్టూర్పులచేత త్రాగివేయబడింది. మాటిమాటికి కంఠమందు లగ్నమయిన కన్నీరు స్తనతట మును చంచలంగా చేస్తున్నది. ఓ అనుకూల్యం లేనిదానా నీకు కోపం ప్రియుడుగా (ప్రియముగా) అయినది కాని మేము కాదు.

వివరణ– కవి రసంమీదనే మనస్సును ఏకాగ్రం చేసినపుడు ఆ రసపోషణ ప్రయత్నం కంటే వేరే ప్రయత్నం లేకుండగా ఏ అలంకారాలు సిద్ధిస్తాయో అవే నిజానికి అలంకారాలు. వాటి వల్లనే అక్కడి రసాదులు అలంకరింప బడతాయి. పోషింపబడతాయి. రసదృష్టితో ఆలోచించే కవికి ఆ ప్రయత్నం వల్లనే సిద్ధించిన అలంకారం ఏ ప్రయత్నం లేకుండగా ఎంతచక్కటి అలంకారం వచ్చిపడిందో కదా అని ఆశ్చర్యం కలిగిస్తుంది. అటువంటి అలంకారంవల్లనే రసపోషణ జరుగుతుంది. రసనిబంధన ప్రయత్నం కంటే అలంకారం కోసం వేరే ప్రయత్నం అవసరమయింది అంటే ఆ అలంకారాలు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రసవిఘ్నకారులే అవుతాయి. అపృథగ్యత్ననిర్వర్త్యమయిన అలంకారానికి ఉదాహరణం పై శ్లోకం. .

పై శ్లోకంలో రసపోషణప్రయత్నంతోనే అలంకారాలు కూడా సిద్ధించాయి. **కంఠేలగ్నః** అంటే కంఠమందు లగ్నమయినది అని కంఠాలింగనం చేస్తున్నాడు అని రెండర్థాలు. ప్రియః అనే దానికి ఇష్టమయినది, ప్రియుడు అని రెండర్థాలు. ఈ విధంగా శ్లేషాలంకారం మన్యుఃప్రియః అంటే కోపమనే ప్రియుడు అని రూపకాలంకారము. **వయం తు న ప్రియాః** మేము ప్రియులము కాము అని కోపానికాధిక్యం తమకు అల్పత్వం చెప్పబడింది కనుక వ్యతిరేకాలంకారం. ఇవన్నీ రసచర్వణలో విఘ్నం కగించకుండగా రసపోషణలో సహకరిస్తున్నాయి.

रसाङ्गत्वे च तस्य लक्षणं अपृथग्यत्ननिर्वर्त्यत्वमिति यो रसं बन्धुमध्यवसितस्य कवेः अलङ्कारस्तां वासनामत्यूह्य यत्नान्तरमास्थितस्य निष्पद्यते स न रसाङ्गमिति । यमके च प्रबन्धेन बुद्धिपूर्वकं क्रियमाणे नियमेनैव यत्नान्तरपरिग्रह आपतति शब्दविशेपान्वेपणरूपः । अलङ्कारान्तरे ष्वपि तत्तुल्यमिति चेत् – नैवम्, अलङ्कारान्तराणि हि निरूप्यमाण दुर्घटनान्यपि रससमाहितवेतसः प्रतिमानवतः कवेरहं पूर्विकया परापतन्ति । यथा कादम्बर्यां कादम्बरीदर्शनावसरे। यथा च मायारामशिरो-दर्शनेन विह्वलायां सीतादेव्यां सेतौ। युक्तं चैतत्। यतो रसा वाच्यविशेषैरेव आक्षेप्तव्याः। तत्प्रतिपादकैश्च शब्दैः तत्प्रकाशिनो वाच्यविशेषा एव रूपकादयः अलङ्काराः। तस्मान्न तेषां बहिरङ्गत्वं रसाभिव्यक्तौ। यमकदुष्करमार्गेषु तु तत्स्थितमेव । यत्तु रसवन्ति कानिचिद्यमकादीनि दृश्यन्ते तत्र रसादीनामङ्गता यमकादीनां त्वङ्गितैव रसाभासे च अङ्गत्वं अप्यविरुद्धम्। अङ्गितया तु व्यङ्ग्ये रसे नाङ्गत्वं पृथग्प्रयत्ननिर्वर्त्यत्वाद्यमकादेः।

అనువాదం – అలంకారం రసాంగం కావాలి అంటే దానికుండవలసిన లక్షణం అపృథగ్యత్న నిర్వర్త్యత్వము. రసాన్ని కూర్చేనిశ్చయంకలకవి ఆరసదృష్టిని విడిచి మరొక ప్రయత్నం అవలంబించి ఏ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అలంకారాన్నినిబంధిస్తాడో ఆ అలంకారం రసాంగం కాదు. బుద్ధిపూర్వకంగా అవిచ్ఛిన్నంగా యమకాన్ని కూర్చేటపుడు తప్పక శబ్దాలనువెతుకుట అనే ప్రత్యేక ప్రయత్నం అవసరపడుతుంది. ఇతరాలంకారాలవిషయంలో కూడా ప్రత్యేకప్రయత్నం అవసరమే కదా అనుకోరాదు. ఇతరాలంకారాలను కూర్చుట కష్టమే అయినా రసమందు ఏకాగ్రతకల ప్రతిభావంతుడయిన కవికి ఆ అలంకారాలు తమంతటట తాము వచ్చిపడతాయి. ఏ విధంగా అంటే కాదంబరీ కావ్యంలో కాదంబరీదర్శన సమయంలోను, సేతుకావ్యంలో మాయారామునిశిరస్సుచూచి సీత వ్యాకులత చెందినపుడు అలంకారాలు అహమహమికయా వచ్చినట్లుగా.

ఇది యుక్తమే. ఎందువల్లనంటే రసాలు అర్థవిశేషాలచేతను వాటి ప్రతిపాదించే శబ్దాలచేతను ఆక్షేపించబడతాయి. రూపకాద్యలంకారాలు రసాన్ని ప్రకాశింపచేసే వాచ్యవిశేషాలే. అందుచేత అవి రసాభివ్యక్తికి బహిరంగాలు కాదు. యమకాలలోను, మురజచక్రబంధాదిదువు మార్గాల లోను బహిరంగత్వం ఉంటుంది. ఏవైనా కొన్నియమకాలు రసము కలవిగా ఉండిఉంటే అక్కడ యమకాదులకు అంగిత్వము. రసాదులు వాటికి అంగము. రసాభాసలో అయితే యమకాదులకు అంగత్వం విరుద్ధం కాదు రసాదులు అంగిగా వ్యంగ్యంగా ఉన్నచోట మాత్రం యమకాదులకు రసాంగత్వం ఉండదు. ఎందుకంటే యమకాదులు పృథక్ప్రయత్న నిర్వర్త్యములు కనుక.

अस्यैवार्थस्य संग्रहश्लोकाः –

रसवन्ति हि वस्तूनि सालङ्काराणि कानिचित् ।
एकेनैव प्रयत्नेन निर्वर्त्यन्ते महाकवेः ॥

यमकादिनिबन्धे तु पृथग्यनोऽस्य जायते ।
शक्तस्यापि रसेऽङ्गत्वं तस्मादेषां न विद्यते ॥

रसाभासाङ्गभावस्तु यमकादेर्न वार्यते ।
ध्वन्यात्मभूते शृङ्गारे त्वङ्गता नोपपद्यते ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – ఈ అర్థాన్నే సంగ్రహంగా చెప్పే శ్లోకాలు ఇవి –

అలంకారములు కలిగిన రసవంతములయిన కొన్ని వస్తువులు మహాకవియొక్క ఒకే ప్రయత్నంచేత సాధింపబడతాయి.

యమకాదులను కూర్చడంలో అయితే సమర్థుడయిన కవికి కూడా వేరే ప్రయత్నం ఉంటుంది. ఆకారణం వల్ల యమకాదులకు రసములందు అంగత్వం లేదు.

రసాభాసమునకు యమకాదులు అంగం కావచ్చును. అది వారింప బడుట లేదు. శృంగారం ధ్వన్యమానం అయినపుడు యమకాదులకు అంగత్వం కుదరదు.

इदानीं ध्वन्यात्मभूतस्य शृङ्गारस्य व्यञ्जकोऽलङ्कारवर्ग आख्यायते ।

శృంగారధ్వనియందు అలంకారములు వ్యంజకములు కావాలంటే ఏ పద్ధతులవలంబించాలో నిరూపిస్తున్నాడు–

कारिका- : ध्वन्यात्मभूते शृङ्गारे समीक्ष्य विनिवेशितः ।
रूपकादिलङ्कारवर्ग एति यथार्थताम् ॥17॥

अलङ्कारो हि बाह्यालङ्कारसाम्यात् अङ्गिनः चारुत्वहेतुः उच्यते । वाच्यालङ्कारवर्गश्च रूपकादिः यावानुक्तो वक्ष्यते च कैश्चित्, अलङ्काराणाम् अनन्तत्वात् । स सर्वोऽपि यदि समीक्ष्य विनिवेश्यते तदलक्ष्यक्रमव्यङ्ग्यस्य ध्वनेरङ्गिनः सर्वस्यैव चारुत्वहेतुःनिष्पद्यते ।

అనువాదం– ఇపుడు ధ్వనియైన శృంగారానికి వ్యంజకమయిన అలంకార సముదాయం చెప్పబడుతోంది.

ధ్వనియైన శృంగారంలో చక్కగా పరిశీలించి కూర్చబడిన రూపకా ద్యలంకారవర్గం యథార్థత్వాన్ని పొందుతుంది. అంటే నిజంగా శృంగార రసాన్ని అలంకరించేది అవుతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బాహ్యాలంకారములయిన హారము మొదలయిన వాటితో సామ్యాన్ని బట్టి అలంకారము అంటే అంగికి శోభను కలిగించేదిగా చెప్పబడు తోంది. ఇంతవరకు చెప్పబడిన, భవిష్యత్తులో చెప్పబడనున్న అలంకారములు అనంతములు కనుక ఇటుపైన చెప్పబడేది అయిన ఏ రూపకాలంకారాది సముదాయం ఉందో అదల్లా కూడా బాగా పరిశీలించి కూర్చబడినట్లయితే సమస్తమయిన అంగియైన అలక్ష్యక్రమవ్యంగ్యధ్వనికి చారుత్వ హేతువు అవుతుంది.

एषा चास्य विनिवेशने समीक्षा –

कारिका- : विवक्षा तत्परत्वेन नाङ्गित्वेन कदाचन ।
काले च ग्रहणत्यागौ नाति निर्वहणैषिता ॥18॥

निर्व्यूढावपि चाङ्गत्वे यत्नेन प्रत्यवेक्षणम् ।
रूपकादिरलङ्कारवर्गस्याङ्गत्वसाधनम् ॥19॥

रसबन्धेषु अत्यादृतमनाः कविः यमलङ्कारं तदङ्गतया विवक्षति ।

అనువాదం– ఈ అలంకారాలను కూర్చడంలో పరిశీలించవలసిన విధానం ఇలా ఉంటుంది.

- అలంకారాలను రసపరంగా, అంటే రసానికుపయేగించే విధంగా చెప్పడం.
- ఒకప్పుడూ అలంకారాలే ప్రధానమయ్యే విధంగా చెప్పకుండా ఉండటం.
- తగిన సమయంలో అలంకారాలను స్వీకరించడం, విడిచిపెట్టడం.
- అతిగా నిర్వహించాలని కోరకపోవడం.
- నిర్వహించినా కూడా అలంకారములు అంగములయ్యే విధంగానే కూర్చడం

ఇవి రూపకాద్యలంకారములకు అంగత్వసాధనములు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రసబంధములందు ఆదరం కలకవి అలంకారాన్ని అంగంగా వివక్షచేసిన దానికి ఉదాహరణం ఎట్లనగా.

चलापाङ्गां दृष्टिं स्पृशसि बहुशो वेपथुमतीं
रहस्याख्यायीव स्वनसि मृदु कर्णान्तिकचरः ।
करौ व्याधुन्वन्त्याः पिबसि रतिसर्वस्वमधरं
वयं तत्वान्वेषान्मधुकर हतास्त्वं खलु कृती ॥

अत्र हि भ्रमरस्वभावोक्तिरलङ्कारो रसानुगुणः ।

అనువాదం – ఓ తుమ్మెదా ! చంచలమయిన కంటికొనలుకల దృష్టిని వణుకుతున్న శకుంతలను పలుమార్లు స్పృశిస్తున్నావు. రహస్యం చెప్తున్న దానివలె చెవుల దగ్గర తిరుగుతూ మృదువుగా రొదచేస్తున్నావు. చేతులను విదలిస్తున్న ఈమెయొక్క రతిసర్వస్వమైన అధరాన్ని త్రాగుతున్నావు. మేము తత్త్వాన్ని అన్వేషించడంవలన, అంటే ఈమె మేము స్వీకరించడానికి తగిన వంశంలో పుట్టినదా లేదా ఇత్యాదిగా ఆలోచిస్తూండడం వల్ల, విఫలమనోరథులము అయ్యాము. నువ్వు ధన్యుడవు కదా !

ఇక్కడ భ్రమరస్వభావోక్తిరూపమైన అలంకారం రసానుగుణంగా ఉంది.

వివరణం– ఇక భ్రమరస్వభావోక్తి రూపమైన అలంకారం అన్న దానికి భ్రమర స్వభావ వర్ణనలో ఉన్న అలంకారము, అంటే వ్యతిరేకాలంకారము, అని అర్థం. ఈ శ్లోకం అభిజ్ఞాన శాకుంతలంలోనిది. తుమ్మెద శకుంతల చుట్టూ తిరుగుతూ ఉండగా చూచిన దుష్యంతుడనుకొన్నది. ఓ తుమ్మెదా నువ్వు ధన్యురాలవు. మేమధన్యులము అనడంచేత తుమ్మెదకాధిక్యం వర్ణించడంచేత వ్యతిరేకాలంకారం. ఇక్కడ శృంగారరసాన్ని కూర్చడంలో తత్పరుడైన కవిచేత మరొక ప్రయత్నం లేకుండగా వ్యతిరేకాలంకారం కూర్చబడింది. ఆ అలంకారం శృంగారరసాన్ని పోషిస్తూ దానికి అంగమై అలంకారం అనిపించుకుంటోంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नाङ्गित्वेनेति न प्राधान्येन । कदाचित् रसादितात्पर्येण विवक्षितोऽपि ह्यलङ्कारः कश्चिदङ्गित्वेन विवक्षितो दृश्यते । यथा –

चक्राभिघातप्रसभाज्ञयैव चकार यो राहुवधूजनस्य ।
आलिङ्गनोद्दाम विलासवन्ध्यं रतोत्सवं चुम्बनमात्रशेषम् ॥

अत्र हि पर्यायोक्तस्याङ्गित्वेन विवक्षा रसादितात्पर्ये सत्यपीति ।

అనువాదం– నాంగిత్వేన అన్నదానికి ప్రధానంగా కాదు అని అర్థం. ఒక్కొక ప్పుడు రసాదులకు పోషకంగా రసాదులను అలంకరించేదిగా వివక్షితమైన అలంకారం కూడా అంగిగా వివక్షితమవడం కన్పడుతోంది.

భావం. ఏ శ్రీమహావిష్ణువు చక్రంచేత కొట్టడం అనే బలాత్కారంగా ఇచ్చిన ఆజ్ఞచేతనే రాహువధువులయొక్క సురతోత్సవాన్ని కౌగిలింతలనే గొప్ప విలాసములు లేనిదిగాను ముద్దులు మాత్రమే మిగిలినదానినిగాను చేసెనో, ఇక్కడ రసాదుల విషయంలో తాత్పర్యం ఉన్నా పర్యాయోక్తం అంగిగానే వివక్షితమయ్యింది.

వివరణ– చెప్పదలచినదానిని భంగ్యంతరంగా చెప్పడం పర్యాయోక్తం. పై శ్లోకంలో విష్ణువు విష్ణువని కాక రాహుభార్యల రతోత్సవాన్ని చుంబనమాత్ర శేషంగా చేసినవానిగా చెప్పబడ్డాడు. అందువల్ల ఇక్కడ పర్యాయోక్తం. ఇక్కడ వాసుదేవుని ప్రతాపం వివక్షితమైన విషయం. అయినా పర్యాయోక్తాలం కారము అంగిగా వివక్షింపబడింది. అంటే ఇక్కడ పర్యాయోక్తాన్ని వీర శృంగార కరుణ రసాలలో ఒకదానికి కాని లేదా విష్ణువు పై కవికి ఉన్న భక్తి (రతి)కి కాని పోషకంగానే వివక్షచేసినా చారుత్వం అనేది వాటివల్ల కాక పర్యాయోక్తం వల్లనే సిద్ధిస్తున్న కారణంగా పర్యాయోక్తం అంగిగా వివక్ష చేయ బడినట్లయింది.

अङ्गत्वेन विवक्षितमपि यमवसरे गृह्णाति नानवसरे । अवसरे गृहीतिर्यथा –

उद्दामोत्कलिकां विपाण्डुररुचं प्रारब्धजृम्भां क्षणात्
आयासं श्वसनोद्गमैरविरलैरातन्वतीमात्मनः ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अद्योद्यानलतामिमां समदनां नारीमिवान्यां ध्रुवं
पश्यन् कोपविपाटलद्युति मुखं देव्याः करिष्याम्यहम्॥

इत्यत्र उपमा श्लेषस्य ।

అనువాదం – అంగముగా వివక్షితమైన అలంకారాన్ని కూడా తగిన సమయంలోనే గ్రహిస్తాడు. కాని అసమయంలో గ్రహించడు. తగిన సమయంలో గ్రహించడానికి ఉదాహరణ ఎట్లంటే.

భావం. అధికమయిన మొగ్గలు కలది (నాయిక పక్షంలో అధికమయిన ఉత్కంఠకలది) తెల్లని కాంతి కలది క్షణకాలంలో ప్రారంభించబడిన వికాసం కలది (నాయిక పక్షంలో ఆవులింతలు కలది) అధికంగా గాలి వీచడం చేత (అధికంగా నిట్టూర్పులు కలగడంచేత అని నాయిక పక్షంలో) తనకు ఇటునటు ఊగుటను చేయుచున్నది (నాయిక పక్షంలో తనకు ఆయాసమును కలిగించున్నది) మదనవృక్షంతో కూడినది అయిన ఈ ఉద్యానలతను మన్మథభావాలతోకూడిన మరొకస్త్రీని వలె చూచువాడనై దేవియొక్క ముఖాన్ని కోపంతో ఎఱ్ఱబడిన దానినిగా చేస్తాను.

వివరణ. లతను స్త్రీని వలె చూస్తాను అనడం చేత ఉపమాలంకారం. ఉద్దామోత్కలికాం అన్నచోట ఉత్కలికా శబ్దానికి మొగ్గలు అని, ఉత్కంఠ అని రెండర్థాలు. ప్రారబ్ధజృంభాం అన్నచోటజృంభాఅంటే వికాసమని, ఆవులింత అని రెండర్థాలు. సమదనాం అన్నచోట మదన అనే దానికి మదనవృక్షమని మన్మథుడని రెండర్థాలు. ఈ విధంగా శ్లేషాలంకారం. శ్లేషానుప్రాణితోపమ రాబోయే ఈర్ష్యావిప్రలంభశృంగారానికి అనుగుణంగా స్వీకరింపబడింది.

गृहीतमपि चायमवसरे त्यजति तद्रसानुगुणतयालङ्कारान्तरापेक्षया । यथा-

रक्तस्त्वं नवपल्लवैरहमपि श्लाघ्यै प्रियायाः गुणैः
त्वामायान्ति शिलीमुखाः स्मरधनुर्मुक्तः सखे मामपि ।
कान्तापादतलाहतिस्तवमुदे तद्वन्ममाप्यावयोः
सर्वं तुल्यमशोक केवलमहं धात्रा सशोकः कृतः ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अत्र हि प्रबन्धप्रवृत्तोऽपि श्लेषो व्यतिरेकविवक्षया त्यज्यमानो रसविशेषं पुष्णाति।

అనువాదం – రసానుగుణంగా ఉండే మరొక అలంకారాన్ని స్వీకరించడానికై గ్రహించబడిన అలంకారాన్ని కూడా తగిన సమయంలో విడిచిపెడతాడు. ఎట్లనగా

భావం. అశోకమా ! నువ్వు క్రొత్త చివుళ్ళచేత ఎఱ్ఱగా ఉన్నావు. నేను కూడ ప్రియురాలియొక్క పొగడదగిన గుణాల చేత అనురాగం కలవాడను. తుమ్మెదలు నిన్ను గూర్చి వస్తున్నవి అదేవిధంగా మన్మథుని ధనుస్సునుండి విడవబడిన బాణాలు నన్ను గూర్చికూడ వస్తున్నవి. కాంతయొక్క అరికాలితాపు నీసంతోషం కొరకు అవుతుంది. అదే విధంగా నాకునూ సంతోషం కలిగిస్తుంది. మనకిద్దఱకూ అంతా సమానమే. కేవలం నేను బ్రహ్మదేవుని చేత శోకంతో కూడినవాడనుగా చేయబడ్డాను.

ఇక్కడ శ్లేష అవిచ్ఛిన్నంగా ప్రవర్తించినదైనా వ్యతిరేకాలంకారంకోసం విడిచిపెట్టబడి రసవిశేషాన్ని పోషిస్తోంది.

వివరణ – పైశ్లోకంలో రక్తః అంటే ఎఱ్ఱనిది అని అనురాగం కలవాడు అని రెండర్థాలు. శిలీముఖాః అంటే తుమ్మెదలు అని బాణములు అని రెండర్థాలు. కాబట్టి శబ్దశ్లేష. కాన్తాపాదతలాహతి అన్నచోట అర్థశ్లేష – ఉపమేయమైన నాయకునికి ఉపమానమైన అశోకవృక్షంకంటె శోకముతో కూడి ఉండుట అని న్యూనత్వం చెప్పడంచేత వ్యతిరేకాలంకారం. వ్యతిరేకాలంకారం విప్రలంభశృంగారానికనుగుణంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో దానిని స్వీకరించడంకోసం శ్లేష విడిచిపెట్టబడింది.

नात्र अलङ्कारद्वयसन्निपातः। किं तर्हि। अलङ्कारान्तरमेव श्लेषव्यतिरेकलक्षणं नरसिंहवदिति चेत् न, तस्य प्रकारान्तरेण व्यवस्थापनात् । यत्र हि श्लेषविषय एव शब्दे प्रकरान्तरेण व्यवस्थापनात् । यत्र हि श्लेषविषय एव शब्दे प्रकारान्तरेण व्यतिरेकप्रतीतिः जायते स तस्य विषयः । यथा – स हरिः नाम्ना

In Public domain. Digitization Muthulakshmi Research Academy

देवः स हरिः वरतुरगनिवहेन इत्यादौ । अत्र ह्यन्य एव शब्दः श्लेषस्य विषयः अन्यश्च व्यतिरेकस्य । यदि चैवं विधे विषये अलङ्कारान्तरत्वकल्पना क्रियते तत्संसृष्टेर्विषयापहार एव स्यात् ।

అనువాదం - ఇక్కడ రెండు స్వతంత్రములైన శ్లేషవ్యతిరేకముల సమావేశం కాదు. మరేమిటి అంటే నరసింహుని వలె శ్లేషవ్యతిరేకమనే అలంకారము. అంటే అలా అనడానికి వీలు లేదు. అది మరొక తీరుగా నిర్ణయించబడింది. ఎక్కడ శ్లేష ఉన్న శబ్దమందే ప్రకారాన్తరేణ వ్యతిరేకం స్ఫురిస్తుందో అది శ్లేష వ్యతిరేకానికి విషయం. ఎలా అంటే ఇంద్రుడు పేరు చేత హరి. మీరు శ్రేష్ఠమైన గుర్రాలుండడం చేత సహరి ఇత్యాదులయందు. రక్తస్త్వం అనేచోట శ్లేష ఉన్నచోటు వేరు, వ్యతిరేకం ఉన్నచోటు వేరు. ఇటువంటి చోట్ల శ్లేషవ్యతిరేక సంకరము అంటే సంసృష్టికి ఉదాహరణమే లేకపోతుంది.

వివరణ - వ్యతిరేకం కోసం శ్లేష విడిచిపెట్టబడింది అని చెప్పారు. ఈ విషయంలో ఒక చర్చకు ఆరంభం చేస్తున్నాడు. దాని స్వరూపం ఇది శ్లేష వ్యతిరేకం అనేవి రెండు వేఱు వేఱు అలంకారాలుగా ఈ శ్లోకంలో ఉంటే ఒక దాని కోసం ఒకటి విడిచిపెట్టడం అనేది ఉంటుంది. కాని ప్రకృతంలో అదిశ్లేషవ్యతిరేకాలసంకరము. సంకరం అంటే ఒకటే అలంకారం. నరసింహావతారంలో ఇద్దఱు వ్యక్తులు లేరు మనిషి సింహమూ అని. అయినపుడు వ్యతిరేకంకోసం శ్లేషవిడువబడింది అనేమాట ఎలా కుదురుతుంది అనేది ప్రశ్న. సమాధానం చెప్తున్నాడు. నిజమే సంకరం అయితే నువ్వు చెప్పినట్లే. కాని ఇక్కడ సంకరం కాదు. ఒకే శబ్దంలో శ్లేష వ్యతిరేకమూ రెండుఉంటేవాటి మధ్య అనుగ్రాహ్యానుగ్రాహక భావం ఉంటే అదిసంకరం. అనుగ్రాహ్యాను గ్రాహకభావం అంటే ఒకదానిమీద మరొకటి ఆధారపడియుండుట. సహరి : అనే పై ఉదాహరణంలో సహరి అనే శబ్దమే శ్లేషకు వ్యతిరేకానికి కూడా చోటు. అందువలన అది సంకరము. రక్తస్త్వం అనే చోట రక్తః, శిలీముఖాః అనేవి శ్లేషకు విషయాలు. సశోకః అశోకః అనేవి వ్యతిరేకానికి విషయాలు. అందువలన సంకరం కాదు. సంసృష్టియే. కాబట్టి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఒక అలంకారాన్ని స్వీకరించడం కోసం మరొక అలంకారాన్ని విడిచిపెట్టడం జరగవచ్చు.

श्लेषमुखेनैवात्र व्यतिरेकस्यात्मलाभ इति नायं संसृष्टेर्विषय इति चेन्न, व्यतिरेकस्य प्रकारान्तरेणापि दर्शनात् । यथा –

नो कल्पापायवायोरदयरयदलत्क्ष्माधरस्यापि शम्या
गाढोद्गीर्णोज्ज्वलश्रीरहनि न रहिता नो तमः कज्जलेन ।
प्राप्तोत्पत्तिः पतङ्गान्न पुनरुपगता मोषमुष्णत्विषो वो ।
वर्तिः सैवान्यरूपा सुखयतु निखिलद्वीपदीपस्य दीप्तिः ॥

अत्र हि साम्यप्रपञ्चप्रतिपादनं विनैव व्यतिरेको दर्शितः । नात्र श्लेषमात्रात् चारुत्वप्रतीतिः अस्तीति श्लेषस्य व्यतिरेकाङ्गत्वेनैव विवक्षितत्वात् न स्वतः अलङ्कारतेत्यपि न वाच्यम् । यत एवंविधे विषये साम्यमात्रादपि सुप्रतिप्रादिताच्चारुत्वं दृश्यत एव । यथा -

అనువాదం – ఇక్కడ వ్యతిరేకం శ్లేష ద్వారా మాత్రమే పుడుతోంది. కాబట్టి ఇది సంసృష్టికాదు అనడం యుక్తం కాదు. ఎందువల్లనంటే వ్యతిరేకం మరొకవిధంగా కూడా కన్పడుతోంది కనుక. ఎట్లనగా

భావం. అత్యధికమైన వేగంచేత బ్రద్ధలై పోతున్న పర్వతాలుగల ప్రళయకాల-వాయువుకు కూడా శాంతింపచేయశక్యం కానిది, పగటియందు గాఢంగా ఆవిర్భవించిన ఉజ్జ్వలశోభ కలదీ, తమస్సనే కాటుక లేనిది, సూర్యుని నుండి పుట్టినది, వినాశమునైతే పొందనిది, సమస్త ద్వీపముల దీపమైన సూర్యునికి మరో రూపమైన వత్తి అయిన కాంతి మిమ్మల్ని సుఖింపచేయుగాక,

ఇక్కడ విస్తృతసామ్యం లేకుండగనే వ్యతిరేకం చూపబడింది. ఇక్కడ కేవల శ్లేషవల్ల చారుత్వస్ఫూర్తిలేదు. కనుక శ్లేష వ్యతిరేకముఖంగానే వివక్ష చేయబడింది కనుక శ్లేష ఇక్కడ స్వతంత్రాలంకారం కాదు అని కూడా అనడానికి వీలులేదు. ఎందువల్లనంటే ఇలాంటి విషయాల్లో చక్కగా ప్రతిపాదింపబడిన కేవలసామ్యం వల్ల కూడా చారుత్వం కనబడుతున్నది. ఎట్లనగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – రెండు అలంకారాలకు ఉపకార్యోపకారకభావం ఉంటే సాంకర్యం అనేది సర్వసమ్మతం. **రక్తస్త్వం** అనే శ్లోకంలో శ్లేషమూలకమైన ఉపమ తాను సిద్ధమై వ్యతిరేకానికి భూమికగా ఉన్నపుడే వ్యతిరేకానికి అవకాశం ఉంటుంది. ఎందువల్లనంటే ఉపమానోపమేయాలకు సామ్యాన్ని ప్రతిపాదించి తరువాత ఒకదానికంటే మరొకదానికి ఎక్కువతక్కువలు చెప్పినపుడే వ్యతిరేకాలంకారా నికి స్వస్వరూపం లభిస్తుంది. అందువల్ల ఇక్కడ శ్లేషోపమా వ్యతిరేకాలకు అనుగ్రాహ్యానుగ్రాహక భావం ఉంది కనుక సంకరమే. సంసృష్టి కాదు అనేది ఇక్కడ పూర్వపక్షం. దానికి సమాధానం – వ్యతిరేకానికి భూమికగా సర్వత్ర వాచ్యోపమయే ఉండాలి అన్నట్లయితే **రకస్త్వం** అన్నచోట వ్యతిరేకానికి శ్లేషోపమ అపేక్ష ఉంది కనుక సంకరం అనడం ఉచితమే. కానీ **నో కల్పాపాయ** అనే శ్లోకంలో వాచ్యమైన శ్లేషోపమ లేకపోయినా వ్యతిరేకం కన్పడుతోంది కనుక శ్లేషోపమా – వ్యతిరేకాలకు అంగాంగి భావమే నిర్ణీతం కాలేదు కనుక సంకరం ఎలా అవుతుంది.

నో కల్పాపాయవాయోః శ్లోకంలో వ్యతిరేకాలంకారం ఉంది. సాధారణమైన దీపశిఖకంటే సూర్యుని దీప్తి అనే దీపశిఖకు ఆధిక్యం చెప్పబడింది. సాధారణ దీపశిఖ చిన్నగాలి చేత కూడా ఆరిపోతుంది. పగలు శిఖారహితంగా ఉంటుంది. మసిని పుట్టిస్తుంది. మిడత వల్ల ఆరిపోతుంది. మిడతను కాల్చేస్తుంది. అనేక పర్యాయాలు శమించిపోతుంది. సూర్యదీప్తి అనే దీపశిఖ ప్రళయకాలవాయువులచేతకూడా ఆరనిది. పగలు అద్భుతంగా ప్రకాశించేది. చీకటిఅనేమసినిపోగొట్టేది. ఈవిధంగా సూర్యకాంతికి ఆధిక్యం ఉంది. అందువల్ల వ్యతిరేకాలంకారం.

ఇక్కడ విస్తృతంగా సామ్యాన్ని ప్రతిపాదించ కుండగానే శ్లేషాత్థాపితోపమకు విస్తృత ప్రదర్శనం లేకుండగానే వ్యతిరేకం చూపించ బడింది. అందువల్ల రక్తస్త్యం ఆ నోటకూడ శ్లేషోపమావ్యతిరేకాలకు అనుగ్రాహ్యానుగ్రాహక భావం లేదు కనుక సంకరం కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షి మళ్ళీ రక్తస్త్వం అనే చోట సంకరమే అనడానికి యుక్తి చూపిస్తున్నాడు – రక్తస్త్వం అనే చోట శ్లేషమాత్రం వల్ల చారుత్వ ప్రతీతి లేదు. అందువల్ల శ్లేష వ్యతిరేకాంగం గానే వివక్షితం. స్వతంత్రాలంకారంగా కాదు కాబట్టి అది సంకరమే. దానికి సమాధానం – శ్లేషోపమ లేకుండగా వ్యతిరేకాలంకారం స్వరూపలాభాన్ని పొందకపోతే అపుడు శ్లేషోపము వ్యతిరేకాలంకారానికి అంగము అని సంకరమని అంగీకరింపక తప్పదు. కాని "ఆక్రందా" అనే చెప్పబోయే శ్లోకంలో శ్లేష లేకుండగా కేవలసామ్యం చేతకూడా వ్యతిరేకం స్వరూపలాభాన్ని పొందుతోంది. అందువల్ల రెండింటికి అంగాంగిభావం అవసరం లేదు ఎట్లంటే –

यथा - आक्रन्दाः स्तनितैर्विलोचनजलान्यश्रान्तधाराम्बुभि-
स्तद्विच्छेदभुवश्च शोकशिखिनस्तुल्यास्तडिद्विभ्रमैः ।
अन्तर्मे दयितामुखं तव शशी वृत्तिः समैवावयोः
तत्किं मामनिशं सखे जलधर त्वं दग्धुमेवोद्यत ॥

इत्यादौ ।

అనువాదం – ఎట్లనగా –

మిత్రమా! మేఘమా! నా ఆక్రందనాలు ఉరుములతో సమానమైనవి. కన్నీళ్ళు నిరంతరమైన ఉదకధారలతో సమానమైనవి. ప్రియురాలి ఎడబాటువల్ల కలిగిన శోకాగ్నులు మెఱుపుల విలాసాలతో సమానములు. నా మనుస్సులో ప్రియురాలి ముఖం ఉంది. నీలో చంద్రుడున్నాడు. మన ఇద్ద ప్రవృత్తి సమానమే. నువ్వు ఎల్లపుడు నన్ను దహించడానికే ఎందుకు ఉద్యుక్తుడవై ఉన్నావు .

వివరణ – మన ఇద్దలకూ చాలా పోలికలున్నాయి. అని సామ్యాన్ని ప్రతిపాదించి తనకంటే మేఘానికి విరహినిదహించుట అని ఆధిక్యం వర్ణింపబడ్డం చేత వ్యతిరేకం. ఇక్కడ శ్లేషలేకుండగనే మేఘానికి విరహిళి పాలిక చెప్పబడింది. అందువల్ల వ్యతిరేకం ఉన్నచోటల్లా సామ్యం శ్లేషదేశనే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రతిపాదింపబడుతుందనేది లేదు. అందువల్ల రక్తస్త్యం అనే చోటు వ్యతిరేకానికి ఆవశ్యకం కాదు కనుక శ్లేషకు వ్యతిరేకంగత లేదు. అక్కడ సంకరం కాదు.

रसनिर्वहणैकतानहृदयो यं च नात्यन्तं निर्वोढुमिच्छति । यथा –

कोपात्कोमललोलबाहुलतिकापाशेन बद्ध्वा दृढं
नीत्वा वासनिकेतनं दयितया सायं सखीनां पुरः
भूयो नैवमिति स्खलत्कलगिरा संसूच्य दुश्चेष्टितं
धन्यो हन्यत एव निह्नुतिपरः प्रेयान् रुदत्या हसन् ॥

इत्यादौ रूपकमाक्षिप्तमनिर्व्यूढं च परं रसपुष्टये ।

అనువాదం– రసనిర్వహణలో తత్పరమనస్సుకల కవి అలంకారాన్ని అత్యధికంగా నిర్వహించడానికి ఇష్టపడడు.

భావం. కోపం వచ్చి మృదువూచంచలమూ అయిన బాహులతాపాశంతో గట్టిగా కట్టి శయ్యాగృహానికి తీసుకునిపోయి సాయంకాలం చెలికత్తెల ముందు, చేసిన చెడ్డపనిని ప్రకటించి, మళ్ళీ ఈవిధంగా చెయ్యవు కదా అని తడబాటుపడే తీయనిపలుకు కల ఏడుస్తున్న ప్రియురాలిచేత నవ్వుతూ తన తప్పును కప్పి పుచ్చడానికి ప్రయత్నిస్తున్న ధన్యుడైన ప్రియుడేకొట్టబడుతాడు.

ఇక్కడ రూపకం మొదలు పెట్టబడినా రసపుష్టికొఱకు చివరివఱకు నిర్వహింపబడలేదు.

వివరణ – బాహులతిక అనే త్రాడు అనేది రూపకం. ఆ రూపకాన్ని ముందుకు కొనసాగిస్తే బాహువులు త్రాడు, ప్రియురాలు అనే వ్యాధకాంత, పడకటిల్లు అనే కారాగారము ఇత్యాది రీతిగా అనౌచిత్యానికి దారితీస్తుంది. అందువల్ల రసదృష్టితో రూపకాన్ని మొదలుపెట్టినా కొనసాగించలేదు.

निर्वोढुमिष्टमपि यं यत्नादङ्गत्वेन प्रत्यवेक्षते यथा –

श्यामास्वङ्गं चकितहरिणीप्रेक्षणे दृष्टिपातं
गण्डच्छायां शशिनि शिखिनां बर्हभारेषु केशान् ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

उत्पश्यामि प्रतनुषु नदीवीचिषु भ्रूविलासान्
हन्तैकस्थं क्वचिदपि न ते भीरु सादृश्यमस्ति ।।

इत्यादौ ।

అనువాదం– నిర్వహించడానికిష్టమైన అలంకారాన్ని కూడా ప్రయత్న పూర్వకంగా అంగముగా ఉండేటట్లు చూడాలి ఎట్లనగా

భావం. ప్రియంగులతల యందు శరీరాన్నీ, భయపడిన ఆడలేడి చూపులో దృష్టిప్రసారాన్ని చంద్రునిలో గండ స్థల కాంతినీ, నెమళ్ళ యొక్క నిండైన పురులయందు కేశాలను, చిన్ననదీ తరంగాలయందు కనుబొమ్మల విలాసాలను ఊహిస్తున్నాను. పిఱికిదానా! నీ సాదృశ్యం ఎక్కడా కూడా ఒక్కచోట ఉన్నదిగా లేదు.

వివరణ – ఇక్కడ సాదృశ్యం ఎలా ఉపక్రమింపబడిందో చివర వఱకూ అలాగే నిర్వహింపబడినా విప్రలంభరసానికి పోషకమే అయ్యింది.

स एवम् उपनिबध्यमानः अलङ्कारो रसाभिव्यक्तिहेतुः कवेर्भवति । उक्त प्रकारातिक्रमे तु नियमेनैव रसभङ्गहेतुः संपद्यते । लक्ष्यं च तथाविधं महाकविप्रबन्धेष्वपि दृश्यते बहुशः । तत्तु सूक्तिसहस्रद्योतितात्मनां महात्मनां दोषोद्धोपणम् आत्मन एव दूषणं भवतीति न विभज्य दर्शितम् । किन्तु रूपकादेः अलङ्कारवगस्य येयं व्यञ्जकत्वे रसादिविषये लक्षणदिग्दर्शिता तामनुसरन् स्वयं चान्यल्लक्षणम् उत्प्रेक्षमाणो यद्यलक्ष्यक्रमप्रतिभं अनन्तरोक्तमेनं ध्वनेः आत्मानम् उपनिबध्नाति सुकविः समाहितचेतास्तदा तस्यात्मलाभो भवति महीयानिति ।

అనువాదం - ఈ విధంగా కూర్చబడిన అలంకారం కవికి రసాభివ్యక్తి హేతువవుతుంది. చెప్పిన విధానాలను ఉల్లంఘిస్తే అది తప్పక రసభంగ హేతుపవుతుంది. మహాకవులకావ్యాలలో చెప్పిన విధాలనతిక్రమించిన అనేక స్థలాలు కన్పడతాయి. అయితే అనేక వేల సూక్తుల చేత ప్రకాశింపచేయ బడిన మనస్సులుకల మహాత్ముల దోషాలను ప్రకటించడం తనను తాను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దూషించుకోవడమే అవుతుంది. కనుక అది విశ్లేషించి చూపబడటంలేదు. అయితే ఎవరైనా ఒక సుకవి సావధానచిత్తుడై రూపకాద్యలంకారాలు రసవ్యంజకాలు కావడానికి ఏ లక్షణమార్గం చూపబడిందో దానిని అనుసరిస్తూ, స్వయంగా కూడా మరొక లక్షణాన్ని ఊహించుకుంటూ ఇంతక్రితమే చెప్పబడిన అలక్ష్యక్రమం వంటి ధ్వనికావ్యాత్మను కూర్చినట్లయితే అపుడు ఆ కవికి పూజనీయమైన ఆత్మలాభం కల్గుతుంది.

వివక్షితాన్యపరవాచ్య ధ్వనిలో భేదమైన సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని రెండు రకాలని చూపిస్తున్నాడు

कारिका- क्रमेण प्रतिभात्यात्मा योऽस्यानुस्वानसन्निभः ।
शब्दार्थशक्तिमूलत्वात् सोऽपि द्वेधा व्यवस्थितः ॥20॥

अस्य विवक्षितान्यपरवाच्यस्य ध्वनेः संलक्ष्यक्रमव्यङ्ग्यत्वादनुरणन प्रख्यो य आत्मा सोऽपि शब्दशक्तिमूलोऽर्थशक्तिमूलश्चेति द्विप्रकारः ।

అనువాదం- ఈ వివక్షితాన్యపరవాచ్యధ్వని యొక్క ప్రతిధ్వనితో సమానమైన ఏ స్వరూపము క్రమంతో భాసిస్తుందో అదికూడ శబ్దశక్తిమూలం అర్థశక్తి మూలం అవడంవల్ల రెండువిధాలుగా నిర్ణయింపబడింది.

ఈ వినక్షితాన్యపరవాచ్యధ్వని యొక్క గుర్తింపబడే క్రమంకల వ్యంగ్యం కలది అవడం చేత అనురణనంతో సమానమైన స్వరూపం ఏది ఉన్నదో అది శబ్దశక్తిమూలమని అర్థశక్తిమూలమని రెండువిధాలు.

వివరణ-వివక్షితాన్యపరవాచ్యధ్వని అసంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని, సంలక్ష్య క్రమవ్యంగ్యధ్వని అని రెండు విధాలు. సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని శబ్దశక్తి మూలం అర్థశక్తి మూలం అని రెండు విధాలు- సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని అంటే వాచ్యవ్యంగ్యాలకుండే క్రమం గుర్తింప శక్యమయినదిగా ఉంటుంది. అందువలన అది అనురణన ప్రఖ్యం. అంటే ప్రతిధ్వనితో సమానమైనది. గంటను మ్రోగిస్తే వచ్చే ధ్వనిని అనుసరించి ప్రతిధ్వని వినపడుతుంది. ధ్వని ప్రతిధ్వనులకుండే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

క్రమం తెలుస్తూ ఉంటుంది. అదే విధంగా క్రమం తెలుస్తుండడం చేత సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వని అని అన్నారు.

శ్లేషకు శబ్దశక్తి మూలకధ్వనికి భేదం ప్రదర్శిస్తున్నాడు.

ननु शब्दशक्त्या यत्रार्थान्तरं प्रकाशते स यदि ध्वनेः प्रकार उच्यते तदिदानीं श्लेषस्य विषय एवापहृतः स्यात् नापहृत इत्याह –

कारिका- **आक्षिप्त एवालङ्कारः शब्दशक्त्या प्रकाशते ।**
यस्मिन्ननुक्तः शब्देन शब्दशक्त्युद्भवो हि सः ॥21॥

यस्मादलङ्कारो न वस्तुमात्रं यस्मिन् काव्ये शब्दशक्त्या प्रकाशते स शब्दशक्त्युद्भवो ध्वनिरित्यस्माकं विवक्षितम् । वस्तुद्वये च शब्दशक्त्या प्रकाशमाने श्लेषः । यथा –

येन ध्वस्तमनोभवेन बलिजित्कायः पुरास्त्रीकृतो
यश्चोद्वृत्तभुजङ्गहारवलयो गङ्गां च योऽधारयत ।
यस्याहुः शशिमच्छिरो हर इति स्तुत्यं च नामामराः
पायात्स स्वयमन्धकक्षयकरस्त्वां सर्वदोमाधवः ॥

అనువాదం – ఎక్కడయితే శబ్దశక్తిచేత మరొక అర్థం ప్రకాశిస్తుందో అది ధ్వని ప్రకారం అని చెప్పినట్లయితే అపుడింక శ్లేషకుస్థానమే లేకుండా పోతుంది కదా అంటే లేకుండా పోదు అని చెప్తున్నాడు.

ఏకావ్యంలో అలంకారం శబ్దంచేత చెప్పబడకపోయినాకూడ శబ్దశక్తి చేత ఊహించబడినదై ప్రకాశిస్తుందో అది శబశక్తివల్ల ఉద్భవించినధ్వని.

ఎందువల్ల ఏ కావ్యంలో అలంకారం, వస్తుమాత్రం కాదు. శబ్దశక్తి చేత ప్రకాశిస్తుందో అది మాత్రమే శబ్దశుక్త్యర్భపధ్వని అని మాచేత చెప్పబడదలచిన విషయం. శబ్దశక్తిచేత రెండువస్తువులు ప్రకాశిస్తే అది శ్లేష ఏవిధంగా అంటే-

భావం. దీనికి విష్ణుపరంగాను, శివవరంగాను రెండరాలు – విష్ణుపరంగా యేన = ఎవనిచేత అనః = బండి ధ్వస్తమ్ = నశింపచేయబడిందో, శ్రీకృష్ణుడు శకటాసురుణ్ణి సంహరించాడు. అభవేన = పుట్టుక లేని యేన =

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎవనిచేత బలిజిత్ = బలిని జయించిన, కాయః = తన శరీరం, పురా = పూర్వం, స్త్రీ కృతః = స్త్రీ గా , మోహినిగా చేయబడిందో, యశ్చ = ఎవడు, ఉద్వృత్త భుజంగహా= గర్వించిన కాలియుడనే సర్పాన్ని హింసించాడో, రవలయః = ఎవడు, అగమ్ శబ్దాలకు లయస్థానమో, యః = గోవర్ధనపర్వతాన్ని, గాంచ= భూమిని, ఆధారయత్ = ధరించెనో, యస్య = ఎవని యొక్క శశిమచ్ఛిరోహరః చంద్రుణ్ణి పీడించే రాహువు యొక్క శిరస్సును హరించెనని స్తుత్యం = స్తుతించదగిన నామ = పేరును అమరాః = దేవతలు ఆహుః = చెపుతూంటారో, అన్దకక్షయకృత్ = యాదవులకు నివాసమును కల్పించిన. సర్వదః = సమస్తమునూ ఇచ్చే సః = ఆ మాధవః = లక్ష్మీపతియైనవిష్ణువు స్వయం = స్వయముగా త్వామ్ = నిన్ను పాయాత్ = రక్షించుగాక. శివునిపరంగా-

ధ్వస్తమనోభవేన = నశింపచేయబడిన మన్మథుడు కల, యేన = ఎవనిచేత, పురా – పూర్వం బలిజిత్ కాయః = బలిని జయించిన విష్ణువు యొక్క శరీరం అద్రీకృతః = అస్త్రంగా చేయబడిందో శివుడు భూమిని రథంగాను, బ్రహ్మాదేవుణ్ణి సారథిగాను, మేరు పర్వతాన్ని ధనుస్సుగాను వాసుకొని నారిగాను, చంద్రసూర్యుల్ని రథ చక్రాలుగాను, విష్ణువును బాణంగాను, అగ్నిని బాణాగ్రంగాను చేసికొని త్రిపురాసురసంహారము చేశాడని ప్రసిద్ధి.

యశ్చ = ఎవడు, ఉద్వృత్తభుజంగహారవలయః – గర్వించిన పాములు హారంగాను వలయాలు గాను కలవాడో, యః = ఎవడు, గంగాంచ = గంగను కూడ, అధారయత్ = ధరించెనో, యస్య = ఎవనియొక్క, శిరః = శిరస్సు, శశిమత్ – చంద్రుడుకలదో, హర ఇతి – హరుడని, సుత్యం = స్తుతించదగిన, యస్య = ఎవనియొక్క, నామ = పేరును, అమరాః దేవతలు, ఆహుః = చెపుతూంటారో, సః అట్టి, అన్దకక్షయకరః అంధకాసురుణ్ణి నాశనం చేసిన, ఉమాధవః = సర్వదా = ఎల్లప్పుడూ, త్వాం – నిన్ను, స్వయం = స్వయంగా, పాయాత్ — రక్షించుగాక.

వివరణ – ఎక్కడయితే నానార్థకశబ్దాలవల్ల రెండర్థాలు ప్రకాశిస్తాయో అక్కడ శబ్దశక్తిమూలకధ్వని అంటే ఇంక శ్లేషకు చోటేది? అని ప్రశ్న నానార్థక శబ్దాలవల్ల వస్తువు మాత్రం కాకుండగ అలంకారం కూడ ప్రకాశిస్తే అది శబ్ద శక్తి మూలకధ్వనికి విషయం. వస్తుమాత్రమే ప్రకాశిస్తే అది శ్లేష. **యేన ధ్వస్త** శ్లోకంలో శబ్దశక్తిచేత శివవిషవరములయిన రెండర్థాలు ప్రకాశిస్తున్నాయి. అందువల్ల అది శ్లేష. కాబట్టి శ్లేషకు చోటు లేక పోవడం అనేది లేదు అని సమాధానం.

नन्वलङ्कारान्तरप्रतिभायामपि श्लेषव्यपदेशो भवतीति दर्शितं भट्टोद्भटेन, तत्पुनरपि शब्दशक्तिमूलो ध्वनिनिरयकाश इत्याशङ्क्येदमुक्तम् आक्षिप्तः इति । तदयमर्थः – यत्र शब्दशक्त्या साक्षादलङ्कारान्तरं वाच्यं सत्प्रतिभासते स सर्वः श्लेषविषयः । यत्र तु शब्दशक्त्या सामर्थ्याक्षिप्तं वाच्य व्यतिरिक्तं व्यङ्ग्यमेवालङ्कारान्तरं प्रकाशते स ध्वनेर्विषयः ।

शब्दशक्त्या साक्षादलङ्कारान्तरप्रतिभा यथा –

तस्य विनापि हारेण निसर्गादेव हारिणौ ।
जनयामासतुः कस्य विस्मयं न पयोधरौ ।।

अत्र श्रृङ्गारव्यभिचारी विस्मयाख्यो भावः साक्षाद्विरोधालङ्कारश्च प्रतिभासत इति विरोधच्छायानुग्राहिणः श्लेषस्यायं विषयः न त्वनुस्वानोपमव्यङ्ग्यस्य ध्वनेः ।

అనువాదం - మరొక అలంకారం భాసించినా కూడా శ్లేష అని చెప్పవచ్చు అని భట్టోద్భటునిచేత చూపించబడిందికదా? అయినపుడు మళ్ళీ శబ్దశక్తి మూల ధ్వని నిరవకాశమే కదా అని ఆశంకించి కారికలో దానికి సమాధానం కోసం ఆక్షిప్త అని చెప్పబడింది. దాని అర్థం ఇది. ఎక్కడ శబ్దశక్తి చేత సాక్షాత్తు అలంకారాంతరము వాచ్యమై ప్రతిభాసిస్తుందో అదల్లాశ్లేషవిషయం. ఎక్కడైతే శబ్దశక్తిచేత వాచ్యం కంటె భిన్నమయిన అలంకారాంతరము వ్యంగ్యమే అయి ప్రకాశిస్తుందో అది ధ్వని విషయం. శబ్దశక్తి చేత సాక్షాత్తు అలంకారాంతరం భాసించడం ఎట్లంటే –

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం. హారం లేక పోయినా హారులైన ఆమె పయోధరాలు ఎవనికి ఆశ్చర్యాన్ని కల్గించలేదు?

ఇక్కడ శృంగారానికి వ్యభిచారియైన విస్మయం అనే భావమూ విరోధాలంకారమున్నూ సాక్షాత్తూ భాసిస్తున్నాయి. అందువల్ల ఇది విరోధాలంకార చ్ఛాయను అనుగ్రహించే శ్లేషకే విషయం కాని అనుస్వానోపమవ్యంగ్య ధ్వనికి కాదు.

अलक्ष्यक्रमव्यङ्ग्यस्य तु ध्वनेर्वाच्येन श्लेषेण विरोधेन वा व्यञ्जितस्य विषय एव। यथा ममैव –

श्लाघ्याशेषतनुं सुदर्शनकरः सर्वाङ्गलीलाजित-
स्त्रैलोक्यां चरणारविन्दललितेनाक्रान्तलोको हरिः।
विभ्राणां मुखमिन्द्ररूपमखिलं चन्द्रात्मचक्षुर्दधत्
स्थाने यां स्वतनोरपश्यदधिकां सा रुक्मिणी वोऽवतात् ।।

अत्र वाच्यतयैव व्यतिरेकच्छायानुग्राही श्लेषः प्रतीयते । यथा च –

भ्रमिमरतिमलसहृदयतां प्रलयं तमः शरीरसादम् ।
मरणं चजलदभुजगजं प्रलयं कुरुते विषं वियोगिनीनाम् ।।

यथा वा –

{चमहिअमाणसकञ्चणपङ्कअणिम्महिअपरिमला जस्स ।
अखण्डिअदाणपसारा वाहुप्पलिहा व्विअ गइन्दा ॥}

खण्डितमानसकाञ्चनपङ्कजनिर्मथितपरिमला यस्य
अखण्डितदानप्रसरा बाहुपरिघा इव गजेन्द्राः॥

अत्र रूपकच्छायानुग्राही श्लेषो वाच्यतयैवावभासते ।

అనువాదం – సంలక్ష్యక్రమవ్యంగ్యానికిది విషయం కాకపోయినా వాచ్యమైన శ్లేష చేతగాని, విరోధంచేత గాని వ్యంజింపబడిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రతిరూపాలక్ష్యక్రమ వ్యంగ్యానికైతే ఇది విషయమే. మరొక ఉదాహరణగా నాశ్లోకమే ఎట్లనగా –

భావం. సుదర్శనం హస్తమునందు కలవాడు అందమయిన చేతులు కలవాడు పాదారవిందక్రీడచేత ఆక్రమించబడినలోకంకలవాడు చంద్ర రూపమయిన నేత్రమును ధరించువాడు అయిన శ్రీకృష్ణుడు శ్లాఘించదగిన సమస్త శరీరం కలదీ, సకలావయవాలలీలచేత జయించబడిన మూడు లోకాలు కలదీ, చంద్రునివంటిరూపంకల సమస్తమయన ముఖమును ధరించునదీ అయిన ఏ రుక్మిణిని తనశరీరం కంటే అధికురాలినిగా చూచెనో, అట్లు చూచుట ఉచితమే అయ్యుండెనో, ఆ రుక్మిణి మిమ్ము రక్షించునుగాక.

ఇక్కడ వ్యతిరేకచ్చాయను అనుగ్రహిస్తున్న శ్లేష వాచ్యంగానే తెలుస్తూ ఉన్నది.

మరొక ఉదాహరణం ఎట్లనగా –

భావం. మేఘమనే సర్పంవల్లపుట్టినజలమనేవిషం విరహిణులకు త్రిప్పును, దేనిమీదా ఇష్టం లేకపోవడాన్ని, హృదయథౌర్బల్యాన్ని, బాహ్యేంద్రియాలు పనిచేయకపోవడాన్ని, మూర్ఛను, అంధత్వాన్ని, శరీరకార్శ్యాన్ని, మరణాన్నీ కూడా బలాత్కారంగా చేస్తున్నది.

మఱొక ఉదాహరణం ఎట్లనగా –

భావం. ఎవనియొక్క పరిఘలవంటి బాహువులే గజేంద్రములు అయినవో. బాహువులు ఖండించబడిన శత్రుమానసములనే పద్మములచేత వ్యాపింప చేయబడిన ప్రతాపాలు కలవి. ఖండించబడని దానప్రసారం కలవి. ఏనుగులు ఖండించబడిన మానస సరోవరమందున్న బంగారు పద్మాల మథించబడని పరిమళంగలవి. ఖండించబడనిమదోదకంయొక్క ప్రసారం కలవి అయినవో.

ఇక్కడ రూపకచ్చాయను అనుగ్రహించే శ్లేష వాచ్యంగానే భాసిస్తున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – **శ్లాఘ్యాశేషతనుం** అనే శ్లోకంలో భగవంతుడయిన హరికంటె రుక్మిణికి ఆధిక్యం వర్ణింపబడడం చేత వ్యతిరేకాలంకారం. **స్వతనో రపశ్యదధికాం** అని రుక్మిణియందలి ఆధిక్యం అధికాం అనేపదంచేత చెప్పబడింది. కాబట్టి వ్యతిరేకం వాచ్యం. రుక్మిణి ఎట్లధికురాలో **శ్లాఘ్యాశేష తనుం, సుదర్శనకరః** అనే విశేషణాల వల్ల తెలుస్తోంది. **శ్లాఘ్యాశేషతనుం** రుక్మిణికి విశేషణం. ప్రశంసనీయమైన సమస్తశరీరమూ కలది అని దానర్థం. **సుదర్శనకరః** అనేది కృష్ణునకు విశేషణం దానికి రెండర్థాలు సుదర్శనమనే చక్రం చేతియందు కలవాడు అని అర్థం. దర్శింపదగిన చేయికలవాడు అని రెండో అర్థం. కృష్ణునిచేయి దర్శింపదగినది. రుక్మిణి శరీరమంతా ప్రశంసింప దగినది. అందువల్ల రుక్మిణి అధికురాలు. రుక్మిణి **సర్వాంగలీలాజిత త్రైలోక్యాం** సర్వశరీరమందలి లీలచేత జయింపబడిన ముల్లోకాలు కలది. శ్రీకృష్ణుడు **చరణారవిందలలితేనాక్రాంతలోకః**=చరణారవిందలీలచేత మాత్రమే ఆక్రమింపబడిన లోకం కలవాడు. రుక్మిణి **బిభ్రాణాం ముఖమిందు రూపమఖిలం**=మొత్తముముఖముచంద్రరూపమైనది. కృష్ణుడు **చంద్రాత్మచక్షు ర్దధత్** = ఒక్కకన్ను మాత్రమేచంద్రరూపమైనవాడు. ఈవిధంగా రుక్మిణి ఆధిక్యాన్ని ఈ విశేషణాలు నిరూపిస్తున్నాయి. సుదర్శనాది పదములందున్న శ్లేష కృష్ణుని గుణగణాలను చెప్తోంది. తద్వారా రుక్మిణీకృష్ణుల గుణగణాలలో ఉన్నతారతమ్యం తెలుస్తోంది. అందువలన శ్లేష వ్యతిరేకానికి అనుగ్రాహకం. ఇక్కడ వ్యతిరేకాలంకారం వాచ్యమే కానీ సంలక్ష్యక్రమధ్వని కాదు.

భ్రమిమరతి అనే శ్లోకంలో విషం అనే పదానికి నీరని, విషమని రెండర్థాలు. విషమనే అర్థం చెప్తేనే కానీ మేఘమనే పాము అనే రూపకం కుదరదు. భుజగపదాన్ని చూచినవెంటనే విషం అనేపదానికి విషము అనే అర్థంచెప్తేకాని అభిధవిశ్రమించదు. అందువల్ల రెండర్థాలు వాచ్యాలే అందువల్ల శ్లేష రూపకానికి సాధకం. రూపకచ్ఛాయను అనుగ్రహించే శ్లేషాలంకారమే గాని శబ్దశక్త మూలధ్వని కాదు.

ఖండితమానస అనే శ్లోకంలో కూడ బాహుపరిఘులనే ఏనుగులు అనే రూపకానికి అనుగ్రాహకమైనది శ్లేషయే కాని శబ్దశక్తిమూలధ్వనికాదు. గజేంద్ర

శబ్దబలంవల్ల పరిమల, దానశబ్దాల అభిధప్రతాపప్రకర్ష, మదజలము అనే అర్థాలను చెప్తే కాని విరమించదు. ఆవిధంగా రెండర్థాలు వాచ్యములు కనుక శ్లేషయేకాని శబ్దశక్తిమూలధ్వనికాదు.

स चाक्षिप्तोऽलङ्कारो यत्र पुनः शब्दान्तरेणाभिहितस्वरुपस्तत्र न शब्दशक्त्युद्भवानुरणनरूपव्यङ्ग्यध्वनिव्यवहारः । तत्र वक्रोक्त्यादिवाच्यालङ्कार व्यवहार एव । यथा –

दृष्ट्या केशव गोपरागहृतया किञ्चिन्न दृष्टं मया
तेनैव स्खलितास्मि नाथ पतितां किं नाम नालम्बसे ।
एकस्त्वं विषमेषु खिन्नमनसं सर्वाबलानां गति-
र्गोप्यैवं गदितः सलेशमवताद् गोष्ठे हरिर्वश्चिरम् ॥

అనువాదం – ఎక్కడైతే ఆక్షిప్తమైన అలంకారమే మళ్ళీ మరొకశబ్దంచేత స్వరూపం చెప్పబడింది అవుతుందో అక్కడ శబ్దశక్త్యనురణనరూపవ్యంగ్య ధ్వనివ్యవహారం ఉండదు. అక్కడ వక్రోక్తి మున్నగు వాచ్యాలంకార వ్యవహారమే ఉంటుంది. ఎట్లనగా –

భావం. ఓ కృష్ణా! ఆవులు నడిచేటప్పుడు లేచిన దుమ్ము వలన హరించబడిన దృష్టిచేత నాచేత ఏమీకూడ చూడబడలేదు. ఆ కారణంచేతనే తొట్రుపాటు పడ్డాను. ప్రభూ! పడిననన్ను ఎందుకు పట్టుకోవు? ఎగుడు దిగుడు చోటులలో దిగులు పడిన దుర్బలులందరికూ నువ్వే గతివి; ఈ విధంగా గోశాలలో గోపిక చేత సూచనాపూర్వకంగా పలకబడిన కృష్ణుడు మిమ్ము రక్షించుగాక. ఇది బాహ్యార్థం.

ఓ కృష్ణా! గోపాలుడవైన నీయందలి అనురాగం చేత హరించబడిన దృష్టితో నా చేత ఏమీ చూడబడలేదు. ఆ కారణం చేతనే పొరపాటు చేశాను. నాథా నా విషయంలో భర్తృత్వాన్ని ఎందుకు అవలంబించవు? నువ్వొక్కడవే మన్మథునిచేత పీడించబడిన మనస్సుకల సమస్త స్త్రీలకు గతివి. ఈ విధంగా గోశాలలో సూచనా పూర్వకంగా పలకబడిన కృష్ణుడు మిమ్ము చిరకాలము రక్షించుగాక. ఇది అంతరార్థం.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – పై శ్లోకంలో గోపరాగ అంటే గోవులయొక్క ధూళి అని, గోపుని యందు ప్రేమ అని రెండు అర్థాలు. పతితాం అంటే=పడిన అని పతి యొక్క భావం = భర్తృత్వం అని రెండర్థాలు. విషమేషు=అంటే ఎగుడు దిగుడుల యందు అని, మన్మథుడు అని రెండర్థాలు. అబలానాం=అంటే దుర్బలులకు అని, స్త్రీలకు అని రెండర్థాలు.

ఇక్కడ ప్రకరణాన్ని బట్టి అభిధావ్యాపారం మొదటి అర్థంలో నియమింపబడుతుంది. అందువల్ల రెండవ అర్థం వ్యంగ్యమయి ధ్వని కావలసి ఉన్నది. అయినా సలేశ అంటే సూచనగా చెప్పింది అనడం చేత ఆ సూచింప బడిన రెండవ అర్థాన్ని బోధించడానికి అభిధ పునః ప్రవృత్తమవుతుంది. కనుక రెండవఅర్థం అభిధచేతనే బోధింపబడుతుంది. కనుక ఇది వాచ్యశ్లేషయే తప్ప శబ్దశక్తిమూలధ్వని కాదు.

एवं जातीयकः सर्व एव भवतु कामं वाच्यश्लेषस्य विषयः । यत्र तु सामर्थ्याक्षिप्तं सदलङ्कारान्तरं शब्दशक्त्या प्रकाशते स सर्व एव ध्वनेर्विषयः ।

यथा – अत्रान्तरे कुसुमसमययुगमुपसंहरन्नजृम्भत ग्रीष्माभिधानः फुल्लमल्लिकाधवलाट्टहासो महाकालः ।

यथा च - उन्नतः प्रोल्लसद्धारः कालागुरुमलीमसः ।
पयोधरभरस्तन्व्याः कं न चक्रेऽभिलाषिणम् ॥

यथा वा -दत्तानन्दाः प्रजानां समुचितसमयृष्टसृष्टै पयोभिः
पूर्वाह्ने विप्रकीर्णा दिशि दिशि विरमत्यह्नि संहारभाजः
दीप्तांशोर्दीर्घदुःखप्रभवभवभयोदन्वदुत्तारनावो,
गावो वः पावनानां परमपरिमितां प्रीतिमुत्पादयन्तु ।।

एषूदाहरणेषु शब्दशक्त्या प्रकाशमाने सति अप्राकरणिके अर्थान्तरे वाक्यस्यासम्बद्धार्थाभिधायित्वं मा प्रसाङ्क्षीदिति अप्राकरणिकप्राकरणिकार्थयोः उपमानोपमेयभावः कल्पयितव्यः सामर्थ्यादित्यर्थाक्षिप्तोऽयं श्लेषो न शब्दोपारूढ इति विभिन्न एव श्लेषात् अनुस्वानोपमव्यङ्ग्यस्य ध्वनेर्विषयः ।

అనువాదం – ఇటువంటి సమస్తమూ కూడ వాచ్యశ్లేషకు విషయం కావచ్చు. అయితే ఎక్కడ మరొక అలంకారం శబ్దశక్తిచేత సామర్థ్యాక్షిప్తమై ప్రకాశిస్తుందో అదల్లా ధ్వనికి విషయం. ఎట్లనగా –

ఇంతలో వసంతఋతువును ఉపసంహరిస్తూ హర్మ్యపృష్ఠములను తెల్లగాచే సేవికసించినమల్లికల ప్రకాశంకల గ్రీష్మమనే మహాకాలం విజృంభించెను. అని ప్రకృతార్థం.

ఇంతలో కృతయుగాదులను ఉపసంహరిస్తూ భయంకరమైన పేరుగల వికసించినమల్లికలవంటి పెద్దనవ్వుకల మహాకాలుడు విజృంభించెను. అనేది అప్రకృతార్థం.

ఇంకా ఎట్లనగా

భావం.– ఉన్నతమూ ప్రకాశిస్తున్న జలధారలు కలదీ, కాలాగురువువలె నల్లనిది అయిన ప్రావృట్కాలం యొక్క మేఘసముదాయం ఎవరిని అభిలాష కలవానిగా చేయలేదు అని మేఘపక్షంలో అర్థం.

ఉన్నతమూ ప్రకాశిస్తూన్న హారాలు కలదీ, కాలాగురువు చేత నల్లనిదీ అయిన ఆమెయొక్క స్తనభారం ఎవరిని అభిలాషవంతునిగా చేయదు అని వక్షోజపక్షంలో అర్థం.

మరొక ఉదాహరణ ఎట్లనగా –

భావం– తగినసమయంలో ఆకర్షింపబడివిడవబడినఉదకాల చేత ప్రజలకు ఈయబడిన ఆనందం కలవి, పగలు పూర్వార్ధమునందు ప్రతి దిక్కునందు వ్యాపించినవి, పగటి భాగం ముగియుచుండగా ఉపసంహారాన్ని పొందేవి దీర్ఘ దుఃఖానికి ఉత్పత్తి స్థానమైన సంసారభయం అనే సముద్రాన్ని దాటుట యందు నావలయిన సూర్యునియొక్క కిరణములు పవిత్రులు అయిన మీకు అపరిమితానందాన్ని పుట్టించుగాక. అని కిరణపక్షంలో అర్థం. గావః అంటే కిరణములు, ఆవులు అని రెండర్థాలు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తగిన సమయంలో ఆకర్షింపబడి విడవబడినపాలచేత ప్రజలకు ఆనందాన్నిచ్చేవి, పగలు మేతకోసం అంతటా తిరిగేవి, సాయంకాలం ఇండ్లకు చేరేవి, సంసార భయమనే సముద్రాన్ని దాటుట యందు నావలు అయిన దీప్తాంశువు యొక్క ఆవులు పవిత్రులయిన మీకు అపరిమితానందాన్ని కల్గించుగాక. అని ఆవుల పక్షంలో అర్థం.

ఈ ఉదాహరణాలలో అప్రకృతార్థం శబ్దశక్తిచేత ప్రకాశిస్తోంది. ప్రకృతార్థంతో సంబంధం లేని అప్రకృతార్థాన్ని వాక్యం బోధిస్తోంది అనే దోషం లేకుండా ఉండడం కోసం ప్రకృతాప్రకృతార్థాలకు ఉపమానోపమేయ భావం సామర్థ్యం వల్ల కల్పింపదగినది. అందువల్ల ఇక్కడ శ్లేష అర్థసామర్థ్యాన్ని బట్టి వచ్చినదే కాని శబ్దంలోని అభిధ వల్ల వచ్చినది కాదు. అందువల్ల ఇది శ్లేష కంటె భిన్నమైన సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనికి విషయం.

వివరణ – పై ఉదాహరణలన్నింటిలోనూ నానార్థకశబ్దాలున్నాయి. అయితే ఒక అర్థమే ప్రకృతార్థం. రెండవది అప్రకృతార్థం. అభిధను ప్రకరణాదులు ప్రకృతార్థాన్ని మాత్రమే బోధించేటట్లు అదుపు చేస్తాయి. అయినా అప్రకృతార్థం బోధింపబడుతున్నది అంటే అది వ్యంజనచేతనే బోధింప బడుతున్నది. అంతేకాకుండా వాక్యం ప్రకృతార్థంతో సంబంధంలేని అప్రకృతా ర్థాన్ని బోధిస్తే అది దోషం. అందువల్ల ప్రకృతాప్రకృతార్థాలకు ఉపమానోపమేయభావమనే సంబంధాన్ని కల్పించాలి. గ్రీష్మఋతువు మహాకాలుని వంటిదని, మేఘములు వక్షోజములవంటివి అని సూర్య కిరణములు ఆవులవంటివి అని ఉపమానోపమేయభావాన్ని కల్పించాలి. ఈ విధంగా రెండవ అర్థంకాని ఉపమానోపమేయభావంకాని వ్యంజనచేతనే బోధింపబడడంవల్ల ఇది శ్లేష కాదు. సంలక్ష్యక్రమవ్యంగ్య ధ్వనియే.

अन्येऽपि चालङ्काराः शब्दशक्तिमूलानुस्वानरूपव्यङ्ग्ये ध्वनौ सम्भवन्त्येव । तथा हि विरोधोऽपि शब्दशक्तिमूलानुस्वानरूपो दृश्यते । यथा स्थाण्वीश्वराख्यजनपदवर्णने भट्टबाणस्य –

यत्र च मातङ्गगामिन्यः शीलवत्यश्च गौर्यो विभवरताश्च श्यामाः पद्मरागिण्यश्च धवलद्विजशुचिवदनाः मदिरामोदिश्वसनाश्च प्रमदाः ।

అనువాదం – శబ్దశక్తిమూలానురణనరూపవ్యంగ్యంలో ఇతర అలంకారాలు కూడా సంభవిస్తాయి. ఏవిధంగా అంటే శబ్దశక్తి మూలానురణనరూపమైన విరోధం కూడా కన్పడుతోంది. భట్టబాణుడు స్థాణ్వీశ్వరంఅనేజనపదాన్ని వర్ణించే ఘట్టంలో ఎట్లనగా –

ఏ జనపదంలోని స్త్రీలు మాతంగగామినులు–శీలవతులో; గౌరులు విభవరతలూ, శ్యామలు పద్మరాగిణులూ; ధవలద్విజశుచివదనలూ మదిరామోదశ్వసనలూ; చంద్రకాంతవపుషలూ శిరీషకోమలాంగులూ; అభుజంగగమ్యలు కంచుకినులు, పృథుకలత్రశ్రీలు దరిద్రమధ్యకలితలూ, లావణ్యవతులు మధురభాషిణులూ; అప్రమత్తలు ప్రసంగోజ్జ్వరాగలూ; అకౌతుకలు ప్రౌఢలూ అగుచున్నారో.

ఇక్కడ విరోధంకాని విరోధచ్ఛాయను అనుగ్రహించే శ్లేషకాని వాచ్యం అని చెప్పడానికి శక్యం కాదు. సాక్షాత్తుగా శబ్దం చేత విరోధాలంకారం ప్రకాశింప చేయబడుట లేదు కదా.

వివరణ – ఇతరాలంకారాలు కూడా శబ్దశక్తిమూలకసంలక్ష్య-క్రమవ్యంగ్య ధ్వనులు సంభవిస్తాయి. అటువంటి విరోధాలంకారానికి ఉదాహరణం హర్ష చరిత్ర నుండి ఇస్తున్నాడు.

1. మతంగగామినులు శీలవతులూ మతంగగామినులు అంటే ఏనుగు వలె నడిచే వారు, అంత్యజులను కూడేవారు అని రెండర్థాలు. రెండవ అర్థమైన అంత్యజులను కూడేవారు శీలవతులూ అంటే విరోధం.

2. గౌరులు విభవరతలూ గౌరులు అంటే గౌరవర్ణముకలవారు, పార్వతులు అని, విభవరతలు అంటే ఐశ్వర్యం మీద ఆసక్తి కలవారు శివుడులేని స్థానంలో ఆసక్తి కలవారు అని రెండేసి అర్థాలు. పార్వతులు శివుడు లేనిచోట ఆసక్తికలవారు అంటే విరోధం.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

3. శ్యామలు పద్మరాగిణులు – శ్యామలు అంటే యౌవన మధ్యస్థలు, నల్లగా ఉన్నవాళ్ళు అని పద్మరాగిణులు అంటే పద్మరాగమాణిక్యాలు కలవాళ్ళు, పద్మాలవంటి ఎఱుపురంగు కలవారు అని రెండేసి అర్థాలు. నల్లగా ఉన్న వారు పద్మాలవంటి ఎఱుపురంగు కలవారు అంటే విరోధం.

4. ధవలద్విజశుచివదనలు మదిరామోదిశ్వసనలు – ధవలద్విజ శుచివదనలు అంటే తెల్లనిదంతాలుకల పవిత్రమయినవదనం కలవారు, పవిత్రులైన బ్రాహ్మణుల వలె పరిశుద్ధములైన ముఖం కలవారు అని, మదిరామోదిశ్వసనలు అంటే కల్లువాసనకలశ్వాసకలవారు అని అర్థాలు. పవిత్రులైనబ్రాహ్మణులవలె పరిశుద్ధమైనముఖముకలవారు కల్లువాసన కలశ్వాసకలవారు అంటే విరోధం.

5. చంద్రకాంతవపుషలు శిరీషకోమలాంగులు – చంద్రకాంత వపుషలు అంటే చంద్రునివలె మనోహరమయిన శరీరం కలవారు. చంద్రకాంతి మణిమయ శరీరం కలవారు అని, శిరీషకోమలాంగులు అంటే శిరీషపుష్పంవలె మృదువైన అవయవములుకలవారు అని అర్థాలు. చంద్రకాంతమణిమయ శరీరంకలవారు శిరీషకుసుమంవలె మృదువయిన అవయవాలు కలవారు అంటే విరోధం.

6. అభుజంగగమ్యలు కంచుకినులు – అభుజంగగమ్యలు అంటే విటులచేత పొందదగనివారు పాములచేత పొందదగని వారు అని, కంచు కినులు అంటే ఆడపాములు, రవికలు కలవారు అని రెండేసి అర్థాలు. పాములచేత పొందదగనివారు ఆడపాములు అంటే విరోధం.

7. పృథుకలత్రశ్రీలు దరిద్రమధ్యకలితలు – పృథుకలత్రశ్రీలు అంటే పృథుచక్రవర్తికి భార్యలైన శ్రీరూపమైనవారు, గొప్పదైన పిరుదుల శోభకలవారు అని దరిద్రమధ్యకవితలు అంటే దరిద్రులలో లెక్కింపబడినవారు అని సన్నని నడుముకలవారు అని రెండేసి అర్థాలు. శ్రీరూపమైన వారు, దరిద్రులతో లెక్కింపబడినవారు అంటే విరోధం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

8. లావణ్యవతులు మధురభాషిణులు లావణ్యావతులు అంటే ఉప్పుతనంకలవారు లావణ్యంకలవారు అని మధురభాషిణులు అంటే తియ్యగామాట్లాడేవారు అని అర్థం. ఉప్పుతనంకలవారు తియ్యగా మాట్లాడువారు అంటే విరోధం. –

9. అప్రమత్తలు–ప్రసన్నోజ్జ్వలరాగలు అప్రమత్తలు అంటే ఎక్కువగా మదించినవారు కానివారు, సావధానలు అని రెండర్థాలు. ప్రసన్నోజ్జ్వలరాగలు అంటే చిక్కని ఉజ్జ్వలమైనమదం కలవారు, అటువంటి ప్రేమకలవారు అని రెండేసి అర్థాలు. ఎక్కువగామదించనివారు, మదంకలవారు అంటే విరోధం.

10. అకౌతుకలు ప్రౌఢలు – అకౌతుకలు అంటే వివాహకంకణములు లేనివారు, అభిలాషలు లేనివారు, ప్రౌఢలు అంటే చక్కగా వివాహితలు, ప్రగల్భలు అని రెండేసి అర్థాలు. వివాహకంకణములు లేనివారు, వివాహితలు అంటే విరోధం.

ఇక్కడ విరోధం కాని విరోధచ్ఛాయను అనుగ్రహించే శ్లేషకాని వాచ్యములు కావు. అంటే విరోధము ఆవిరోధానికి ఆలంబనమయిన రెండవఅర్థం అభిధచేతకాకుండగా ధ్వననవ్యాపారం చేతనే బోధింప బడతాయి కనుక ఇవి శబ్దశక్తిమూలక సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనులే.

यथा तत्रैव – समवाय इव विरोधिनां पदार्थानाम् । तथाहि सन्निहितवालान्धकारापि भास्वन्मूर्तिः इत्यादौ ।

यथा वा ममैव – सर्वैकशरणमक्षयमधीशमीशं धियां हरिं कृष्णम् ।
चतुरात्मानं निष्क्रियमरिमथनं नमत चक्रधरम् ॥

अत्र हि शब्दशक्तिमूलानुस्वानुरूपो विरोधः स्फुटमेव प्रतीयते ।

అనువాదం – ఎక్కడైతే విరోధాలంకారం సాక్షాత్తుగా శబ్దంచేత బోధింప బడుతుందో అలాంటి శ్లేష ఉన్నచోటు వాచ్యాలంకారమైన విరోధానికిగాని శ్లేషకుగాని విషయమవుతుంది. ఉదాహరణం ఎట్లనగా హర్షచరితలో విరుద్ధ పదార్థాల సముదాయమువలె ఉన్నది – ఎట్లనగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

3. శ్యామలు పద్మరాగిణులు – శ్యామలు అంటే యౌవన మధ్యస్థలు, నల్లగా ఉన్నవాళ్ళు అని పద్మరాగిణులు అంటే పద్మరాగమాణిక్యాలు కలవాళ్ళు, పద్మాలవంటి ఎఱుపురంగు కలవారు అని రెండేసి అర్థాలు. నల్లగా ఉన్న వారు పద్మాలవంటి ఎఱుపురంగు కలవారు అంటే విరోధం.

4. ధవలద్విజశుచివదనలు మదిరామోదిశ్వసనలు – ధవలద్విజ శుచివదనలు అంటే తెల్లనిదంతాలుకల పవిత్రమయినవదనం కలవారు, పవిత్రులైన బ్రాహ్మణుల వలె పరిశుద్ధములైన ముఖం కలవారు అని, మదిరామోదిశ్వసనలు అంటే కల్లువాసనకలశ్వాసకలవారు అని అర్థాలు. పవిత్రులైనబ్రాహ్మణులవలె పరిశుద్ధమైనముఖముకలవారు కల్లువాసన కలశ్వాసకలవారు అంటే విరోధం.

5. చంద్రకాంతవపుషలు శిరీషకోమలాంగులు – చంద్రకాంత వపుషలు అంటే చంద్రునివలె మనోహరమయిన శరీరం కలవారు. చంద్రకాంతి మణిమయ శరీరం కలవారు అని, శిరీషకోమలాంగులు అంటే శిరీషపుష్పంవలె మృదువైన అవయవములుకలవారు అని అర్థాలు. చంద్రకాంతమణిమయ శరీరంకలవారు శిరీషకుసుమంవలె మృదువయిన అవయవాలు కలవారు అంటే విరోధం.

6. అభుజంగగమ్యలు కంచుకినులు – అభుజంగగమ్యలు అంటే విటులచేత పొందదగనివారు పాములచేత పొందదగని వారు అని, కంచుకినులు అంటే ఆడపాములు, రవికలు కలవారు అని రెండేసి అర్థాలు. పాములచేత పొందదగనివారు ఆడపాములు అంటే విరోధం.

7. పృథుకలత్రశ్రీలు దరిద్రమధ్యకలితలు – పృథుకలత్రశ్రీలు అంటే పృథుచక్రవర్తికి భార్యలైన శ్రీరూపమైనవారు, గొప్పదైన పిరుదుల శోభకలవారు అని దరిద్రమధ్యకవితలు అంటే దరిద్రులలో లెక్కింపబడినవారు అని సన్నని నడుముకలవారు అని రెండేసి అర్థాలు. శ్రీరూపమైన వారు, దరిద్రులతో లెక్కింపబడినవారు అంటే విరోధం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

8. లావణ్యవతులు మధురభాషిణులు లావణ్యవతులు అంటే ఉప్పుతనంకలవారు లావణ్యంకలవారు అని మధురభాషిణులు అంటే తియ్యగామాట్లాడేవారు అని అర్థం. ఉప్పుతనంకలవారు తియ్యగా మాట్లాడువారు అంటే విరోధం. –

9. అప్రమత్తలు–ప్రసన్నోజ్వలరాగలు అప్రమత్తలు అంటే ఎక్కువగా మదించినవారు కానివారు, సావధానలు అని రెండర్థాలు. ప్రసన్నోజ్వలరాగలు అంటే చిక్కని ఉజ్జ్వలమైనమదం కలవారు, అటువంటి ప్రేమకలవారు అని రెండేసి అర్థాలు. ఎక్కువగామదించనివారు, మదంకలవారు అంటే విరోధం.

10. అకౌతుకలు ప్రౌఢలు – అకౌతుకలు అంటే వివాహకంకణములు లేనివారు, అభిలాషలు లేనివారు, ప్రౌఢలు అంటే చక్కగా వివాహితలు, ప్రగల్భలు అని రెండేసి అర్థాలు. వివాహకంకణములు లేనివారు, వివాహితలు అంటే విరోధం.

ఇక్కడ విరోధం కాని విరోధచ్ఛాయను అనుగ్రహించే శ్లేషకాని వాచ్యములు కావు. అంటే విరోధము ఆవిరోధానికి ఆలంబనమయిన రెండవఅర్థం అభిధచేతకాకుండగా ధ్వననవ్యాపారం చేతనే బోధింప బడతాయి కనుక ఇవి శబ్దశక్తిమూలక సంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనులే.

यथा तत्रैव – समवाय इव विरोधिनां पदार्थानाम् । तथाहि सन्निहितवालान्धकारापि भास्वन्मूर्तिः इत्यादौ ।

यथा वा ममैव – सर्वैकशरणमक्षयमधीशमीशं धियां हरिं कृष्णम् ।
चतुरात्मानं निष्क्रियमरिमथनं नमत चक्रधरम् ॥

अत्र हि शब्दशक्तिमूलानुस्वानुरूपो विरोधः स्फुटमेव प्रतीयते ।

అనువాదం – ఎక్కడైతే విరోధాలంకారం సాక్షాత్తుగా శబ్దంచేత బోధింప బడుతుందో అలాంటి శ్లేష ఉన్నచోటు వాచ్యాలంకారమైన విరోధానికిగాని శ్లేషకుగాని విషయమవుతుంది. ఉదాహరణం ఎట్లనగా హర్షచరితలో విరుద్ధ పదార్థాల సముదాయమువలె ఉన్నది – ఎట్లనగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సన్నిహితబాలాంధకార, భాస్వన్మూర్తియు అనే ఈ మొదలైన చోట్ల, మరొక ఉదాహరణం నా శ్లోకమే ఎట్లనగా –

భావం. – సర్వైకశరణము అక్షయుడు అధీశుడు ధీలకు ఈశుడు హరి కృష్ణుడు చతురాత్ముడు నిష్క్రియుడు అరిమథనుడు చక్రధరుడు అయిన వానిని నమస్కరించండి.

ఇక్కడ శబ్దశక్తిమూలానురణనరూపమైన విరోధం స్ఫుటంగానే తెలుస్తోంది.

వివరణ – ఎక్కడైతే విరోధం శబ్దం చేత బోధింపబడుతుందో అక్కడ విరోధము వాచ్యాలంకారమే. అంతేకాకుండగా అక్కడ విరోధం స్ఫురించడానికి కావలసిన రెండవ అర్థం కూడా వాచ్యమే. అందువల్ల అది శ్లేషాలంకారానికి వాచ విరోధాలంకారానికి ఉదాహరణమే అవుతుంది. ఉదాహరణం –

విరుద్ధపదార్థాల సముదాయం వలె ఉన్నది అనడం చేతఈచెప్పబడే పదార్థాలు విరోధం కలవి అని విరోధం అనే శబ్దం చేత చెప్పబడింది అందువల్ల విరోధాలంకారంవాచ్యం.

సన్నిహితబాలాంధకార అంటే సన్నిహితమయిన కేశాల నల్లదనం కలది, సన్నిహితమయిన చిరుచీకటి కలది అని రెండర్థాలు. భాస్వన్మూర్తి అంటే సూర్యుని మూర్తి. ప్రకాశించే స్వరూపంకలది అని రెండర్థాలు. చిరుచీకటికలది సూర్యునిమూర్తి అంటే విరోధం. కేశాలనల్లదనం కలది, ప్రకాశంచేస్వరూపం కలది అనే అర్థాలు చెప్పుకుంటే విరోధమేలేదు. శబ్దం చేత చెప్పబడినవిరోధం కుదరడంకోసం చిరుచీకటి కలది సూర్యునిమూర్తి అనే అర్థాన్ని చెప్పుకోవాలి. అందువల్ల రెండవ అర్థం కూడా వాచ్యము. అందువల్ల శ్లేష, అభిధచేతచెప్పబడిన విరోధం కుదరడానికి అభిధరెండవ అర్థాన్ని చెప్తుంది.

శబ్దశక్తి మూలధ్వనికి మరొక ఉదాహరణ

1. సర్వైకశరణుడు అంటే అందరకూ శరణము అందరకూ ఇల్లు అయిన వాడు అని రెండర్థాలు. అక్షయుడు అంటే నివాసములేనివాడు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

క్షయం లేనివాడు అని రెండర్థాలు. అందరకు ఇల్లైన వాడు, తనకిల్లు లేనివాడు అంటే విరోధం.

2. అధీశుడు ధీలకీశుడు – అధీశుడు ధీలకు (బుద్ధులకు) ఈశుడు కానివాడు, ప్రభువు అని రెండర్థాలు. ధీలకీశుడు కానివాడు ధీలకీశుడు అంటే విరోధం.

3. హరి – కృష్ణుడు – హరి –పచ్చనివాడు, విష్ణువు అని, కృష్ణుడు అంటే నల్లని వాడు కృష్ణుడు అని రెండేసి అర్థాలు. పచ్చనివాడు నల్లని వాడు అంటే విరోధం.

4. చతురాత్ముడు నిష్క్రియుడు – చతురాత్ముడు అంటే క్రియా కుశలుడు, కృష్ణుడు బలభద్రుడు, ప్రద్యుమ్నుడు అనిరుద్ధుడనే నాల్గురూపాలు కలవాడు అని, నిష్క్రియుడంటే క్రియాశూన్యుడని అర్థాలు. క్రియాకుశలుడు నిష్క్రియుడు అంటే విరోధం.

5. అరిమథనుడు చక్రధరుడు – అరిమథనుడు అంటే చక్రమును నాశనం చేసినవాడు, శత్రువును నాశనంచేసినవాడు అని, చక్రధరుడు అంటే చక్రాన్ని ధరించినవాడు అని అర్థాలు. చక్రాన్ని నాశనం చేసినవాడు, చక్రాన్ని ధరించినవాడు అంటే విరోధం.

ఈ శ్లోకంలో విరోధవాచకశబ్దం లేదు కనుక విరోధము సంలక్ష్య క్రమవ్యంగ్యధ్వనియే.

एवं विधो व्यतिरेकोऽपि दृश्यते । यथा ममैव –

खं येऽत्युज्ज्वलयन्ति लूनतमसो ये वा नखोद्भासिनो
ये पुष्णन्ति सरोरुहश्रियमपि क्षिप्ताब्जभाससिनो
ये मूर्धस्ववभासिनः क्षितिभृतां ये चामराणां शिरां-
स्याक्रामन्त्युभयेऽपि ते दिनपतेः पादाः श्रिये सन्तु वः ॥

एवमन्येऽपि शब्दशक्तिमूलाऽनुस्वानरूपव्यङ्ग्यध्वनिप्रकाराः सन्ति ते सहृदयैः स्वयमनुसर्तव्याः । इह तु ग्रन्थविस्तरभयान्न तत्प्रपञ्चः कृतः ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం– శబ్దశక్తిమూలానురణనరూపమైన వ్యతిరేకాలంకారం కూడా కన్పడుతోంది. ఉదాహరణకు నా శ్లోకమే ఎట్లనగా –

భావం. – తొలగించబడినచీకటికల ఏవి ఆకాశాన్ని ప్రకాశింప-చేస్తున్నాయో ఏవి గోళ్ళతో ప్రకాశిస్తున్నాయో ఆకాశాన్ని ప్రకాశింపచేయడం లేదో, ఏవి పద్మాల శోభను కూడా పోషిస్తున్నాయో ఏవి తిరస్కరించబడిన పద్మకాంతికలవో ఏవి పర్వతాల యొక్క శిఖరాల మీద (శిరస్సులపైన) ప్రకాశిస్తున్నాయో ఏవి దేవతల యొక్క శిరస్సులను ఆక్రమిస్తున్నాయో అటువంటి రెండు విధాలైన సూర్యుని పాదాలు మీ యొక్క ఐశ్వర్యం కొరకు అగుగాక.

ఈ విధమైన ఇతరములైన శబ్దశక్తిమూలక సంలక్ష్య వ్యంగ్య ధ్వని భేదాలు కూడా ఉన్నాయి. అవి సహృదయులచేత స్వయముగా తెలుసుకో దగినవి. ఇక్కడైతే గ్రంథం పెరిగిపోతుందనే భయంచేత అవి విశదీకరింప బడలేదు.

వివరణ– పై శ్లోకంలో సూర్యుని కిరణాలు, పాదాలు కూడా వర్ణింపబడ్డాయి. సూర్యుని పాదాలు నఖములచేత ప్రకాశించేవి, పద్మకాంతులను తిరస్కరించేవి, అమరులశిరస్సులను ఆక్రమించేవి. పాదాలు కిరణములు కూడ చీకటిని పారద్రోలేవి.

తమస్సును పోగొట్టుట, ఆకాశమును ప్రకాశింపచేయుట, సరోరుహాశోభలను పోషించుట, పర్వతశిఖరములపై ప్రకాశించుట అనే ధర్మాలు కల సూర్యకిరణములు ఉపమేయములు. ఆకాశమును ప్రకాశింప చేయకపోవుట, సరోరుహముల శోభను హరించుట పూజనీయమైన అమరుల శిరస్సులపై ఉండుట కల సూర్యచరణములు ఉపమానములు. ఉపమానముల కంటె ఉపమేయములకు ఆధిక్యం వర్ణింపబడుటచే వ్యతిరేకం. ఆధిక్యం శబ్దం చేత చెప్పబడలేదు కనుక ఇది శబ్దశక్తిమూలకధ్వని.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థశక్తిమూలక ధ్వనిని నిరూపిస్తున్నాడు

कारिका- अर्थशक्त्युद्भवस्त्वन्यो यत्रार्थः स प्रकाशते ।
यस्तात्पर्येण वस्त्वन्यद्व्यनक्त्युक्ति विना स्वतः ॥22॥

यत्रार्थः स्वसामर्थ्यात् अर्थान्तरम् अभिव्यनक्ति शब्दव्यापारं विनैव सः अर्थशक्त्युद्भवो नाम अनुस्वानोपमव्यङ्ग्यो ध्वनिः । यथा –

एवंवादिनि देवर्षौ पार्श्वे पितुरधोमुखी ।
लीलाकमलपत्त्राणि गणयामास पार्वती ॥

अत्र हि लीलाकमलपत्रगणनम् उपसर्जनीकृतस्वरूपं शब्दव्यापारं विनैव अर्थान्तरं व्यभिचारिभावलक्षणं प्रकाशयति । न चायम् अलक्ष्यक्रमव्यङ्ग्यस्यैव ध्वनेर्विषयः । यतो यत्र साक्षाच्छब्दनिवेदितेभ्यो विभावानुभावव्यभिचारिभ्यः रसादीनां प्रतीतिः स तस्य केवलस्य मार्गः । यथा कुमारसम्भवे मधुप्रसङ्गे वसन्तपुष्पाभरणं वहन्त्या देव्या आगमनादिवर्णनं मनोभवशरसन्धानपर्यन्तं शम्भोश्च परिवृत्तधैर्यस्य चेष्टाविशेषवर्णनादि साक्षाच्छब्दनिवेदितम् । इह तु सामर्थ्याक्षिप्तव्यभिचारिमुखेन रसप्रतीतिः । तस्मादयमन्यो ध्वनेः प्रकारः ।

అనువాదం –

ఎక్కడ ఏ అర్థం శబ్దవ్యాపారంలేకుండగ స్వయంగా వ్యంజనచేత మరియొకవస్తువును వ్యంజింపచేస్తుందో అది శబ్ద శక్తి మూలధ్వనికంటె భిన్నమయినఅర్థశక్తిమూలకధ్వని.

ఎక్కడ అర్థం శబ్దవ్యాపారం లేకుండగ తన సామర్థ్యం వల్ల మరొక అర్థాన్ని వ్యంజింపచేస్తుందో అది అర్థ శక్త్యుద్భవము అను అనుస్వానోపమవ్యంగ్యధ్వని. ఎట్లనగా.

భావం. దేవర్షియైన అంగిరసుడు ఇట్లు పలుకుచుండగా తండ్రి ప్రక్కనే ఉన్న పార్వతి ముఖము వంచుకుని విలాసార్థమైన తామరపూవు నందలి రేకులను లెక్క పెట్టెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇక్కడ విలాసార్థమైన తామరపూవునందలి రేకులను గణించుట తన స్వరూపాన్ని అప్రధానం చేసుకుని శబ్దవ్యాపారం లేకుండగనే వ్యభిచారిభావరూపమైన అర్థాంతరాన్ని ప్రకాశింపచేస్తోంది. రసభావాదులు అలక్ష్యక్రమవ్యంగ్యములు మాత్రమే కావు. సంలక్ష్యక్రమవ్యంగ్యములు కూడా అవుతాయి. విభావానుభావ వ్యభిచారి భావములు ఎక్కడ సాక్షాత్తు శబ్దములచే బోధింపబడతాయో అక్కడ వాటివలన కలిగే రసప్రతీతి అసంలక్ష్య క్రమ వ్యంగ్యధ్వనికి విషయము. ఉదాహరణ కుమారసంభము నందు- ఎట్లనగా వసంతఋతుప్రసంగంలో దేవి వసంతపుష్పాలను ఆభరణాలుగా ధరించి రావడం మొదలు మన్మథుడు బాణం సంధించే వరకూ వర్ణనం ధైర్యం సడలిన శివుని చేష్టా విశేషముల వర్ణన మున్నగునవి సాక్షాత్తు శబ్దములచే చెప్పబడ్డవి. ఏవం వాదిని శ్లోకంలో అయితే అర్థ సామర్థ్యంచేత తెలియబడిన వ్యభిచారిభావాల ద్వారా రసప్రతీతి కల్గుతున్నది. అందువలన ఇది ధ్వనియొక్క మరొక ప్రకారం.

यत्र च शब्दव्यापारसहायोऽर्थोन्तरस्य व्यञ्जकत्वेनोपादीयते स नास्य ध्वनेर्विषयः । यथा –

सङ्केतकालमनसं विटं ज्ञात्वा विदग्धया ।
हसन्नेत्रार्पिताकूतं लीलापद्मं निमीलितम् ॥

अत्र लीलाकमलनिमीलनस्य व्यञ्जकत्वमुक्त्यैव निवेदितम् ।

అనువాదం – ఎక్కడ శబ్దవ్యాపారంసహాయంగాగలఅర్థం మరొక అర్థానికి వ్యంజకంగా గ్రహింపబడుతుందో అది ఈ ధ్వనికి విషయం కాదు. ఎట్లనగా –

భావం- విటుణ్ణి సంకేతకాలాన్ని తెలుసుకోగోరినవానిగా తెలిసికొనిన నెరజాణచేత నవ్వుతున్ననేత్రాలచే అర్పింపబడిన గూఢాభిప్రాయం కలుగు నట్లుగా విలాసార్థమైన పద్మం ముడువబడినది.

ఇక్కడ లీలాకమలములనిమీలనానికి ఉన్నవ్యంజకత్వం శబ్దాలచేతనే తెలుపబడింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ- విటుడు ఎపుడు మనం కలియుట అని తెలుసుకోవాలను కుంటున్నాడు. ఆ విషయం ఆమెకు తెలుసు. ఆమె పద్మాన్ని ముడిచింది. పద్మాలు ముకుళించుకొనే వేళ అనగా సాయంకాలం మనం కలియాలి అని అభిప్రాయాన్ని తెలియచేసింది. ఇక్కడ సాయంకాలము సంకేతకాలము అనేది వ్యంగ్యార్థం. ఆ వ్యంగ్యార్థం ఉన్నట్లుగా ఆకూతశబ్దం చేత సూచింప బడింది. "నవ్వే కన్నులు గూఢాభిప్రాయాన్ని తెలిపే విధంగా" అని అనడం చేత గూఢభిప్రాయం= వ్యంగ్యార్థం ఉంది అని తెలుస్తోంది. ఆ విధంగా వ్యంగ్యార్థం శబ్దం చేత సూచింపబడడం వలన ఇది ధ్వని కాదు.

तथा च -

कारिका- शब्दार्थशक्त्याक्षिप्तोऽपि व्यङ्ग्योऽर्थः कविना पुनः ।
यत्राविष्क्रियते स्वोक्त्या सान्यैवालङ्कृतिर्ध्वनेः ॥23॥

शब्दशक्त्यार्थशक्त्या शब्दार्थशक्त्या वाक्षिप्तोऽपि व्यङ्ग्योऽर्थः कविनापुनर्यत्र स्वोक्त्या प्रकाशीक्रियते सोऽस्मादनुस्वानोपमव्यङ्ग्याद् ध्वनेरन्य एवालङ्कारः । अलक्ष्यक्रमव्यङ्ग्यस्य वा ध्वनेः सति सम्भवे स तादृगन्योऽलङ्कारः ।

అనువాదం – ఆవిధంగా

శబ్దార్థశక్తిచేత ఆక్షిప్తమైనా కూడా వ్యంగ్యమైన అర్థం కవిచేత మళ్ళీ ఎక్కడ దానిని చెప్పే శబ్దంచేత ఆవిష్కరింపబడుతుందో అది అనుస్వానోపమవ్యంగ్యధ్వనికంటే భిన్నమైన అలంకారమే.

శబ్దశక్తిచేత అర్థశక్తిచేత లేదా శబ్దార్థశక్తిచేత ఆక్షిప్తమైనా కూడా వ్యంగ్యార్థం కవిచేత తద్వాచకమైనమాటచేత మళ్ళీ ప్రకాశింపచేయబడితే అది అనుస్వానోపమవ్యంగ్యధ్వని కంటే భిన్నమైన అలంకారమే. అక్కడ అలక్ష్య క్రమవ్యంగ్యానికి అవకాశం ఉన్నపక్షంలో అది అలాంటిదే మరొక అలంకారం కావచ్చును.

వివరణ- వ్యంగ్యమైకూడా మరొకశబ్దంచేత చెప్పబడితే అది ధ్వని కాజాలదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तत्र शब्दशक्त्या यथा –

वत्से मा गा विषादं श्वसनमुरुजवं संत्यजोर्ध्वप्रवृत्तं
कम्पः को वा गुरुस्ते भवतु बलभिदा जृम्भितेनात्र याहि ।
प्रत्याख्यानं सुराणामितिभयशमनच्छद्मना कारयित्वा
यस्मै लक्ष्मीमदाद्वः स दहतु दुरितं मन्थमूढां पयोधिः ॥

అనువాదం – శబ్దశక్తిచేత ఏ విధంగా అంటే

భావం– ఓ అమ్మా దుఃఖించకు. పైకివస్తున్న వేగవంతమైన శ్వాసను అదుపులో పెట్టుకో. నీకంతకంపం ఎందుకు? బలాన్ని విరిచే ఆవులింతలు మాను. ఇక్కడకు వెళ్ళు అని ఒక అర్థం. విషాదం అంటే విషం మ్రింగిన శివుణ్ణి చేరకు. ఉరుజవం శ్వసనం – ఎక్కువ వేగం కల వాయువును విడిచిపెట్టు పైకి లేచే అగ్నిని విడువుము. కమ్పః అంటే వరుణుడు కోవా బ్రహ్మదేవుడు కాని నీకు గురువు (తండ్రిలాంటివారు). జృంభితుడు అంటే ధనమత్తుడైన బలభిత్తు అంటే ఇంద్రుడు వద్దు. అని ఈ విధంగా భయాన్ని శాంతింపచేయడం అనే వంకతో దేవతలను తిరస్కరింపచేసి సముద్రుడు సముద్రమథనం చేత మూఢురాలిగా ఉన్న లక్ష్మిని ఏ విష్ణువుకిచ్చాడో ఆ విష్ణువు మీపాపాన్ని దహించుగాక.

వివరణ– ఇక్కడ భయాన్నిపోగొట్టేవంకతో దేవతలను ప్రత్యాఖ్యానం చేయించాడు అనడంచేత భయాన్ని పోగొట్టే మాగా విషాదం మొదలైన వాక్యాలలోనే దేవతా ప్రత్యాఖ్యానం = వారిని వరించవద్దు అని వారించడం ఉంది అని తెలుస్తోంది. అపుడు విషాద మొదలయిన శబ్దాలకు దుఃఖము అనే అర్థమే కాక శివుడు అనే అర్థం కూడా చెప్పుకోవాలి. ఇలా రెండవ అర్థమిక్కడ ఉంది అని కవి సూచన చేసాడు కనుక ఇది ధ్వని కాదు.

अर्थशक्त्या यथा –

अम्बा शेतेऽत्र वृद्धा परिणतवयसामग्रणीरत्र तातो
निश्शेषागारकर्मश्रमशिथिलतनुः कुम्भदासी तथात्र ।
अस्मिन् पापाहमेका कतिपयदिवसप्रोषितप्राणनाथा
पान्थायेत्थं तरुण्या कथितमवसरव्याहृति व्याजपूर्यम् ।।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనువాదం – అర్ధశక్తిచేత ఎట్లనగా –

భావం– వృద్ధురాలైన తల్లి ఇక్కడ శయనించి యున్నది. వృద్ధులలో పెద్దవాడయిన నాతండ్రి ఇక్కడ. మరియు ఇంటిపనినంతా చేయడంవల్ల కలిగిన అలసటచేత శిథిలమైన శరీరంగల ఇంటిదాసి ఇక్కడ కొన్ని దినాలనుండి ప్రవాసంలో ఉన్న భర్తగల పాపాత్ముకరాలనైన నేను ఒకత్తెను ఇక్కడ. ఈ విధంగా యువతి చేత తగిన సమయాన్ని గూర్చి వ్యాజపూర్వకంగా బాటసారికి చెప్పబడింది.

వివరణ – అందగాడైన ఒక బాటసారిని చూచి కామపీడితురాలైన ఒక స్వైరిణి పలుకుతున్న మాటలివి. ఈ మాటలచేత ఆ యువతియొక్క సంభోగేచ్ఛ వ్యక్తమవుతోంది. కాని అది వ్యాజపూర్వం = మిషతో అనే మాటచేత స్ఫుటీకరింపబడింది కనుక ధ్వనికాదు.

ఉభయశక్తి మూలకధ్వనికి ఉదాహరణం చూపిస్తున్నాడు

उभयशक्त्या यथा – दृष्ट्या केशवगोपरागहृतयेत्यादौ ।

అనువాదం– ఉభయశక్తిచేత ఎట్లనగా – దృష్ట్యా కేశవ మున్నగువానియందు.

వివరణ - పై ఉదాహరణంలో గోపరాగాది శబ్దాలు పరివర్తనాన్ని సహించనివి అంటే గోపరాగ అనే దాని స్థానంలో గోధూళి అనే మరో శబ్దాలను ప్రయోగిస్తే ఒకే అర్థం వస్తుంది కాని రెండో అర్థంరాదు. దృష్ట్యా ఇత్యాది శబ్దాలు పరివర్తనాన్ని సహించేవి. అందువల్ల శబ్దార్థోభయక్తి మూలం. అయితే లేశశబ్దంచేత ఇక్కడ వ్యంగ్యము ఉన్నట్లుగా సూచింప బడుతోంది కనుక ఇది ధ్వనికాదు. (ఈ శ్లోకం అక్షిప్త ఏవ అనే కారిక వృత్తి వ్యాఖ్యానంలో వ్యాఖ్యానించబడింది.)

అర్థశక్తిమూలకవ్యంగ్యానికి భేదాలు చూపిస్తున్నాడు

कारिका- **प्रौढोक्तिमात्रनिष्पन्नशरीरः सम्भवी स्वतः ।**
अर्थोऽपि द्विविधो ज्ञेयो वस्तुनोऽन्यस्य दीपकः ॥24॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अर्थशक्त्युद्भवानुरणनरूपव्यङ्ग्ये ध्वनौ यो व्यञ्जकोऽर्थ उक्तस्तस्यापि द्वौ प्रकारौ – कवेः कविनिबद्धस्य वा वक्तुः – प्रौढोक्तिमात्रनिष्पन्नशरीर एकः, स्वतः सम्भवी च द्वितीयः ।

అనువాదం- మరియొకవస్తువునకువ్యంజకమైనఅర్థంకూడా ప్రౌఢోక్తిమాత్ర నిష్పన్నశరీరమని, స్వతఃసంభవి అని రెండువిధాలైనదిగా తెలియదగినది.

అర్థశక్త్యుద్భవానురణనరూపవ్యంగ్యధ్వనియందు వ్యంజకమైన అర్థం ఏదైతే చెప్పబడిందో దానికి రెండు ప్రకారాలున్నాయి. కవియొక్క లేదా కవిచేత కూర్చబడిన వక్తయొక్క ప్రౌఢక్తి మాత్రనిష్పన్నశరీరం ఒకటి. స్వతః సంభవి రెండవది.

వివరణ- అర్థశక్తిమూలకసంలక్ష్యక్రమవ్యంగ్యధ్వనిలో వ్యంజకమైన అర్థం రెండు విధాలు. ఒకటి స్వతః సిద్దము అంటే లోకంలో సిద్ధించి ఉన్నది. రెండు కవిప్రౌఢాక్తి నిష్పన్న శరీరము. అంటే కవికల్పితము. అని.

कविप्रौढोक्तिमात्रनिष्पन्नशरीरो यथा –

{सज्जेहि सुरहिमासो ण दा अप्पेइ जुअइजणलक्खमुहे ।
अहिणवसहआरमुहे णवपल्लवपत्तले अणङ्गस्य शरे ॥}

सज्जयति सुरभिमासो न तावदर्पयति युवतिजनलक्ष्यमुखान् ।
अभिनवसहकारमुखान्नवपल्लवपत्त्रलाननङ्गस्य शरान् ॥

అనువాదం – కవిప్రౌఢోక్తిమాత్రనిష్పన్నశరీరం ఎట్లనగా

భావం. వసంతము యువతిజనమే లక్ష్యంగాగల అగ్రభాగాలుగల, క్రొత్త చిగుళ్ళనే రెక్కలుగల, క్రొత్త తీయమామిడిపూలు మొదలైన మన్మథుని బాణాలను సిద్ధం చేస్తున్నది. కాని వాటిని మన్మథునకు ఇచ్చుట లేదు.

వివరణ- ఇక్కడ క్రమంగా గాఢం కాబోయే మన్మథపీడాప్రారంభం వ్యంగ్యం. వసంతఋుతువు బాణాలు సిద్ధంచేయడం అనేది ఇక్కడ వ్యంజకం.

అచేతనమైన వసంతఋతువు బాణాలు చెయ్యడం అనేది కవి కల్పనయే. కనుక కవిప్రౌఢోక్తిమాత్రనిష్పన్నశరీరానికిది ఉదాహరణం.

कविनिबद्धवक्तृप्रौढोक्तिमात्रनिष्पन्नशरीरो यथोदाहृतमेव – शिखरिणि इत्यादि । यथा वा –

सादरवितीर्णयौवनहस्तालम्बं समुन्नमद्भयाम् ।
अभ्युत्थानमिव मन्मथस्य दत्तं तव स्तनाभ्याम् ॥

स्वतः सम्भवी य औचित्येन वहिरपि सम्भाव्यमानसद्भावो न केवलं भणितिवशेनैव अभिनिष्पन्नशरीरः । यथोदाहृतम् – एवंवादिनि इत्यादि ।

यथा वा - सिहिपिच्छकण्णपूरा जाआ वाहस्स गव्विरी भमह ।
मुत्ताफलरइअपसाहणाणं मज्झे सवत्तीणम् ।।

शिखिपिच्छकर्णपूरा जाया व्याधस्य गर्विणी भ्रमति ।
मुक्ताफलरचितप्रसाधनानां मध्ये सपत्नीनाम् ।।

అనువాదం- కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిమాత్ర నిష్పన్నశరీరం ఎట్లనగా ఉదహరింపబడిన "శిఖరిణి" ఇత్యాదికము. మరొక ఉదాహరణం ఎట్లనగా –

భావం. ఆదరపూర్వకంగా యౌవనంచేత ఇవ్వబడినచేయూత కలుగునట్లుగా లేచుచున్న నీ స్తనాలచేత మన్మథునకు అభ్యుత్థానం ఇవ్వబడిందా అన్నట్లున్నది.

ఏది కేవలం కవి కాని కవినిబద్ధవక్తకాని చెప్పడం వల్లనే ఏర్పడిన స్వరూపం కలది కాక బయట లోకంలో కూడా ఉండుటకు ఉచితమో అది స్వతఃసంభవి. ఏ విధంగా అంటే ఉదాహరింపబడినఏవంవాదిని ఇత్యాదికం.

భావం. నెమలిపింఛం కర్ణాభరణంగా కల వ్యాధభార్య ముత్యాలతో చేసిన అలంకారాలు కల సవతుల మధ్యలో గర్వంతో తిరుగుతున్నది.

వివరణ– సాదర అనేశ్లోకంలో స్తనాలు అభ్యుత్థానంచేత మన్మథునకుపచారం చేస్తున్నాయంటే వానికంటె గౌరవించ బడ్డవాడు

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

మన్మథుడు. స్తనాలకూ మన్మథునకూ మధ్య యౌవనం పరిచారకుడుగా సేవచేస్తుందా అన్నట్లుంది. అనే ఈవిధమైన ఉక్తివైచిత్ర్యంచేత నీస్తనాలు చూస్తే ఎవని మన్మథావస్థ తీవ్రంకాదు అనేది వ్యంగ్యమౌతున్నది.

శిఖిపిచ్ఛ అనే శ్లోకంలో - క్రొత్త భార్యయందు ఆసక్తుడైన ఆ వ్యాధుడు నిరంతరస్మరసమరపరాయణుడై యుండుటచే చేసే పని ఏమిటంటే నెమళ్ళను చంపడం మాత్రం వాటిని వేటాడడానికి కావలసిన స్వల్పసమయం స్వల్ప శక్తి మాత్రమే కలవాడయ్యాడు. ఇతర భార్యలయందాసక్తుడై ఉన్నపుడు ఏనుగుల్ని కూడా చంపేవాడు. ఇలా చెప్పడం చేత ఆమె సవతుల కంటె ఎక్కువగా భర్త ప్రేమను చూరగొన్నది అని తెలుస్తోంది.

సాదర అనే శ్లోకంలో వ్యంజకమైన అర్థం యౌవనముచేత చేయూత ఈయబడ్డ స్తనములు మన్మథునకు అభ్యుత్థానమాచరిస్తున్నాయి అనేది. అది కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధం.

శిఖిపిచ్ఛ అనే శ్లోకంలో ఆ వ్యాధుని భార్య నెమలికన్నులు కర్ణాభరణాలుగా చేసుకొని సవతులలో గర్వంగా తిరుగుతోంది అనే వ్యంజకమైన అర్థం లోకంలో సంభవించేదే. అందువల్ల అది స్వతః సంభవి.

అర్థశక్తిమూలకంలో అలంకారధ్వనిని నిరూపిస్తున్నాడు

कारिका- अर्थशक्तेरलङ्कारो यत्राप्यन्यः प्रतीयते ।
अनुस्वानोपमव्यङ्ग्यः सप्रकारोऽपरो ध्वनेः ॥25॥

वाच्यालङ्कारव्यतिरिक्तो यत्रान्योऽलङ्कारोऽर्थसामर्थ्यात् प्रतीयमानोऽवभासते सोऽर्थशक्त्युद्भवो नामानुस्वानरूपव्यङ्ग्योऽन्यो ध्वनिः ।

तस्य प्रविरलविषयत्वमाशङ्क्योदमुच्यते –

कारिका- रूपकादिरलङ्कारवर्गो यो वाच्यतां श्रितः ।
स सर्वो गम्यमानत्वं विभ्रद्भूम्ना प्रदर्शिताः ॥26॥

अन्यत्र वाच्यत्वेन प्रसिद्धो यो रूपकादिरलङ्कारः सोऽन्यत्र प्रतीयमानतया बाहुल्येन प्रदर्शितस्तत्रभवद्भिर्भट्टोद्भटादिभिः । तथा च ससन्देहादिषूपमारूपकातिशयोक्तीनां प्रकाशमानत्वं प्रदर्शितमित्यलङ्कारान्तरस्यालङ्कारान्तरे व्यङ्ग्यत्वं न यत्नप्रतिपाद्यम् ।

అనువాదం– ఎక్కడ అర్థశక్తివల్ల మరొకఅలంకారంకూడా ప్రతీయమానం అవుతుందో అది అనుస్వానోపమవ్యంగ్యమనే ధ్వనియొక్క మరొకప్రకారం.

ఎక్కడ వాచ్యాలంకారంకంటే వేరైన మరో అలంకారం అర్థసామర్థ్యం వల్ల ప్రతీయమానమై భాసిస్తుందో అది అర్థశక్తిమూలకమైన సంలక్ష్యక్రమ వ్యంగ్యమైన మరో ధ్వనిప్రకారం.

అర్థశక్తిమూలకవ్యంగ్యమైన అలంకారానికి ఉదాహరణలు చాలా తక్కువగా ఉంటాయి కదా అని ఆశంకించి ఇది చెప్పబడుతోంది.

ఏ రూపకాద్యలంకారవర్గం వాచ్యత్వానాశ్రయించి ఉంటుందో అదల్లా చాలా వరకు వ్యంగ్యత్వాన్ని ధరిస్తూన్నదిగా చూపబడింది.

ఏ రూపకాద్యలంకారవర్గం వాచ్యంగా ప్రసిద్ధమో అది మరికొన్ని చోట్ల చాలావరకు వ్యంగ్యంగా ఉంటుంది అని పూజ్యులైన భట్టోద్భటాదుల చేత చూపబడింది. ఆవిధంగా సందేహాద్యలంకారములందు ఉపమా రూపకాతిశయోక్తులు ప్రకాశిస్తూంటాయి అని చూపబడింది కనుక అలంకారాలచే అలంకారాంతరము వ్యంగ్యం అవుతుందనే దానిని ప్రతిపాదించడానికి పెద్ద ప్రయత్నం అవసరం లేదు.

అలంకారం వ్యంగ్యమైనా ఎక్కడ ధ్వనికాదో చెప్తున్నాడు

इयत्पुनरुच्यत एव –

अलङ्कारान्तरस्यापि प्रतीतौ यत्र भासते ।
तत्परत्वं न वाच्यस्य नासौ मार्गो ध्वनेर्मतः ॥27॥

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

अलङ्कारान्तरेषु त्वनुरणनरूपालङ्कारप्रतीतौ सत्यामपि यत्र वाच्यस्य व्यङ्ग्यप्रतिपादनौन्मुख्येन चारुत्वं न प्रकाशते नासौ ध्वनेर्मार्गः । तथा च दीपकादावलङ्कारे उपमाया गम्यमानत्वेऽप् तत्परत्त्वेन चारुत्वस्या-व्यवस्थानान्न ध्वनिव्यपदेशः ।

यथा - चन्दमयूएहिं णिसा णलिनी कमलेहिं कुसुमगुच्छेहिं लआ ।
हंसेहिं सरअसोहा कव्यकहा सज्जनाह करइ गरुई ।।

चन्द्रमयूखैर्निशा नलिनी कमलैः कुसुमगुच्छैर्लता ।
हंसैश्शारदशोमा काव्यकथा सज्जनैः क्रियते गुर्वी ।।

इत्यादिपूषमागर्भत्वे सति वाच्यालङ्कारमुखेनैव चारुत् व्यवतिष्ठते न व्यङ्ग्यालङ्कारतात्पर्येण। तस्मात्तत्र वाच्यालङ्कारमुखेनैव काव्यव्यपदेशो न्याय्यः

అనువాదం – ఇది తప్పక చెప్పబడేదే.

మరొక అలంకారం భాసించినా వాచ్యప అంటే వ్యంగ్యపరం కానపుడు అది ధ్వని మార్గంగా అంగీకరింపబడదు.

అలంకారాంతరములందు సంలక్ష్యక్రమవ్యంగ్యమైన అలంకారం ప్రతీయమానమైనా ఎక్కడ వాచ్యం వ్యంగ్యప్రతిపాదనోన్ముఖం కావడంచేత కలగవలసిన చారుత్వం ప్రకాశించదో అది ధ్వని మార్గం కాదు. అందువల్లనే దీపకాద్యలంకారములందు ఉపమ వాచ్యమైనా గమ్యమానమైనా దీపకం తత్పరం అవడం చేత వచ్చే చారుత్వం లేదు కాబట్టి ధ్వనివ్యపదేశం లేదు.

భావం. చంద్రకిరణాలచేత రాత్రి, పద్మాలచేత పద్మలత, పూలగుత్తులచేత లత, హంసల చేత శరత్కాలశోభ, సజ్జనులచేత కావ్యకథ గొప్పదిగా చేయబడును.

ఈ మొదలైన వాటియందు ఉపమ అంతర్గతంగా ఉన్నా వాచ్యాలంకారం వల్లనే చారుత్వం ఉన్నది కాని వ్యంగ్యాలంకారతాత్పర్యం చేత కాదు. అందువల్ల అక్కడ వాచ్యాలంకారాన్ని తీసుకునే కావ్యవ్యపదేశం యుక్తం.

వివరణ – ఎక్కడైనా సరే వాచ్యం వ్యంగ్యపరమయినపుడే ధ్వని అవుతుంది. వాచ్యం కంటే వ్యంగ్యానికి ప్రాధాన్యం ఉండాలి. అపుడే ధ్వని. అలాకాక వాచ్యానికే ప్రాధాన్యం ఉంటే అక్కడ వ్యంగ్యం ఉన్నాధ్వనివ్యపదేశం ఉండదు. దీపకాద్యలంకారాదులలో ఉపమ వ్యంగ్యమౌతుంది. అంతమాత్రం చేత ఉపమాలంకారధ్వని అనడానికి వీలులేదు. అక్కడ సౌందర్యం ఉపమవల్ల కాక దీపకం వల్లనే కల్గుతోంది. అందువల్ల దీపకాలంకారమనే వ్యపదేశమే యుక్తం.

పైశ్లోకంలో గొప్పదిగాచేయబడుట అనే ఒకే ధర్మం రాత్రి, పద్మలత మొదలయిన వాటన్నిటిలోకి అన్వయిస్తోంది కనుక అదిదీపకాలంకారం. రాత్రి, లత మున్నగు వాటిలో ఒకటి ప్రస్తుతం మిగిలినవి అప్రస్తుతములని గ్రహించాలి. అక్కడ ఉపమవ్యంగ్యం. రాత్రి, లత, మున్నగువాటికి ఉపమానోపమేయభావం వ్యంగ్యం. పద్మాలచేత పద్మలత వలె చంద్ర కిరణాల చేత రాత్రి గొప్పదిగా చేయబడుతుంది అనే విధంగా ఉపమ వ్యంగ్యమైనా వాచ్యమయిన దీపకం వల్లనేచమత్కారం కనుక దీపకాలంకారమనే వ్యవహారం కాని ఉపమాలంకార ధ్వని అనే వ్యవహారం రాదు.

यत्र तु व्यङ्ग्यपरत्वेनैव वाच्यस्य व्यवस्थानं तत्र व्यङ्ग्यमुखेनैव व्यपदेशो युक्तः । यथा –

प्राप्तश्रीरेष कस्मात्पुनरपि मयि तं मन्थखेदं दिदध्या-
न्निद्रामप्यस्य पूर्वामनलसमनसो नैव संभावयामि ।
सेतुं बध्नाति भूयः किमिति च सकलद्वीपनाथानुयातः
त्वय्यायाते वितर्कानिति दधत इवाभाति कम्पः पयोधेः ।।

यथा वा ममैव –

लावण्यकान्तिपरिपूरितदिङ्मुखेऽस्मिन्
स्मेरेऽधुना तव मुखे तरलायताक्षि ।
क्षोभं यदेति न मनागपि तेन मन्ये
सुव्यक्तमेव जलराशिरयं पयोधिः ।।

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

इत्येवंविधे विषयेऽनुरणनरूपरूपकाश्रयेण काव्यचारुत्वव्यवस्थानाद्रूपक-ध्वनिरितिव्यपदेशो न्याय्यः ।

అనువాదం – ఎక్కడైతే వాచ్యం వ్యంగ్యపరంగానే ఉంటుందో అక్కడ వ్యంగ్య ముఖంగానే వ్యవహారం యుక్తం. ఎట్లంటే –

భావం. లక్ష్మిని పొందిన యితడు మరల నాయందు మథించడం వల్ల కల్గే దుఃఖాన్ని ఎందుకు కల్గిస్తాడు? అలసత్వం లేని మనస్సుగల ఇతనికి వెనుకటి నిద్రను కూడా ఊహించను. మళ్ళీ వారధిని నిర్మిస్తాడా? సకల ద్వీపనాధుల చేత సేవింపబడిన వాడే కదా? నువ్వురాగా ఈవిధంగా ఊహలను చేస్తున్నాడా అన్నట్లు పయోధియొక్క కంపం భాసిస్తున్నది.

మరొక ఉదాహరణంగా నాదోశ్లోకం –

భావం. చంచలమైన విశాలమైన కన్నులు కలదానా ! లావణ్య కాంతిచేత నిండింపబడిన దిగ్ముఖాలుకల నీముఖం వికసించినదగు చుండగా ఈ సముద్రం కొంచెంకూడా క్షోభను పొందడం లేదంటే ఇతడు నిజంగానే జలరాశి. జడరాశి.

ఈ విధమైన విషయంలో సంలక్ష్యక్రమవ్యంగ్యమైన రూపకం వల్లనే చారుత్వం కల్గుతోంది కనుక ఇక్కడ రూపకధ్వని అనే వ్యవహారం యుక్తం.

వివరణ – కవి ఒకరాజును స్తుతిస్తూ చెప్పేమాట మొదటిశ్లోకం. ఓ రాజా నువ్వు నీ సేనతో సముద్రాన్ని సమీపించేసరికిసముద్రం పైవిధంగా పరిపరి విధాల అనుకుంటున్నది. సముద్రాన్ని మథించినవాడు, వారధిని నిర్మించిన వాడు విష్ణువే కదా ! ఇతడు మళ్ళీ సముద్రాన్ని మథిస్తాడా ? వారధిని నిర్మిస్తాడా ? అనే వాచ్యాలవల్ల ఈ రాజు విష్ణువు అనే రూపకం వ్యంగ్య మౌతున్నది. అది చమత్కారాన్ని కల్గిస్తున్నది. ప్రధానంగా ఉన్నది కనుక రూపకాలంకారధ్వని.

రెండవశ్లోకంలో – చంద్ర దర్శనం చేత సముద్రానికి క్షోభ ప్రసిద్ధం. స్మితశాలియైన నీ ముఖాన్ని చూసికూడా ఈ సముద్రం క్షోభ పొందటంలేదు

అంటే ఈ సముద్రం జడరాశే అనే వాచ్యం చేత నీ ముఖం చంద్రుడు అనే రూపకం వ్యంగ్యం. కాబట్టి రూపకాలంకారధ్వని.

उपमाध्वनिर्यथा –

{वीराणं रमइ घुसिणरूपम्मि ण तदा पिआथणुच्छङ्गे ।
दिट्ठी रिउगअकुम्भत्थलम्भि जह वहलसिन्दूरे ।।}

वीराणां रमते घुसृणारुणे न तथा प्रियास्तनोत्सङ्गे ।
दृष्टी रिपुगजकुम्भस्थले यथा वहलसिन्दूरे ।।

यथा वा ममैव विषमवाणलीलायामसुरपराक्रमणे कामदेवस्य –

{तं ताण सिरिसहोअर रअणाहरणम्भि हिअअमेक्करसम् ।
बिम्बाहरे पिआणं णिवेसिअं कुसुमवाणेन ।।}

तत्तेषां श्रीसहोदररत्नाहरणे हृदयमेकरसम् ।
बिम्बाधरे प्रियाणां निवेशितं कुसुमवाणेन ।। इति छाया

అనువాదం – ఉపమాధ్వని ఎట్లనగా

భావం. వీరులయొక్క దృష్టి అధికసింధూరంకల శత్రుగజాల కుంభస్థలాల మీద రమించినట్లుగా కుంకుమచేత ఎఱ్ఱనైన ప్రియురాలి స్తనతటంమీద రమించడం లేదు.

విషమబాణలీల అనే నా కావ్యంలోనే కామదేవుడు రాక్షసులపై పరాక్రమించిన సందర్భంలోని శ్లోకం ఎట్లనగా –

భావం. లక్ష్మికి తోబుట్టువులయిన రత్నాలను తీసుకురావడంలో ఆసక్తి కల రాక్షసుల హృదయం మన్మథుని చేత ప్రియురాళ్ళయొక్క దొండపండు వంటి అధరోష్ఠమునందు స్థాపించబడింది.

వివరణ – వీరాణాం అనే శ్లోకంలో స్త్రీలకుచములకంటే శత్రువుల ఏనుగుల కుంభస్థలాలకు వీరుల దృష్టి రమించుట అనే ఆధిక్యం చెప్పబడింది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కనుక వ్యతిరేకం వాచ్యం. దానివలన స్త్రీకుచములకు శత్రుగజకుంభ స్థలాలకు ఔపమ్యం వ్యక్తమౌతోంది కనుక ఉపమ. అది ప్రధానం కనుక ఉపమాధ్వని.

తత్తేషాం అనే శ్లోకంలో వాచ్యమయిన అతిశయోక్తి చేత ప్రియురాండ్ర పెదవులు కౌస్తుభమణి వలె ఉన్నాయి అని కౌస్తుభమణికి ప్రియాబింబాధరాలకు ఉపమ వ్యంగ్యమౌతోంది. అది ప్రధానం. అందువల్ల ఉపమాధ్వని.

కుసుమబాణునియందు వీరులహృదయమును ప్రియురాండ్ర అధరములందు ప్రవేశపెట్టుట అనే క్రియా సంబంధం లేకపోయినా ఉన్నట్లుగా వర్ణించడంచేత అసంబంధే సంబంధాతిశయోక్తి వాచ్యము.

आक्षेपध्वनिर्यथा –

स वक्तुमखिलान् शक्तो हयग्रीवाश्रितान् गुणान् ।
योऽम्बुकुम्भैः परिच्छेदं ज्ञातुं शक्तो महोदधेः ॥

अत्रातिशयोक्त्या हयग्रीवगुणानाम् अवर्णनीयताप्रतिपादनरूपस्य असाधारण-तद्वि-शेषप्रकाशपरस्य आक्षेपस्य प्रकाशनम् ।

అనువాదం - ఆక్షేపధ్వని ఎట్లనగా

భావం. ఎవడు నీటికడవలతో మహాసముద్రం యొక్క పరిమాణాన్ని తెలుసుకోగలడో అతడు హయగ్రీవుని గుణగణాలను వాక్కులతో చెప్పడానికి సమర్థుడౌతాడు.

ఇక్కడ అతిశయోక్తిచేత హయగ్రీవ గుణములు వర్ణింపశక్యము కానివి అని ప్రతిపాదించడం అనే అసాధారణమైన అతని విశేషాన్ని ప్రకాశింప చేసేది అయిన ఆక్షేపం ప్రకాశింపచేయబడుతోంది.

వివరణ – పై శ్లోకంలో అతిశయోక్తి వాచ్యం, ఉద్భటమతాన్ని అనుసరించి లోకంలో కనబడని విషయాన్ని సంభావ్యం కావచ్చును అన్నట్లు వర్ణించడం ఒక అతిశయోక్తి, సముద్రజలాన్ని బిందెలతో కొలవడం లోకంలో

ఎన్నడూ చూడనిది. అది సంభావ్యమన్నట్లు వర్ణించబడింది కనుక అతిశయోక్తి. ఆక్షేపం వ్యంగ్యం. ఇష్టమైన దానిని ప్రతిషేధించడం ఆక్షేపం. ఇక్కడ హయగ్రీవగుణాలను లెక్కపెట్టడం ఇష్టం. ఇది నిషేధింపబడింది కనుక ఆక్షేపం. అదిప్రధానం కనుక ఆక్షేపధ్వని.

अर्थान्तरन्यासध्वनिः शब्दशक्तिमूलानुरणरूपव्याङ्ग्यः अर्थशक्तिमूल अनुरणनरूपव्यङ्ग्यश्च सम्भवति । तत्राद्यस्य उदाहरणम् –

{देवाएत्तम्मि फले किं कीरइ एत्तिअं पुणा भणिओ ।
कङ्किल्लपल्लवाः पल्लवाणं अण्णाणं ण सरिच्छा ।।}

दैवायत्ते फले किं क्रियतामेतावत्पुनर्भणामः ।
रक्ताशोकपल्लवाः पल्लवानामन्येषां न सदृशाः ।।

पदप्रकाशाश्चायं ध्वनिरिति वाक्यस्य अर्थान्तरतात्पर्येऽपि सति न विरोधः ।

అనువాదం– అర్థాంతరన్యాసధ్వని శబ్దశక్తిమూలానురణనరూప వ్యంగ్యముగా అర్థశక్తిమూలానురణనరూప వ్యంగ్యముగాను కూడా సంభవిస్తుంది.

భావం. ఫలం దైవాయత్తమైనపుడు ఏం చెయ్యాలి ? ఇంతమాత్రం చెప్తాం. రక్తాశోకవృక్షంయొక్క చిగురు ఇతరవృక్షాల చివుళ్ళకు సమానం కాదు.

ఈ ధ్వని పదప్రకాశం. అందువల్ల వాక్యానికి మరొక అర్థంలో తాత్పర్యం ఉన్నా విరోధం లేదు.

వివరణ – అశోకవృక్షానికి ఫలం ఉండదు అనేది సమర్థింపబడే ప్రకృతార్థం. దానిని సమర్థించేది ఎవరికైనా సంపదలు దైవాధీనములు: ఒకపుడు అవి లభించకపోవచ్చును అనేది. ఈ సమర్థకమైన అర్థం ఫలశబ్దాన్నిబట్టి లభించింది. ఫలశబ్దానికి రెండర్థాలు. పండు అని ప్రయోజనం అని. దైవాయత్తే ఫలే అన్నచోట పండు దైవాయత్తం, ఒకచోట ఉంటుంది మరోచోట ఉండదు. అందువల్లనే అశోకానికి పండులేదు అనే విధంగా

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థాంతరన్యాసం వ్యంగ్యము. ధ్వని. అది ఫల అనే పరివృత్యసహమైన పదం వల్ల లభించింది కనుక శబ్దశక్తిమూలధ్వని.

మొత్తం వాక్యం అయితే అప్రస్తుతప్రశంసకు వ్యంజకం. అయినా దానికంటె ఫలపదం చేత గ్రహించబడిన సమర్థ్య సమర్థకభావానికే ప్రాధాన్యం ఉన్నది కనుక ఇది అర్థాంతరన్యాసధ్వనియే.

द्वितीयस्योदाहरणं यथा –

{हिअअट्ठाविअ मण्णुं अवरुण्णभुह हि मं पसाअन्त ।
अवरद्धस्स वि ण हु दे पहु जाणअ रोसिउं सक्कम् ।।}

हृदयस्थापितमन्युम् अपरोषमुखीमपि मां प्रसादयन् ।
अपराद्धस्यापि न खलु ते बहुज्ञ रोषितुं शक्यम् ॥

अत्र हि वाच्यविशेषेण सापराद्धस्यापि बहुज्ञस्य कोपः कर्तुमशक्य इति समर्थकं सामान्यं अन्वितं अन्यत्तात्पर्येण प्रकाशते ।

అనువాదం – రెండవదానికి ఉదాహరణం ఎట్లనగా

భావం. హృదయంలో ఉంచబడిన కోపం కలదాననై రోషంలేని ముఖం కలదాననైనా నన్ను ప్రసన్నురాలిని చేసుకొనుచున్న గొప్ప తెలివైనవాడా! అపరాధం చేసినవాడవైనా నీపై కోపించడం శక్యం కాదుకదా!

ఇక్కడ వాచ్యవిశేషంతో అన్వయిస్తూ అపరాధం చేసినవాడైనా తెలివైనవానిపై కోపించడం యుక్తం కాదు అని సమర్థకమైన మరొక సామాన్యం తాత్పర్యంచేత ప్రకాశిస్తోంది.

వివరణ – తప్పుచేసినా బహుజ్ఞుడవైన నీపై కోపగించడం శక్యం కాదు అనే ప్రస్తుతవిశేషాన్ని అపరాధం చేసినవారైనా బహుజ్ఞులపై కోపగించుకోవడం శక్యం కాదు అనే వ్యంజనాగమ్యసామాన్యం సమర్థిస్తోంది కనుక ఇది అర్థశక్తిమూలార్థాంతరన్యాసధ్వని.

व्यतिरेकध्वनिरपि उभयतः सम्भवति । तत्राद्यस्य उदाहरणं प्राक्प्रदर्शितमेव । द्वितीयस्योदाहरणं यथा –

{जाएज्ज वणुद्देशे खुज्ज व्विअ पाअवो गडिअवत्तो ।
मा माणुसम्भि लोए ता एक्करसो दरिहो अ ।।}

जायेय वनोद्देशे कुब्ज एव पादपो गलितपत्रः
मा मानुषे लोके त्यागैकरसो दरिद्रश्च ॥

अत्र हि त्यागैकरसस्य दरिद्रस्य जन्मानभिनन्दनं त्रुटितपत्त्र-कुब्जपादपजन्माभिनन्दनं च साक्षात् शब्दवाच्यम् । तथाविधादपि पादपात् तादृशस्य पुंस उपमानोपमेयत्वप्रतीतिपूर्वकं शोच्यतायामाधिक्यं तात्पर्येण प्रकाशयति ।

అనువాదం – వ్యతిరేకధ్వనికూడా ఉభయరూపంగా సంభవిస్తుంది. వానిలో శబ్దశక్తి మూలధ్వని ఖం యేత్యుజ్జ్వలయన్తి 'రక్తస్వంనవపల్లవైః' అనే శ్లోకాలలో చూపబడింది. రెండవదైన అర్థశక్తిమూలకానికి ఉదాహరణం ఎట్లనగా –

భావం. రాలిపోయిన ఆకులుకల పొట్టిచెట్టుగా అడవిలో పుట్టుదునుగాక, దానం చేయడంలో చాలా ఆసక్తి కల దరిద్రునిగా మనుష్యలోకంలో పుట్టకుందును గాక,

ఇక్కడ త్యాగమందు గట్టి ప్రీతికల దరిద్రుని జన్మను అభినందించక పోవడం, ఆకులు లేని పొట్టి చెట్టు జన్మను అభినందించడం సాక్షాత్తు శబ్దం చేత చెప్పబడుతోంది. రాలిపోయిన ఆకులు కల పొట్టి చెట్టుకి దానాసక్తికల దరిద్రునకు ఉపమానోపమేయత్వ ప్రతీతిపూర్వకంగా పురుషుడు అటువంటి చెట్టు కంటే అత్యంతము దయనీయుడని తాత్పర్యంచేత ప్రకాశింపచేస్తున్నది.

उत्प्रेक्षाध्वनिर्यथा -

चन्दनासक्तभुजगनिश्श्वासानिलमूर्छितः।
मूर्छयत्येष पथिकान् मधौ मलयमारुतः॥

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

अत्र हि मधौ मलयमारुतस्य पथिकमूर्छाकारित्वं मन्मथोन्माथदायित्वेनैव । तत्तु चन्दनासक्तभुजगनिश्श्वासानिलमूर्छितत्वेन उत्प्रेक्षितम् इत्युत्प्रेक्षा साक्षात् अनुक्तापि वाक्यार्थसामर्थ्यादनुरणनरूपा लक्ष्यते ।

అనువాదం – ఉత్ప్రేక్షాధ్వని ఎట్లనగా –

భావం. వసంతఋతువునందు మంచిగంధపుచెట్లకు చుట్టుకున్న పాముల శ్వాసల గాలితో నిండిన ఈ మలయమారుతం బాటసారులను మూర్ఛ చెందేటట్లు చేస్తున్నది.

వసంతర్తువులో మలయమారుతం బాటసారులకు మూర్ఛ కలిగించడం మన్మథపీడను కల్గించడం చేతనే. కాని అది గంధపుచెట్లకు చుట్టుకున్న పాముల శ్వాసవాయువులతో నిండి ఉండడంచేతనే కలిగినదిగా ఉత్ప్రేక్షించబడింది. ఉత్ప్రేక్ష సాక్షాత్తూ చెప్పబడకపోయినా అనురణన రూపంగా వాక్యార్థసామర్థ్యంచేత గుర్తింపబడుతోంది.

न च एवंविधे इवादिशब्दप्रयोगम् अन्तरेण असम्बद्धतैवेति शक्यते वक्तुम्। गमकत्वात् अन्यत्रापि तदप्रयोगे तदर्थावगतिदर्शनात् ।

यथा - {ईसाकलुसस्स वि तुह मुहस्स णं एस पुण्णिमाचन्दो ।
अज्ज सरिसत्तणं पाविऊण अङ्गे विअ ण माइ ।।}

ईर्ष्याकलुषस्यापि तव मुखस्य नन्वेष पूर्णिमाचन्द्रः ।
अद्य सदृशत्वं प्राप्याङ्ग एव न माति ॥

यथा च - त्रासाकुलः परिपतन् परितो निकेतान्
पुंभिर्न कैश्चिदपि धन्विभिरन्वबन्धि ।
तस्यै तथापि न मृगः क्वचिदङ्गनाभि-
राकर्णपूर्णनयनेषु हतेक्षणश्रीः ॥

शब्दार्थव्यवहारे च प्रसिद्धिरेव प्रमाणम् ।

అనువాదం– ఇలాంటి విషయంలో ఇవాదిశబ్దాల ప్రయోగం లేకపోతే వాక్యార్థం అసంబద్ధంగానే ఉంటుంది అనడానికి వీలులేదు. గమకాలు కనుక, ఇతర స్థలాలలో కూడా వాటిని ప్రయోగించకపోయినా వాటి అర్థం తెలుస్తూనే ఉంది. ఏ విధంగా అంటే

భావం. ఈ పూర్ణిమాచంద్రుడు కోపంచేత కలుషితమైనదైనా కూడా నీ ముఖంయొక్క సామ్యాన్ని పొంది ఇపుడు శరీరమునందే ఇముడుట లేదు.

మరొక ఉదాహరణం ఎట్లంటే –

భావం. భయంచేత వ్యాకులమై అన్ని ఇళ్ళవైపు పరుగెత్తుతున్న లేడి ధనుర్ధారులైన పురుషులెళ్ళ చేత కూడా అనుసరింపబడలేదు. అయినా కూడా స్త్రీలచేత చెవివరకు నిండిన కన్నులనే బాణాలచేత కొట్టబడిన కన్నుల అందం కలిగినదై ఎక్కడా నిలవలేదు.

వివరణ – శబ్దార్థాలకు సంబంధించిన వ్యవహారంలో ప్రసిద్ధియే ప్రమాణం. ఇవాదిశబ్దాలుండవలసినచోట లేకపోతే వాక్యార్థం అసంబద్ధంగా ఉంటుంది కదా అంటే అలా ఉండదు. ఇవ శబ్దాన్ని ప్రయోగించకపోయినా దాని అర్థం భాసిస్తుంది కనుక. అని చెప్పి అలా భాసించే ఉదాహరణ లిస్తున్నాడు.

మొదటి శ్లోకంలో తన శరీరమందిముడుటలేదు అన్నచోట ఇవ శబ్దం లేకపోయినా తన శరీరమందిముడుట లేదా అన్నట్లుగా పది దిక్కులకు వ్యాపిస్తున్నాడు అనిఇవార్థంభాసిస్తుంది. అదే విధంగా రెండవశ్లోకంలో స్త్రీల ఆకర్ణపూర్ణనయనములనే బాణములచే కొట్టబడిన నేత్రశోభకలదై అన్నచోట కూడా ఇవలేకపోయినా కొట్టబడిన నేత్రశోభకలదా అన్నట్లుగా ఒకచోట నిలుచుట లేదు అని ఇవార్థం భాసిస్తుంది.

శబ్దార్థసంబంధం ప్రసిద్ధిని ఆశ్రయించి ఉంటుంది. ఇవాదులు లేకపోయినా తదర్థం భాసించడం ప్రసిద్ధమే కనుక ఇవాదులు లేనంత మాత్రం చేత వాక్యార్థం అసంబద్ధమని చెప్పనక్కరలేదు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

श्लेषध्वनिर्यथा –

रम्या इति प्राप्तवतीः पताकाः रागं विविक्ता इति वर्धयन्तीः ।
यस्यामसेवन्तनमद्वलीकाः समं वधूभिर्वलभीर्युवानः ॥

अत्र वधूभिः सह वलभीः असेवन्तेति वाक्यार्थप्रतीतेः अनन्तरं वध्व इव वलभ्य इति प्रतीतिरशब्दोऽपि अर्थसामर्थ्यात् मुख्यत्वेन वर्तते ।

అనువాదం – శ్లేషధ్వని ఎట్లనగా –

భావం. ఏ నగరమందు సుందరములైనవి అవడంచేత జెండాలు కట్టబడినవి రహస్యప్రదేశాలుగా ఉండడంచేత సంభోగాభిలాషను వృద్ధిపొందించుచు న్నవి, వంగిన చూర్లు కలవి అయిన ఇళ్ళ పైభాగాలను యువకులు స్త్రీలతో కూడ సేవించారో.

మరొక అర్థం. అందమైన వారుగా ప్రసిద్ధినందినవారు, విభక్తములైన అవయవాలు కలవాళ్ళవడం చేత ప్రేమను పెంచేవారు, వళులు కలవారు అయిన స్త్రీలతో కూడా యువకులు వలభులను సేవించారు.

ఇక్కడ స్త్రీలతో కూడ వలభులను సేవించారు అని వాక్యార్థజ్ఞానం కలిగిన తరువాత వలభులు స్త్రీలవలె ఉన్నాయి అని శ్లేషతెలుస్తోంది. ఈ శ్లేషప్రతీతి అశాబ్దమైనా కూడా అర్థసామర్థ్యంవల్ల ముఖ్యంగా ఉన్నది.

వివరణ – ఇక్కడ యువకులు వధువులతో బాటుగా వలభులను సేవించారు అని ముందుగా వాక్యార్థం తెలుస్తుంది. అటుపైన వలభులు వధువులవంటివి అనే ఔపమ్యం తెలుస్తుంది. అటుపైన ఆ ఔపమ్యాన్ని నిర్వహించే వ్యంజనాబలం చేత శ్లేష గమ్యమానం అవుతుంది.

यथासङ्ख्यध्वनिर्यथा -

अङ्कुरितः पल्लवितः कोरकितः पुष्पितश्च सहकारः ।
अङ्कुरितः पल्लवितः कोरकितः पुष्पितश्च हृदि मदनः ॥

अत्र हि यथोद्देशम् अनूद्देशे यच्चारुत्वम् अनुरणनरूपं मदनविशेष भूताङ्कुरितादिशब्दगतं तन्मदनसहकारयोः तुल्ययोगितासमुच्चय लक्षणात् वाच्यात् अतिरिच्यमानमालक्ष्यते ।

एव मन्वेऽप्यलङ्काराः यथायोगं योजनीयाः ।

అనువాదం – యథాసంఖ్యధ్వని ఎట్లనగా –

భావం. చూతవృక్షం అంకురించింది చిగిర్చింది మొగ్గతొడిగింది. పుష్పించింది. మన్మథుడు హృదయంలో అంకురించాడు చిగిర్చాడు మొగ్గ తొడిగాడు పుష్పించాడు.

ఇక్కడ ముందు ఒక వరసలో చెప్పిన విధంగా అదే వరసలో మళ్ళీ చెప్పడంలో మన్మథవిశేషణములయిన అంకురితాదిశబ్దములందు అనురణన రూపమైన ఏచారుత్వం ఉన్నదో అది మదనసహకారవృక్షాలకు సంబంధించిన తుల్యయోగితాసముచ్చయరూపమైన వాచ్యంకంటే ఉత్కృష్టంగా కనపడు తోంది. ఇదే విధంగా ఇతరాలంకారాలు కూడా యథాసంభవంగా సమన్వయించుకోవాలి.

వివరణ - కేవలప్రస్తుతములకు కాని, కేవలా ప్రస్తుతములకు కాని ఏకధర్మాన్వయం వర్ణింపబడితే అది తుల్యయోగిత. ఇక్కడ వసంతవర్ణనమందు ప్రస్తుతములయిన మదనసహకారములకు అంకురించుట మున్నగు ఒకే ధర్మాలను వర్ణించుట చేత తుల్యయోగిత, అంకురించు పల్లవించుట, మొగ్గతొడుగుట, పుష్పించుట అను అనేక క్రియలు ఒకే మారు జరిగినట్లు చెప్పుట చేత సముచ్చయము వాచ్యములు. వాచ్యార్థబోధ కలిగిన తరువాత ఏ క్రమంలో సహకారమునకు అంకురించుట మున్నగునవి చెప్పబడ్డాయో అదే క్రమంలో మన్మథునకు సంబంధించిన అంకురణాదులు చెప్పబడ్డాయని పర్యాలోచనచేయగా యథాసంఖ్యాలంకారం గమ్యమానమవుతున్నది. అంటే చూతవృక్షం అంకురించింది. హృదయంలో మన్మథుడు అంకురించాడు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

చూతవృక్షం చిగిర్చింది. మన్మథుడు చిగురించాడు అనే విధంగా క్రమికాన్వయం వ్యంగ్యం కనుక యథాసంఖ్యాలంకారధ్వని.

एवम् अलङ्कारध्वनिमार्गं व्युत्पाद्य तस्य प्रयोजनवत्तां ख्यापयितुम् इदमुच्यते

कारिका- शरीरीकरणं येषां वाच्यत्वेन व्यवस्थितम् ।
तेऽलङ्काराः परां छायां यान्ति ध्वन्यङ्गतां गताः ॥28॥

ध्वन्यङ्गता च उभाभ्यां प्रकाराभ्यां व्यञ्जकत्वेन व्यङ्ग्यत्वेन च । तत्रेह प्रकरणात् व्यङ्ग्यत्वेनेति अवगन्तव्यम् । व्यङ्ग्यत्वेऽपि अलङ्काराणां प्राधान्य विवक्षायामेव सत्यां ध्वनावन्तःपातः । इतरथा तु गुणीभूतव्यङ्ग्यत्वं प्रतिपादयिष्यते ।

అనువాదం - ఈ విధంగా అలంకారధ్వనిమార్గాన్ని విశదీకరించి దానికి ప్రయోజనం ఉంది అనే విషయాన్ని చెప్పడం కోసం ఇది చెప్పబడుతోంది.

ఏ అలంకారాలు వాచ్యత్వం చేత కావ్యమునకు శరీరముగా చేయబడుచున్నవో ఆ అలంకారాలు ధ్వని రూపమును పొందినవై గొప్పశోభను పొందుతున్నాయి.

వ్యంజకంగా ఉండడం చేత వ్యంగ్యముగా ఉండడం చేత ఇలా రెండువిధాలుగా అలంకారాలు ధ్వన్యంగములు అవుతాయి. ఇక్కడ ప్రకరణాన్నిపట్టి అలంకారములు వ్యంగ్యములుగా ఉండి ధ్వన్యంగములవుతాయి అని తెలుసుకోవాలి. అలంకారములు వ్యంగ్యములయినా ప్రాధాన్య వివక్షయందే అవి ధ్వనిలో అంతర్భవిస్తాయి. ప్రాధాన్య వివక్ష లేకపోతే గుణీభూతవ్యంగ్యాలవుతాయి.

వివరణ - అలంకారాలు వాచ్యములయితే అవి కావ్య శరీరము. వ్యంగ్యములై ప్రధానములయితే ధ్వనులు వ్యంగ్యములై అప్రధానములయితే గుణీభూత వ్యంగ్యములు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अङ्गित्वेन व्यङ्ग्यतायामपि अलङ्काराणां द्वयी गतिः कदाचिद्वस्तु मात्रेण व्यज्यन्ते कदाचिदलङ्कारेण । तत्र –

कारिका- व्यज्यन्ते वस्तुमात्रेण यदालङ्कृतयस्तदा ।
ध्रुवं ध्वन्यङ्गता तासां

तत्र हेतुः – काव्यवृत्तिस्तदाश्रया ॥ 29 ॥

यस्मात्तत्र तथाविधव्यङ्ग्यालङ्कारपरत्वेनैव काव्यं प्रवृत्तम् । अन्यथा तु तद्वाक्यमात्रमेव स्यात् ।

అనువాదం– అలంకారాలు అంగిగా వ్యంగ్యమయేటపుడుకూడా రెండు పద్ధతులుంటాయి. ఒక్కొక్కచోట అవి వస్తుమాత్రంచేతనే వ్యంజింప చేయ బడతాయి. ఒక్కోచోట అలంకారంచేత వ్యంజింపచేయబడతాయి.

అక్కడ–

అలంకారాలు ఎపుడు వస్తుమాత్రంచేత వ్యంగ్యములౌతాయో అపుడు అవి ధ్వని రూపములే అవుతాయి. అక్కడ కారణం కవివ్యాపారం యొక్క ప్రవృత్తి అలంకారాల నాశ్రయించినది కనుక. ఎందువల్లనంటే అక్కడ అటువంటి వ్యంగ్యాలంకారపరమై కావ్యం ప్రవర్తించింది.

వివరణ – అలంకారాలు అలంకారాలముల చేత వ్యంగ్యములు కావచ్చు. వస్తుమాత్రము చేత వ్యంగ్యములు కావచ్చు. వస్తుమాత్రం చేత వ్యంగ్యమై నపుడు అవి ధ్వనులే అవుతాయి. ఎందుకంటే అక్కడ కావ్యము ఆ అలంకారమును వ్యంజింపచేయడంకోసమే ఆ అలంకారమందలి తాత్పర్యం చేతనే కవిచేత రచింపబడి ఉంటుంది కనుక అలంకారము ప్రధానమై ధ్వనిగా ఉంటుంది. దానియందు తాత్పర్యం లేని పక్షంలో లోకంలోని ఘటమానయ ఇత్యాది వాక్యాలవంటిదే అక్కడ వాక్యం కూడా అవుతుంది. అటువంటి వాక్యం సౌందర్యం లేకపోవడం చేత కావ్యం కాజాలదు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

तासामेवालङ्कृतीनां –

कारिका- अलङ्कारान्तरव्यङ्ग्यभावे
पुनः
ध्वन्यङ्गता भवेत् ॥
चारुत्वोत्कर्षतो व्यङ्ग्यप्राधान्यं यदि लक्ष्यते ॥30॥

उक्तं ह्येतत् – चारुत्वोत्कर्षनिबन्धना वाच्यव्यङ्ग्ययोः प्राधान्यविवक्षा इति। वस्तुमात्रव्यङ्ग्यत्वे च अलङ्काराणां अनन्तरोपदर्शितेभ्य एव उदाहरणेभ्यो विषय उन्नेयः। तदेवम् अर्थमात्रेणम् अलङ्कारविशेषरूपेण वा अर्थेन अर्थान्तरस्यालङ्कारस्य वा प्रकाशने । चारुत्वोत्कर्षनिबन्धने सति प्राधान्ये अर्थशक्त्युद्भवानुरणनरूपव्यङ्ग्यो ध्वनिः अवगन्तव्यः ।

అనువాదం – ఆ అలంకారములు.

మరొక అలంకారంచేత వ్యంగ్యమయినపుడు అధిక చారుత్వాన్ని బట్టి వ్యంగ్యప్రాధాన్యం గుర్తింపబడితే ధ్వనులవుతాయి.

వాచ్యవ్యంగ్యాల ప్రాధాన్యవివక్ష చారుత్వాతిశయాన్ని బట్టి ఉంటుంది అనేది చెప్పబడింది. అలంకారములు వస్తుమాత్రంచేత వ్యంగ్యము లగుటకు విషయము ఇంతక్రితమే చూపబడిన ఉదాహరణముల నుండి ఊహింపదగినది. కేవలార్థముచేతగాని, అలంకారరూపమయిన అర్థంచేత గాని అలంకారరూపమయిన అర్థాంతరం వ్యంగ్యమయినపుడు చారుత్వాతిశయాన్నిబట్టి ప్రాధాన్యం ఉంటే అది అర్థశక్తిమూలక సంలక్ష్యక్రమవ్యంగ్య ధ్వనిగా తెలియదగినది.

ధ్వన్యాభాసలను నిరూపిస్తున్నాడు.

एवं ध्वनेः प्रभेदान् प्रतिपाद्य तदाभासविवेकं कर्तुमुच्यते –

कारिका- यत्र प्रतीयमानोऽर्थः प्रक्लिष्टत्वेन भासते ।
वाच्यस्याङ्गतया वापि नास्यासौ गोचरो ध्वनेः ॥31॥

द्विविधोऽपि प्रतीयमानः स्फुटः अस्फुटश्च । तत्र य एव स्फुटः शब्दशक्त्या अर्थशक्त्या वा प्रकाशते स एव ध्वनेः मार्गो नेतरः । स्फटोऽपि योऽभिधेयस्याङ्गत्वेन प्रतीयमानः अवभासते सः अस्यानुरणनरूपव्यङ्ग्यस्य ध्वनेः अगोचरः । यथा –

{कमलाअराणं मलिआ हंसा उड्डाविआ ण अ पिउच्छा ।
केण वि गामतडाए अब्भं उत्ताणअं फलिहम् ॥}

कमलाकरा न मलिता हंसा उड्डायिता म च सहसा।
केनापि ग्रामतडागेऽभ्रमुत्तानितं क्षिप्तम्।।

अत्र हि प्रतीयमानस्य मुग्धवध्वा जलधर प्रतिबिम्वदर्शनस्य वाच्याङ्गत्वमेव ।

అనువాదం – ఈవిధంగా ధ్వనియొక్క ప్రభేదాలను ప్రతిపాదించి ధ్వన్యాభాస వివేచనం చెయ్యడంకోసం చెప్పబడుతోంది.

ఎక్కడ వ్యంగ్యార్థం అస్పష్టంగా భాసిస్తుందో లేదా వాచ్యానికి అంగంగా భాసిస్తుందో అది ధ్వనికి విషయము కాదు.

రెండు విధాలైన ప్రతీయమానమూ స్ఫుటమూ అస్ఫుటమూ అని రెండు విధాలుగా ఉండవచ్చు. అక్కడ ఏది శబ్దశక్తిచేతకాని అర్థశక్తిచేతకాని స్ఫుటంగా భాసిస్తుందో అదే ధ్వనికి మార్గం, మరొకటి కాదు. స్ఫుటమైనా ఏది వాచ్యమునకు అంగముగా భాసిస్తుందో అది అనురూణనరూప వ్యంగ్య ధ్వనికి విషయం కాదు. ఎట్లంటే

భావం. గ్రామమందలి చెరువులో ఎవనిచేతనో అకాశము వెల్లతలా చేయబడి విసరబడినది. పద్మలతలు నలగగొట్టబడలేదు. హంసలు కూడా హఠాత్తుగా ఎగరగొట్టబడలేదు.

ఇక్కడ ముగ్ధరాలైన స్త్రీ మేఘప్రతిబింబాన్ని చూడడం అనే వ్యంగ్యార్థం వాచ్యానికి అంగంగానే ఉంది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ – ఇపుడు ఏవి ధ్వనులు కావో ఆ విషయాన్ని చెప్తున్నాడు. వ్యంగ్యం స్ఫుటమయి ప్రధానమయినపుడు ధ్వని. వ్యంగ్యం స్ఫుటమయినా వాచ్యాంగమయినపుడు ధ్వని కాదు. అదే విధంగా వ్యంగ్యం అస్ఫుటమయినపుడు కూడా ధ్వనికాదు.

శ్లోకంలో ఒక అమాయకురాలు చెరువులో మేఘాలు ప్రతిబింబిస్తే వాటిని చూచింది అనే వ్యంగ్యార్థం వాచ్యానికి అంగం. వాచ్యార్థం ఆకాశం వెలికిల వేయబడింది అనే భ్రమ. చెరువులో మేఘప్రతిబింబాన్ని చూడడం వల్లనే ఆ భ్రమ కల్గింది. వెలికిల వేయబడినా పద్మాలు నలగలేదు, హంసలు ఎగరలేదు అనేది కూడా చెరువులోనిది మేమప్రతిబింబం కనుకనే కుదురుతున్నాయి. ఏదైనా చెరువులో పడిఉంటే పద్మాలు నలుగుతాయి. ప్రతిబింబంపడితే ఎందుకు నలుగుతాయి? కనుక ధ్వని కాదు. వ్యంగ్యం స్ఫుటంగా ఉన్నా వాచ్యాంగం అవడం చేత ధ్వనికాదు.

एवं विधे विषये अन्यत्रापि यत्र व्यङ्ग्यापेक्षया वाच्यस्य चारुत्वोत्कर्षप्रतीत्या प्राधान्यम् अवसीयते, तत्र व्यङ्ग्यस्याङ्गत्वेन प्रतीते ध्वनेः अविषयत्वम् । यथा-

{वाणीरकुडङ्गोड्डीणसअउणिकोलाहलं सुणन्तीए ।
घरकम्म वावडाए बहुए सीअन्ति अङ्गाइं।।}

वाणीरकुञ्जोड्डीनशकुनिकोलाहलं श्रृण्वन्त्याः।
गृहकर्मव्यापृताया वध्वाः सीदन्त्यङ्गानि॥

एवं विधो हि विषयः प्रायेण गुणीभूतव्यङ्ग्यस्य उदाहरणत्वेन निर्देक्ष्यते।

అనువాదం – ఇటువంటి ఇతర స్థలాలలో కూడా ఎక్కడ వ్యంగ్యంకంటె వాచ్యానికి అధికచారుత్వం కన్పడడం చేత ప్రాధాన్యం నిశ్చయింపబడు తుందో అక్కడ వ్యంగ్యం వాచ్యానికి అంగముగా ఉండడం చేత అది ధ్వనికి స్థానము కాదు. ఎట్లంటే –

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం. పేముడొంకలనుండి ఎగిరిన పక్షుల కిల కిల ధ్వనిని వింటున్నది, ఇంటి పనులలో నిమగ్నమైనది అయిన స్త్రీ యొక్క అవయవాలు శిథిలములవుతున్నాయి.

ఇటువంటిది తరచుగా గుణీభూతవ్యంగ్యానికి ఉదాహరణంగా నిర్దేశింపబడుతుంది.

यत्र तु प्रकरणादि प्रतिपत्त्या निर्धारितविशेषो वाच्योऽर्थः पुनः प्रतीयमानाङ्गत्वेन एवावभासते सः अस्यैव अनुरणनरूपव्यङ्ग्यस्य ध्वनेर्मार्गः ।

यथा – {उच्चिणसु पडिअ कुसुमं मा धुण सेहालिअं हलिअसुह्ने ।
अह दे विसमविरावो ससुरेण सुओ वलअसहो ।।}

उच्चिनु पतितं कुसुमं मा धुनीहि शेफालिकां हालिकस्नुषे ।
एष ते विषमविपाकः श्वसुरेण श्रुतो वलयशब्दः ॥

అనువాదం – ఎక్కడైతే ప్రకరణాదులు తెలియడం చేత నిర్ధారణ చేయబడిన విశేషం కల వాచ్యార్థం మళ్ళీ ప్రతీయమానార్థానికి అంగంగానే భాసిస్తుందో అది ఈ అనురణనరూపవ్యంగ్యధ్వని మార్గమే. ఎట్లంటే –

భావం ఓ వ్యవసాయదారునికోడలా! రాలిన పువ్వునే ఏరుకొనుము. శేఫాలికాలతను దులపకుము. విషమమైన ఫలం గల ఈ వలయశబ్దము నీమామకు వినబడినది.

ఇక్కడ జారునితో క్రీడిస్తున్న సఖురాలు బయటకు వినబడిన గాజుల కలకలధ్వనికల సఖురాలిచేత హెచ్చరింపబడుతోంది. వాచ్యార్థం తెలియడానికి వ్యంగ్యార్థం తెలియాలి. వాచ్యార్థం తెలియగా అది అవినయాన్ని కప్పిపుచ్చడానికి చెప్పబడుతూండడం చేతమళ్ళీ వ్యంగ్యానికి అంగమే అవుతుంది కనుక దీనికి అనురణన రూప ధ్వనియందు అంతర్భావం.

వివరణ – అవినీతుడైన ప్రియునితో లోపల స్వేచ్ఛగానూ సముద్ధతంగానూ క్రీడిస్తూన్న నాయిక యొక్క గాజుల ధ్వనిని బయటనుండే విన్న చెలికత్తె రహస్యభంగం అవుతుందేమోనని భయపడి రహస్యభంగం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కాకుండగా ఉండడం కోసం హెచ్చరిస్తోంది అనే వ్యంగ్యప్రకరణము నీ మామకు శేఫాలికంటే మహాప్రీతి దానిని దులపడం వంటివి చేస్తే అతడు కోపగిస్తాడు అలా చెయ్యవద్దు అనే వ్యంగ్యమూ ఈరెండువ్యంగ్యాలూ తెలిస్తేనే వాచ్యార్థం పూర్తి అవుతుంది. వాచ్యార్థం పూర్తి అయ్యాక శేఫాలికను కదల్పడం మొదలైన వాచ్యార్థాలు అప్రస్తుతాలు కనుక వాటిని నిషేధించడమందు తాత్పర్యం ఉండదు కనుక, నాయిక యొక్క రహస్యమును రక్షించడమందే తాత్పర్యం అని తెలిసి వద్దనే వాచ్యార్థం ఆవిధంగా క్రీడించవద్దు అనే ప్రధానవ్యంగ్యానికి పోషకంగానే ఉంటుంది కనుక ఇది ధ్వనియే.

एवं विवक्षितवाच्यस्य ध्वनेस्तदाभासविवेके प्रस्तूते सत्यविवक्षित-वाच्यस्यापि तं कर्तुमाह –

कारिका- अव्युत्पत्तेरशक्तेर्वा निबन्धो यः स्खलद् गतेः ।
शब्दस्य स च न ज्ञेयः सूरिभिर्विषयो ध्वनेः ॥ 32 ॥

स्खलद्गतेः उपचरितस्य शब्दस्य अव्युत्पत्तेः अशक्तेर्वा निबन्धो यः स च न ध्वनेर्विषयः । यतः –

कारिका- सर्वेष्वेव प्रभेदेषु स्फुटत्वेनावभासनम् ।
यद्व्यङ्ग्यस्याङ्गिभूतस्य तत्पूण ध्वनिलक्षणम् ॥ 33 ॥

तच्च उदाहृतविषयमेव ।

इति श्रीराजानकानन्दवर्धनाचार्यविरचितं ध्वन्यालोके द्वितीय उद्योतः।

అనువాదం– ఈ విధంగా వివక్షితవాచ్యధ్వనికి సంబంధించి ధ్వన్యాభాస యొక్క వివేచనము ప్రస్తుతమై యుండగా అవివక్షితవాచ్యధ్వనికి సంబంధించి కూడా ధ్వన్యాభాసవివేచనం చేస్తున్నాడు.

వ్యుత్పత్తి లేకపోవడం వల్ల కాని అశక్తివల్లకాని గౌణ శబ్దాన్ని ప్రయోగిస్తే అది ధ్వని విషయం కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్ని ప్రభేదాలలోను అంగియైన వ్యంగ్యం యొక్క స్ఫుటప్రతీతి పరిపూర్ణమైన ధ్వనిలక్షణం. అది ఉదాహరింపబడే ఉంది.

శ్రీరాజానకానందవర్ధనాచార్యవిరచితమైన ధ్వన్యాలోకంలో
రెండవ ఉద్యోతం సమాప్తం.

వివరణ– అవివక్షితవాచ్యధ్వని అంటే లక్షణామూలకధ్వని. దానిలో ధ్వన్యాభాసవివేచనం చేస్తున్నాడు. లాక్షణికశబ్దాన్ని ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రయోగించాలి. ఆ ప్రయోజనం వ్యంగ్యమే కనుక అది చారుత్వ స్థానం అయితే అది ధ్వనికి చోటు అవుతుంది. అలాకాక కవి వ్యుత్పత్తిలేకనో శక్తి లేకనో లాక్షణికశబ్దాన్ని ప్రయోగిస్తే అక్కడ ధ్వని కాదు. ఎందుకంటే వ్యంగ్యం స్ఫుటంగానూ అంగిగానూ ఉన్నపుడే ధ్వని కనుక, ధ్వనికి ఉదాహరణాలు ఇవ్వబడే ఉన్నాయి.

॥ इति शम् ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అకాడమీ పబ్లికేషన్స్

(తెలుగు వ్యాఖ్యానముతో)

1.	సిద్ధాంతకౌముదీ	300
2.	సాంఖ్యకారికా	200
3.	వేదాంతసారః	100
4.	తర్కభాషా	300
5.	అర్థసంగ్రహః	300
6.	సర్వదర్శనసంగ్రహము	100
7.	ప్రాకృతపాఠమాలికా	100
8.	భాషాశాస్త్రసంగ్రహః	150
9.	యోగదర్శనము	300
10.	శిశుపాలవధము	300
11.	నలచంపూః	300
12.	వృత్తరత్నాకరము	300
13.	ధ్వన్యాలోకః	300
14.	కావ్యప్రకాశః	300
15.	నాట్యశాస్త్రము (ఆఱవ అధ్యాయము)	250
16.	భాషాశాస్త్ర ప్రవేశినీ	300

సంస్కృత అకాడమీ
(కేంద్రీయసంస్కృతవిశ్వవిద్యాలయేన
మానితా ఆదర్శశోధసంస్థ)
ఉస్మానియా విశ్వవిద్యాలయః, హైదరాబాద్

ISBN - 978-93-80171-86-9